ఆదివారం అనుబంధం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 331, పేజీలు : 16 వెల : 8.00

జార్ఖండ్ సిఎం సోరెన్‌కు ఏడోసారి ఇడి సమన్లు

సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్

5లో

# ముదిరిన సీట్ల రగడ



● వైఎస్సార్సీలో అభ్యర్థుల మార్పుపై కొనసాగుతున్న కసరత్తు ● మంత్రి విశ్వరూప్ మినహా మిగిలిన మంత్రులకు మళ్లీ ఛాన్స్ ● రోజా, తానేటి వనిత హ్యాపీ ● తన మేనకోడలికి సీటు ఇవ్వాలని పట్టుబడుతున్న ఆంతరంగిక అధికారి ● మార్పు చేసిన నియోజకవర్గాలపై పార్టీ యంత్రాంగమంతా ఫోకస్ పెట్టాలన్న సిఎం జగన్ ● తాను సూచించిన అభ్యర్థులకే సీట్లు ఇవ్వాలన్న మాజీమంత్రి బాలినేని

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి రెడీ అవుతున్న అధికార కాంగ్రెస్ పార్టీ పలు ప్రయోగాలు చేస్తోంది.తొలివిడత జాబితాలో 11 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది.నిన్న రెండవ విడుత జాబితాను సిద్ధం చేసింది.ఈ క్రమంలో అయిదుగురు సిట్టింగ్‌లకు నో చెప్పింది. మంత్రి వేణుకు స్థానచలనం కల్పించింది.అ ందుకు ఆయన నుంచి పెద్ద వ్యతిరేకత రాలేదు,అయితే జగ్గంపేట ఎంఎల్‌ఏ జ్యోతుల చంటిబాబు తనకు సీటు లేదన్న వార్త రావడంతో పవన్ కల్యాణ్‌ను కలిసి తనకు కాకినాడ ఎంపీ సీటు ఇస్తే జనసేనలోకి వస్తానని తెలిపినట్లు సమాచారం.మరి కొంత మంది సీటు దక్కని వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలు టిడిపితో మంతనాల్లో పడ్డారు. పరిణామాల నడుమ కుడా సిఎం జగన్ వై నాట్ 175 టార్గెట్‌గా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు. ముందుగా వైఎస్సార్సీ ఇన్‌చార్జలమార్పుపై దృష్టి పెట్టిన సిఎం జగన్ జిల్లాల వారిగా కసరత్తు పూర్తి చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకాస్తా సమయం ఉన్నప్పటికీ ఇదే దూకుడుతో ముందుకెళ్లాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జ్‌లను మార్చిన పార్టీ అధినేత ఏపీలో అసెంబ్లీ ఎన్నికల సమరానికి రెడీ అవుతున్న అధికార వైఎస్సార్సీ వై నాట్ 175 టార్గెట్‌గా పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ముందుగా వైఎస్సార్సీ ఇన్‌చార్జ్‌ల మార్పుపై ఫోకస్ పెట్టిన వైఎస్సార్సీ అధినేత సిఎం జగన్. జిల్లాల వారీగా కసరత్తు కంప్లీట్ చేస్తున్నారు. ఎన్నికలకు ఇంకాస్తా టైమ్ ఉన్నప్పటికీ ఇదే దూకుడుతో ముందుకెళ్లాలని వ్యూహాలను రచిస్తున్నారు. ఇప్పటికే 11 మంది ఇన్‌చార్జ్‌లను మార్చిన పార్టీ అధినేత మరో 50, 60 స్థానాల్లోనూ మార్చాలని భావిస్తోంది. అందుకు తగ్గట్టుగానే కసరత్తులు చేస్తున్నారు. అయితే మలి విడత జాబితా ఇవాళో, రేపో ప్రకటించే అవకాశం ఉందని అంతా భావించారు. కానీ సిఎం జగన్ కొత్త సంవత్సరంలో ఈ మార్పులు చేపట్టే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి 2వ తేదీన మలివిడత జాబితాను ప్రకటించాలని భావిస్తున్నట్లు సమాచారం. రీజినల్ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో మరో ≫2

## రేపటికి ప్రపంచ జనాభా 800 కోట్లు



### అమెరికా జనాభాగణన బ్యూరో వెల్లడి

**వాషింగ్టన్, డిసెంబరు 30:** ప్రపంచ జనాభా ఈ ఏడాది 7.5 కోట్ల వరకూ పెరిగింది. వచ్చే జనవరి ఒకటినాటికి జనాభా 800 కోట్లకు చేరుతుందని యుఎస్ సెన్సస్‌బ్యూరో ప్రకటించింది. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు ఒకటిశాతం లోపేనని అదే అమెరికాలో 0.53శాతం అని తెలిపింది. 2024ప్రారంభంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సెకనుకు 4.3మంది జన్మిస్తున్నారు. ప్రతి సెకనుకు ఇద్దరు మరణిస్తున్నట్లు సెన్సస్‌బ్యూరో అంచనావేసింది. అదే అమెరికాలోప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరు జన్మిస్తుంటే, ప్రతి 9.5 సెకన్లకు ఒకరు మరణిస్తున్నట్లు అధ్యయనంలో తేలింది. అమెరికా చరిత్రలో 2020 దశాబ్దం అత్యంత ≫2



శనివారం అయోధ్యలో అమృతభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## దేశంలో ఇంటింటా 22న 'రామజ్యోతి'

ఆరోజు కోసం ప్రపంచం ఎదురుచూస్తోంది..

అయోధ్యలో 'మహర్షి వాల్మీకి' అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ

రెండు 'అమృత్ భారత్' రైళ్లకు పిఎం పచ్చజెండా

15 కి.మీ. మేర సాగిన ప్రధాని మెగా రోడ్‌షో

**అయోధ్య, డిసెంబరు 30:** అయోధ్యలో శ్రీరాముడి ప్రాణపతిష్ఠ జరిగే జనవరి 22 చరిత్రలో విశిష్ఠమైన రోజుగా నిలుస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఆ రోజు ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలని దేశ ప్రజలను కోరారు.ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్దిరోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'అయోధ్య విమానాశ్రయానికి త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10 లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్ పోర్టును నిర్మించాం.రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యధామ్‌లో ఎక్కడ చూసినా ≫2



## గృహ నిర్మాణాల్లో భారీ అవినీతి

సిబిఐ విచారణ చేపట్టండి

ప్రధాని మోడీకి పవన్ లేఖ

'పేదలకు సొంతిల్లు' పేరుతో వేలాది ఎకరాల సేకరణ

ఖర్చుచేసిన రూ. కోట్లాది నిధులు పక్కదారి

**అమరావతి, డిసెంబరు 30, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో వైఎస్సార్సీ ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాల్లో అత్యంత భారీ అవినీతి జరిగిందని దీనిపై దృష్టి సారించి, వెంటనే సిబిఐతో విచారణ చేయించాలని కోరుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రధాని మోడీకి లేఖ రాశారు. లేఖలోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి... పేదలకు సొంతిల్లు పేరుతో కేవలం స్థలాలను సేకరించటం కోసం వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.35,141 కోట్ల నిధులను వెచ్చించిందన్నారు.. ఇందుకు సంబంధించిన ఖర్చు చేసిన నిధుల్లో గోల్‌మాల్ జరిగిందని పేర్కొన్నారు. భారీగా నిధులు పక్కదారి పట్టాయని తెలిపారు.. పేదలకు సంబంధించి ఇళ్లప్రాజెక్టు వ్యయం రూ.1,75,421 కోట్లు అయితే, ప్రభుత్వం మాత్రం రూ.91,503 కోట్లుగా చెబుతోందని పేర్కొన్నారు. ఈ అంశంలో అనేక సందేహాలున్నాయని తెలిపారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వం పేదలను మోసం చేయటమే కాకుండా ప్రజాధనాన్ని పూర్తిగా దోపిడీ చేసినట్టుగా కన్పిస్తోందని లేఖలో పేర్కొన్నారు.

ఎపిలో వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలందరికీ ఇళ్లు పథకం పేరుతో 30లక్షల గృహాలు నిర్మిస్తామని చెప్పిందని, 29,51,858 మంది మహిళల పేరుతో స్థలాలను ఇవ్వాలని నిర్ణయించిందని, అయితే వాస్తవంలో 21,87,985 మందికే పట్టాలకు లబ్దిదారులను గుర్తించారని తెలిపారు. మొదట చెప్పినట్టుగా 30లక్షల గృహాలను నిర్మించకుండా కేవలం 17,005 జగనన్న లేఅవుట్లలో కేవలం 12,09,022 ఇళ్లస్థలాలు మాత్రమే ఇచ్చిందని పేర్కొన్నారు.

ఈ మొత్తంపథకంలో ప్రజలుఎన్నుకున్న ప్రభుత్వం ప్రజాధనాన్ని భారీగా పక్కదారి పట్టించిందని వెల్లడించారు.. పథకం పేరుతో వైఎస్సార్సీ నాయకులు భారీగా లాభపడ్డారని పవన్ పేర్కొన్నారు.. వైఎస్సార్సీ ప్రభుత్వం తీసుకొచ్చిన పేదలందరికీ ఇళ్లు పథకంలో కేంద్ర ప్రభుత్వ ≫2

## పేదల జీవితాల్లో వెలుగులు తెస్తా

వైఎస్సార్సీ మునిగిన నావ

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి బ్రాండ్‌ను దెబ్బతీశారు: మాజీ సిఎం చంద్రబాబు



కురబ కులస్తుల సంప్రదాయ వేషధారణలో చంద్రబాబు

**కుప్పం, డిసెంబరు 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల కోసమే తాను పోరాటం చేస్తున్నానని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. శనివారం కుప్పం, మల్లానూరు బహిరంగసభల్లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తాను గతంలో ఇందిరా గాంధీ, కోట్ల విజయభాస్కరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలతో పోరాడానని నేడు ఓ సైకోతో పోరాడాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీది పోయే ప్రభుత్వమని ఇది అందరికీ అర్థమైందన్నారు. ప్రజలు కూడా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా, ఈ కుంపటి వదిలించుకోవాలా అని ఎదురుచూస్తున్నారన్నారు. వైఎస్సార్సీపై ప్రజల్లో వ్యతిరేకత, కోపం ఉందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రం నష్టపోయిందన్నారు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి బ్రాండ్ దెబ్బ తీశారని విమర్శించారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఇంటి నుంచి ఒకరు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపించి తన నిజాయితీ నిరూపించుకుంటానన్నారు.

ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించానని, ప్రజల భవిష్యత్తుకు తాను గ్యారెంటీ అన్నారు. తాను పిల్లలు, యువత కోసం కష్టపడుతున్నానన్నారు. గతంలో తాను ఐటి రంగాన్ని ప్రమోట్ చేశానన్నారు. తద్వారా తెలుగువారి తలసరి ఆదాయం పెరిగిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తానని హామీఇచ్చారు. యువత లక్షల రూపాయలు సంపాదించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కొంటోందన్నారు. తాను పది రూపాయలతో వంద రూపాయలు సంపాదించేలా చేస్తానన్నారు. ప్రజలు కూడా దోపిడీ పాలన కావాలా, మంచి పాలన కావాలా అని ఆలోచించుకోవాలన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించి తద్వారా వచ్చే ఆదాయాన్ని పేదలకు పంచుతానన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానన్నారు. సిఎం జగన్‌వి ఊసరవెల్లి రాజకీయాలు అని చంద్రబాబు విమర్శించారు. తన బాబాయ్ వివేకానంద హత్యను తొలుత గుండెపోటుఅన్నారని ఆపై గొడ్డలి పోటు అని తేలిందన్నారు. వివేకాహత్యను నారాసుర రక్తచరిత్ర అని తనపై వేశారన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి తండ్రిని అరెస్ట్ చేయకుండా చూశారన్నారు. ఏకంగా సిబిఐ అధికారి రాంసింగ్ పైనే కేసు వేశారన్నారు. సైకోను మించిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. తల్లి,చెల్లిని పట్టించుకోని వ్యక్తి ప్రజలను ఏం పట్టించుకుంటారని వ్యాఖ్యలు చేశారు. సిఎం జగన్ పాలనలో రౌడీ రాజ్యం, మతిస్థిమితం లేని పాలన సాగు ≫2

## గ్రామ, వార్డు వలంటీర్లకు అదనంగా రూ.750

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాల వలంటీర్లకు ప్రతినెలా ఇస్తున్న గౌరవ వేతనానికితోడుగా అదనంగా మరో రూ.750లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంటింటికి రేషన్ పంపిణీ కార్యక్రమంలో వలంటీర్లు క్రియాశీలకంగా పాల్గొంటున్నందుకు ఈ ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపింది. ప్రతి నెలా రూ.750 మొత్తాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా నేరుగా వలంటీర్లుకు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్‌రెడ్డి ఈ అంశంపై ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ,వార్డు సచివాలయాల శాఖ కమీషనర్ టీఎస్ చేతన్ స్పందించారు. కచ్చితంగా ప్రతినెలా పౌరసరఫరాల శాఖ ≫2

## 240 అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నిరుద్యోగులకు ప్రభుత్వం మంచి కబురు చెప్పింది. ఏపీపీఎస్సీ ద్వారా ప్రభుత్వ కళాశాలల్లో 240 అధ్యాపక నోటిఫికేషన్లు భర్తీకి ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి13 వరకు ఈ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించిన అర్హత, వయస్సు, జీతం తదితర పూర్తి వివరాలను జనవరి 24లోపుగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## అభివృద్ధి అంటే భవనాలు కాదు..



శనివారం నంద్యాలలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి అనీల్ యాదవ్

పేదను చదివించి కలెక్టర్‌ను చేయడమే అభివృద్ధి: మంత్రి అంజద్ బాషా

నంద్యాల సామాజిక సాధికార బస్సుయాత్రకు పోటెత్తిన జనం

**నంద్యాల, డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి అంటే ఇంద్రభవనాలు అమరావతి కట్టడము కాదు పేదవాడి కుమారుడిని ఐఎయస్ చదివించి అందులో కలెక్టరుగా చూర్చోబెట్టడమని అ పని మా ముఖ్యమంత్రి చేస్తున్నాడని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రము నంద్యాలలో నిర్వహించారు. వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రకు నంద్యాలో జనం పోట్టెతారు. ఇసుక వేస్తే నేలకు మీద పడనంతా జనం రావడంతో గాంధీ సెంటరు మొత్తం జనసంద్రం అయింది. జనం ప్రభంజనం మద్య శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి మాట్లా డుతూ అభివృద్ధి జరగలేదని తెలుగు దేశం నాయకులు నిత్యం అసత్యాలు చెబుతుంటారు. అభివృద్ధి అంటే అమరావతి కట్టడము కలెక్టరు ఆఫీసులు నిర్మించడము కాదు పేదవాడిని చదివించి అతనిని కలెక్టరు చేయించి అందులో కూర్చోబెట్టడమే అబివృద్ధి అన్నారు. జగనన్న నేటి వరకు మాట తప్పలేదు. మడమతిప్ప లేదు. అయన నిత్యము పేదల పక్షపాతాన్నారు.పెత్తదారులకు పేదల కోసం పాటు పడుతున్న వ్యక్తి మద్య పోటీ జరుగుతున్నదని చెప్పారు.

జగనన్న పేదరిక మనస్సు కలిగిన వ్యక్తి అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్‌ది పెత్తందారి మనసత్వమని అన్నారు. గత నాల్గు సంవత్సరాల క్రితము నవరత్నాలు అంటే పప్పులు బెల్లాలు పంచుతున్నారని అన్న వారి నోటి నుండి నేడు అన్ని మేము ఇస్తామని మాట మార్చారని చెప్పారు. 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏమి ఇవ్వలేక పోయావు ఇప్పుడు ఏమి ఇస్తావని అన్నారు. వైఎస్సార్సీ పాలనలో బిసి మైనార్టి, ఎస్సి, యస్‌టిలకు న్యాయం జరుగలేదని అంటున్నారు నంద్యాలల్లోనే 32మంది సర్పంచులో 13మంది ఎస్టీ, ఎస్సి,బిసిలు, 13మంది యంపిటిలు ఉన్నా రని చెప్పారు.అంత ఎందుకు ≫2

## 19 రోజులుగా అంగన్‌వాడీల ఆందోళన

పలుచోట్ల మంత్రుల ఇళ్ల ముట్టడికి యత్నం

**విజయవాడ, డిసెంబరు30, ప్రభాతవార్తప్రతినిధి:** కనీసవేతనంతో సహా తమ సమస్యలన్నింటిని తక్షణం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు రోజు రోజుకు సమ్మెను ఉధృతం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా వివిధ రూపాల్లో కార్యకర్తలు నిరసనలు తీవ్రం చేసారు.శనివారం రాష్ట్రంలోనిపలువురు మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు యత్నించారు.అయితే ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు మంత్రుల ఇళ్ల వద్ద గట్టిబందోబస్తును ఏర్పాటు చేసారు.గుంటూరులో శ్యామలనగర్‌లో మంత్రి విడదల రజని ఇంటిని అంగన్ ≫2

31-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:11 AM Page 1





శనివారం అమృత్‌భారత్ రైలు ప్రారంభించిన అనంతరం ప్రయాణికులతో మాట్లాడుతున్న ప్రధాని

# 22న 'రామజ్యోతి'

రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్‌షిప్‌ను నిర్మిస్తున్నాం' అని తెలిపారు. అనంతరం వచ్చే నెల జరగబోయే రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మాట్లాడుతూ '2024 జనవరి 22న తేదీన అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తోంది. హిందుస్థాన్ చరిత్రలో జనవరి 22 విశిష్టమైన రోజుగా నిలుస్తుంది. ఆ రాత్రి దేశంలోని ప్రతి ఇంట రామ జ్యోతి వెలిగించాలి. ఇప్పుడు రామ్‌లల్లా టెంట్ (షామియానా)లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించాం. ఆయనతోపాటు దేశంలో 4 కోట్ల మందికి మేం పక్కా గృహాలు కట్టించాం' అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులను ప్రధాని కీలక సూచన చేశారు. 'జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని కోరుకుంటారు. కానీ అది అందరికీ సాధ్యపడదని మీకు తెలుసు. అందుకే, రద్దీ దృష్ట్యా జనవరి 22న భక్తులు అయోధ్యకు రావొద్దు. ఆ మరుసటి రోజు అంటే జనవరి 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు' అని మోదీ సూచించారు. భక్తులు ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధాని విమానాశ్రయం నుంచి 15 కిలోమీటర్ల మేర మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం అయోధ్యకు చేరుకున్న ప్రధాని తొలుత 15 కి.మీ మేర మెగారోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం ఆధునిక హంగులతో అభివృద్ధి చేసిన అయోధ్య ధామ్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. రెండు అమృత్ భారత్ రైళ్లను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అక్కడి నుంచి నేరుగా విమానా శ్రయం చేరుకున్న ప్రధాని వాల్మీకి ఎయిర్ పోర్టును ప్రారంభించారు. దీంతోపాటు రూ.15,700కోట్ల విలువైన పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.

**అయోధ్య విమానాశ్రయ విశేషాలు..**

అయోధ్యలోని 'మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం' పనులను రికార్డు సమయంలో కేవలం 20 నెలల్లోనే పూర్తిచేసినట్లు విమానాశ్రయ ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంజీవ్ కుమార్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవ వేళ స్థానికంగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయం సకల హంగులతో ముస్తాబైంది. మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు పెట్టిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు ప్రారంభించారు. ఎయిర్‌పోర్ట్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. అయోధ్య ఏడాది పొడవునా తీర్థయాత్ర పర్యాటకాన్ని, వ్యాపారాలను ఈ విమానాశ్రయం సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో దీన్ని మరింత విస్తరిస్తామని తెలిపారు.

**అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని**

ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన పర్యటనలో అయోధ్యలో ఆధునిక హంగులు రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్విన్ ప్రధానికి వివరించారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నాన్ ఏసీ రైలు పుష్-పుల్‌రైలును ప్రారంభించిన ప్రధానికి రైలు విశేషాలను వివరించారు. అంతేకాకుండా అయోధ్యనుండే ఆరు అమృత్‌భారత్ రైళ్లనుప్రారంభిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈసందర్భంగాప్రధానికి వివరించారు. ఈ రైలుకు ముందు వెనుక ఇంజన్లు ఉంటాయని దీని వలన తక్కువ సమయంలోనే రైలు వేగాన్ని అందుకోవడంతోపాటు,ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఇందులో 22 కోచ్‌లు ఉంటాయి.12 సెకండ్ క్లాస్ త్రీటైర్ స్లీపర్ కాగా .. 8 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, రెండు గార్డు కంపార్ట్‌మెంట్లు ఉంటాయి. ఈ 2 కంపార్ట్‌మెంట్లలో కొంత భాగాన్ని మహిళలకు దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ రైళ్లు గరిష్ఠంగా 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఉదయం అయోధ్యకు చేరుకున్న ప్రధానికి రాష్ట్ర గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. అనంతరం 15కిలోమీటర్ల మేర జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు.ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వివిధ ప్రాంతాలకు చెందిన 1400 మంది కళాకారులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.



శనివారం నంద్యాలలో జరిగిన సాధికార బస్సు యాత్ర సభకు హాజరైన అశేషజనం

# ప్రపంచ జనాభా 800 కోట్లు

నిదానంగా నాలుగుశాతంలోపే జనాభావృద్ధి నమోదుచేసిన దశాబ్దంగా నిలిచిపోనున్నదని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ వెల్లడించింది. ఏడాది కాలంగా ప్రపంచ వ్యాప్తంగా ఒకటిశాతం జనాభా వృద్ధిచెందిందని తెలిపారు. అమెరికాలో కొత్తగా 1.7 మిలియన్ల మంది జన్మించారని, కొత్తసంవత్సరం నాటికి 335.8 మిలియన్ల జనాభాగా మారుతుందని యుఎస్‌సెన్సస్ బ్యూరో వెల్లడించింది. 2020 నుంచి 2030 వరకూ పదేళ్లపాటు నాలుగుశాతం మాత్రమే జనాభావృద్ధిరేటు ఉంటుందని తెలిపింది. 1930లో ఏర్పడిన భారీ మాంద్యం తర్వాత వృద్ధిరేటు కూడా 7.3శాతంగానే నమోదయింది. 2024 ప్రారంభంలో అమెరికా ప్రతి తొమ్మిది సెకన్లకు ఒకరి జననం, ప్రతి 9.5సెకన్లకు ఒకరి మరణం సంభవిస్తుందని బ్యూరో అంచనావేసింది. అయితే జనాభా తగ్గదలను వలసలు అరికట్టవచ్చని సూచించింది. ప్రతి 28.3 సెకన్లకు ఒకరు వలస వస్తున్నట్లు అంచనావేసింది. జననమరణాలు, అంతర్జాతీయంగా వలసలు కారణంగా అమెరికా జనాభా ప్రతి 24.2 సెకన్లకు ఒకరుచొప్పున పెరిగే అవకాశం ఉందని సెన్సస్‌బ్యూరో తెలిపింది. 2050 నాటికి ప్రపంచంలో మొత్తం జనాభా 970 కోట్లకు చేరుతుందని ఐక్యరాజ్యసమితికూడా ఇప్పటికే అంచనావేసిన సంగతి తెలిసిందే.

# గృహ నిర్మాణాల్లో భారీ అవినీతి

గృహ పథకాలను కలిపేసిందని పేర్కొన్నారు.. పిఎంఎవై (అర్బన్, రూరల్),జేజేఎం, ఎంజీఎన్ఆర్ ఈజీపీ, ఎస్బీఎం తదితర కేంద్ర పథకాల నిధులను ఇష్టానుసారం కలిపేసి ఆ నిధులను వైకాపా పథకానికి వాడుకున్నారని పేర్కొన్నారు.

**ఇళ్లనిర్మాణంపై పొంతన లేని ప్రకటనలు**

పేదలందరికీ ఇళ్లు పథకం నిర్వహణలో వైకాపా ప్రభుత్వం తేదీల వారీగా, ఇలా ప్రకటించిందని లేఖలో వెల్లడించారు..2001మే నెలలో30లక్షల ఇళ్ల స్థలాలను పేదలకు అందిస్తామని చెప్పిందని, అదేఏడాది జూన్‌లో 30.76 లక్షల ఇళ్ల స్థలాలను అందించేందుకు 68,381 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించిందని తెలిపారు.. 28.30 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నట్టు చెప్పారని పేర్కొన్నారు (నీతి అయోగ్‌కి ఇచ్చిన నివేదికలో సమాచారం ప్రకారం).మళ్లీ అక్టోబర్‌లో 31లక్షల ఇళ్ల స్థలాలు, ఒక్కో స్థలం ఖరీదు రూ.5 నుంచి రూ.10 లక్షలు అని తెలిపిందని పవన్ ప్రస్తావించారు.. మార్చిలో 30.76 లక్షల ఇళ్ల స్థలాలు అంటూ దీనికోసం 71,811 ఎకరాల భూసేకరణ, మార్కెట్ విలువ ప్రకారం రూ.25వేలకోట్లతో సేకరించిందని తెలిపారు. మళ్లీ మే నెలలో 30లక్షల ఇళ్లస్థలాల పంపిణీ అని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. నవంబర్‌లో 30.20లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ అని గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రకటన కూడ చేశారని తెలిపారు.. 2022 డిసెంబర్ 30న 21.26 లక్షల లబ్దిదారుల కోసం చేస్తామన్న ఖర్చు రూ.53.296 కోట్లు, ఇళ్ల స్థలాల పట్టాలు మొత్తం 30.76 లక్షలు, దీనికోసం పెట్టిన మొత్తం ఖర్చు రూ.75,670.05కోట్లు అనితెలిపారు.ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్‌లో 5లక్షల ఇళ్లకు గృహప్రవేశం అంటూ ఇచ్చిన పత్రికా ప్రకటనలోదీని కోసం రూ.56,102 కోట్లు భూసేకరణ కోసంఖర్చు చేసిందని పవన్‌పేర్కొన్నారు..

# అంగన్‌వాడీల ఆందోళన

వాడీ కార్యకర్తలు ముట్టడించారు. వెలుపలరోడ్డుపై రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేసారు.వారి ఆందోళనకు స్పందించిన మంత్రి రజని వారితో మాట్లాడారు. ప్రభుత్వం అంగన్ వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తుందని, వారికి మేలైన సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సమ్మెను విరమించి,సంక్రాంతి వరకు ఆగాలన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలపై మంత్రి విడుదల రజనికి వినతిపత్రం అందించారు.

# రూ.750

గ్రామ వాలంటీర్లుకు రూ.750 ఇవ్వాలసి ఉత్తర్వులు జారీ చేసారు.ఈ ఉత్తర్వుల అమలు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా గ్రామ, వార్డు సచివా లయాల శాఖ ఇన్‌చార్జీలు,మున్సిపల్ కమీషనర్లు, డీఎల్వోలు, ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేసారు.

# అభివృద్ధి అంటే భవనాలు కాదు..

నంద్యాల ప్రదమపౌరురాలు ముస్లీం మైనార్టి కాదా అంటు ప్రశ్నించారు. చంద్రబాబునాయుడుకు ఎన్నికల సమయంలోనే మైనార్టిలో, ఎస్సిలు కనిపించేది అనంతరం వారు గాలికి పోతారని చెప్పారు. మాకు జగన్ గెలిచిన వెంటనే ముస్లీం లకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చామన్నారు. అభివృద్ధి అంటే మెడికల్ కాలేజి ఊర్దుకాలేజి. బాలికల జూనియర్ కాలేజిలో టిటిడి దేవాలయం ఇలా చెప్పుకుంటు పోతే ఎన్నో ఉన్నాయని చెప్పారు. ఇక మేము స్థానికేతరులం అంటున్నారు. మమ్ములను నంద్యాల విడిపించాలని అంటున్నారు. మమ్ములను నంద్యాల విడిపించడానికి దమ్ము ఎవరికీ లేదని అంత మగాడు ఇంకా పట్టు లేదని అవేశంగా అన్నారు. శిల్పా కుటుంబము పరుల సొమ్ము ఒక్క పైసా అశించదని చెప్పారు. ఇప్పటి వరకు శిల్పా కుటుంబానికి ఒక్క మచ్చ కూడా రాలేదని చెప్పారు. 2024లో కూడా శిల్పా కుటుంబము ప్రజల అశిస్సులతో నాల్గువ సారి గెలుస్తుందని అన్నారు. అనంతరం మాజీ మంత్రి అనీల్‌యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా పార్టిపెడితే ముఖ్యమంత్రి కావడానికి పెడతారు కాని ఒక వ్యక్తి చంద్రబాబు కోసం పార్టి ఏర్పాటు చేస్తున్నాడటా.అలాగే ఒక పప్పు రెడ్ బుక్కులో పేర్లు వ్రాసుకుంటున్నాడటా. అరే బచ్చా నాల్గు పేర్లకు అంత బుక్కు ఎందుకు నీవు పేర్లు వ్రాసుకుంటావో లేదో కాని మేము తిరిగి అధికారంలోకి వస్తున్నాము అపుడు ఉంటుంది బచ్చా సీల్ వేస్తాం అంతే? సుమారు 10మందికి అయిన సీల్ వేస్తామని ఉద్రేగ పూరితంగా ప్రసంగించారు. మాకు జగనన్న కునుపైగ చేస్తే చాలు ఎవరు ఉండరని రెచ్చి పోయి ప్రసంగించారు. అనంతరం అంజాద్ భాష మాట్లాడుతూ ఒక్క జగన్ వల్లనే సామాజిక సాదికారిత జరుగుతుంది తప్ప ఎవరితోను కాదన్నారు.

మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శిల్పా కుటుంబము సహాయం చేస్తుంది కాని పైసా అశించదని అన్నారు. కొంత మంది శిల్పాను నంద్యాల విడిపించాలని అంటున్నారు. ఇంత వరకు శిల్పా కుటుంబానికి టచ్ చేసే వ్యక్తులు పుట్ట లేదన్నారు. మేము అన్ని చూశాం దేనికి భయపడేది లేదన్నారు.

ఈకార్యక్రమమలో ఉపముఖ్యమంత్రి నారాయణ, పాణ్యం ఎంఎల్ఎ రాంభూపాల్‌రెడ్డి, చైర్మన్ మాబున్నీసా, వైస్ గంటిశెట్టి శ్రీదరు పాంషావలి, కౌన్సిలర్లు అశేష జనం పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు సంఘీభావం పలికిన చంద్రబాబు

**కుప్పం,డిసెంబరు 30 ప్రభాతవార్త :** అంగన్ వాడీలు చేస్తున్న న్యాయబద్ధమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.తమ సమస్యల పరిష్కారం కోసం ఇరవై రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి హయాంలో రెండుసార్లు అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనం పెంచామన్నారు. నేడు అంగన్వాడీ కార్యకర్తలపై రాష్ట్రప్రభుత్వం ప్రదర్శిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకుంటే టిడిపి అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామన్నారు.అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను తమ మేనిఫెస్టోలో పెట్టి పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఐక్యంగా ఉంటే ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు.

షోకాజ్ నోటీసులు అందించి ఉద్యోగాల నుంచి తొలగిస్తే తాము అధికారంలోకి వచ్చాక మళ్ళీ నియమిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో పోరాడే హక్కు అందరికీ ఉందన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ ప్రభుత్వం మీకు అండగా ఉండి మీ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండాలన్నారు. తాను 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉందని ఏనాడు తాను ఆందోళనలు చేసేవారిని బెదిరించలేదన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:30/12/23

DAY - SINGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 677250
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
00616 05041 16668 19161 42176
53008 84542 90578 93048 98651
4th Prize Rs.200/-
2231 2262 2366 2596 3844 3998 4136
4572 5419 8888
5th Prize Rs.100/-
1287 1743 2130 2810 3654 4120 4913
5021 9135 9310
6th Prize Rs.50/-
0106 1544 2852 4710 6316 7504 9113
0151 1546 3014 4810 6342 7704 9195
0200 1659 3291 4825 6365 7983 9265
0254 1896 3351 4904 6560 8034 9286
0266 1986 3365 4924 6681 8056 9295
0365 2184 3432 5103 6761 8061 9439
0380 2191 3501 5195 6835 8327 9473
0457 2205 3523 5349 6850 8419 9745
0470 2474 3548 5480 6865 8459 9842
0587 2486 3584 5563 6889 8659 9856
0603 2634 3864 5933 7006 8932
0607 2743 3932 5944 7205 9037
1182 2746 4147 5993 7286 9067
1357 2821 4289 6069 7380 9079
1485 2823 4382 6208 7404 9108

DAY - KUIL SERIES Dr No:219
1st Prize Rs.100000/- 583923
2nd Prize Rs.7000/- 26581
3rd Prize Rs.3500/-
12683 16627 28319 45966 47228
55709 58080 70422 80987 82035
4th Prize Rs.200/-
0878 1046 1167 4049 6807 7081 8079
8467 8561 9816
5th Prize Rs.100/-
0402 1101 1437 1750 2761 4237 4679
4868 4912 9699
6th Prize Rs.50/-
0248 1618 3267 4704 6315 7630 9140
0350 1763 3366 4891 6410 7688 9295
0418 1826 3617 5023 6412 7695 9300
0500 1871 3666 5184 6906 7912 9471
0642 1983 3670 5236 7014 7950 9683
0701 2096 3803 5240 7030 8002 9821
0723 2219 3933 5559 7076 8250 9846
0919 2409 3942 5649 7085 8409 9862
1132 2509 3969 5791 7107 8580 9873
1159 2792 4153 5797 7259 8588 9875
1176 2903 4230 5961 7405 8646
1288 2926 4272 6176 7433 8697
1337 3006 4384 6202 7450 8947
1381 3104 4545 6204 7550 9013
1557 3145 4653 6230 7552 9104

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:30/12/23

DAY - ROSA SERIES Dr No:219
1st Prize Rs.100000/- 946164
2nd Prize Rs.7000/- 56825
3rd Prize Rs.3500/-
00884 10716 12073 13990 14461
16938 36331 53271 55146 75807
4th Prize Rs.200/-
0242 1386 3475 4604 5040 6001 7246
8772 8990 9053
5th Prize Rs.100/-
0315 1330 2131 3031 3109 4032 5226
6772 7721 8593
6th Prize Rs.50/-
0118 1106 3118 4321 5412 6388 8485
0187 1145 3353 4333 5478 6462 8693
0380 1151 3440 4463 5549 6675 8837
0401 1227 3485 4530 5592 6713 8853
0477 1471 3636 4590 5671 6850 9021
0568 1604 3890 4636 5701 6853 9024
0586 1616 3895 4838 5848 7041 9038
0667 1714 3931 4895 5860 7225 9178
0685 2050 3944 5002 5869 7326 9369
0739 2129 4004 5003 5885 7370 9863
0770 2248 4066 5048 6049 7430
0904 2410 4079 5059 6197 7972
0947 2480 4101 5101 6206 8100
1010 2646 4249 5110 6316 8197
1100 2752 4291 5183 6360 8436

DAY - DEAR SERIES Dr No:219
1st Prize Rs.100000/- 227542
2nd Prize Rs.7000/- 99994
3rd Prize Rs.3500/-
01991 17425 20874 32510 63221
64296 73660 82125 85605 97365
4th Prize Rs.200/-
0525 1950 3345 3727 3819 4038 5024
6682 7012 7888
5th Prize Rs.100/-
0458 1106 1864 2472 4666 6695 6794
8722 9047 9266
6th Prize Rs.50/-
0042 1232 2492 3735 5412 6744 8676
0143 1386 2654 3748 5480 6785 8715
0195 1513 2664 3953 5488 7125 9027
0302 1536 2743 3988 5685 7239 9101
0351 1566 2751 4086 5758 7456 9344
0382 1594 2910 4138 5783 7930 9417
0415 1841 2989 4185 5906 7950 9420
0564 1914 2998 4709 6010 7961 9511
0594 1921 3208 4742 6122 8102 9848
0802 1938 3231 4808 6178 8124 9849
0867 2086 3378 4817 6183 8365
0876 2163 3434 4889 6206 8417
0897 2236 3439 5023 6366 8595
1015 2255 3477 5050 6540 8638
1150 2305 3623 5101 6625 8667

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:30/12/23

DAY - THANGAM SERIES Dr No:219
1st Prize Rs.100000/- 632637
2nd Prize Rs.7000/- 16564
3rd Prize Rs.3500/-
02426 09301 11800 46159 57386
66583 68013 70367 77830 78652
4th Prize Rs.200/-
0293 3141 3532 4021 5505 6752 6898
6992 9106 9969
5th Prize Rs.100/-
0873 1246 1348 2435 4447 4450 4474
6099 7634 7785
6th Prize Rs.50/-
0012 1356 3390 4391 6098 7463 9502
0041 1547 3412 4394 6263 7767 9512
0153 1596 3519 4411 6341 7867 9537
0233 1909 3588 4437 6345 8061 9632
0245 2007 3751 4502 6362 8132 9670
0255 2208 3855 4863 6370 8147 9680
0573 2276 3869 5024 6504 8255 9784
0649 2328 3882 5074 6585 8554 9788
0700 2393 3897 5234 6642 8641 9938
0876 2422 3974 5675 6643 8799 9971
0973 2493 4077 5741 6669 8802
1046 2745 4084 5763 6848 8836
1072 2872 4129 5905 7049 8945
1118 2905 4357 5924 7293 9240
1229 3128 4387 5957 7382 9455

DAY - VAIRAM SERIES Dr No:78
1st Prize Rs.50000/- 417750
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
03576 17522 25446 26183 33368
34260 49907 57541 65563 92210
4th Prize Rs.200/-
1628 1657 2219 3139 4425 5094 8200
9062 9461 9811
5th Prize Rs.100/-
1050 1983 2288 3854 4218 4880 6160
8647 9956 9973
6th Prize Rs.50/-
0020 1156 2964 4311 5520 6968 8609
0150 1168 2978 4408 5579 7255 8682
0159 1184 3015 4436 5705 7447 8700
0163 1256 3069 4448 5835 7516 8753
0244 1348 3291 4534 6034 7692 8979
0716 1369 3409 4542 6060 7727 9269
0839 1575 3479 4615 6091 7820 9610
0858 1587 3580 4777 6103 7976 9623
0878 1871 3800 5038 6114 8044 9727
0924 1931 4036 5153 6128 8122 9867
0964 2510 4091 5172 6182 8127
0995 2672 4125 5307 6634 8270
1007 2699 4153 5438 6880 8378
1042 2782 4186 5491 6923 8385
1048 2788 4284 5502 6947 8607

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:30/12/23

DAY - NALLANERAM SERIES Dr No:219
1st Prize Rs.50000/- 715428
2nd Prize Rs.7000/- 62794
3rd Prize Rs.3500/-
34600 34959 37213 42073 48709
62179 67001 78337 82454 98346
4th Prize Rs.200/-
1285 1687 2168 2205 2531 2909 6779
7227 7932 8233
5th Prize Rs.100/-
1489 1519 1808 2618 4037 4096 4574
5913 6646 9522
6th Prize Rs.50/-
0027 1736 2991 4711 6264 7648 9346
0065 1783 3086 4798 6329 7788 9373
0117 1883 3238 4841 6411 7794 9542
0284 1946 3390 4881 6531 7861 9611
0413 2054 3471 4893 6550 7868 9763
0636 2098 3684 5102 6552 8150 9804
0674 2135 3691 5231 6559 8152 9813
0819 2403 3785 5272 6574 8244 9931
0896 2437 3893 5624 6631 8314 9935
0901 2617 4013 5735 6647 9018 9991
0905 2655 4203 5830 6751 9024
1088 2735 4344 5995 6847 9077
1106 2807 4437 6098 7004 9107
1298 2831 4452 6223 7127 9311
1671 2896 4528 6228 7390 9318

DAY - MANI SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863849
2nd Prize Rs.7000/- 57994
3rd Prize Rs.3500/-
00679 00908 02791 17243 19994
31734 59063 64088 76087 92827
4th Prize Rs.200/-
0231 0279 0614 1332 2339 3069 3751
6055 7091 9131
5th Prize Rs.100/-
0241 2050 2379 3779 5411 5485 6213
6261 6672 7804
6th Prize Rs.50/-
0132 1997 3759 5420 7111 8036 8979
0201 2117 3816 5619 7159 8124 9236
0321 2336 3859 5673 7198 8159 9292
0372 2465 3939 5706 7201 8244 9370
0447 2554 4252 5749 7230 8302 9499
0573 2603 4289 5827 7244 8324 9574
0694 2606 4298 5943 7253 8392 9702
0893 2720 4394 6057 7259 8398 9887
0931 2864 4430 6072 7287 8696 9911
1211 2940 4464 6103 7455 8726 9955
1405 3028 4495 6118 7541 8745
1544 3056 4537 6308 7865 8751
1729 3254 4643 6329 7915 8802
1868 3305 4756 6634 7931 8929
1974 3600 5058 6769 7944 8949

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:30/12/23

DAY - KUMARAN SERIES Dr No:219
1st Prize Rs.50000/- 823822
2nd Prize Rs.7000/- 53436
3rd Prize Rs.3500/-
04991 16986 19003 32462 51760
74938 79608 84112 85178 87905
4th Prize Rs.200/-
0788 2892 3340 4710 6015 6442 6583
6990 7180 9436
5th Prize Rs.100/-
2248 3559 3809 4574 4952 5660 7229
7992 9212 9215
6th Prize Rs.50/-
0083 1850 3171 5062 7100 8285 8852
0106 1896 3219 5591 7114 8463 8899
0243 1919 3252 5629 7178 8529 9011
0269 2168 3296 5671 7198 8542 9104
0407 2201 3500 5730 7241 8554 9182
0521 2244 3596 5810 7273 8560 9513
1111 2256 3598 5915 7441 8601 9702
1161 2432 3732 6020 7443 8606 9718
1196 2809 3800 6213 7510 8648 9777
1365 2848 4095 6271 7547 8678 9886
1368 2921 4266 6392 7563 8679
1390 2955 4495 6420 7606 8734
1644 2962 4560 6690 7720 8814
1743 2964 4679 6857 7945 8824
1831 3107 4709 7091 8175 8842

DAY - VISHNU SERIES Dr No:219
1st Prize Rs.50000/- 132644
2nd Prize Rs.7000/- 54574
3rd Prize Rs.3500/-
05863 11861 12939 15661 21621
26261 30093 43654 57736 80916
4th Prize Rs.200/-
0186 1589 3094 3997 4668 5490 5823
6694 8451 9679
5th Prize Rs.100/-
0618 0837 2315 3308 4297 4890 4947
5659 6256 9937
6th Prize Rs.50/-
0011 1208 3484 4830 6827 7936 9281
0044 1493 3696 5074 6922 7974 9395
0157 1507 3798 5469 7014 8026 9397
0254 1755 3848 5681 7062 8032 9621
0546 2101 3966 5691 7103 8191 9669
0568 2125 4171 5851 7222 8202 9691
0584 2133 4269 5879 7232 8215 9835
0605 2355 4277 6017 7369 8254 9861
0762 2628 4356 6074 7381 8381 9868
0836 2782 4372 6100 7482 8568 9878
0857 2982 4514 6135 7780 8577
1004 3031 4583 6309 7806 8678
1013 3340 4591 6372 7851 8761
1078 3368 4605 6434 7904 8805
1176 3433 4667 6693 7926 9012

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:30/12/23

SWARNALAXMI SERIES Dr No:219
1st Prize Rs.50000/- 153928
2nd Prize Rs.7000/- 97501
3rd Prize Rs.3500/-
18500 29418 31287 31810 42607
42981 64542 75441 86124 86916
4th Prize Rs.200/-
0060 0824 1362 3148 3757 5260 5836
8358 8820 8861
5th Prize Rs.100/-
2152 3783 3873 5055 5252 7105 9036
9636 9811 9938
6th Prize Rs.50/-
0034 2035 4105 5179 6217 7627 9060
0155 2133 4110 5246 6464 7662 9195
0542 2163 4135 5347 6558 7748 9331
0546 2256 4276 5531 6567 8028 9501
0554 2318 4343 5558 6595 8064 9506
0731 2411 4428 5562 6802 8246 9662
0784 2468 4484 5630 6846 8259 9682
0819 3042 4626 5650 6863 8334 9782
1015 3186 4726 5698 6950 8421 9895
1142 3361 4778 5702 6957 8440 9935
1220 3426 4795 5938 7048 8488
1446 3489 4829 5948 7050 8517
1546 4022 4843 5966 7287 8902
1805 4047 4890 6045 7512 8929
2017 4104 5166 6058 7564 8938

DAY - LION SERIES Dr No:78
1st Prize Rs.50000/- 863872
2nd Prize Rs.7000/- 39558
3rd Prize Rs.3500/-
17192 17726 28288 39806 41347
52436 63683 74856 85699 96987
4th Prize Rs.200/-
0484 0953 1088 2191 2260 2903 5516
5797 7699 9779
5th Prize Rs.100/-
0420 3220 3549 3564 3622 4154 6247
6502 8217 9126
6th Prize Rs.50/-
0139 1645 3722 5901 6968 7837 9341
0216 1880 3920 6070 6971 7913 9364
0347 2002 4110 6122 6982 7919 9394
0398 2220 4210 6299 7078 7979 9409
0450 2440 4312 6410 7092 8084 9535
0523 2876 4343 6413 7159 8266 9689
0596 3120 4382 6680 7249 8327 9775
0708 3229 4476 6713 7259 8471 9861
0748 3260 4704 6743 7427 8574 9890
0891 3312 4765 6801 7509 8595 9929
0955 3386 5016 6802 7612 8640
1164 3412 5126 6807 7651 8787
1373 3444 5278 6830 7719 8970
1423 3534 5510 6833 7734 9143
1474 3636 5595 6912 7798 9247

# వెలుగులు తెస్తా

తోందన్నారు. సిఎం జగన్ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వైఎస్సార్సీ మునిగేనావ అని ఇక కోలుకునే పరిస్థితి లేదన్నారు. తాను తన జీవితంలో ఎక్కడా తప్పులు చేయలేదని, రాజకీయాన్ని వ్యాపారం చేయలేదని పేర్కొన్నారు. సిఎం జగన్ నిద్రలేస్తే అబద్ధాలు చెబుతారని, ఆ పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలది కూడా అదే పని అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో సామాన్యులకు భద్రత కరువైందని నాలుగున్నర ఏళ్లుగా ప్రజల్ని ఏడ్పించారన్నారు. ప్రభుత్వ స్కూళ్ల భవనాలకు రంగులు వేయడం విద్యావిప్లవం కాదని చంద్రబాబుపేర్కొన్నారు. సిఎం జగన్ బటన్ నొక్కుడులో చిదంబర రహస్యం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. బటన్ నొక్కితే సాక్షి పత్రికకు అడ్వర్‌టైజ్‌మెంట్లు వెళ్తాయని వ్యాఖ్యానించారు. జాబ్ కేలండర్ ఏమైందని ప్రశ్నించారు. సంక్షేమ హాస్టళ్లలో బెడ్లు లేని దుస్థితి నెలకొందన్నారు. ఇలాంటి దద్దమ్మ ప్రభుత్వాన్ని తన జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, కన్వీనర్ ఆర్.చంద్ర శేఖర్, రాష్ట్రనేతలు డా॥బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, నేతలు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సాంబశివం, డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, శాంతారాం, కన్నన్, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరిన సీట్ల రగడ

సారి చర్చించి ఫైనల్‌గా జాబితా రూపొందించాలని సిఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా శనివారం పులువురు రీజినల్ కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలను తాడేపల్లి రావాలని జగన్ నుంచి పిలుపుఅందింది. పలు స్థానాల్లో ఇంచార్జీల మార్పులపై సిఎం జగన్ మరోసారి అభిప్రాయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఆయా రీజినల్ కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలతో సిఎం జగన్ విడివిడిగా సమావేశం అయి. సమాచారాన్ని సేకరించనున్నారు. ఆ తర్వాత తుది నిర్ణయానికి రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల ఇన్‌చార్జిలను ఖరారు చేసిన సిఎం జగన్. అప్పటి నుంచి ఇతర స్థానాలపైనా కసరత్తు చేస్తున్నారు. కొంతమందిని వేరే చోటకు పంపి. మరికొందరికి సీటు ఇవ్వకుండా కొత్తవారికి ఛాన్స్ ఇస్తున్నా తాజాగా సుమారు 50,60 స్థానాలకు సంబంధించి సీఎం జగన్ క్లారిటీకి వచ్చినట్లు వైఎస్సార్సీ శ్రేణుల్లో చర్చ జరుగుతుండటంతో పలువురు అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. మొదటి విడతలో 11 స్థానాల్లో అభ్యర్థులను మార్చిన జగన్ ఒకట్రెండు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలకు సంబంధించిన మార్పులు చేర్పులపై కసరత్తు కంప్లీట్ చేశారంటూ వార్తలొచ్చాయి. అందులోనూ 35 స్థానాలపై క్లారిటీ రావడంతో ఏ క్షణమైనా రెండో జాబితా విడుదల చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అయితే మరోసారి కోఆర్డినేటర్లతో చర్చించి ఫైనల్ నిర్ణయం తీసుకోవాలని పార్టీ అధినేత సిఎం జగన్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల మార్పులు చేర్పులపై నేతల అభిప్రాయాలు తీసుకుని ఇన్‌చార్జ్‌లను ఖరారు చేయనున్నారు. అభిప్రాయాల సేకరణ అనంతరం ఏ క్షణమైనా వైఎస్సార్సీ ఇన్‌చార్జుల రెండో లిస్ట్ విడుదలయ్యే అవకాశం ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నిన్న విడుదలవుతుందనుకున్న రెండో లిస్టు విడుదల సోమవారానికి వాయిదా వేసారంటున్నారు. ఏదీ ఏమైన్పటికి తాజా పరిణామాలో మంత్రి రోజాతో పాటు ఇతర మంత్రుల్లో దాదాపు 85శాతం మందికి వారి సిట్టింగ్ సీటులోనే స్థానం దక్కుతుందంటున్నారు.బందరు పార్లమెంటు బరిలో మొదట పెనమలూరు ఎంఎల్‌ఏ కొలుసు పార్థసారధి లేదా జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను నిలపాలనుకున్న సిఎం జగన్ ఆ సీటు సిట్టింగ్ ఎంపీ వల్లభనేని శౌరికే ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. నందిగామ శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావుకు సీటు మారుతుందనే ప్రచారం జరిగినా అది నిజం కాదంటున్నారు.ఆయన తమ్ముడి అరుణ్‌కుమార్ విజయవాడ ఎంపీ టిక్కెట్టు ఇస్తున్నందున జగన్ ఆపుతారనే ప్రచారం జరిగింది. ముఖ్యమంత్రి అంగరక్షక సిబ్బందిపై అధికారిగా ఉన్న కంచికచర్ల ప్రాంతానికి చెందిన వ్యక్తి క్రియాశీలక రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారనే విమర్శలు అధికంగా ఉన్నాయి.మంత్రి నాగార్జున,ఆదిమూలపు సురేష్‌తో సహా పలువురు ఎస్సీ నియోజకవర్గాల ఎంఎల్‌ఏలు నేరుగా సీఎం జగన్ దగ్గర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఆ అధికారి నందిగామ నియోజకవర్గ సామాజిక సమీకరణలతో ఆలోచించకుండా అక్కడ బలీయంగా ఉన్న తన మరదలు/మేనకోడలు కీర్తిసౌజన్యకు ఎంఎల్‌ఏ సీటు ఇవ్వాలనే ప్రతిపాదన తెచ్చారనే కథనం ప్రచారంలో ఉంది. మైలవరం ఎంఎల్‌ఏ టిక్కెట్లు వసంత కృష్ణప్రసాద్‌కే కేటాయించారు. ముఖ్యమంత్రి అంతరంగిక వ్యవహారాల ఇన్‌చార్జి, ఎంఎల్‌సీ తలశిల సీతారామ్ ఎంఎల్‌ఏ సీటు వద్దని చెప్పినట్లు సమాచారం.వచ్చే ఎన్నికల్లో మంత్రి విశ్వరూప్‌కు ఈ సారి సీటు దక్కకున్నా,ఆయన కుమారుడిని రంగంలో దింపుతున్నారు.మచిలీపట్టణంలో టిడిపి అభ్యర్థిని బట్టి పేర్నినాని గాని,ఆయన కుమారుడు కిట్టుగాని పోటీ చేసే అవకాశం ఉంది.ఇక ప్రకాశం జిల్లాలో దాదాపు అన్ని నియోజకవర్గాలో తన అనుకూల అభ్యర్దులకు సీట్లు ఇవ్వాలని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి సీఎం జగన్ దగ్గర చెప్పినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 31-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చవితి ఉ.11.56, మఖ పూర్తి,
వ.రా.7.09-8.56,
దు.సా.4.15-4.59, పూర్వాషాఢ కార్తె
శుభసమయం ఉ.7.00-7.45
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వారఫలం

**మేషం :** సంతకాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. విలక్షణమైన శైలిని కనబరుస్తారు.

**వృషభం :** ఆదాయ, వ్యయాలు, కొనుగోలు అమ్మకాలు క్రమపద్ధతిలో ఉంటాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**మిథునం :** ఎగుమతి, దిగుమతి వ్యాపారాలకు సంబంధించి లాభాలను అందుకోగలు గుతారు.

**కర్కాటకం :** ముఖ్యమైన కార్యక్రమాలకు గాను తేదీలు ఖరారు చేసుకుంటారు.

**సింహం :** ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ మిత్ర వర్గం వలన లాభపడతారు. శుభవార్తాశ్రవణం.

**కన్య :** లౌక్యంగా పనులను చక్కబెట్టుకోగలుగుతారు. సౌమ్యంగా వ్యవహరిస్తారు.

**తుల :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూల ఫలితాలను అందుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** ఎదుటివారి మనోభావాలను చక్కగా అర్థం చేసుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** చాలా విషయాలలో ప్రత్యేకతను సంతరించుకుంటారు. హడావుడిగా కాలాన్ని గడుపుతారు.

**మకరం :** ఆర్థిక వ్యవహారాలు అనుకూలిస్తాయి. మాటమీద నిలబడే వ్యక్తిగా కొనియాడబడతారు.

**కుంభం :** అనూహ్యమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. లాభించేవిగా ఉంటాయి.

**మీనం :** మీలోని మిత భాషిత్వం, ప్రియభాషిత్వం ఉపకరిస్తాయి. స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

31-12Pg3exHMNWJQEK:Layout 1 1/1/02 6:22 AM Page 1



# శ్రీకాళహస్తిలో సంకటహార చతుర్దశి హోమాలు



: అంజంజి వినాయకుని ఆలయం వద్ద సంకట హార చతుర్ధశి పూజలు పాల్గొన్న చైర్మెన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపధ్యంలో శనివారం సంకటహార చతుర్ధశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

**సంకట హార చతుర్ధశి పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపధ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. శనివారం సంకట హార చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది. ఈ నేపధ్యంలో మంగళవారం సంకట హార చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు.

తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు. ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను ప్రధానర్చకులు కరుణాకర్ గురుకుల్, అలయ పౌరోహితులు అర్ధగిరిశర్మ, చరణ్‌శర్మ, రాఖీశర్మ, శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించి న్యాయం చేయండి

## - సిఎం జగన్‌కు నారా లోకేష్ లేఖ



**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే సొమ్ములు చెల్లించి వారికి న్యాయం చేయాలని కోరుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాసిన లేఖలో విజ్ఞప్తిచేశారు. లేఖ సారాంశం ఇలా ఉంది.. మీరు ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అగ్రిగోల్డ్ విషయంలో మా టిడిపి ప్రభుత్వంపైనా, నాపైనా చేసిన ఆరోపణలు, చిమ్మిన విషయం మీరు మర్చిపోయిఉంటారని పేర్కొన్నారు. నాటి సిఎం వైఎస్ పాలనలో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే స్కాం చేసిందన్నారు.. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చాక అగ్రిగోల్డ్ ఆస్తులు 21 వేల ఎకరాలు అటాచ్ చేసి, యాజమాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితులకు న్యాయంచేసిందని పేర్కొన్నారు. అయినా మాపై తప్పుడు ఆరోపణలు చేశారని తెలిపారు. ప్రతిపనేతగా హామీలిచ్చి, గద్దెనెక్కా మీరు చేసిన మోసంతో రోడ్డునపడిన అగ్రిగోల్‌నడ బాధితులు యువగళం పాదయాత్రలో నన్ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చినవారం రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితులకు ఇస్తామన్న సొమ్ములేవీ? అని ప్రశ్నించారు.. మా టిడిపి ప్రభుత్వం డిపాజిటర్లకి ఇవ్వటానికి సిద్ధంచేసిన రూ.250 కోట్లు పంపిణీ చేయకుండా అడ్డుకుని, తీరా అదే సొమ్ములో 14 కోట్లు తగ్గించి, 22 వారాల తర్వాత రూ.236 కోట్లే పంపిణీ చేసి చేతులు దులుపుకున్న మీ తీరుతో బాధితులు మరింత బాధపడ్డారని పేర్కొన్నారు. మానవత్వంతో పనిచేసే ప్రభుత్వం అని ప్రచారం చేసుకున్న మీ పాలనలో చనిపోయిన 600 మంది అగ్రిగోల్డ్ బాధితుల్లో ఏ ఒక్కరి కుటుంబానికైనా ఇస్తానన్న రూ.10లక్షల పరిహారం ఇచ్చారా? అని ప్రశ్నించారు..కనీసం పరామర్శ చేశారా? అని పేర్కొన్నారు. 2014-19 మధ్యల బలవన్మరణాలకు పాల్పడిన 142మంది అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలకు 5లక్షల వరకూ ఎక్స్‌గ్రేషియో నాటి మా టిడిపి ప్రభుత్వం అందించిందని తెలిపారు... అగ్రిగోల్డ్ ఆస్తులు అటాచ్ చేసిన టిడిపి ప్రభుత్వంపై మీరు చేయని ఆరోపణ లేదని పేర్కొన్నారు. నేను అగ్రిగోల్డ్ భూములు కొట్టేశానని, బరితెగించి రాయించారని, మీరు సిఎం అయి ఐదేళ్లయినా అగ్రిగోల్డ్‌కు చెందిన ఒక్క సెంటు ఆస్తి అయినా అటాచ్ చేయలేదు ఎందుకు అని ప్రశ్నించారు..అగ్రిగోల్డ్ ఆస్తులపై మీరు, మీ అనుచరగణం కన్నేసి దక్కించుకోవటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, అగ్రిగోల్డ్ బాధితులు తీవ్రాందోళనలో ఉన్నారని లోకేష్ తన లేఖలో పేర్కొన్నారు. ఇప్పటికీ ఇంకా మిగిలిన 10లక్షలకు పైగా అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు మీరు దిగేలోగానైనా వారికి రావాల్సిన రూ.3080 కోట్లను చెల్లించి న్యాయంచేయాలని కోరుతున్నానన్నారు.

# బిటెక్ రవికి ప్రాణహాని ఉంది సెక్యూరిటీని పునరుద్ధరించండి

## - డిజిపికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేత బీటెక్ రవికి సెక్యూరిటీ తొలగించటంపై తాము అభ్యంతరం వ్యక్తంచేస్తున్నామని, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు శనివారం డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.. ఎమ్మెల్సీ పదవీకాలం పూర్తయిందనే నెపంతో రవికి సెక్యూరిటీ తొలగించటం తగదని పేర్కొన్నారు. బీటెక్ రవికి ప్రాణహాని ఉందని, 2006లో రవి మామ ఎం,రామచంద్రారెడ్డి కజిన్ పి.రామచంద్రారెడ్డిలను అతి దారుణంగా హత్యచేశారని, అప్పటి నుంచి బీటెక్ రవికి నాటి ప్రభుత్వం వన్‌ప్లస్‌వన్ సెక్యూరిటీ కల్పించిందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పదవి చేపట్టిన నాటి నుంచి సెక్యూరిటీని టుప్లస్‌టుకు పెంచారన్నారు. బీటెక్ రవికి తనరాజకీయ ప్రత్యర్థులు, సంఘవిద్రోహ శక్తుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుల కోసం అర్థంలేని కారణాలతో రవి సెక్యూరిటీని తొలగించిందన్నారు. 2023 మార్చిలోజరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలోనూ రవి వాహన శ్రేణిపై దాడి జరిగిందని గుర్తుచేశారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాధించిన గురుకుల గిరిజన విద్యార్థినులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానాన్ని సాదించారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో విజయనగరం జిల్లా పి.కోనవలస గురుకుల కళాశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రంలో గల నాలుగు జోన్ల పరిధిలో ఉన్న 750 గిరిజన సంక్షేమ గురుకుల ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందినసుమారు 1,000 మంది విద్యార్థులు వివిధ రకాల క్రీడల్లో పోటీకి తలపడ్డారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్ పోటీలో విసన్నపేటకు చెందిన వారితో ఫైనల్ పోటీకి తలపడి ద్వితీయస్థానాన్ని సాదించారని పిడి అచ్చియ్యమ్మ తెలిపారు. 30 తేదీన జరిగిన బహుమతులు ప్రధానోత్సవంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ శంకరరావు, టీచర్ల ఎమ్మెల్సీ వర్మ, పార్వతీపురం ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్ చేతులు మీదుగా షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను అందు కున్నారు. విద్యార్థినులు, పిడి అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు అభినం దనలు తెలిపారు. ఉపాధ్యాయులు వీర బాబు, సత్తి బాబు, విజయ్‌కుమార్, రవి కుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్‌బాబు, అరుణ, శాంతి, దత్తు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినులకు మెడల్స్



పి.కోనవలసలో జరిగిన అండర్.19 పోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ బాలికల కళాశాల విద్యార్థినులు పరుగుపందెంలు, లాగ్‌జంప్ మెడల్స్‌ను పొందారని ప్రిన్సిపాల్ సలోమి అన్నారు. 800 మీటర్లు పరుగు పందెంలో విద్యార్థిని యం.రాణి, 400 మీటర్లు పందెంలో జి.భవాని, 200 మీటర్లు పందెంలో విద్యార్థిని మణికుమారి, లాంగ్‌జంప్‌లో లక్ష్మీప్రసన్న ప్రతిభ చాటి మెడల్స్‌ను పొందారని పిడి సంతోషికుమారి తెలిపారు.

# నిరుపేద భక్తుల విడిది కోసం రాజగోపురం పక్కన రూ.70లక్షలతో షెడ్లు



కొత్తషెడ్డుల నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న చైర్మెన్ అధికారులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి తండోపతండాలుగా కదలి వస్తున్న నిరుపేద, మధ్యతరగతి భక్తులు రాత్రి వేళల్లో కునుకు తీయటానికి సదుపాయం కల్పిస్తున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఈమేరకు రాజగోపురం పక్కన గతంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా భవనం ఉన్న చోట స్థలం పరిశీలించినట్లు తెలిపారు. ఈ షెడ్డులు రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు సెద తీరటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాక ఇక్కడే కాలకృత్యాలు తీర్చుకోవటానికి మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి స్థలం పరిశీలించారు. ఇక్కడ నిర్మాణాల కోసం అంచనా ప్రతిపాదనలు రూపొందించినట్లు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రోజు రోజుకు భక్తుల సంఖ్య పెరుగుతుంది. అయితే రాత్రి వచ్చే భక్తులను ముఖ్యంగా శని, ఆదివారాల్లో స్థానిక లాడ్జీల యజమానులు కొందరు, దళారులు నిలువుదోపిడి చేస్తున్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. రూ.70లక్షలతో రెండు షెడ్డులు నిర్మిస్తున్నట్లు వివరించారు. రాజగోపురం పక్కన పాత స్టేట్‌బ్యాంకు ఉన్న స్థలంలో 120క60 కొలతలతో రూ.45లక్షలతో పెద్ద షెడ్డును నిర్మించనున్నారు. అలాగే సమీపంలో శ్రీరాముల వరి మందిరం ఎదురుగా సుమారు రూ.10లక్షలతో 23 టాయిలెట్లు నిర్మించనున్నట్లు వివరించారు. రాబోవు శివరాత్రిని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు సూచించారు. వీటిని మహాశివరాత్రి లోపల పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**వాహనాల మండపం పూర్తికి చర్యలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం నిర్మాణానికి శివరాత్రి లోపల పూర్తి చేసి ప్రారంభించి పురాతన కాలంలా ఆ మండపంలోనే స్వామి అమ్మవార్లను ప్రతిష్టించి పూజలు జరిపి వాహనాలపై పంచమూర్తులను ప్రతిష్టించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మండపం నిర్మాణంలో చాలా జాప్యం జరిగిందని అయితే తాను సంబంధిత కాంట్రాక్టర్‌తో చర్చలు జరిపి మహాశివరాత్రి లోపల పూర్తి చేయకుంటే కాంట్రక్టు రద్దు చేయటమే కాకుండా బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించటంతో శ్లాబ్ వేయటానికి కార్మికులను సిద్ధం చేసినట్లు అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. దేవస్థానంకు సంబంధించిన పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించినట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనల్లో ఇంజనీరింగ్ విభాగానికి చెందిన శివకిషోర్, బాలాజి, ప్రతాప్, స్థపతి కుమార్ దేవస్థానం సిబ్బంది పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్లు గుమ్మడి బాలకృష్ణయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

## - అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాత వార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 తేదీల్లో శ్రీ రాజరాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు కేంద్ర పర్యాటక సాంస్కృతిక శాఖామాత్యులు కిషన్‌రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజులు తెలిపారు. జనవరి 5 ఉదయం 10గంటలకు జరిగే తెలుగు మహా సభలకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మహా సభలను ప్రారంభించి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డాక్టర్ గజల్ శ్రీనివాస్ తెలిపారు.

# రైతులకు అండగా కిసాన్‌మోర్చా

## జాతీయ అధ్యక్షుడు రాజ్‌కుమార్



రైతు సమస్యలపై కాసాన్‌మోర్చా జాతీయఅధ్యక్షునికి వినతి పత్రం అందిస్తున్న రైతులు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 30, ప్రభాతవార్త :** రైతాంగానికి బిజెపి కిస్సాన్‌మోర్చా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కిస్సాన్‌మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్‌కుమార్ చాహర్ భరోసా ఇచ్చారు. కిస్సాన్‌మోర్చా రాష్ట్రకార్యవర్గ సమావేశం శనివారం ఉదయం గన్నవరంలో రాష్ట్రఅధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, రైతులు తమ సమస్యలను జాతీయ అధ్యక్షునికి వివరించారు. చిత్తూరు జిల్లాకు చెందిన చెరకురైతు తాము పండిచింన చెరకును స్థానికంగా ఉన్న పరిశ్రమ నగదు చెల్లింపుల్లో జాప్యం చేస్తుండటంతో తమిళనాడుకు తరలించి తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుందని ఇంతజరుగుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రప్రభుత్వ వైఖరి వల్ల ఆక్వారైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రాష్ట్రప్రభుత్వం దళారులను ప్రోత్సహిసు _ందని ఆరోపించారు. మామిడి, పత్తి, మిరప, వరి తదితర పంటలు సాగుచేసే రైతులు ఆర్థికంగా నష్టాలపాలవుతున్నారని సమావేశంలో ఏకరువు పెట్టారు. వీటిపై స్పందించిన బిజెపి రాష్ట్రఅధ్యక్షులు దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ రైతాంగ సమస్యలను కిస్సాన్‌మోర్చా కేంద్రమంత్రుల దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తుందని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవటంలేదన్నారు. ఆక్వారంగానికి యూనిట్ విద్యుత్ రూపాయిన్నరకే ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని మర్చిపోయారని ఎద్దేవా చేసారు. కిస్సాన్‌మోర్చా జాతీయఅధ్యక్షులు రాజ్‌కుమార్ చాహర్ వైసిపి ప్రభుత్వం రైతువ్యతిరేక ప్రభుత్వమని అభివర్ణించారు. రైతుల సమస్యలపై కిస్సాన్‌మోర్చా చేసిన పోరాటాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. తుఫాన్‌వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని, రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు రూ.10లక్షలు ఆర్థికసాయం ఇవ్వాలని, సాగునీటి ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలని, తదితర సతమస్యలు పరిష్కరించాలంటూ తీర్మానాలు చేసారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయనాయకులకు వినతపత్రం అందచేసారు. ఈకార్యక్రమంలో కిస్సాన్‌మోర్చా రాష్ట్ర ఇన్‌చార్జీ భారత్‌మోహన్, జాతీయ ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, సీనియర్‌నేత యడ్లపాటి రఘునాథబాబు, బిజెపి రాష్ట్రకార్యదర్శి మట్టా ప్రసాద్, తుమ్మల అంజిబాబు పాల్గొన్నారు.



# కాకినాడలో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులే గెలవాలి

## - జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

## - నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిలతో భేటీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థులే అత్యధిక మెజార్టీతో గెలుపొందే విధంగా సమయాత్తం కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి నేతలకు సూచించారు. కాకినాడలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని నియోజకవర్గ టిడిపి ఇంచార్జిలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి భేటి అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ వారిని నియోజక వర్గాల వారీగా పరిచయం చేసుకుని అక్కడ పార్టీ బలాబలాలు తదితర వివరాలను అడిగి తెల్సుకున్నట్లు సమాచారం. పవన్ కళ్యాణ్‌ను కలిసిన వారిలో మాజీ ఉప ముఖ్యమంత్రి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి జ్యోతుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పిఠాపురం టిడిపి ఇంచార్జి ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, కాకినాడ సిటీ ఇంచార్జి వనమాడి కొండబాబు, కాకినాడ రూరల్ ఇంచార్జి పిల్లి అనంతలక్ష్మిలు ఉన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధి పనులు

## - పలు రైళ్ల రద్దు - మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 30 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, గుంటూరు డివిజన్‌లలలో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లను రద్దు చేశారు. అలాగే మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో తిరిగే తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07659 /07582 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, కాట్పాడి-జోనల్ పేట కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను జనవరి 01 నుంచి 28 వరకు రద్దు చేశారు. విల్లుపురం-తిరుపతి-విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53 విల్లుపురం ఎక్స్‌ప్రెస్‌జనవరి 01 నుంచి 28 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. అలాగే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మ ఆర్గం అభివృద్ధి పనుల కారణంగా గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17228 ఎక్స్‌ప్రెస్‌ను జనవరి 01 నుంచి 14 వరకు, డోన్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌లను జనవరి 02 నుంచి 15 వరకు రద్దు చేశారు.

# ఆదాయాలు పెరుగుతున్నాయి! ఆశించినంత అభివృద్ధిలేదు!

## ప్రతిపాదనలే తప్ప అనుమతులేవి?

## కమిషనర్‌కు మొరబెట్టుకున్న నాయకులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయాభివృద్ధికి సంబంధించిన ఎన్నో ప్రతిపాదనలు మీ కార్యాలయంలో కునుకు తీస్తున్నాయి. గతంలో మీరు వచ్చినపుడల్లా మీ దృష్టికి తెస్తున్నామని దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మొరబెట్టుకున్నారు. శనివారం దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వచ్చారు. వారికి నాయకులు ఘనస్వాగతం పలికి కమిషనర్ కార్యాలయంలో ముందుకు సాగని ఫైళ్ళకు సంబంధించి విన్నవించారు. తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రాల్లో శ్రీకాళహస్తికి ఎంతో పేరు ప్రతిష్టలున్నాయి. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం ఆదాయాలు రాహుకేతుదోష నివారణ పూజలతో సుమారు 2వందల కోట్లకు పెరిగింది. శ్రీకాళహస్తీశ్వరాలయ అభివృద్ధికి సంబంధించి ఎన్నో ప్రతిపాదనలు పంపామని ఆయన దృష్టికి తెచ్చారు. తాము అభివృద్ధిని పరుగులు తీయించాలని ప్రతిపాదనలు రూపొందించి కమిషనర్ కార్యాలయానికి పంపుతున్నాము. కానీ అక్కడ నుంచి అనుమతులు లభించటం లేదు. ఈ సమస్యకు సంబంధించి మూడు సార్లు మీరు వచ్చినపుడు విన్నవించామని కమిషనర్‌కు వివరించారు.

**మాస్టర్‌ప్లాన్ అచరణప్రతిపాదనలు, పరిశీలనలకే సరి:** శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున మాస్టర్ ప్లాన్‌ను 2016లో ప్రతిపాదించారు. దీనికన్నా వెనుక ప్రతిపాదించిన కాణిపాకం మాస్టర్ అమలు జరిగి పుణ్యక్షేత్రం రూపు రేఖలు మారిపోయాయి. భక్తులకు సకల సదుపాయాలు కల్గినాయి. కానీ శ్రీకాళహస్తి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి భక్తులు సమర్పించిన నిధులు సుమారు రూ.వంద కోట్లు వెచ్చించి భూసేకరణ గావించారు. కానీ ఒక భవనం సేకరణ కోసం సుమారు ఏడు సంవత్సరాలుగా అమలుకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉందని నాయకులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఒక భవనం యజమాని ప్రస్తుతం ఒక గజం స్థలంకు రూ.1.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అంశాన్ని ఇక్కడి దేవాదాయశాఖ అధికారులు మీ కార్యాలయానికి పంపారు. కానీ ఫైల్ అక్కడే కునుకు తీస్తుంది. ఇక మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి గత ప్రభుత్వం రూపొందించిన కన్సల్టెంట్ ప్రతిపాదనలను పక్కన పెట్టారు. కొత్తగా రాష్ట్ర వ్యాప్తంగా ద్రోణ కన్సల్టెంట్స్ 'కు అప్పగించారు. వారితో మంత్రి భేటి కావాల్సి ఉంది. కానీ ఏళ్ళు గడుస్తున్నా అతీగతి లేదని కమిషనర్ సత్యనారాయణకు వివరించారు.

**శివం టు శివం రోడ్డు వేస్తే ఎంతో ప్రయోజనం:** శ్రీకాళహస్తీశ్వరాలయం పలు రోడ్లుకు సంబంధించి ప్రతిపాదించాము. కైలాసగిరి చుట్టు రోడ్డు నిర్మాణంలో భాగంగా కొంత భాగం రూ.21కోట్లతో సిమెంటు రోడ్డును నిర్మించారు. ఇంక సుమారు 5కిలోమీటర్ల రోడ్డును నిర్మించాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము. అలాగే శివా టు శివారోడ్డు నిర్మాణానికి రూ.40 కోట్లతో ప్రతిపాదించాము. కానీ అనుమతి లభించలేదని వివరించారు. సుబ్రమణ్యం స్వామి కొండ వద్ద మూడుఇళ్ళను దేవస్థానం సేకరించుటకు నిధుల చెల్లింపుకు ప్రతిపాదించి ఏడాదిన్నర దాటినా కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి లభించలేదు. బట్టర్‌ప్లై లైట్ల ఫైల్‌పంపాము. ఏ పనికి సంబంధించిన ప్రతిపాదనలు పంపినా మీ కార్యాలయం నుంచి అనుమతి రావటం లేదని మొరబెట్టుకున్నారు. ఆలయానికి కోట్లలో ఆదాయాలు వస్తున్నాయని కానీ అభివృద్ధి ఫైళ్ల కదలటం లేదని కమిషనర్‌కు వివరించారు. వెంటనే అనుమతులు ఇవ్వటానికి పరిశీలిస్తామని కమిషనర్ సత్యనారాయణ భరోసా ఇచ్చారు.

**కదలనినాయకులు:** శ్రీకాళహస్తికి చెందిన నాయకులు కమిషనర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపి చేతులు దులుపుకుంటున్నారు. బహిరంగ సభల్లో అభివృద్ధికి సంబంధించి జనానికి అరచేతిలో స్వర్గం చూపుతున్నారు. కానీ కమిషనర్ కార్యాలయానికి ఫైళ్ళు పంపి చేతులు దులుపు కుంటున్నారు. కాళహస్తి గడప దాటకుండా పనులు జరగాలంటే నేడు సాధ్యమా? అని పరిశీలకులు చర్చించుకుంటున్నారు. నిధులుండి కూడా అభివృద్ధికి నోచుకోని దుస్థితి శ్రీకాళహస్తీశ్వరునికి చోటు చేసుకుంది.

# కాంగ్రెస్‌కు కలిసొచ్చిన 2023

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

గడిచిపోతున్న 2023 సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో అనేక అద్భుతాలకు అవకాశం కల్పించింది. అందులో అధికార మార్పు గురించి చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా ఉన్నాయి. ఇటీవల ఎల్‌బి స్టేడియంలో ప్రభుత్వం తరపున క్రిస్మస్ డే వేడుకల సందర్భంగా నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మిరాకిల్ ప్రస్తావన చేశారు. క్రిస్మస్ పండుగల వేళ క్రిస్టియన్ల జీవితాలలో మిరాకిల్ జరుగుతుందని విశ్వాసం. అందుకనే క్రిస్మస్ పండుగకు ప్రపంచమంతా ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా చాలా ప్రాధాన్యతను ఇస్తాయి. వాస్తవంగానే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మిరాకిల్ జరిగిందని చెప్పవచ్చు. ఎన్నికల సమయంలో తాను చెప్పినట్లుగానే ఫలితాలు వచ్చాయని, మిరాకిల్ జరిగిందని సిఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ కోరుకున్నట్లుగానే ప్రజలు మార్పును కోరుకున్నారు. మార్పు కావాలి. కాంగ్రెస్ రావాలి అన్నదే జరిగింది. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అనూహ్యంగానే ముందు వరుసలోకి వచ్చింది. 2023 అనేది కాంగ్రెస్‌కు పూర్తిగా కలిసొచ్చింది. అత్యల్ప స్థాయిలో ఉన్న కాంగ్రెస్‌కు అద్భుత స్థాయి వచ్చింది. ఈ పరిణామం జాతీయ రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. జాతీయ స్థాయి రాజకీయాల్లో వెళ్లాలనుకున్న బిఆర్‌ఎస్‌ను తెలంగాణలో చతికిలపడేలా చేసింది. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లేందుకు టిఆర్‌ఎస్‌ను కాస్త బిఆర్‌ఎస్‌ను మార్చుకోవడం వల్ల అత్యధిక నష్టమే జరిగింది. పరువుతో కూడిన సంఖ్యతో బిఆర్‌ఎస్ విపక్షంలో కూర్చున్నప్పటికీ, ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్లిపోతారనే ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా సింగరేణి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ మద్దతు కార్మిక సంఘం పూర్తిగా చిత్తుగా ఓడిపోయింది. భవిష్యత్తులో జరిగే పార్లమెంట్‌ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకోకపోతే బిఆర్‌ఎస్ ఉనికికే ప్రమాదం ఏర్పడనుంది. అయితే కాంగ్రెస్‌కు 2023 కలిసి రావడానికి అనేక కారణాలున్నాయి. అధికారంలోకి వచ్చేంత స్థాయిలో 64సీట్లు గెలువడానికి ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ప్రజలు బిఆర్‌ఎస్‌ను తీవ్రంగా వ్యతిరేకించడం ఒక కారణమైతే, సీట్లకు అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో కీలకమైంది. ఏ మాత్రం అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వహించలేదు. చాలా ముందస్తుగా బిఆర్‌ఎస్ టిక్కెట్లు ప్రకటించడంతో పాటు సిట్టింగ్‌లను మార్చకపోవడం ఆపార్టీకి తీరని నష్టం చేసింది. అదే కాంగ్రెస్ ఇతరపార్టీల నుంచి వలసొచ్చిన నేతల కోసం ఎదురు చూస్తూ, సొంతపార్టీలో ఎంతమంది అభ్యర్థులు అర్హులో పరిశీలన చేస్తూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహించింది. అభ్యర్థుల దరఖాస్తు ఫారాలనుఅమ్ముకాలు పెట్టి ఆశావాహులను కొంత వరకు కంట్రోల్ చేసుకుంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకుని సర్వేల ఆధారంగానే కసరత్తు చేసింది. గెలుపు గుర్రాలకే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చింది. అధిష్ఠానంలో కొందరు నేతలు,రాష్ట్రంలో అగ్రనేతల వత్తిడి కారణంగా కొన్ని టిక్కెట్లు గెలుపు స్థోమత లేనివారికి ఇవ్వడం వల్ల కొన్నిసీట్లు కోల్పోవాల్సి వచ్చింది. చేయిగుర్తుమీదనే గెలిచే అవకాశాలు ఎక్కువగానే ఉన్నా, అభ్యర్థిత్వాలు బాగా లేనందున పలుసీట్లు ఓడిపోయారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ స్వల్ప సీట్లనే సాధించింది. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే కాంగ్రెస్‌కు అత్యధిక సీట్లు రావడం వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మొత్తంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేపాయి. మార్పుకావాలి-కాంగ్రెస్ రావాలి అని జనంలోకి వెళ్లినహస్తం పార్టీ పగ్గాలు చేజిక్కించుకుంది. నవంబర్ 30న పోలింగ్ జరగ్గా, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయి. డిసెంబర్ 7న కొత్త ప్రభుత్వం ఏర్పడింది. అదే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు12మంది మంత్రులు కొలువు దీరారు. ఆరు గ్యారంటీలు, మార్పు నినాదంతో బరిలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిద్దామని భావించిన గులాబీదళం ఆశలపై నీళ్లు చల్లింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి నుంచి దాదాపు 57 మంది అభ్యర్థులు తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల బరిలోదిగి విజయకేతనం ఎగురవేశారు. ఇదివరకు రాజకీయాలతో అంతగా సంబంధాలు లేకపోయినా తొలి ఎన్నికల్లోనే సత్తా చాటారు. తమకంటే సీనియర్లతో పోటీపడి ఈ ఎన్నికల్లో భారీమెజారిటీతో గెలుపు బావుట ఎగురవేశారు. 2023అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల నుంచి మొత్తం 33మంది మహిళలు పోటీచేయగా, వారిలో 10మంది మహిళలు గెలిచారు. మొత్తం 119 స్థానాలకుగాను కాంగ్రెస్ పార్టీ 64 సీట్లలో గెలిచి అధికారం కైవసం చేసుకోగా



బిఆర్‌ఎస్39, బిజెపి 8, ఎంఐఎం 7, సిపిఐ ఒకచోట విజయంసాధించాయి. కాంగ్రెస్‌కు 92,35,792 ఓట్లు(39.40 శాతం)రాగా, బిఆర్‌ఎస్‌కు 87, 53,924ఓట్లు (37.35 శాతం), బిజెపి 32,57,511 ఓట్లు (13.90శాతం), ఎంఐఎం 5,19,379 ఓట్లు(2.22శాతం), నోటాకు 1,71,940(0.73శాతం) ఓట్లు వచ్చాయని కేంద్ర ఎన్నికల సంఘం తన అధికారిక వెబ్‌సైట్‌లో గణాంకాలను వెల్లడించింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్-0.62శాతం, బిఎస్‌పీ-1.37శాతం, సిపిపి-0.34శాతం, సిపిఎం-0.22శాతం, సిపిఐ ఎంఎల్ పోటీ చేసినప్పటికీ ఏమాత్రం ఓట్లుసాధించలేదు. నోటాకు 0.73శాతం ఓట్లు వచ్చాయి. ఇతరులు 3.84శాతం ఓట్లు సాధించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ 85,576 మెజారిటీ సాధించి రాష్ట్రంలో రికార్డు సృష్టించారు. సిఎంగా ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఒకచోట ఓటమిపాలవ్వగా మరోచోట గెలిచారు. మంత్రులుగా వ్యవహరించిన వారూకూడా పలువురు ఓటమి పాలయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దాదాపు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్‌కి ఇది తొలి ఓటమి కాగా కాంగ్రెస్ పార్టీ(రాష్ట్రం ఆవిర్భావంత తర్వాత) తొలిసారి అధికారంలోకి వచ్చేసింది. గత ఎన్నికల్లో 88 స్థానాల్లో గెలుపొందిన బిఆర్‌ఎస్ ఈసారి 39 స్థానాలకే పరిమితమైంది. పలువురు మాజీ మంత్రులు గట్టెక్కినా మునుపటి మెజారిటీ హస్తం అందుకోలేకపోయారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌తోపాటు కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయనకు గజ్వేల్‌లో మరోసారి విజయం అందింది. కానీ కామారెడ్డిలో నిరాశ ఎదురైంది. ఇక్కడ బిజెపి అభ్యర్థి వెంకటరమణా రెడ్డి విజయం సాధించారు. కెసిఆర్‌కు రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇదే స్థానం నుంచి పోటీ చేసిన రేవంత్‌రెడ్డి మూడో స్థానంలోనిలిచారు. ఈసారి ఎన్నికల్లో ఆరుగురు మాజీ మంత్రులకు షాక్‌తగిలింది. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్), కొప్పుల ఈశ్వర్(ధర్మపురి), ఎర్రబెల్లి దయాకర్ రావు(పాలకుర్తి), నిరంజన్ రెడ్డి(వనపర్తి), పువ్వాడ అజయ్ కుమార్(ఖమ్మం), శ్రీనివాస్‌గౌడ్ (మహబూబ్‌నగర్) ఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో కేవలం441ఓట్లతో గట్టెక్కినకొప్పుల ఈశ్వర్ ఈసారిమాత్రం ఓటమినుంచి తప్పించుకోలేకపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 53వేలఓట్లతో గెలుపొందిన ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి చేతిలోఓటమి పాలయ్యారు. గత ఎన్నికల్లో 51వేలఓట్లతో గెలుపొందిన మంత్రి నిరంజన్‌రెడ్డి ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి టి. మేఘారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. గతసారి 57వేల మెజారిటీతో గెలుపొందిన శ్రీనివాస్‌గౌడ్‌కాంగ్రెస్ అభ్యర్థియెన్నంశ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందువరకు మంత్రులుగా పనిచేసినకెటిఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్ గెలుపొందారు. తలసాని, సబితా ఇంద్రారెడ్డి మెజారిటీలు గతంకంటే మెరుగయ్యాయి. సబిత గతఎన్నికల్లో దాదాపు 9వేలఓట్లతో గెలుపొందగా ఈసారి మెజారిటీ 26వేలకు పెరిగింది. తలసాని గతంలో 30వేల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 41వేలఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సిద్దిపేట నుంచి పోటీ చేసినమంత్రి హరీశ్‌రావు మరోసారి విజయం సాధించారు. గతఎన్నికల్లో 1.18 లక్షల ఓట్ల మెజారిటీతో గెలుపొందిన ఆయన ఈసారి 82,308 మెజారిటీకే పరిమితమయ్యారు. సిరిసిల్ల నుంచి పోటీచేసినకెటిఆర్ గతంలో 89వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందగా ఈసారి 30 వేలఓట్లకు పరిమితమయ్యారు. మేడ్చల్ నుంచి పోటీచేసిన మల్లారెడ్డి గతఎన్నికల్లో 87వేల ఓట్లతో గెలు పొందగా ఈసారి 33 వేలఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గంగుల కమలాకర్ 14వేల ఓట్లతో గెలుపొందగా ఈసారి కేవలం 3,163 ఓట్ల తేడాతో బిజెపి అభ్యర్థి బండి సంజయ్‌పై విజయం సాధించారు.●

మొత్తంగా గతం కంటే ఈసారి కాంగ్రెస్ మెరుపు వేగంతో పనిచేసింది. కొడంగల్ నుంచి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35వేల452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332 మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్ బాబు 31వేల380మెజారిటీతో గెలిచారు. సీతక్క33వేల 700 మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతా మెజారిటీ సాధించడంతో పాటు ప్రముఖులందరనీ గెలుపించుకుంది. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలే. హస్తం పార్టీలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రే... అసమ్మతికి పెట్టింది పేరు అనే పరిస్థితి మారింది. ఏడాది క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి డిపాజిట్ గల్లంతు. కానీ ఇప్పుడు డిపాజిట్ల గల్లంతు కాదు ఏకంగా అధికారంలోకి వచ్చింది. తెలంగాణ'హస్త' గతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి వంటి కీలకహామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలోవిజయవంతమైనఫార్ములానే తెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలాఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలనుమెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500, రూ.500కే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచితప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు కౌలురైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతుబంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈవర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది. దీనికితోడు ఏకకాలంలోరూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలకహామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు అందించనుంది.

---

కర్ణాటక

# కన్నడ రగడ..

ఎ.వి.వి ప్రసాద్

కన్నడనాట భాషాపరమైన ఆందోళనలు కొత్త కాకపోయినా, గత వారం తిరిగి చెలరేగి, అవి హింసాత్మకం కావడం ఆందోళన కలిగించే విషయం. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఇతర ప్రజావసర కార్యకలాపాలు జరిపే సంస్థల్లో తొలుత కన్నడ భాషలోనే విధిగా ఏ కార్యక్రమమైనా జరగాలనీ, ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కన్నడ భాషలోనే ఉండాలనీ, వ్యాపార సంస్థలపై బోర్డులు కన్నడంలోనే ఉండాలనీ అన్నిరకాల విద్యా సంస్థల్లో కన్నడం విధిగా బోధించాలనేడిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్నో ఉద్యమ సంఘాలు బయల్దేరాయి. ఎన్నో ఆందోళనలు జరిపాయి. కానీ ఈ విధంగా హింసాకాండ జరగలేదు. గత బుధ, గురువారాలలో బెంగళూరు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో భాషాభిమానులు ఆందోళనలు జరిపి కొన్నిచోట్ల హింసాకాండకు పాల్పడడంతో పోలీసులు లాఠీచార్జీ కూడా జరపవలసి వచ్చింది. కొన్నివేల మందిని అరెస్టుచేశారు కూడా. బోర్డులపై కన్నడ భాష60శాతం తప్పక కనిపించాలనీ, మిగిలిన 40శాతం ఇతర భాషలు ఉండవచ్చనీ అంటూ దాని అమలుకు సిద్ధరామయ్య ప్రభుత్వం ఆదేశాలు కూడా ఇచ్చింది. వచ్చే ఫిబ్రవరి 28నుంచి ఈ ఆదేశాలు అమలు జరిగేలా చర్యలు తీసుకొంది. అయితే ఈలోగా 'కర్ణాటక రక్షణ వేదిక' అనే సంస్థ పెద్దఎత్తున ఆందోళనలు ప్రారంభించడంతో గతవారమంతా రాష్ట్రంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వ ఉత్తర్వులు అస్పష్టంగా ఉన్నాయనీ, 60 శాతాన్ని అంచనా వేయడం కష్టమనీ అంటోంది. 40శాతం ఇతర భాషలకు అనుమతిస్తే ఆ భాషలోని అక్షరాలే పెద్దవిగా చేసి చూపుతారనీ, కన్నడంలో 60శాతం ఉన్నా ఆ అక్షరాలు చిన్నవిగా చూపుతారనీ, దీనివల్ల కన్నడ భాషా పరిరక్షణ సాధ్యం కాదనీ ఆసంస్థ నాయకులు అంటున్నారు. అయితే ఆ వాదన సబబేనా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు మహానగరంలో పరిస్థితివేరు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల పరిస్థితి వేరు. గ్రామీణ వాతావరణంలోగాని, సెమి అర్బన్ ప్రాంతాలలో గాని కన్నడ భాషలోనే అన్నీ కనిపిస్తాయి. సమస్య అంతా బెంగళూరు, మైసూరు నగరాలతోనే. ముఖ్యంగా బెంగళూరులో దేశంలోని అన్ని ప్రాంతాల వారు, అన్ని భాషల వారు ఉంటారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, ఉన్నత చదువుల కోసం బెంగళూరులో ఉండే ఇతర రాష్ట్రాల వారిసంఖ్య అధికమే. వారి లో తెలుగువారు చాలా ఎక్కువ. బెంగళూరులో కన్నడిగులు 45 శాతం ఉండగా, తెలుగువారు 30 శాతం, తమిళులు, మలయాళీలు, హిందీ, గుజరాతీలు మరో 25 శాతం ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. తెలుగువారి తర్వాత తమిళులు ఎక్కువ. అందుకే బోర్డులపై 60శాతం కన్నడం లో ఉండవచ్చని ప్రభు త్వం పేర్కొంది. బోర్డులు పూర్తిగా కన్నడంలో ఉంటే తెలుగువారు అర్థం చేసుకోవచ్చుగాని ఇతర భాషల వారికి ఏమీ తెలియదు. తెలుగు, కన్నడం మధ్య లిపిలో చాలా సారుప్యతలున్నాయి. ఈ రెండు భాషలు అక్కచెల్లెళ్లని



బోర్డుల తొలగింపు

కూడా అంటారు. ద్రావిడ భాషా కుటుంబంలో తమిళం, మలయాళం మధ్య మళ్లీ అటువంటి పోలికలు ఎక్కువ. మలయాళంలోను, తెలుగు భాషలోను సంస్కృ తం ప్రభావం ఎక్కువైతే, కన్నడం, తమిళంలో వాటి నుడికారమే ఎక్కువ. ఇవన్నీ భాషాపర మైన అంశాలు. అవి అలా ఉంచితే ప్రస్తుత సమస్య పూర్తిగా కన్నడంలోనే బోర్డులు ఉండా లనేది కనుక అంతవరకే చూద్దాం. పూర్తిగా కన్నడ భాషలోనే ఉంటే హఠాత్తుగా రైల్వేస్టేషన్ లోనో, బస్టాండులోనో దిగిన ప్రయాణికులు కనీసం ఎటువెళ్లాలో కూడా తెలియక అయోమయంలో పడతారు. వారికి ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా ఉత్తరాదివారు, విదేశీయులు ఎక్కువ అసౌకర్యా నికి గురవుతారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న సమయంలో ఈ విధమైన కంచెలు పెంచితే రాష్ట్రాన్ని ఆర్థికంగా కూడా అది నష్టపరిచే పరిస్థితి ఏర్పడుతుంది. ఎవరి భాషను వారు రక్షించుకోవలసిందే. అది ఎంతో అవసరం కూడా. కానీ అనేక భాషల వారు తిరిగే ప్రదేశాలలో ఒకే భాషలో కార్యకలాపాలు జరగాలంటేనే సమస్యలు ఉత్పన్నమవుతాయి. అందుకే ప్రభు త్వం 60 శాతం పద్ధతిని నిర్ణయించి ఉండ వచ్చు. జాగ్రత్తగా పరిశీలిస్తే అది సమంజసమే అనిపిస్తుంది. కానీ 'కరవే' సభ్యులు, కార్యకర్తలు బోర్డులు పూర్తిగా కన్నడంలోనే ఉండాలంటూ బెంగళూరు నగరంలోని ప్రధాన ప్రాంతాలైన ఎంజిరోడ్, బ్రిగేడ్‌రోడ్, చామరాజ పేట, చిక్‌పేట, మెజస్టిక్ మరికొన్ని చోట్ల సృష్టించిన బీభత్సం చూస్తే ఎంతో ఆందోళన కలుగుతుంది. కెంపె గౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోను, ఎల క్ట్రానిక్ సిటీ ప్రాంతంలో కూడా ఆందోళన కారు లు విధ్వంసకాండకు పాల్పడ్డారు. ఇంగ్లీషులోను, ఇతర భాషల్లోను ఉన్న బోర్డులను కూల్చివేసి దగ్ధం చేశారు. వారి ఆందోళనలు చూసి హోటళ్లు, దుకాణాలు, కార్యాలయాలను మూసివేశారు. వారు సహేతుకంగా ఆలోచించి ఉంటే ఇటువంటి పరిస్థితి రాదనే అనిపిస్తుంది. గతంలో 50:50 నిష్పత్తిలో కన్నడ, ఇతర భాషలు ఉండవచ్చనే ఆదేశాలున్నాయి. కానీ వ్యాపార సంస్థలు ఆ నిబంధనలను సరిగా పాటించకపోవడం వల్లనే తాజా ఆందోళనలకు కారణమని కూడా చెప్పవచ్చు. కన్నడ భాష విస్తృత అభివృద్ధి చట్టం (2022) సెక్షన్ 17ను సవరించి కన్నడ భాష పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకొంటున్నామనీ, 60:40 విధానం అమలు జరపడానికి తాము కట్టుబడి ఉన్నామనీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంటున్నారు. అదిసరైన విధానమే అనిపిస్తుంది. అనేక భాషలు, సంస్కృతులు పరిఢవిల్లుతున్న మహానగరంలో కన్నడానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారనే, ఇతర భాషలను కూడా సముచిత రీతిలో గౌరవిస్తే అది నగర, రాష్ట్రాభివృద్ధికి మరింత దోహదం చేస్తుంది. ఆందోళనకారులు ఈ విషయం గ్రహించాలి. ఉద్రిక్తతలు పెరిగే పరిస్థితులు కల్పించకూడదు కదా!●


---

రష్యా

# పుతిన్‌కు చెమటలు పట్టిస్తున్న 'నవాల్నీ'!

గన్ని మోహన్

అలెక్సీ నవాల్నీ ఈపేరు ప్రపంచ దేశాలన్నింటికీ అపరిచితమైన పేరు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వ్యతిరేకంగా తన బాణి, వాణిని వినిపించిన నాయకుడు. న్యాయవాది. పౌరహక్కుల నాయకుడుగా రష్యాకు మిత్రదేశాలే కాకుండా శతృదేశాలు సైతం ఆయన్ను గౌరవిస్తాయి. పుతిన్ వ్యతిరేక చర్యలను అడుగడుగునా వ్యతిరేకించి ఇపుడు అధ్యక్షుడికి కంటిలో నలుసుగా తయారయ్యాడని ఇప్పటికీ పుతిన్ అనుయాయులు విశ్వసిస్తారు. రష్యాలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నారని, హింసాత్మక చర్యలను రెచ్చగొడుతున్నారని చెపుతూ విదేశాల్లో ఆశ్రయం పొందుతున్న నవాల్ని రష్యా ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే ఆయన్ను అరెస్టుచేసి వివిధ సెక్షన్లు, రాజద్రోహం నేరాల కింద విచారణ జరిపి తొమ్మిదేళ్లపాటు జైలుశిక్ష విధించారు. ఆ తర్వాత పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని మళ్లీ జైలుశిక్షను పెంచారు. వచ్చే మార్చిలో ఇప్పుడు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్నందున నవాల్నీ ఉనికి మళ్లీ తనకు ప్రతిబంధకం అవుతుందనుకున్నారో ఏమో కానీ పుతిన్ సర్కారు మళ్లీ ఆయన్ను అతిదూరంగా ఉన్న, దుర్భేద్యమైన జైలుకు తరలించారు. అక్కడ అత్యంత తీవ్రస్థాయి నేరాలున్న ఖైదీలను మాత్రమే ఉంచుతారు. అలాంటి జైలుకు అలెక్సీని తరలించారంటే భవిష్యత్తు ఎన్నికలకునవాల్నీ తనకు సుతరాము అడ్డంకి కాకూడదన్న లక్ష్యంతోనే పుతిన్ చేసారన్నది నిర్వివాదాంశం. వాస్తవానికి పుతిన్‌కు వ్యతిరేకంగా గళం విప్పిన నాయకులు అందరూ జైలుపాలు కావడమో లేక అదృశ్యం కావడమో జరిగిన సంఘటనలుకో కొల్లలు. ఇటీవలే ఉక్రెయిన్‌పై యుద్ధం నెరపిన వాగ్నార్‌చీఫ్ యెవగిని ప్రిగోజిన్ మరణం కూడా ఇదే కోవకు చెందిందని ఇప్పటికీ పుతిన్ ప్రత్య ర్థులు నమ్ముతుంటారు. ఏది ఎలా ఉన్నా ఒక్క నవాల్నీ తప్ప ఇప్పుడు రష్యా అధ్యక్షుడి చర్య లను నిరసించే గట్టి నాయకులు లేరు. ఇప్పుడు ఆ నవాల్నిని సైతం జనబాహుళ్యానికి దూరంగా ఉన్న సైబీరియా కాలనీకి తరలించారు. అక్కడే నిర్బంధించి ఉంచారు. ఈనెల ఆరవ తేదీనుంచి నవాల్నీ తమకు అందుబాటులోకి రాలేదని ఆయన తరపున న్యాయవాదులు, బంధువులు, మిత్రులు చెపుతున్నారు. ఎట్టకేలకు ఆయన ఆచూకీని గుర్తించి వెలుగులోకి తీసుకురావడంతో ఇపుడు అలెక్సీకి కొంతవరకైనా భద్రత ఏర్పడిం దని ఆయన మిత్రులు పేర్కొంటుండటం చూస్తే పుతిన్‌నుంచే నవాల్నీకి ఎక్కువ ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది. 2021 నుంచి నవాల్నీ జైలులో ఉన్నారు. ఇప్పటివరకూ ఉన్న కలోని యల్ జైలునుంచి తరలించి ఉత్తర రష్యాలోని యామెలో నెనెట్స్ జిల్లాలోని ఖార్ప్‌ఔకె-3 పీనల్ కాలనీకి తరలించారని ఆయన అనుయాయులు చెపుతున్నారు. అంతకుముందు అలెక్సీని తూర్పు మాస్కోకు 235 కిలోమీటర్ల దూరంలోని మెలెఖోవోలో ఉంచారు. పోలార్ వోల్ఫ్ కాలనీగా పేరున్న కొత్తజైలుకు



అలెక్సీ నవాల్నీ

నవాల్నిని తరలించడాన్ని చూస్తే ఆయన్ను ఒంటరి చేసి సాధ్యమైనంతగా నవాల్నీ జీవితాన్ని దుర్భ రంగా మార్చాలని రష్యా ప్రభుత్వం ప్రయత్ని స్తోందని ఆయన ఆయన సన్నిహితులు చేస్తున్న వాదనలకు ఇపుడు నవాల్ని ఉన్న పరిస్థితి మరింత బలం చేకూరుస్తోంది. అవినీతికి వ్యతి రేకంగాను, రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు వ్యతి రేకంగా ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహిం చారు. రష్యాలో అవినీతిపై అలుపెరగని పోరాటంచేసిన నవాల్ని రష్యా ఆఫ్‌ది ఫ్యూచర్ పార్టీని కూడా స్థాపించారు. అవినీతి వ్యతిరేక వేదికను ఏర్పాటుచేసి దేశవ్యాప్తంగా లక్షలాది మందిని కూడగట్టుకోగలిగారు. సోషల్ మీడి యాలో కూడా ఆయనకు 70లక్షలమందికిపైగా అభిమానులున్నారు. ప్రపంచదేశాల్లో ఆయన వాణిని వినేందుకు కోట్లాదిమంది ఆసక్తి చూపిస్తారు. కేవలం రష్యాలోనే కాకుండా ఇతర దేశాల్లోకూడా అభిమానులు కూడగట్టుకున్నారు. మొత్తంగా చూస్తే ఆయన రచనలు ఆయన వ్యాసాలను 140 కోట్లమందికిపైగా పాఠకులు న్నారన్నది పరిశీలకుల అంచనా. అందువల్లనేమో పుతిన్‌కు నవాల్ని అంటేనే గిట్టని పరిస్థితి ఎదురవుతోంది. కేవలం రెండున్నరేళ్ల జైలుశిక్ష తర్వాత ఏకంగా ఈ ఆగస్టులో పెరోల్ నిబంధనలు ఉల్లంఘించారని, యువతను రెచ్చగొడుతున్నారని, ప్రభుత్వ వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్న అభియోగాలపై ఏకంగా 19 ఏళ్ల జైలు శిక్షను విధించారు. దీన్ని బట్టిచూస్తే నవాల్నికి 2038 వరకూ జైలు నుంచి విముక్తి అయ్యే పరిస్థితి లేదు. విదేశాల్లో ఉండగానే నవాల్నిని మట్టుబెట్టేందుకు ఆయనపై విష ప్రయోగం జరిగిందని అప్పట్లో వినవచ్చింది. బెర్లిన్ ఆసుపత్రిలో ఆయనకు చికిత్స జరిపించారని, ప్రభుత్వ ఏజెంట్లే ఈదురాగతానికి పాల్పడ్డారని అప్పట్లో పుతిన్ వ్యతిరేకులు విస్తృత ప్రచారం చేసారు. ఇపుడు వచ్చే మార్చిలో ఎన్నికలు జరుగుతున్నందున నవాల్ని గాలిసైతం సోకకుండా పుతిన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఆయన వ్యతిరేకులు చేస్తున్న ప్రచారాన్నికి తగ్గట్లుగానే అలెక్సీని రష్యాకు దూరంగా ఉన్న కఠోరమైన పీనల్ కాలనీకి తరలించారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసేందుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తరహాలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం రాజ్యాంగ సవరణలు తెచ్చి మరో రెండు పర్యాయాలు పోటీచేసేందుకు వెలుసుబాటు కల్పించుకున్నారు. ఈప్రకారంచూస్తే మరో రెండుసార్లు అంటే 12 ఏళ్లపాటు ఆయన అధికారంలో కొనసాగే వీలుంటుంది. ఉక్రెయిన్ యుద్ధప్రభావం, అమెరికా ఇతర పాశ్చాత్యదేశాల ఆంక్షల మధ్య మొండి ధైర్యంతో కొనసాగుతున్న పుతిన్ ఇపుడు తన ప్రత్యర్థుల ఏరివేత కార్యాచరణలో తలమునకలయ్యారన్నది నవాల్ని తరలింపును బట్టి తెలుస్తోంది. అదేకొనసాగితే రష్యాలో ఇక ప్రతిపక్ష నాయకులకు నూకలు చెల్లినట్లేనని చెప్పకతప్పదు.●

---

# భద్రతా ప్రమాణాలు మెరుగుపడితేనే ప్రమాదాల నివారణ

డాక్టర్ నీలం సంపత్

నూట నలభై కోట్ల దేశ జనాభా, అందులో భాగంగా దాదాపు నాలుగు కోట్ల రాష్ట్ర జనాభా ప్రయాణ అవసరాలతోపాటు, సదరుజనాభా విద్య, వైద్య, ఆరోగ్య, వ్యవసాయ, పరిశ్రమ, వ్యాపార, సేవల తదితర రంగాల దైనందిన అవసరాలను తీర్చే బాధ్యతను నిర్వర్తించే అన్ని రకాల వస్తు, సేవలనూ, వాటిని ఉత్పత్తి చేసే వినిమయం చేసే వివిధరకాల ఉద్యోగులను దేశంలోని, రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుండి మరోప్రాంతానికి చేరవేసే మెజార్టీ బాధ్యతను నిర్వర్తిస్తున్నది నిర్ద్వంద్వంగా రోడ్డు రవాణా రంగమేనని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు రోడ్డు రవాణాశాఖయే వెన్నెముకగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. పెరుగుతున్న జనాభా, వారి అవసరాల దృష్ట్యా పెరుగుతున్న రహదారుల విస్తీర్ణత ఫలితంగా ఇబ్బడి ముబ్బడిగా కోట్ల సంఖ్యలో ఉత్పత్తియే సదరు రహదారులపై తిరుగుతున్న వివిధ రకాల వాహనాల ఉధృతి మూలాన గతేడాది నాలుగు లక్షల అరవై వేల రోడ్ల ప్రమాదాలు జరగడం అందులో ఒక లక్షాడెబ్బై వేల మంది ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని జాతీయ నేరగణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రహదారుల నిర్మాణంలో లోపాల మూలంగా అక్కడక్కడా ఏర్పడుతున్న బ్లాక్‌స్పాట్లు, ప్రమాదాలను నిలువరించలేని వాహనాల తయారీ, సిబ్బంది కొరతతో సదరు వాహనాల ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టకపోవడం, మారుతున్న వాహనాల ఫీచర్స్‌కి అనుగుణంగా డ్రైవర్లకు అవసరమైన పునశ్చరణ శిక్షణ ఇవ్వకపోవడం, వాహన చోదకులు మద్యం మత్తులో మితిమీరిన వేగంతో వాహనాలను నడపడం, నిద్రమత్తులో అలసటగా ఉన్నా విశ్రాంతి తీసుకోకుండా డ్రైవింగ్ చేయడం, లైసెన్సులను జారీ చేసేవిధానంలో అవినీతి ఫలితంగా ప్రాథమిక డ్రైవింగ్ నైపుణ్యాలు లేనివ్యక్తులు డ్రైవర్లుగా మరాడం, పొగమంచు, చీకటి లాంటి ప్రమాదాకర వాతావరణంలో వాహనాలను నడపడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను బేఖాతర్ చేస్తున్న రోడ్డు యూజర్ల ప్రవర్తన కూడా గంపగుత్తగా మెజార్టీ రోడ్డు ప్రమాదాలకు మూలంగా మారుతుండడం బాధాకరం. ఏతావాతా తేలేదేమిటంటే ఎనభైశాతం రహదారి ప్రమాదాలకు కారణం మానవ తప్పిదాలేనని చెప్పకతప్పదు. ఐక్యరాజ్య సమితి సూచనలప్రకారం ప్రపంచస్థాయిలో వివిధ దేశాలలో రోడ్డు ప్రమాదాలపై జరిపిన అధ్యయనాల ద్వారా ఇంజినీరింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఎమర్జెన్సీ, మెడికల్ కేర్ లే కీలకాంశాలుగా గుర్తించిన ప్రపంచ బ్యాంకు సదరు విధానాలను ఉత్తమ విధానాలుగా అన్ని దేశాలు ఆచరణలో పెట్టాలని ఆదేశాలనివ్వడం గమనార్హం. అందులో భాగంగా మనదేశం 2014వ సంవత్సరంలోనే మోర్త్ నేతృత్వంలో పదమూడు రాష్ట్రాల్లోపదమూడు రోడ్‌సేఫ్టీ కారిడార్లలోసదరు ఉత్తమ విధానాలను ఆచరణలో పెట్టే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కేరళ రాష్ట్రంలోని శబరిమల రోడ్ కారిడార్‌తోపాటు మన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్, బీజాపూర్ కారిడార్‌లు సైతంఅందులో చేర్చబడడంతోపాటు సదరు ప్రయోగాత్మక ప్రాజెక్టుల్లో అబ్బురపరిచే ఫలితాలను సాధించడం అభినందనీయం. అయితే సదరు రాష్ట్రాల్లోని 13రోడ్ సేఫ్టీ కారిడార్‌లు మినహా మిగిలిన ప్రాంతాలలో రహదారి ప్రమాదాలను ఆశించిన స్థాయిలో అరికట్టలేకపోతున్న సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. అవస్థాపనా సౌకర్యాల లేమితో, పోలీస్, రవాణాశాఖ సిబ్బందికొరతతో మంచి రోడ్ సేఫ్టీ పాలసీకి వెన్నెముకగా భావించే ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం రహదారి భద్రత నిబందనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా రోడ్ యూజర్ల ప్రవర్తనను కట్టడి చేయలేకపోతుందనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. కోట్ల సంఖ్యలో వివిధ రకాలైన రహదారులపైన తిరగాడుతున్న వాహన చోదకులలో సిబ్బందికొరతతో తొంభైశాతంమంది ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కకుండా తప్పించుకుంటున్న వైనం బహిరంగ రహస్యమే. ఇక ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ వలలో చిక్కుతున్న అతితక్కువ శాతం వాహన చోదకులు సైతం ఏళ్లకేళ్లు గడిచినా తమ వాహనాలపై ప్రభుత్వం విధించిన ఛలాన్లను చెల్లించకపోవడం, అందులో రాష్ట్రంలో కార్యనిర్వాహక వ్యవస్థకు వెన్నెముకగా



కొనసాగుతున్న ఐఎయస్, ఐపియస్ అధికారులు కూడా ఉండడం దురదృష్టకరంగా భావించకతప్పదు. ఈ నేపథ్యంలో వాహనదారులు తమపై విధించబడుతున్న చలాన్లను చెల్లించాల్సిన బాధ్యతను బేఖాతర్ చేయడం, మరోవైపు వాహనదారుల నుండి చలాన్లను ముక్కుపిండి వసూలు చేసేశక్తి ప్రభుత్వ యంత్రాంగానికి లేకపోవడం శోచనీయమే. ఫలితంగా ఏ యేటికా యేడు పెండింగ్ చలానాలు గుట్టలు, గుట్టలుగా పెరిగిపోతున్నాయి. ఆర్థిక వనరుతల కొరతతో సతమతమవుతున్న ప్రభుత్వాలు పెండింగ్‌చలానాల చెల్లింపులో వాహనదారులకు భారీ రాయితీలను ప్రకటించి తద్వారా తమ రాబడిని పెంచుకోవడానికి చేసే ప్రయత్నం చేయడం తెలంగాణ రాష్ట్రంలోఇది రెండోసారి. గతేడాది తెరాస ప్రభుత్వం సైతం ఈ ప్యాకేజీలతో కోట్ల రూపాయల రాబడిని పోగు చేసుకున్న వైనంబహిరంగ రహస్యమే. అయితే భిన్నమైన కారణాలతో ప్రభుత్వం తీసుకున్న ఈచర్య ఓ కొత్త చర్చకు తెరదీస్తుందని చెప్పకతప్పదు. నిజానికి సైద్ధాంతికంగా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం విధించే జరిమానాలు నిబంధనలు ఉల్లంఘిస్తూ రహదారి ప్రమాదాలకు కారకులవుతున్న వాహనచోదకులలో మానసిక పరివర్తనకు దోహదపడి ఉల్లంఘనలు తగ్గి తద్వారా రోడ్డు ప్రమాదాలు సైతం గణనీయంగా తగ్గాలి. కాని ఆచరణలో పెండింగ్ ట్రాఫిక్‌చలానాల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వాలుతీసుకునే భారీరాయితీల ప్యాకేజీలతో పెనాల్టీల తక్షణ చెల్లింపునకు పూనుకునే మంచి అలవాటు గలిగిన వాహన చోదకులు సైతంసదరు పెనాల్టీలను ఓయేడాది రెండేళ్లపాటు చెల్లించకపోతే తొంభైశాతం రాయితీ పొందవచ్చునని భావించేలా వారి ఆలోచన సరళిని మార్చే ప్రమాదముందని రవాణా రంగ నిపుణులు అనుకుంటున్నారు. ఎందుకంటే ఏళ్లకేళ్లుగా జరిమానాలను కట్టనివారు కళ్లుచెదిరే డిస్కౌంట్లతో జరిమానాల బారినుండి బయటపడుతుంటే సరైన సమయంలో జరిమానాలు చెల్లించిన మేమెందుకు శిక్షించబడాలనే భావన వారిలో కలగడం మానవ సహజమే కదా! నిజానికి రహదారులపై ప్రమాదాలు తగ్గాలంటే వాటిపై వివిధ హోదాలలో సంచరించే రోడ్డు యూజర్ల ప్రవర్తనలో గణనీయమైన మార్పురావాలి. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారికి జరిమానాల చెల్లింపులో భారీ రాయితీలు ఇవ్వడం చట్టాలను ఉల్లంఘించే వారిని అందలమెక్కించడమే కాకుండా చట్టాల పనితీరు ప్రశ్నార్థకమయ్యే ప్రమాదం లేకపోలేదు. వాహన చోదకుల నుంచి వాహన చోదకులుగా మార్చడానికి ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై అనివార్యంగా జరిమానాలను విధించి అమలు పరచడంతోపాటు అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సుల రద్దు లాంటి కఠినమైన శిక్షలను అమలుపరచాలి. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు పాఠశాలస్థాయి నుండేపాఠ్యప్రణాళికలో ట్రాఫిక్ నిబంధనలను చేర్చాలి. గతంలో ఈదేశ సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా రహదారి ప్రమాదాల నివారణ కోసం మోర్త్ మార్గదర్శకాల ప్రకారంవివిధ స్టేక్ హోల్డర్లతో రాష్ట్ర, జిల్లా, మున్సిపల్ స్థాయి రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు అత్యంత క్రియాశీలకంగా సదరు కమిటీలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. అలా చేసినప్పుడే ఈ దేశ రహదారులపై ఘోర రోడ్డు ప్రమాదాల రూపంలో జరుగుతున్న మారణహోమానికి అడ్డుకట్టవేయగలుగుతాం. మరోవైపు అప్రకటిత యుద్ధం రూపంలో యేటా లక్షల సంఖ్యలో రహదారులపై జరుగుతున్న జనహననం నివారించబడుతుంది. వేలాది కోట్ల రూపాయల ఈ దేశ సంపద ప్రమాదాల బారినపడి విధ్వంసానికి గురి కాకుండా కాపాడబడుతుంది. రహదారి ప్రమాదాల నివారణ కోసం ప్రపంచ బ్యాంక్ సమకూరుస్తున్న నిధులతో అధిక శాతాన్ని ప్రభుత్వాలు కేవలం రహదారుల నిర్మాణం కోసమే అలా కాకుండా అందులో సముచిత మొత్తాన్ని రహదారి భద్రత పట్ల ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి అవసరమైన అవగాహన తరగతులను నిర్వహిస్తూ, రహదారి ప్రమాదాలనివారణ కోసం ఎంతో చిత్తశుద్ధితో కృషిచేస్తున్న యన్.జి.ఓలకు కేటాయిస్తూ అందులో వాటిని భాగస్వాములుగా మార్చడం ద్వారా ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా పాటించడం ద్వారా భద్రతతో కూడిన రహదారుల ప్రయాణానికి తెర దీయాలి. రహదారి ప్రమాదాల నివారణ కోసం పత్రికలూ, ప్రసార సాధనాలతో మమేకమై విస్తృతమైన రహదారి భద్రత ఉద్యమాన్ని నిర్మించగలిగినప్పుడే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గి ఈ దేశం, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తాయని చెప్పక తప్పదు.●

# అంతరిక్షంలో ఇస్రో సరికొత్త విన్యాసం

## రాకెట్ ప్రయోగం తర్వాత కక్ష్యలు మార్చుకుంటూ ప్రయాణం

## శ్రీహరికోటలో నేటి నుంచి కౌంట్‌డౌన్



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్

**శ్రీహారికోట (తడ), డిసెంబర్ 30 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాల పరంపరలో భారత శాస్త్రవేత్తలు మరో సరికొత్త విన్యాసానికి శ్రీకారం చుట్టనున్నారు. జనవరి 1న ప్రయోగిస్తున్న పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ అత్యంత కీలకమైనది క్లిష్టమైనదిగా శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టడమే కాకుండా ఆ తర్వాత కొన్ని ఎక్స్‌పెరిమెంటల్ ప్రయోగాలు చేస్తున్నారు. ఇవి ఇస్రోకు కొత్త కాకపోయినా ఈ సారి సరికొత్తగా ఉంటున్నాయి. భూమి నుంచి 650 కిలోమీటర్ల ఎత్తులో ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని విడిచిపెట్టిన తర్వాత రాకెట్‌లోని నాలుగవ ద్రవ ఇంధన దశ క్రమేణా కిందికి దిగి మరో ప్రత్యేక ఆర్బిట్‌ను ఏర్పాటు చేసుకుంటుంది. ఇందులో పిఎస్ఎల్‌వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్-3ని ప్రత్యేకంగా శాస్త్రవేత్తలు కొన్ని రోజులు పనిచేసేలా ప్రత్యేక కక్ష్యను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో ఇటువంటి మాడ్యూల్‌లో ఒక ఉపగ్రహం చేరి కొన్నిరోజులు పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఈ సారి ఏకంగా 10 పేలోడ్లను ఇందులో అమర్చారు. 650 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్య నుంచి క్రమేణా కిందికి దిగి 350 కిలోమీటర్ల భూమి నుంచి ఎత్తులో ఏర్పాటు కానున్న ఈ కృత్రిమ ఆర్బిట్‌ను ఈ 10 పేలోడ్లు పనిచేసే అవకాశం ఉంది. అంతరిక్ష వ్యర్థాలను తప్పించడానికి ఆర్బిట్‌ను కిందికి మార్చడం ఒక కారణం కాగా, ఈ 10 పేలోడ్లు భూమికి అత్యంత తక్కువ ఎత్తులో నుంచి తమ పనితనాన్ని చూపించడానికి అవకాశం దొరుకుతుంది. ఈ పేలోడ్లు ఒక విధంగా నానో శాటిలైట్ల తరహాలో అతి చిన్నవిగా రూపొందించి ఉన్నారు. ఇందులో ఇస్రోకు సంబంధించిన విఎస్ఎస్‌సి రెండింటిని టిఆర్ఎల్ ఒక దానిని రూపొందించింది. ప్రముఖ ప్రైవేటు సంస్థ ధ్రువ స్పేస్ ఏజన్సీ కూడా మరో పేలోడ్‌ను రూపొందించింది. విభిన్న తరహా పేలోడ్లను కొన్ని ఏజన్సీలు రూపొందించాయి. వీటిలో ఎల్‌బిఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమన్ ఏజన్సీ తయారు చేసిన ఉమన్ ఇంజనీర్డ్ శాటిలైట్ కూడా ఉంది. డబ్ల్యుఇ శాట్‌గా పలవబడే ఈ శాటిలైట్ నిర్మాణంలో మహిళలు ఎక్కువగా పాలుపంచుకున్నట్లు సమాచారం.

**నేటి ఉదయం నుంచి షార్‌లో కౌంట్‌డౌన్**

పిఎస్ఎల్‌వి సి-58 రాకెట్ ప్రయోగానికి సంబంధించి ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. రాకెట్‌లోని రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనాన్ని నింపడం, మిగిలిన ఎలక్ట్రానికల్, ఎలక్ట్రికల్ వ్యవస్థలను సరిచూసుకుంటూ 25 గంటల తర్వాత రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. శ్రీహారికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్‌వి సి-58ని ప్రయోగిస్తున్నారు. శనివారం కీలకమైన ఎంఆర్ఆర్, ఎల్ఎబి సమావేశాలు ముగించారు. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.



## ఉజ్వల లబ్దిదారు ఇంటికి వెళ్లి

# తేనీరు సేవించిన ప్రధాని మోడీ

**అయోధ్య, డిసెంబరు 30:** శ్రీరామజన్మభూమిలో అదునాతన రైల్వేస్టేషన్‌లోపాటు కొత్తగా నిర్మించిన ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రధానిమోడీ ఆకస్మికంగా ఒక టీస్టాల్ యజమాని ఇంటికి వెళ్లి అక్కడ తేనీరు సేవించారు. ప్రధాని ఉజ్వలస్కీమ్ పథకం కింద సిలిండర్లు పొందిన లబ్దిదారు కావడంతో ఆమె ఇంటికి వెళ్లి ప్రత్యేకించి ఆ కుటుంబ పరిస్థితులను వాకబుచేసారు. గ్రామీణ ప్రాంత మహిళలకు పిడకలు, కలప, బొగ్గు వినియోగించకుండా వారిలో స్వావలంబన తెచ్చేందుకు వీలుగా ప్రధాని ఉజ్వల స్కీం ఏర్పాటు చేసారు. అయోధ్యలోని ఇరుకు రోడ్లలో వెళుతూనే ప్రధాని ఈ మహిళ ఇంటికి వెళ్లి తేనీరు సేవించడంతో ఆకుటుంబం ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయింది. అనంతరం అక్కడినుంచి బయటకు వచ్చిన మోడీ తనకోసం వచ్చిన భారీ జనాన్ని ఉద్దేశించి అభివాదంచేసారు. ఈసందర్భంగానే ఒక బాలుడు వేసిన పెయింటింగ్‌ను చూసి ముచ్చటపడిన ప్రధాని ఆ పెయింటింగ్‌పై తన సంతకంచేసి ఇచ్చారు.

## ఇంజినీర్‌పై దాడి చేసిన

# టెస్లా రోబో!

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** టెక్నాలజీ మారిపోతోంది.గతంలో మనుషులు చేసిన పనులన్నీ ఇప్పుడు మెషిన్లు, రోబోలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చేస్తున్నాయి. ఈ క్రమంలో మనుషులకు శారీరక పని తగ్గి మానసిక ఒత్తిడి పెరిగింది. ఈ టెక్నాలజీయే మన కొంప ముంచుతుంది. తాజాగా ఓ రోబోచేసిన దాడిలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాపాయంనుంచి తృటిలో తప్పించుకున్నాడు. రజనీకాంత్ నటించిన రోబోసినిమాలో హీరో తలైవా రోబోను తయారుచేస్తాడు. అయితే విలన్ చిప్ అమర్చడంతో అది మంచి పనులకు బదులు కనిపించిన వారినందరిని చంపేస్తుంది. తాజాగా ఓ టెస్లా కంపెనీ తయారు చేసిన రోబో కూడా అలాగే చేసింది.సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసే ఇంజనీర్‌ను కిందపడేసి తొక్కిపట్టినట్లు నివేదిక బయటకు వచ్చింది. ఈ ఘటనలో ఆ ఇంజనీర్ తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది.అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోఉన్న టెస్లా గిగా ఫ్యాక్టరీలో ఈ ప్రమాదం జరిగినట్లు వెల్లడైన ఒక నివేదికలో బయటపడింది. అయితే ఆస్టిన్‌లోని టెస్లా గిగా ఫ్యాక్టరీ పనులకు రోబోను వినియోగిస్తున్నారు. కారు విడిభాగాల తయారీకి అల్యూమిన్యం పలకలను కోయడం ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు. ఈ క్రమంలో ఒక రోబో సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఆ ఇంజనీర్‌ని తీవ్రంగా గాయపడినట్లు ప్రమాదాలపై ఆక్యూపేషనల్ సెఫ్టీ అండ్ హెల్త్ అడ్మినిస్టేషన్ విభాగానికి చెందిన ఒకనివేదికలో పేర్కొంది.

# చైనా నిఘా బెలూన్ ఘటన

## అమెరికా ఇంటర్నెట్‌ను వాడిన డ్రాగన్

**వాషింగ్‌టన్, డిసెంబరు 30:** ఈ ఏడాది ఆరంభంలో అమెరికా గగనంలో చైనా గూఢచర్య బెలూన్ తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇది రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. అమెరికా గగనతలంలో కదలాడిన ఆ బెలూన్..అగ్రరాజ్య ఇంటర్నెట్‌ను ఉపయోగించుకుందని సమాచారం. బెలూన్ నావిగేషన్ లొకేషన్‌కు సంబంధించిన డేటాను తిరిగి చైనాకు పంపేందుకు ఆ సదుపాయాన్ని ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ సర్వీసు ప్రొవైడర్ గురించిన సమాచారం మాత్రం వెల్లడికాలేదు. తమ దేశంపై నిఘా పెట్టేందుకే డ్రాగన్ ఆ బెలూన్‌ను ప్రయోగించిందని ఇదివరకే అమెరికా తేల్చి చెప్పింది అణుక్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కన్పించడంతో అగ్రదేశం దీనిని తీవ్రంగా పరిగణించింది. ఆ తర్వాత ఆ బెలూన్‌ను కూల్చివేసి శకలాలను సేకరించింది.

బెలూన్‌లో యూఎస్‌గేర్‌తో పాటు ప్రత్యేకమైన చైనీస్ సెన్సర్లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సాంకేతికతో అమెరికాలోని కీలక ప్రదేశాల ఫొటోలు, ఇతర సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు బదిలీ చేయాలని ప్రయత్నించిందని అమెరికా విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఇవి వాతావంణం కోసం ప్రయోగించిన బెలూన్ కాదని.. అమెరికాపై నిఘాపెట్టాలనే ఉద్దేశంతో దీన్ని పంపించారని దర్యాప్తులో తేలినట్లు అప్పట్లో అంచనావేశారు. ఈ బెలూన్ అలస్కా,కెనడాతో పాటు అమెరికాలోని కొన్ని రాష్ట్రాల గగనతలాల మీదుగా ఎనిమిది రోజుల పాటు ప్రయాణించింది. ఈ సమయంలో ఎలాంటి డేటాను ఈ బెలూన్ చైనాకు బదిలీ చేసినట్లు ఆధారాలు లభించలేదని అధికారులు చెప్పారు. కాగా ప్రస్తుత వ్యవహారంపై అటు అమెరికాకుచెందిన ఎఫ్‌బీఐ, ఆఫీస్ ఆఫ్ నేషన్ ఇంటెలిజెన్స్, ఇటు చైనావైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అది వాతావరణ పరిశోధనకోసం ప్రయోగించిన 'ఎయిర్‌షిప్' అని చైనా మొదటి నుంచి ఒకటే మాట చెప్తోంది. గాలులు కారణంగా లక్షిత ప్రాంతాన్ని దాటివచ్చిందని దీనిపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొంది.

# శ్రీరాముడు అందరివాడే!

## ఎన్సీ అధినేత ఫరూక్ అబ్దుల్లా



**పూంఛ్(జమ్ము), డిసెంబరు 30:** అయోధ్య రాముడు కేవలం హిందువులకు మాత్రమే పరిమితం కాదని, ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి చెందినవాడని జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. రికార్డు కాలంలో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మందిర నిర్మాణంలో పాలు పంచుకున్న అందరూ ధన్యులని అన్నారు. అయితే భారత్‌లో సోదరభావం అనేది తగ్గిపోతున్నదని, పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. రాముడు అందరి దేవుడని ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఆరాధించదగిన దేవుడని అన్నారు. శ్రీరాముడు సోదరభావం, ప్రేమ, ఐకమత్యం, పరస్పర సహకారం ప్రబోధించారని గుర్తుచేసారు. కులమతాలలకు అతీతంగా అణగారిన అందరి అభ్యున్నతికి కృషిచేసారన్నారు. సర్వమానవ సమానత్వ సందేశం ఇచ్చారన్నారు. ఇపుడు క్షీణించి పోతున్న సోదరభావాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతో ఉందని, ఆదిశగా పాలకులు కృషిచేయాలని కోరారు. కాగా అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసారు. వారణాసికి చెందిన లక్ష్మీకాంత్ దీక్షిత్ ప్రధాన పూజాకార్యక్రమాలను నిర్వహిస్తారు. జనవరి 14నుంచి 22వ తేదీవరకూ అయోధ్య అమృత్ మహోత్సవ్‌గా వేడుకలు నిర్వహిస్తారు. 1008 హుండా మహాయాగ్య కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. అనేక టెంట్ సిటీలు అయోధ్యలో ఏర్పాటయ్యాయి. నాలుగువేలమందికిపైగా ఆహ్వానాలు వెళ్లాయి. పవిత్ర రాముని విగ్రహప్రతిష్ట 12.45 గంటలకు నిర్వహిస్తారు. వేదాచార్యులు లక్ష్మీకాంత్ దీక్షిత్ ఆకార్యక్రమం నిర్వహిస్తారు.

# జార్ఖండ్ సిఎం సోరెన్‌కు ఏడోసారి ఇడి సమన్లు

## ఇదే చివరిసారి అని హెచ్చరించిన కేంద్ర ఏజెన్సీ



**రాంచి, డిసెంబరు 30:** గనుల కుంభకోణం కేసుకు సంబంధించి విచారణకోసం వరుసగా ఏడోసారి జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్‌కు ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. శనివారం తాజాగా ఈ భూముల కుంభకోణంపై విచారణకు రావాలని కోరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం 2002 పరిధిలో ఆయన్ను విచారించి సిఎంనుంచి వాంగ్మూలం నమోదుచేయాల్సి ఉందని ఇడి తన సమన్లలో వెల్లడించింది. ఇప్పటివరకూ ఆరుసార్లు ఇడి జారీచేసిన సమన్లకు సోరెన్ హాజరుకాలేదు. దీనితో ఇడి ఇదే చివరి అవకాశం అని స్పష్టంచేస్తూ ఏడోసారి సమన్లు జారీచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్ 50కింద మీ వాగ్మూలం నమోదుచేసేందుకు మీకు ఇదే చివరి అవకాశంగా ఇస్తున్నట్లు ఇడి సమన్లలో వివరించింది ఈ సమన్లు అందుకున్న ఏడురోజుల్లోపు మీకు అనువైన రోజున ఇడి డైరెక్టరేట్ కార్యాలయానికి రావాల్సి ఉంటుందని వివరించింది. ఆరుసార్లు సమన్లు జారీచేసినప్పటికీ మీరు ఇడి ముందుకు రాలేదని ఏవేవో కారణాలుచెపుతూ వచ్చారని కూడా స్పష్టంచేసింది. దీని వల్ల విచారణప్రగతికి ఆటంకం కలుగుతోందని, అంతేకాకుండా ఈడీ సమన్లను గౌరవించడంలేదని భావించాల్సి ఉంటుందని తెలిపింది. ఆరోసారి సమన్లను ఈనెల 12వ తేదీ విడుదలచేసింది. మొట్టమొదటిసారిగా ఆగస్టుమాసంలో ఈ కేసుకు సంబంధించి జారీచేసిన సమన్లను సిఎం పట్టించుకోలేదని ఎందుకంటే తాను ఆగస్టు 15 వేడుకల్లో బిజీగా ఉన్నట్లు తెలిపారు. అదేనెల 24వ తేదీ ఒకసారి, సెప్టెంబరు 9వ తేదీ మరోసారి జారీ అయిన సమన్లకు కూడా హాజరుకాలేదు. తనకు ముందుగా ఏర్పాటయిన కార్యనరకమాలున్నందున రాలేనని స్పష్టంచేసారు. నాలుగోసారి సెప్టెంబరు 23వ తేదీ రావాలని ఈడీ అధికారులు కోరారు. అంతకుముందు ఒకదశలో సిఎం సెరెన్ తాను న్యాయపరంగా వెళతానని కూడా హెచ్చరించారు. తనపై జారీ అయిన సమన్లు ఉపసంహరించుకోకపోతే కోర్టుకెళతానని చెప్పారు. విచారణకోసం తాను అన్ని పత్రాలను ఇడి అధికారులకు అందచేసానన్నారు. మరింత సమాచారం ఏదైనా కోరితే అందిసానతమని అంతేకాని ముందుగా ఏర్పాటు చేసకున్న కార్యక్రమాలు ఎలా రద్దుచేసుకోగలుగుతానని చెప్పారు. ఈడీ అధికారులు కొందరు రాజకీయ నేతల ఒత్తిళ్లకు లోబడి తనకు సమన్లు జారీచేస్తున్నారని ఆరోపించారు.

# ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడు

## గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు

**న్యూఢిల్లీ, డిసెంబర్30:** ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ సమీపంలో పేలుడుకు సంబంధించి గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదైంది. దేశ రాజధానిలోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం సమీపంలో పేలుడు ఘటనకు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తులపై శనివారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం .. ఈ నెల 26న ఢిల్లీలోని ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయం సమీపంలోజరిగిన పేలుడు కలకలంరేపింది. నిందితులను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా యత్నిస్తున్నారు. సమీప ప్రాంతంలోని సిసిటివి పుటేజీని పరిశీలించారు. జామియానగర్ నుంచి ఆటోలో వచ్చిన ఓ వ్యక్తిని ఈ ఘటనకు బాధ్యుడిగా అనుమానిస్తున్నారు. దీంతో పలువురు ఆటో డ్రైవర్లను పోలీసులు ప్రశ్నించారు. ఈ క్రమంలోనే గుర్తు తెలియని వ్యక్తులపై తుగ్లక్ రోడ్ పోలీసులు కేసునమోదు చేశారు. అయితే, ఎంత మందిపై కేసు నమోదుచేశారో స్పష్టం చేయాల్సి ఉంది.


కాగా హమాస్ -ఇజ్రాయెల్ యుద్ధం నేప ధ్యంలో దౌత్యధికారిని బెదిరించడమే లక్ష్యంగా కుట్ర జరిగిందని పోలీసులు గుర్తించారు. పేలుడు రసాయనాలు,నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ నివేదిక కోసం వేచి చూస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 743 మరో ఏడుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 743 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఏడుగురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,12,431కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,076మంది కోలుకోగా 3,997మంది దేశం లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,358కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,533కి చేరగా, 80,23,487 మంది వరకు కోలుకున్నారు. 1,48,567 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,15,319కి చేరింది. అందులో 68,41,130 మంది కోలుకున్నారు. 72,070మంది మరణించారు.

# సినీనటి జయప్రద అరెస్టుకు ప్రత్యేక టీమ్

## ఎన్నికలకేసులో హాజరుకానందుకు వారంట్లు జారీ



**రాంపూర్(యుపి), డిసెంబరు 30:** బిజెపి నాయకురాలు, సినీనటి జయప్రదపై జారీ అయిన నాన్‌బెయిలబుల్ వారంట్‌కోసం ఉత్తరప్రదేశ్‌లోని రామ్‌పూర్ పోలీసులు ముమ్మర యత్నాలు ప్రారంభించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆమెపై నమోదయిన రెండు కేసులకు సంబంధించి ఆమెపై బెయిల్‌కు వీలుకాని వారంట్లు జారీ అయ్యాయి. రామ్‌పూర్ ఎస్‌పి రాజేశ్ ద్వివేది మాట్లాడుతూ ఈ నటిని గుర్తించలేకపోతున్నారని ఆమెను పట్టుకునేందుకు ముమ్మరయత్నాలు చేసిన ఫలించడంలేదని చెప్పారు. కోర్టు విచారణకు సైతం ఆమె హాజరుకాకపోవడంతో ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీ అయినట్లు ఎస్పీచెప్పారు. ఇందుకోసం ఒక ఇన్‌స్పెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటుచేసామని, జనవరి పదవ తేదీ లోపు జయప్రద కోర్టులో హాజరుకావాల్సి ఉందన్నారు. అయినా కూడా ఈ టీమ్ ఇప్పటికీ ఆమెను పట్టుకోలేకుండా ఉందన్నారు. లెక్కకు మించి ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకుండా విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయమూర్తి ఆమెపై నాన్‌బెయిల్‌బుల్ వారంట్లు జారీచేసారు. 2019 ఎన్నికల్లో ఆమె ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని రెండు క్రిమినల్ కేసులున మోదయ్యాయి. 2019 ఏప్రిల్ 19న కోడ్ అమలులో ఉండా ఆమె నూర్పూర్‌గ్రామంలో రోడ్డు ప్రారంభించారని కేసునమోదుచేసారు. రెండోకేసు పిపిల్య మిశ్రా గ్రామంలో అభ్యంతరకరమైన ప్రసంగాలుచేసారని ఆమెపై కేసునమోదుచేసింది. ఈ రెండుకేసుల్లో విచారణపూర్తి అయి ఛార్జిషీట్లను దాఖలుచేసారు. ఎంపిఎమ్మెల్యే కేసులవిచారణ ప్రత్యేక కోర్టుముందు ఆమె హాజరుకావాల్సి ఉంది.

## యుపి నుంచి ఎండు గంజాయి తీసుకువచ్చి

# విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త :** నిబంధలనకు విరుద్ధంగా గుట్టు చప్పుడు కాకుండ ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఎండు గంజాయిని తీసుకు వచ్చి గగన్ పహాడ్ ప్రాంతంలో విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను శంషాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితుల వద్ద నుంచి 2 కేజీల 700 గ్రాములు ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.శంషాబాద్ అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం యుపికి చెందిన అజయ్ పటేల్ కాటేదన్,బిహార్‌కు చెందిన అనిల్ కుమార్, హర్యానాకు చెందిన మహ్మద్ ఖలీల్ గగన్ పహాడ్‌లో నివాసంఉంటున్నారు.ముగ్గురు కలిసి సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో యుపి నుంచి ఎండు గంజాయిని కొనుగోలు చేసి ప్యాకెట్లలో విక్రయిస్తున్నారు.కాగా శంషాబాద్ ప్రొహిబిషప్ ఎక్సైజ్ పోలీసులు శనివారం గగన్ పహాడ్‌లో దాడులు జరిపి ముగ్గురు నింధితుల వద్ద నుంచి 2 కేజిల 700 గ్రాముల ఎండు గంజాయితో పాటు ద్విచక్ర వాహనం, సెల్‌పోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా ఎండు గంజాయిని అమ్ముతున్న అజయ్ పటేల్, అనిల్ కుమార్,మహ్మద్ ఖలీల్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.దాడులలో శంషాబాద్ ప్రొహిబిషప్ ఎకైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది మలేష్,గణేష్ పాల్గొన్నారు.

## కెనడా గ్యాంగ్‌స్టర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించిన కేంద్రం

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ లఖ్‌బీర్‌సింగ్ లాండాను కేంద్ర హోం శాఖ ఉగ్రవాదిగా ప్రకటించింది. 33 ఏళ్ల లఖ్‌బీర్ ఖలిస్తానీ గ్రూప్ బబ్బర్‌ఖల్సా ఇంటర్నేషనల్‌కి చెందిన గ్యాంగ్‌స్టర్ అని వెల్లడించింది. 2021లో మొహాలిలోని పంజాబ్‌పోలీసు ఇంటెలిజెన్స్ హెడ్‌క్వార్టర్‌పై రాకెట్‌దాడి ప్రణాళికలో భాగస్వామి. అదేవిధంగా 2022డిసెంబరులో తరన్‌తరణ్‌లోని సర్హాలి పోలీస్ స్టేషన్‌లోజరిగిన ఆర్పీజీ దాడిఘటనలోను లాండాపాత్ర ఉంది. ఆతడు అనేక ఇతర తీవ్ర వాద కార్యకలాపాల్లోను కీలకపాత్రపోషించాడు. లఖ్‌బీర్ స్వస్థలం పంజాబ్‌కాగా గత కొన్నేళ్లుగా కెనడాలో స్థిరపడ్డాడు. భారత్‌కు వ్యతిరేకంగా జరిగిన కుట్రల్లో ఆతని హస్తం ఉంది. ఈక్రమంలో ఈఏడాది సెప్టెంబరులో లఖ్‌బీర్ సన్నిహితులతో సంబంధం ఉన్న 48 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థఎన్ఐఎపంజాబ్‌పోలీసులు దాడులుచేసారు. సోదాల తర్వాత కొందరిని అరెస్టుచేసారు. అయితే సెప్టెంబరు 21న ఒక వ్యాపారిపై ఇద్దరు దుండగులు దాడిచేయడంతో అధికారులు ఈచర్యలు తీసుకున్నారు.

## అమెరికాలో భారత్ సంతతి సంపన్న కుటుంబం

# అనుమానాస్పద మృతి!



**వాషింగ్‌టన్, డిసెంబర్30:** అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ కుటుంబం ప్రాణాలు కోల్పోయింది. వారి మృతిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మసాచూసెట్స్ రాష్ట్రంలోని వారి ఇంట్లో మృతదేహాలను గుర్తించారు.మృతులను రాకేశ్ కమల్(57), ఆయన భార్య టీనా(54),కుమార్తె అరియానా(18)గా పోలీసులు గుర్తించారు. రెండు రోజులుగా వారి నుంచి ఎలాంటి స్పందనా లేకపోవడంతో ఒక బంధువు పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. రాకేశ్ కమల్ మృతదేహం వద్ద తుపాకీ ఉంది. దీంతో ఈ ఘటన గృహహింస వల్ల జరిగిందా? లేక ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యనా? అని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బయటి వ్యక్తి ప్రమేయం ఉందా? అనే కోణంలోనూ పరిశోధిస్తున్నారు.రాకేశ్ కమల్ దంపతులు 2016లో ఎడ్యునోవా పేరిట విద్యారంగానికి చెందిన ఓ సంస్థను ప్రారంభించారు. అయితే 2021లో దాని కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఎడ్యునోవా వెబ్ ప్రకారం రాకేశ్ బోస్టన్ విశ్వవిద్యాలయం, ఎంఐటీ సోలన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, స్టాన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయాల నుంచి పట్టాలు పొందారు. ఆయనకు విద్యారంగంలో విశేష అనుభవం ఉంది. టీనా, హార్వర్డ్ యూనివర్సిటీ పూర్వవిద్యార్థి.ఆమెకు రెడ్‌క్రాస్ చారిటీ బోర్డులో పని చేసిన అనుభవం ఉంది. వారు నివసించే 11 పడకల గదుల విలాసవంతమైన భవనం విలువ 5 మిలియన్ డాలర్లుగా ఉంటుందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 19 వేల చదరపు అడుగుల వైశాల్యంలో ఉన్న ఆ భవంతిని 2019 లో కొనుగోలు చేసినట్లు వెల్లడించాయి. ప్రస్తుతం ఆ ఇంట్లో వారు మాత్రమే నివసిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారి నివాసాన్ని తక్కువ ధరకే అమ్మివేసినట్లు తెలుస్తోంది. వీరు గతంలో దివాలా పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

# పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్ తిరస్కృతి

**కరాచి, డిసెంబరు 30:** పాకిస్థాన్‌సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. 71 ఏళ్ల క్రికెటర్ రాజకీయవేత్త రాజకీయంగాను, న్యాయపరమైన పోరాటాలను ఎదుర్కొంటున్నారు. 2022 ఏప్రిల్‌లో ప్రధానిగా పదవీచ్యుతి పొందారు. మూడేళ్ల జైలుశిక్ష పడినప్పటినుంచి ఆయన బాహ్యప్రపంచానికి కనిపించకుండా ఉన్నారు. 2024 ఎన్నికల్లో పోటీచేసేందుకు దాఖలయిన నామినేషన్‌ను తాజాగా తిరస్కరించారు. రెండు నియోజకవర్గాలనుంచి పోటీచేసేందుకు ఇమ్రాన్ నామినేషన్లు దాఖలుచేసారు. ప్రభుత్వ హోదాలో ఉన్నపుడు వచ్చిన బహుమతులను తక్కువధరలకు కొనుగోలుచేసి అధిక ధరలకు ప్రైవేటు మార్కెట్‌లో అమ్మారన్న ఆరోపణలపై ఆయనకు తోషాఖానా కేసులో జైలుశిక్షపడింది. వచ్చే ఫిబ్రవరి 8వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీకి ఆయనపై అనర్హత వేటుపడింది. అవినీతికేసుల్లో ఆయనకు శిక్షపడటమే ఇందుకు కారణం. అయినా కూడా ఇమ్రాన్ నామినేషన్‌పత్రాలను దాఖలుచేసారు. పాకిస్థాన్ ఎన్నికల సంఘం తిరస్కరణకు కారణం చెపుతూ ఆయన లాహోర్‌లో రిజిస్టరు అయిన ఓటరు కాదని పేర్కొంది.

అంతేకాకుండా న్యాయ స్థానం ఆయన్ను దోషిగా ప్రకటించిందని, అనర్హత వేటు ఉందని చెపుతూ నామినేషన్లను తిరస్కరించింది. మైయిన్‌వాలినుంచి కూడా పోటీకి అర్హతలేదని తిరస్కరించింది. పాకిస్థాన్ ఆర్మీ ప్రభావం ఆయనపై ఎక్కువ ఉందని ఆయన్ను తిరిగిఎన్నికల్లో పోటీచేయకుండా ఆర్మీయే పనిచేస్తోందని ఇమ్రాన్ పార్టీనేతలు ఇప్పటికీ పేర్కొంటుంటారు. పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరుచేసింది. అయితే అధికార రహస్యాల లీక్ కేసుకు సంబంధించి ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.

31-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 7:14 AM Page 1



## నెల్లూరు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట తీవ్ర ఉద్రిక్తత

# పోలీసు వాహనాలను చుట్టుముట్టిన అంగన్‌వాడీలు



**నెల్లూరు టౌన్, డిసెంబర్ 30, ప్రభాతవార్త** తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 12వ తేదీ నుంచి అంగన్‌వాడీలు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులో శనివారం ఉదయం పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు ఐసీడీఎస్ జిల్లా పీడీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు నెల్లూరు డైకాస్ రోడ్డులోని మంత్రి కాకాణి ఇంటిని ముట్టడించేందుకు బయలుదేరిన అంగన్‌వాడీలను ఐసీడీఎస్ కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయులను పోలీసులు అదుపులోకి తీసుకొని వాహనాల్లో ఎక్కించి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తుండగా అంగన్‌వాడీలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఇరు వర్గాల మధ్య తోపులాట జరగడంతో ముగ్గురు అంగన్‌వాడీలకు స్వల్ప గాయాలయ్యాయి. వాహనాలను కదలనియకుండా పెద్ద ఎత్తున అంగన్‌వాడీలు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 6గంటల వరకు పోలీసు వాహనాలకు నాలుగు వైపులా చుట్టుముట్టారు. ఇక చేసేది లేక పోలీసులు అదుపులోకి తీసుకున్న నాయకులను విడిచిపెట్టారు. దీంతో నాయకులతో కలిసి అంగన్‌వాడీలందరూ తిరిగి పీడీ కార్యాలయం ప్రాంగణంలో బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసుల చెర నుంచి నాయకులను విడిపించుకోవడం అంగన్‌వాడీల విజయమని చప్పట్ల ధ్వనుల మధ్య ప్రకటించారు. సమ్మె చేస్తున్న వారిని కనీసం చర్చలకు పిలవకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. రేపటి నుంచి వినూత్న రీతిలో అంగన్‌వాడీలు నిరసన తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, కే.అజయ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, బి.కృష్ణయ్య, కే.ప్రసాద్, కే.కుమార్, ఎం.వెంకటేశ్వర్లు, కే.శ్రీనివాసులు, షేక్ మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా చెక్‌ను అందజేసిన పవన్ కళ్యాణ్

**అంబాజీపేట , డిసెంబర్ 30, ప్రభాతవార్త :** జనసైనికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు జనసేన పార్టీ ఏర్పాటు చేసిన సభ్యత్వ ప్రమాద భీమా చెక్‌ను బాధిత కుటుంబానికి జనసేనాని పవన్ కళ్యాణ్ శనివారం అందజేశారు. అంబాజీపేట మండలం ఇసుకపూడి గ్రామానికి చెందిన జన సైనికుడు పళ్ళ శ్రీనివాసరావు ప్రమాదానికి గురై మృతి చెందారు.



కాకినాడలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన జనసేనాని పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా రూ.5లక్షల ప్రమాద భీమా చెక్కును శ్రీనివాసరావు భార్య, కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్య క్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, పి. గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త మద్దా చంటిబాబు, కొర్లపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులు దయచేసి విధులకు హాజరు కావాలి - ఆదిమూలపు సురేష్

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** పారిశుధ్య కార్మికులు దయచేసి విధులకు హాజరుకావాలని కోరుతున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమ్మెతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. చెత్త తొలగింపు, మంచినీటి సరఫరా, కరెంట్ విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామన్నారు. 3 వేలకు పైగా అదనపు సిబ్బందితో పాటు వాహనాలను కూడా తాత్కాలిక ప్రతిపదికన తీసుకున్నామన్నారు. 123 మున్సిపాల్టీల్లో 41 మున్సిపాల్టీల్లో సమ్మె ప్రభావం లేదన్నారు. మిగిలిన వాటిలో పారిశుధ్య కార్మికులు మాత్రమే సమ్మెలో ఉన్నారని తెలిపారు. కార్మికుల డిమాండ్లపై ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపామన్నారు. జీతభత్యాలు, ఉద్యోగ భద్రతపై ప్రదానంగా డిమాండ్ చేస్తున్నారన్నారు. పీహెచ్ వర్కర్లకు రూ.12 వేలకు పెంచామన్నారు. పారిశుధ్య కార్మికులకు ఇంత పెదనద ఎత్తున జీతాలు ఎక్కడా లేవన్నారు. కార్మికులకు సంబందించిన కొన్ని డిమాండ్ల పరిష్కారంపై ఇప్పటికే చర్యలు ప్రారంభించామన్నారు. మినిమం టైం స్కేలు అమలు అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాజ కీయ ప్రలోభాలకు లొంగకుండా విధుల్లోకి చేరాలని కోరారు.



రాజకీయ కోణంలో భాగంగానే కార్మికుల వాహనాలను ఆపు తున్నారని, టైర్లలో గాలి తీయడం చేస్తున్నారన్నారు. ఇలా చేసిన వారి చర్యలను తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. క్లాప్ వెహికిల్స్ కాంట్రాక్ట్ పద్దతిన తెచ్చామన్నారు. చెత్తను ఇంటివదనద నుండి సేకరించి డంపింగ్ వరకు చేరవేయడానికి తీసుకువచ్చమన్నారు. వారికి కాంట్రాక్టు కింద మూడు ప్రాంతాల్లో తీసుకున్నామని వారి పరిధిలోకి ఈ డ్రైవర్లు వస్తారని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెల్యే ఐదవ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రావు, ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు, వామపక్షాలు మద్దతు తెలిపాయి. కోవిడ్ టైంలో మున్సిపల్ కార్మికులు ఎనలేని సేవలను అందించారని శ్రీనివాసరావు తెలిపారు. కోవిడ్ సమయంలో సేవలందించినందుకు మున్సిపల్ కార్మికులకు మనిషికి లక్ష రూపాయలు ఇచ్చిన తక్కువే అన్నాడు జగన్మోహన్ రెడ్డి అని గుర్తుచేశారు. ఇప్పుడు కనీస వేతనం కూడా చెల్లించట్లేదని మండిపడ్డారు. డ్రైనేజీలు బాగు చేసే మున్సిపల్ కార్మికులకు, రోడ్లను శుభ్రపరిచే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం కూడా ప్రభుత్వ చెల్లించలేదా అని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ప్రభుత్వం చెల్లించేంత వరకు సమ్మె వదిలే ప్రసక్తే లేదన్నారు. ఒక్కరోజు మున్సిపల్ కార్మికులు వారి విధులను ఆపేస్తే రోడ్లన్నీ భ్రష్టు పట్టుకుపోతాయన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు అన్ని ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు వారికి అండగా నిలుస్తాయని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో షర్మిలతో కలిసి నడుస్తా

## మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్లరామకృష్ణారెడ్డి



**విజయవాడ.,డిసెంబరు30 ,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరి.ఆంధ్రా రాజకీయాల్లో వచ్చే అవకాశాలు ఎంత వరకు నిజమో చెప్పలేమని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి(ఆర్కే) వ్యాఖ్యానించారు.ఒక వేళ అలా జరిగితే తాను ఆమె వెన్నంటి ఉంటానని స్పష్టం చేసారు.తాను వైఎస్సార్ కుటుంబంతోనే ఉంటానన్నారు.తానే ఏ పార్టీలో చేరినా ఆ విషయం చెబుతానన్నారు.తాను లేకపోయినా మంగళగిరి అభివృద్ధి ఆగదన్నారు.సీఎం జగన్ అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఉన్నా ఆర్కే ఇటీవల వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు.వీటికి ఇంకా ఆమోదం లభించిందలేదు.ఈ క్రమంలో ఆయన మీడియాకు దూరంగా ఉంటున్నారు.ఇవ్వాళ్ళ మాత్రం ఆయన మాట్లాడుతూ తాను ఏ పార్టీలో ఉంటాననేది కాలమే నిర్ణయిస్తుందన్నారు.వైకాంగ్రెస్‌కు తాను ఎంతో సేవ చేసానన్నారు.ఇకపై షరి ్మల వెంట నడుస్తానన్నారు.ఆమె వెంటే ఉంటూ ఆమె చెప్పినట్లు చేస్తానన్నారు. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా,ఆమె వెంటే ఉంటానన్నారు.వైకాంగ్రెస్ పార్టీకి సిద్ధాంతాలు ఉండాలన్నారు. ప్రజలు మంగళగిరి ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు.రూ.1200కోట్లుతో అభివృది చేస్తామని చెప్పి రూ.120 కోట్లును మాత్రమే కేటాయించారన్నారు.నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేసానన్నారు. నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు చేసానన్నారు.లోకేశ్ ఓడించిన నాకు సహకారం అందించకపోతే ఎలా ? నేను ఎవరిని నిందించడం లేదన్నారు.నిధులు మంజూరు చేస్తానని నాకు ధనుంజయరెడ్డి చాలా సార్లు సందేశాలు పెట్టారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా ఇంకెప్పుడు నిధులు మంజూరు చేస్తారన్నారు.రాజీనామా ఆమోదించకపోవడం అనేది వాళ్ళ ఇష్టం అన్నారు.నేను స్పీకర్ ఫార్మాట్ రాజీనామా ఇచ్చానన్నారు. ఎవరు గెలవాలని నిర్ణయించేది ప్రజలేనన్నారు. నేను ఏ పార్టీలో చేరినా అదే రోజే నిర్ణయం చెబుతానన్నాడు, గతంలో వైకాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని చెప్పి ఇప్పుడు పార్టీని వీడానన్నారు.దీనికి సీఎం జగనే సమాధానం చెప్పాలన్నారు. చాలా మంది నన్ను ఇతర పార్టీల్లోని రావాలని ఆహ్వానించారు.వైఎస్ కుటుంబంతోనే ఉన్నా ,ఉంటానని వారి చెప్పానన్నారు.చంద్రబాబుపై తన న్యాయపోరాటం జరుగుతుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు వెనుకకాడన్నారు.ఎవ్వరు తప్పులు చేసినా న్యాయస్థానంలో తెలిపోతుందన్నారు.తనకు జగన్ టిక్కెట్టు ఇవ్వలేదని పార్టీని విడవలేదన్నారు.పొమ్మనలేక పొగబెట్టారన్నారు.

# ఇంద్రకీలాద్రిలో సంకటహర చతుర్థి గణపతి మంత్రహవనం

# - ఆలయ హుండీ లెక్కింపులు



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 30, ప్రభాతువార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతిస్వామి వార్ల ఆలయం వద్ద ఆలయ వైదిక సిబ్బంది శాస్త్రోక్తముగా శ్రీ గణపతి స్వామికి అభిషేకాలు, సుగంధభరిత పుష్పార్చనలు, మంత్ర హవనము వైభవంగా నిర్వహించారు. ఈ పూజాధికములో భక్తులు విశేషముగా పాల్గొన్నారు.

**- హుండీ లెక్కింపులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం 6వ అంతస్థులో ఆలయ



చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో కెఎస్. రామారావు, పాలక మండలి సభ్యులు బచ్చు మాదవీకృష్ణ, ఏఈవోలు ఎండోమెంట్ అధికారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీసు సిబ్బంది తదితర అధికార గణం సమక్షములో హుండీ లెక్కింపు నిర్వహించారు. 12 రోజుల హుండీల లెక్కింపులో నగదుగా రూ.2,39,27,007/-లు, 450 గ్రాములు బంగారం రూపకముగాను, 7,570 గ్రాములు వెండి రూపకముగాను, 9986 యుఎస్ఎ డాలర్లు, 80 ఇంగ్లాండ్ పౌండ్లు, 5 కెనడా డాలర్లు, 200 ఆస్ట్రేలియా డాలర్లు, యూరో 210 యూరోలు, 24 సింగపూర్ డాలర్లు, 110 మలేషియా రింగెట్లు, 17000 యుఏఈ దిర్హమ్స్, 7 కువైట్ దినార్లు, 20 హాంకాంగ్ డాలర్లు రూపకముగాను, ఈ-హుండీ ద్వారా రూ.40,557/-లు భక్తులు కానుకలుగా సమర్పించుకున్నారని ఆలయ ఈవో కె.ఎస్. రామారావు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతికి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

## - విశాఖ - కర్నూలు, శ్రీకాకుళం - వికారాబాద్ మధ్య సర్వీసులు

**గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రైలు ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ విశాఖపట్నం-కర్నూలు-విశాఖపట్నం, శ్రీకాకుళం-వికారాబాద్-శ్రీకాకుళంల మధ్య మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కర్నూలు సిటీ వెళ్లే నెంబర్ 08541 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 10, 17, 24 తేదీల్లో ప్రతి బుధవారం విశాఖ నుంచి సాయంత్రం 5:35 గంటలకు బయల్దేరి గురువాల్లో మధ్యాహ్నం 1:25 గంటలకు కర్నూలు సిటీ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కర్నూలు సిటీ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08542 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 11, 18, 25 తేదీల్లో ప్రతి గురువారాల్లో మధ్యాహ్నం 3:30 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, శుక్రవారాల్లో ఉదయం 11:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి,మిర్యాలగూడ, నల్గొండ, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, గద్వాల స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే శ్రీకాకుళం నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 08547 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 12, 19, 26 తేదీల్లో ప్రతి శుక్రవారం సాయంత్రం 5:00 గంటలకు శ్రీకాకుళం నుంచి బయల్దేరి, శనివారాల్లో ఉదయం 9:00 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వికారాబాద్ నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 08548 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 13, 20, 27 తేదీల్లో ప్రతి శనివారాల్లో రాత్రి 8:25 గంటలకు వికారాబాద్ నుంచి బయల్దేరి, ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పొందూరు, చీపురుపల్లి, విజయనగరం, కొత్తవలస, పెందుర్తి, సింహాచలం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో నిలుస్థాయి.

# 5 ప్రధాన పోర్టులకు జాతీయ రోడ్లతో అనుసంధానం

## - ఎన్‌హెచ్-5, ఎన్‌హెచ్-16ని కలుపుతూ కృష్ణానదిపై వంతెన

## ఇక ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర ప్రజలు నేరుగా రాజధాని చేరుకునే అవకాశం : సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రవాణా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.ప్రచారంతో పనిలేకుండా రోడ్ల నిర్మాణం జరుగుతూ వచ్చిందన్నారు.నిర్దిష్ట సమయానికి రాజధానికి నేరుగా చేరుకునేందు వీలు కల్పించే రహదారి నిర్మాణం పూర్తవుతుందన్నారు.ఇప్పటికే కృష్ణానదిపై వంతెన నిర్మాణ చివరి దశకు చేరుకుందన్నారు..రహదారుల అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.కేంద్ర సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యమవుతుందన్నారు.విశాఖపట్టణం నుంచి విజయనగరం జిల్లా బోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు బీచ్ రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణం జరుగుతోందన్నారు.ప్రాజెక్టుల కోసం భిన్న మార్గాల్లో నిధులు సేకరించడంతో పాటుగా,టీపీటీ(టోల్-నిర్వాహణ-బదిలీ) పద్దతిలో ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.టీఓటీ ప్రక్రియలో తొలుత 682కిలో మీటర్లుకు సంబంధించి 30ఏళ్ళకుగాను రూ.10కోట్లు ఆదాయం లభించడం జరిగిందన్నారు.వీటిల్లో మన ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంలో 442 కిలో మీటర్ల రహదారులు ఉన్నాయన్నారు.గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రోడ్డుల్లో 375కిలో మీటర్లు పొడవైన ఆరు రహదారులనున్నాయన్నారు.ప్రధాని నరేంద్రమోడీ దేశవ్యాప్తంగా 7600ల కిలోమీటర్లు గ్రీన్‌ఫిల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలను రూ.3.3లక్షల కోట్లుతో చేపట్టారన్నారు. అందులో మన రా ష్ట్రంలో రోడ్లు ఉన్నాయన్నారు.రహదారుల కనెక్టివిటి వల్ల ఆర్దికరంగం శరవేగంగా అభివృద్ది చెందుతుందన్నారు.రాష్ట్రంలో 6880కిలో మీటర్లు మేరకు జాతీయ రహదారుల విస్తరణ పెరిగిందన్నారు.రాష్ట్రంలో రూ.18వేలకోట్లు విలువైన రహదారుల ప్రాజెక్టులు పూర్తయ్యాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో నాలుగులైన్ల రహదారి కనెక్టవిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం లభించిందని వివరించారు,రాజమండ్రి - రంపచోడవం- కొయ్యూరు,-అరకు- బౌదారా- విజయనగరం రహదారుల అనుసంధానం చేస్తూ నిర్మించేందుకు కేంద్రం అనుమతించింద న్నారు,. తూర్పు గోదావరి,విశాఖపట్టణం, విజయనగరం జిల్లాలోని సుదూర గిరిజన ప్రాంతాలను కలిపే సుమారు 380కిలో రెండు లైనుల రహదారి నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మైదుకూరు-బద్వేలు-నెల్లూరు,మదనపల్లె-పీలేరు- తిరుపతి,అనంతపురం- గుంటూరు, కర్నూలు- దోర్నాల,అనంతపురం-మైదుకూరు రహదారులకు రాష్ట్ర పంపిన ప్రతిపాదనలపై కేంద్రం సుముఖతను వ్యక్తం చేసింది,ఈ దారుల నిర్మాణానికి మంజూరు నిచ్చిందన్నారు.రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి,నూతనంగా అనుంసంధాన రోడ్లు నిర్మాణం తదితరంశాలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఇప్పటికే రాష్ట్రంలో కొత్తగా జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రతిపాదనలను కేంద్రానికి పంపినట్లు తెలిపారుఈ నేపథ్యంలో సంబంధిత పనులకు అనుమతి,నిధుల విడుదల తదితరంశాలు విషయంలో అధికారులు సంబంధిత కేంద్ర మంత్రిత్వశాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రాష్రంలో రహదారి రవాణా వ్యవస్థను పటిష్టం చేస్తోంది.దీంతో పాటుగా పోర్టుల నుంచి జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ పలు రహదారులను నిర్మిస్తోంది.పలు చోట్లు ఏపీ ప్రభుత్వ ప్రతిపాదన మేరకు రహదారులను ఆరులైన్లుగా ఏర్పాటు చేస్తున్నారు.అత్యవసర సమయాల్లోరహదారులపై విమానాలు ల్యాండింగ్ అయ్యే దిశలోను చర్యలు చేపడుతున్నారు.ఇందుకు సంబంధించి ఇటీవల ప్రకాశం జిల్లాలో ప్రయోగాత ్మక కార ్యక్రమం నిర్వహించారు.65వ జాతీయ రహదారి.5వ జాతీయ రహదారిని కలుపుతూ నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణం దాదాపు పూర్తి కావొచ్చింది.హైదరాబాద్- విజయవాడ రహదారిలో ఇప్పటికే జుపూడికి సమీపంలో -ప్లైవోవరు పూర్తయింది.కృష్ణా నదిపై వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది.దీంతో విజయవాడ వెళ్ళకుండానే ఇబ్రహింపట్టణం ఇవతలి నుంచే రాజధాని అమరావతిలోకి వాహనమార్గం ఏర్పడుతుంది.దీని వలన దాదాపు 50కిలో మీటర్లు దూరభారం కలసి వస్తోంది.ఎప్పుడు నిరా ్మణం ప్రారంభించారా, అప్పుడే నిర్మాణం పూర్తి కావొచ్చిందనే రీతిలో ఈ వంతెన ఆశ్చర్యం కలిగిస్తోంది.ఈ పరిణామం ఉత ్తర,కోస్తాంధ్ర జిల్లాలు,హైదరాబాద్ ప్రాంతాల వారికి ప్రయోజనంసీఎం జగన్మోహనరెడ్డి సూచనలకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రతిపాదిత రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం యంత్రాంగం చర్యలు తీసుకుంది.ఇప్పటికే రాష్ట్రంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న కీలక రహదారులతో పాటుగా జాతీయ రహదారులకు అనుసంధానంగా 25కిపైగా రోడ్లు నిర్మాణానికి చర్యలు చేపట్టింది. వాణిజ్య ,పారిశ్రామిక ప్రయోజనాలకు అనుగుణంగా రహదారి రవాణా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను కార్యచరణలోకి తీసుకుని వచ్చే దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.గత ప్రభుత ్వ హాయంలో రా ష్ట్రంలో రహదారుల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు.

# బలహీనవర్గాల సాధికారతను సాకారం చేసిన సిఎం జగన్

## వైఎస్సార్సీ బస్సుయాత్రలో ఎమ్మెల్యే సుచరిత



**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** తాడికొండ సామాజిక బస్సుయాత్రలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలు పోటెత్తారు. పట్టణ వీధులన్నీ జైవీధులన్నీ జైజగన్ నినాదాలతో మార్మోగాయి... సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది...సిఎం జగన్ నాలుగున్నరేళ్లలో సాధించిన విజయాలు , సాధికారతను నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్. జోగిరమేష్, ఎంపిలు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నందిగం సురేష్, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, కిలారి రోశయ్య, ముస్తఫా, నంబూరు శంకర్రావు, ఎమ్మెల్సీలు మర్రి రాజశేకర్, డొక్కా మాణిక్యవరప్రసాద్, పోతుల సునీత, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఏరు దాటాక తెప్ప తగలేసే రకం

## పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

**నర్సీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త** అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జై జగన్ జై జై జగన్ నినాదాల హర్షధ్వానాల మధ్య హోరుగా సాగింది. బస్సుయాత్రలో భాగంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు మాకవరంపాలెంలోని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను చూసి, సంక్షేమ పథక లబ్ధిదారులతో ముచ్చటించారు. బస్సుయాత్రకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరా ంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో పాటుగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్‌లు హాజరయ్యారు.

వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3వేలకు పెంపు.....డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా, జగన్ అన్న సంక్షేమం కొనసాగాలంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు దశాబ్ధాల కాలంగా చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ నాలుగున్నరేళ్ల కాలంలో చేయడం గర్వకారణమని వివరించారు. చంద్రబాబు తరహాలో ఏరు దాటాక తెప్ప తగలేయకుండా, ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి పట్టుదలతో సీఎం జగన్ రైతు, మహిళ, కార్మికులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాడు-నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా రూపుదిద్దారని వివరించారు. డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేస్తే, జగన్ సీఎం అయిన తర్వాత నాలుగు విడతల్లో మాఫీ చేసి చూపించారని, ఆసరా, చేయూత పథకాలతో కూడా అదే విధంగా చర్యలు తీసుకున్నారని వివరించారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఇచ్చిన మాట ప్రకారం వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3 వేలకు పెంచనున్నారని, ఇప్పటి వరకు రెండు వేలు చూపించే టీడీపీ టీడీపీ నేతలకు, ఇక వృద్ధులు, వితంతువులు మూడు వేళ్లు చూపుతూ రూ.3వేల పెన్షన్‌ను గుర్తు చేయాలని కోరారు. నాలుగున్నరేళ్లుగా సువర్ణవంతమైన పాలన చూసి మరోసారి జగన్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే సామాజిక సాధికార యాత్రకు ప్రభంజనంలా జనం తరలివస్తున్నారని వెల్లడించారు. రూ.5 లక్షల పరిమిత కలిగిన ఆరోగ్యశ్రీని సీఎం జగన్ ఏకంగా రూన.25 లక్షలకు పెంచారని, పేదల ఆరోగ్యం పట్ల ఆయనకున్న ప్రేమ, ఆత్మీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. అయ్యన్న పాత్రుడు ఇంటికి వెళ్లాలంటే మూడు గేట్లు దాటి వెళ్లాలని, స్థానిక ఎమ్మెల్యే ఎక్కడుంటే అక్కడకి నేరుగా ఎవరైనా వెళ్లవచ్చునని వివరించారు. నర్సీపట్నం శాసనసభ్యుడుగా మరోసారి పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను గెలిపిస్తే సీఎం జగన్ ఈసారి ఆయనకు ఎంతటి ఉన్న స్థానం కల్పిస్తారో అంతా చూడవచ్చన్నారు.

# పార్లమెంట్‌లో రెండు టిక్కెట్లు బిసిలకు కేటాయించాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్




**అమరావతి, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల కులగణన ఎక్కడ? అని , ప్రతి పార్లమెంట్‌లో 2 టిక్కెట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి , రాష్ట్రయువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పేర్కొన్నారు.శనివారం గుంటూరు అమరావతి రోడ్‌లోని బీపి మండల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. కులగణన చేయకుండా తేదీలు మారుస్తూ సిఎం జగన్ బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన అపుడు చేస్తాం, ఇపుడు చేసానతం అని టెలిఫోన్ నంబర్లు చెబుతున్నట్టు తేదీలు చెబుతున్నారని గానీ, కార్యాచరణలో ముందుకు పోవటం లేదన్నారు,. వైకాపా ప్రభుత్వం బీసీలకు వెన్నెముక అని బిసీలంటే బాక్వార్‌నడ క్యాస్ట్ కాదని, బ్యాక్‌బోన్ ఆఫ్ క్యాస్ట్ అని చెప్పిన జగన్ కులగణన చేయకుండా కులగణన విషయంలో మొదటి నుంచి వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్న భాజపాకు తొత్తుగా మారి భాజపా చేతిలో కీలుబొమ్మగా మారిన సిఎం జగన్ కులగణన చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారన్నారు..

ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి కులగణన టిక్కెట్లు తెలియజేసి జనాభా ధామాషా ప్రకారం ప్రతిపాదికను బీసలకు టిక్కెట్లు కేటాయించాలని క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 31 డిసెంబర్, 2023




### రూ.112.85 లక్షల వ్యయంతో
## పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన


8లో

## వైవి సుబ్బారెడ్డి సారధ్యంలో సమీక్ష సమావేశం


8లో

# ఏపీకి పెద్ద ఎత్తున పరిశ్రమలు

### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త ప్రతినిధి

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం జగన్ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. నాలుగు నెలల్లో సీఎం జగన్ 130 భారీ ప్రాజెక్టులు ప్రారంభించి 69 వేల కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపంలోకి తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వంలో 1,93,530 ఎంఎస్ఎంఈలు ఉండగా, సీఎం జగన్ అయిన తర్వాత 3.87 లక్షల ఎంఎస్ఎంఈలు కొత్త వచ్చాయన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా జిల్లాల వారీగా పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్తారన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే రాష్ట్రానికి పారి శ్రామిక ప్రగతిపై కొందరు పనిగట్టుకుని వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో సీఎం జగన్ పాలనలో వచ్చిన కొన్ని ముఖ్యమైన పరిశ్రమలను ఆయన ప్రస్తావించారు. కోస్టల్ ఆంధ్రపవర్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, క్రిబ్ గ్రీన్ ఎనర్జీ, జిందాల్ స్టీల్ తదితర కంపెనీలు ఈ జిల్లాకు వచ్చాయన్నారు.

# చంద్రబాబు ఏరు దాటాక తెప్ప తగలేసే రకం..

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి జగన్‌ను సీఎం చేయాలి : డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు -రూ.2700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టా : నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ -ఎన్నికల సంగ్రామంలో వైసీపీ గెలిచే తొలి సీటు ఉత్తరాంధ్ర నుంచే కావాలి : ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ -విద్యావంత దళితుడినైన నన్ను సీఎం జగన్ రాజ్యసభకు పంపుతున్నారు... జగన్ మాట తప్పరు... మడం తిప్పరు... ఇదే నిదర్శనం : పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు**


8లో

## గాజువాక వైసిపీలో....టికెట్ ....ఫైట్..?

**అధిష్ఠానం నిర్ణంపై నిరసనగళం..? - వైవి సుబ్బారెడ్డి ముందే నేతలు కుమ్ములాట..!**


8లో

## జగన్‌రెడ్డి నమ్మించి నట్టేట ముంచేశాడు

**హామీల అమలులో 85 శాతం విఫలం -అన్ని రంగాలను నిర్వీర్యం చేశాడు -పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ధ్వజం**


8లో

### సైకాలజికల్ డిజార్డర్‌తో
## జగన్ బాధపడుతున్నాడు

**మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా**



8లో

# మాట తప్పడు ఆ జగనన్న... మడమ తిప్పడు ఈ బూడన్న...!



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

**పర్యవేక్షించిన పల్లెటూరు ఆనంద పర్వంలో మా ఊరు...!**



అనకాపల్లి జిల్లా కె కోటపాడు మండలం పరిధిలో జిల్లాకు మండలానికి మాడుగుల నియోజకవర్గానికి ఈ మూడింట్లోకి చిట్ట చివర ఈశాన్యా దిశలో ఉన్నటువంటి ఓ చిన్నగ్రామమే లంకవానిపాలెం ఈ గ్రామానికి ఎంతోమంది నాయకులు వచ్చారు. గెలిచారు. వెళ్లారు కానీ ఎన్నో సంవత్సరాల (శాతాబ్దాల) నుంచి అ గ్రామానికి ఉన్న సమస్యను మాత్రం తీర్చిలేకపోయియారు. కనీసం ఆ సమస్యను పట్టించుకునే నాదులే లేకపోయాయారు. అలాంటి సమస్యను తీర్చిడానికి నేనున్నాంటూ ఇచ్చిన మాటకు కట్టుబడి, నను మాటిస్తే చేస్తాను చేసి చూపిస్తాను అని చెప్పి ఆ సమస్య ఒక పరిష్కారం చూపించి ఈరోజు లంకవానిపాలెం గ్రామ ప్రజలు ముఖాలలో ఆనందం చూసి చిరునవ్వులతో అతను కూడా ఆనందం పడుతూ లంకవానిపాలెం ప్రజలు గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి పోయినటువంటి నాయకుడుగా ప్రజల మనిషిగా నీరాజా నీరాజానాలను అందుకుంటున్న మా ప్రియతమ నాయకుడు, పంచాయితీ రాజ్ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకి మా గ్రామ ప్రజలంతా ఋణపడి ఉంటామని ఈరోజు మీ దయ వలన ముందుగానే మాకు నూతన సంవతసరంతో పాటు సంక్రాంతి పండుగ వచ్చేటంతా ఆనందంగా ఉందని మిగతా 8లో

## జనసేనలో చేరిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ కామెంట్స్...!

**ఆత్మవిశ్వాసం ఉన్న వారేవ్వరూ నా అంత అవమానాలు భరించి వైసీపీలో ఉండరు... -పార్టీలో ఉన్నంతకాలం ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు**


8లో

# అవంతి చెప్పాడంటే చేస్తాడంతే అంటూ...



**ముత్తంశెట్టిపై సంతోషంతో హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

బిఆర్‌టియస్ రోడ్డు నిర్మాణం విషయమై 60శాతం పైబడి ఇల్లు అలాగే ఇంటి స్థలం కోల్పోయిన బాధితులకు నాకు మాటిచ్చిన ప్రకారం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం 91మంది బాదితులకు అందదవలసని టిడిఆర్ 2కోట్ల 91లక్షలు రూ. చెక్కులు రూపంలో అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. సమావేశంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిఆర్‌టియస్ రోడ్డు నిర్మాణంకై స్వచ్ఛందంగా తమ స్థలములు ఇచ్చిన వారిలో 60శాతం పైబడి ఇళ్ళు అలాగే ఇంటిస్థలం కోల్పోయిన వారికి ప్రభుత్వం తరుపున ప్రత్యన్నమార్గంలో ఇళ్ళు నిర్మాణం చేపట్టి అందివ్వాలని అలాగే గతంలో అడవివరం బిటిఆర్ రోడ్డు నిర్మాణంకై స్థలం ఇచ్చిన వారికి అందవలసిన టిడిఆర్ పెండింగ్ ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ అవి అందించడం లో టెక్నికల్ సమస్య వలన అనుకున్న సమయానికి ఆందించడం జరగలేదు. వారికి మాటిచ్చిన ప్రకారం 1.:4 టిడిఆర్ గతంలో ఇళ్ళు స్థలం కోల్పోయిన వారికి దేవస్థానం గతంలో ఇళ్ళు స్థలం కోల్పోయిన వారికి దేవస్దానాం భూ సమస్త ఉందని టిడిఆర్ ఇవ్వలేదు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టిలో పెట్టడం జరిగింది. దానికి ఆయనమిగతా 8లో

### పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో
## స్వయంగా చీపిరి పట్టిన నగర మేయర్


8లో

## అల్లూరి జిల్లాలో 9శాతం తగ్గిన క్రైమ్ రేట్

**245.94 ఎకరాల్లో 11,68.100గంజాయి మొక్కలు ధ్వంసం -3.3శాతం తగ్గిన మానవ హత్యలు -17.9శాతం తగ్గిన రోడ్డు ప్రమాదాలు -3050 మంది గిరిజన యువతకు శిక్షణ..ఉద్యోగ కల్పన : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడి**



8లో

## గంటా శ్రీనివాసరావును కలిసిన వంశీకృష్ణ శ్రీనివాస్


8లో

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటాం

**పారిశుద్ధ్య కార్మికులు వెంటనే విధుల్లోకి రావాలి : ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి**


8లో

## చంద్రబాబు ఏరు దాటాక ...

నర్సీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలోని నర్సీపట్నం నియోజకవర్గంలో వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర జై జగన్ జై జై జగన్ నినాదాల హర్షధ్వానాల మధ్య హోరుగా సాగింది. బస్సు యాత్రలో భాగంగా వైసీపీ ప్రజా ప్రతినిధులు మాకవరంపాలెంలోని మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పలు అభివృద్ధి పనులను చూసి, సంక్షేమ పథక లబ్ధిదారులతో ముచ్చటించారు. బస్సుయాత్రకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరా ంధ్ర కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో పాటుగా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్‌లు హాజరయ్యారు.

### వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3వేలకు పెంపు.....

డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా, జగన్ అన్న సంక్షేమం కొనసాగాలంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు దశాబ్ధాల కాలంగా చేయలేని అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ నాలుగున్నరేళ్ల కాలంలో చేయడం గర్వకారణమని వివరించారు. చంద్రబాబు తరహాలో ఏరు దాటాక తెప్ప తగలేయకుండా, ఇచ్చిన హామీల మేరకు కట్టుబడి పట్టుదలతో సీఎం జగన్ రైతు, మహిళ, కార్మికులకు, విద్యార్థులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. నాడు-నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా రూపుదిద్దారని వివరించారు. డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చి మోసం చేస్తే, జగన్ సీఎం అయిన తర్వాత నాలుగు విడతల్లో మాఫీ చేసి చూపించారని, ఆసరా, చేయూత పథకాలతో కూడా అదే విధంగా చర్యలు తీసుకున్నారని వివరించారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఇచ్చన మాట ప్రకారం వితంతు, వృద్ధాప్య పెన్షన్లు రూ.3 వేలకు పెంచనున్నారని, ఇప్పటి వరకు రెండు వేలు చూపించే టీడీపీ టీడీపీ నేతలకు, ఇక వృద్ధులు, వితంతువులు మూడు వేళ్లూ చూపుతూ రూ.3వేల పెన్షన్‌ను గుర్తు చేయాలని కోరారు. నాలుగున్నరేళ్లుగా సువర్ణవంతమైన పాలన చూసి మరోసారి జగన్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, అందుకే సామాజిక సాధికార యాత్రకు ప్రభంజనంలా జనం తరలివస్తున్నారని వెల్లడించారు. రూ.5 లక్షల పరిమిత కలిగిన ఆరోగ్యశ్రీని సీఎం జగన్ ఏకంగా రూన.25 లక్షలకు పెంచారని, పేదల ఆరోగ్యం పట్ల ఆయనకున్న ప్రేమ, ఆత్మీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. అయ్యన్న పాత్రుడు ఇంటికి వెళ్లాలంటే మూడు గేట్లు దాటి వెళ్లాలని, స్థానిక ఎమ్మెల్యే ఎక్కడుంటే అక్కడకి నేరుగా ఎవరైనా వెళ్లవచ్చునని వివరించారు. నర్సీపట్నం శాసనసభ్యుడుగా మరోసారి పెట్ల ఉమాశంకర్‌గణేష్‌ను గెలిపిస్తే సీఎం జగన్ ఈసారి ఆయనకు ఎంతటి ఉన్న స్థానం కల్పిస్తారో అంతా చూడవచ్చన్నారు.

### టీడీపీ జనసేన కూటమిలో సీఎం అభ్యర్థి ఎవరు... ఎన్ని స్థానాలకు పోటీ చేస్తారోకూడా చెప్పాలి...

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో రూ.2700 కోట్ల రూపాయల వ్యయంతో నర్సీపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శాడిస్టు అయ్యన్న పాత్రుడు సైకోలా తయారై బూతులు మాట్లాడుతున్నారని, ఆయన లాంటి చెత్తనా కొడుకులు, సన్నాసులు మాట్లాడు తుంటే సిగ్గేస్తుందని అసహనం వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలోవిశాఖ వనరులను దోపిడీ చేసిన వారి లో అయ్యన్న పాత్రుడు ఒకడు కాదా అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో 600 హామీలిచ్చి 60 హామీ లు కూడా అమలు చేయలేని నాయకులు చంద్రబాబు, అయ్యన్న పాత్రుడు అని మండిపడ్డారు. అయ్య న్న పాత్రుడు మంత్రిగా ఉన్న కాలంలో శిలాఫలకాలు వేయడం తప్పింతే, ఎటువంటి అభివృద్ధి చేయలేక పోయారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, టీడీపీ, జనసేన కూటమిలో సీఎం అభ్యర్థి ఎవరో చెప్పాలని, ఎన్ని స్థానాలకు పోటీ చేస్తారో కూడా చెప్పాలని సవాల్ చేశారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రెండు లక్షల ముప్పై ఏడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ముఖ్య మంత్రి దేశంలో జగన్ ఒక్కరేనని ఉద్ఘాటించారు. ఎన్నికల సంగ్రామంలో వైసీపీ గెలిచే తొలి సీటు ఉత్తరాంధ్ర నుంచే కావాలని, ఉమ్మడి విశాఖలో గెలిచే తొలి సీటు నర్సీపట్నమే కావాలని పిలుపునిచ్చా రు. నర్సీపట్నంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ చేసిన అభివృద్ధి పనులు చూసి సామాజిక సాధికార యాత్ర కు బంగాళాఖాతం ఉప్పొంగేలా తరలివచ్చిన ప్రజానీకాన్ని చూసి టీడీపీ నేతలకు నిద్రపట్టబోదన్నారు.

### విజయవాడలో దాదా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం దళితుల పట్ల జగన్‌కి ఆప్యాయతకు నిదర్శనం

పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ నాలాంటి విద్యావంతుడనైన దళితుడ్ని రాజ్యసభకు పంపుతున్నందుకు ముఖ్యమంత్రి జగన్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని వ్యాఖ్యానించారు. జగన్ మడం తిప్పరు... మాట తప్పరు. అనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా అణగారిన ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతి కోసం జగన్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని, వచ్చే నెల 1 నుంచి రూ. 3 పెన్షన్‌ను వృద్ధులకు అందివ్వనున్నారని, వెల్లడించారు. విజయవాడలో దాదా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రూ.500 కోట్లతో వ్యయంతో ప్రతిష్ఠించిన జగన్, రేపు శనివారం నాడు అట్టహాసంగా ఆవిష్కరణ చేస్తుండడం దళితుల పట్ల ఆయనకున్న ప్రేమ, ఆప్యాయతలకు నిదర్శనమన్నారు. జగన్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఆయన సంఘ సంస్కర్తగా, రాజకీయ సంస్కర్తగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. అనకాపల్లి జిల్లాలో అన్ని సీట్లు గెలిచి సీఎం జగన్‌కు కానుకగా అందిస్తామని ప్రకటించారు.

### వైఎస్ రాజశేఖర్ రెడ్డిలా రాష్ట్ర ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం ఏర్పచుకున్నారు జగన్...

అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల హామీలను నెరవేర్చడమే కాకుండా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రతీ కుటుం బంలో ఓ సభ్యునిగా నిలిచారని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఎలా రాష్ట్ర ప్రజల మనస్సుల్లో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్నారని, సీఎం జగన్ కూడా ఆయన కుమారుడిగా మరో రెండు అడుగులు ముందుకేసి అభివృద్ధికి బాటలు జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. జగన్ అడుగుల్లో అడుగు వేసి మళ్లీ మళ్లీ ఆయన్నే ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## జగన్‌రెడ్డి నమ్మించి నట్టేట ముంచేశాడు...

గోపాలపట్నం, డిసెంబరు 30, ప్రభాతవార్త

లెక్కలేనన్ని హామీలతో ఒక్క అవకాశమివ్వండి అంటూ గద్దెనెక్కిన జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అట్టర్ ఫెయిల్యూర్ అయ్యాడని, 85 శాతం వాగ్దానాలను అమలుచేయలేకపోయాడని విశాఖ పశ్చిమ శాసనసభ్యుడు పి.గణబాబు ధ్వజమెత్తారు. చేతకాని పరిపాలనతో రాష్ట్రంలోని అన్ని రంగాలను నిర్వీర్యం చేసాడని విమర్శలు గుప్పించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మొత్తంగా 730 హామీలకు గాను 621 హామీలు అమలుకు నోచుకోలేదన్నా రు. దీన్ని బట్టి 85 శాతం విఫలం చెందారన్నారు. 95 శాతం హామీలను అమలు చేసామని ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మధ్యపాన నిషేధం చేయకుంటే ఓట్లు అడగనన్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మద్యాన్ని ఏరులై పారిస్తు తన సొంత ఖాతాలో దొడ్డిదారిన సొమ్ము జమచేసుకుంటున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే నన్నారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, గంజాయి రవాణా విస్తృతంగా వుందన్న విషయం జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టమవుతుందన్నారు. 25 లక్షల గృహాలను పేదలకందిస్తానని హామీనిచ్చి అమలుచేయలేకపోయారని ఎద్దేవా చేసారు. జలయజ్ఞాన్ని పక్కాగా చేపట్టి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా తొడలు కొట్టిన వైకాపా మంత్రులు పోలవరాన్ని భ్రష్టుపట్టించిన విధానం ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బిసిల సంక్షేమాన్ని తుంగలోకి తొక్కారని, కాపు నిధులను 10 వేల కోట్లు విడుదల చేస్తామని చెప్పి విఫలమయ్యారని, మత్స్యకారులు, నాయిబ్రాహ్మణులు, అంగన్‌వాడీ కార్య కర్తలు, ఆశావర్కర్లు, జర్నలిస్టులను కూడా మోసం చేసి మోసపూరిత విమర్శించారు. ఉద్యోగులకు సిపి ఎస్ రద్దు చేస్తామని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసారన్నారు. ప్రత్యేక హోదాను ఎత్తిపెట్టేసి పారిశ్రామిక రంగాన్ని పూర్తి స్థాయిలో అధోగతి పట్టించారని విమర్శించారు. జాబ్‌క్యాలెండరును గాలికొదిలేసారని, గనులు, ఇసుక వంటి వనరులను దోచుకుంటున్నారని, జీతాలు సక్రమ సమయానికి అందక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతుంటే పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడుతూ దేశవ్యాప్తంగా రాష్ట్ర పరువును బజారులో పెట్టారని ఎద్దేవా చేసారు. హామీల అమలులో విఫలమయిన విషయాన్ని స్పష్టం చేస్తు ముద్రించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా విడుదల చేసారు. విశాఖ విషయానికి వస్తే 44 హామీలను ఇచ్చి అమలు విషయంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. సమావేశంలో స్థానిక నాయకులు నాగిరెడ్డి సత్తిరాజు, అనూష, కనకకుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజికల్ డిజార్డర్‌తో...

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సౌకాలజికల్ డిజార్డర్‌తో జగన్ బాధపడుతున్నారు అని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారుతున్నాయని జగన్ ఎటు ప్రయాణం చేస్తున్నాడో తెలియని పరిస్థితి అమలుకు వీలుకాని హామీలతో అధికారంలోకి వచ్చారు. 99.9శాతం హామీలు అమలు చేశానని బూటకపు మాటలు చెపుతున్నారు ఎన్నికలకు ముందు 730హామీలు ఇచ్చారు. ఇందులో 21హామీలు మాత్రమే అమలు చేసారు. ప్రకాశంలో 88హామీలు చేసి 12శాతం అమలు చేయని 621, ఇవి 85శాతం తరువాత నవరత్నాలని మోసం చేసాడు రాజధాని అమరావతికి తూట్లు పొడిచాడు అని అన్నారు. విశాఖ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ అని ఒక్క ఇటుక వెయ్యలేదు కర్నూలు న్యాయ రాజధాని అని విస్మరించాడు. టీడీపీ హయాంలో పోలవరం 74శాతం పూర్తయ్యింది. వైసీపీ హయాంలో పోలవరం 74శాతం పూర్తయ్యింది. వైసీపీ హయాంలో 4శాతం కూడా అవ్వలేదు వైసీపీ ఘన కార్యాన్ని ఆ పార్టీ నుంచి బయటవచ్చిన వారు కథలు కథలుగా విశాఖలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ, సీతారాము సుధాకర్, లు చెబుతున్నారు అని అన్నారు. గ్రాండ్‌లో మిగతా ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షర్మిల విజయమ్మలను జగన్ దూరంగా పెట్టారు. ఉత్తరకి కన్సల్టెంట్ ప్రశాంత్ కిషోర్ కూడా వైసీపీ ని దూరం పెట్టారు అని ఎద్దేవా చేసారు. తాడేపల్లి ప్యాలెస్ లో గందరగోళం నెలకొంది రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు జగన్ మార్పుదామే జగన్ కి బై బై చెప్పాలని ప్రజలు చూస్తున్నారు భవిష్యత్తులో మరింతమంది వైసీపీ బయటకు వస్తున్నారు. సైకాలజికల్ డిజార్డర్ తో బాధపడుతున్న జగన్ ని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. వైసీపీ పార్టీ ఓ సింకింగ్ బోట్ లాంటి మెజారిటీతో కొత్త ప్రభుత్వం రాబోతుందన్నారు. విశాఖ శాసనసభ్యులు మాజీ సభ్యులు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేనలో ప్రజలను మోసం చేశారు. జగన్మోహన్‌రెడ్డి పై వ్యతిరేకత ఉంది ఎంతమంది ఇంచార్జులను మార్చినా ప్రయోజనం ఉండదు టిడిపి ని మార్చడమే చేసిన రెమిడి టిడిపి జనసేన ప్రభుత్వం రానుంది అని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లోడగల కృష్ణ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి చిక్కాల విజయబాబు పొడుగు కుమార్ నడిగట్ల శంకరరావు కోనేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో 9శాతం తగ్గిన క్రైమ్ రేట్

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ ఏడాది క్రైం రేటు 9శాతం తగ్గిందని అలాగే గంజాయి రవాణా సాగుపై ప్రత్యేక దృష్టి నిఘా పెట్టి నివారించే చర్యలు చేపట్టామని అంతేకాకుండా ఐదుగురు మావోయిస్టులను, 21 మిలీషియా సభ్యులను అరెస్టు చేసామని,మావోయిస్టు కొరియర్స్ 18 మందిపై బైండవర్ కేజులు నమోదు చేసామని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.శనివారం అల్లూరి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ శాఖ వార్షిక కార్యక్రమాలపై ఎస్పీ తుహిన్ సిన్హా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు.ఈ ఏడాది అల్లూరి జిల్లాలో గంజాయికి సంబందించి పోలీస్ శాఖ సెబ్ కలిసి మొత్తం జిల్లాలో 266 కేసులు నమోదు చేయగా అందులో 21785.29 కేజీల గంజాయిని 16,775 కేజీల యాసిప్ అయిల్ని సీజ్ చేసి 859 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు.అలాగే 245.94 ఎకరాల్లో 11,68.100 గంజాయి మొక్కల ను తాము సెబ్ శాఖ కలిసి ద్వంసం చేయడం జరిగిందని అంతేకాకుండా 1029.5 ఎకరాలలో ప్రత్యా మ్నాయ పంటలకు రైతులకు ప్రోత్సాయించడం జరిగిందన్నారు.అలాగే 7గురు మావోయిస్టులు, ముగ్గురు మిలీసియా సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు.ఈ ఏడాది రెండు చోట్ల మావోయిస్టుల డంప్ రికవరీ చేసామన్నారు. అలాగే ఈ ఏడాది సారా అక్రమ మద్యందారులపై 675 కేసులు నమోదు చేసి 738 మందిని అరెస్టు చేసి వారి నుండి 11,422 సారాయి సీజ్ చేసి 1,71,670 లీటర్లు పులుపును ద్వంసం చేసామని ఎస్పీ తెలిపారు.అలాగే జిల్లాలో ఈ ఏడాది మానవ హత్యలు 3.3 శాతం తగ్గాయని అలాగే రోడ్డు ప్రమాదాలు 17.9 శాతం తగ్గియన్నారు.రెండు హత్యా కేసుల్లో జీవిత ఖైదు మరియు 2 పోక్సో రేప్ కేసుల్లో కఠిన కారాగార శిక్షలు కోర్టులు విధించడం జరిగిందన్నారు.ఈ ఏడాది మహిళలపై జరుగుతున్న నేరాల నమోదు తగ్గుముఖం పట్టాయని మీడియా సంస్థలు,పాఠశాలలు,కళాశాల్లో నిర్వహించిన అవగాహన ప్రచారాల ద్వారా ప్రజల్లో అవగాహన తీసుకురావడం జరిగిందన్నారు.67 ప్రాపర్టి కేసులు నమోదు కాగా వాటిలో 35 కేసులు డిటెక్ట్ అయి మరయిఉ 33 మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.ప్రాపర్టీ రికవరి 59.3 శాతం పెరిగిందన్నారు.అలాగే ప్రాపర్టీ డిటెక్షన్ 52 శాతానికి పెరిగిందన్నారు.ఈ ఏడాది మానవ హత్యలు 3.3 శాతం తగ్గాయన్నారు.అలాగే అల్లూరి జిల్లాలో 53 మంది గంజాయి ముద్దాయిలపై పిడి యాక్ట్ విధించడం జరిగిందన్నారు.అలాగే జిల్లాలో ఉన్న జలపాతాలు వద్ద 50 శాతం వరకూ మరణాలు సంఖ్య తగ్గించామని జలపాతాలు వద్ద ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన తీసుకువచ్చామన్నారు.3050 మంది గిరిజన యువకులకు స్కాల్ శిక్షణలు ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు.చింతపల్లి నుంచి కోరుకొండ వరకూ రోడ్డు నిర్మాణం చేయించి 1,88,000 మంది గిరిజనులకు బస్ సౌకర్యం కల్పించామన్నారు.అలాగే 1500 మంది గిరిజనులకు అమృత జలదార కార్యక్రమం ద్వారా నీటిసదుపాయాలు కల్పించాలన్నారు.ఈ ఏడాది 9620 మంది గిరిజనుల కు పరివర్తన కార్యక్రమం ద్వారా ఉచిత విత్తనాలు పంపిణీ చేయడంజరిగిందన్నారు.ఈ సంవత్సరం 450 మంది గిరిజనులకు గిరి కర్షక మిత్ర కార్యక్రమం ద్వారా ట్రాక్టర్లను వ్యవసాయం దున్నుకోవడానికి సరఫరా చేయడం జరిగిందని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు.ఈ విలేకరుల సమావేశం లో సిఐలు వి.నారాయణరావు, ఎల్.హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

## న్యూఇయర్ వేడుకలు హ్యాపీగా ఇళ్లల్లోనే జరుపుకోండి

### జిల్లాలో ప్రత్యేక వాహన తనిఖీలు -డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు -జిల్లాలో 11 చెక్‌పోస్టులు, మొబైల్ టీంలు ఏర్పాట్లు : అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

పాడేరు,డిసెంబర్30,ప్రభాతవార్త

న్యూఇయర్ సందర్భంగా ఈనెల 31వ తేదీ నుంచి జనవరి ఒటవ తేదీ ఉదయం వరకూ ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పోలీస్ శాఖ తీసుకుంటుందని అల్లూరిసీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కోన్నారు.శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు.న్యూఇర్ వేడుకలు అందరూ జాగ్రత్తగా ఇళ్లల్లో ఉండి వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు.న్యూఇర్ సందర్భంగా యువత డ్రింక్ చేస్తూ డ్రైవింగ్ చేయడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయని వాటిని నివారించడానికి 31వ తేదీ రాత్రి వాహనాలు తని ఖీలు నిర్వహించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పోలీస్ శాఖ నిర్వహించనుందన్నారు.అలాగే చెక్ పోస్టులను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడెక్కడ చెక్ పోస్టులు పెట్టాలనే దానిని గుర్తించడం జరిగిం దని ఇందులో భాగంగా 11 చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నామని ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు. అలాగే అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న పర్యాటక ప్రదేశాలు తిలకించడానికి అధిక సంఖ్యలో వస్తారని అటు వంటి పర్యాటక ప్రదేశాల్లో అరకు, మారేడుమిల్లి జిల్లా పరిధిలో ఉన్న పర్యాటల ప్రాం తాల రోడ్డు ప్రక్కన కూర్చొని మద్యం త్రాగటం వాటిని కూడా గత ఏడాది నిరోదించామని ఈ ఏడాది కూడా నిరోదించడానికి మొబైల్ పార్టీలను కూడా ఏర్పాటు చేసి ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.బహిరంగంగా మద్యం సేవించి పబ్లిక్‌కు ఇబ్బందులు పెడితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌తో పాటు ఓవర్ స్పీడ్‌గా వాహనాలు నడిపినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. న్యూఇయర్ వేడుకలు ఇళ్లలో కుటుంబ సభ్యులతో హ్యాపీగా నిర్వహించు కోవాలని ఎస్పీ సూచించారు. అల్లూరిజిల్లా ప్రజలందరికీ ముందుగా నూతనసంవత్సర శుభాకాంక్షలను ఎస్పీ తుహిన్ సిన్హా తెలియజేసారు.ఈ సమావేశంలో సిఐలు నారాయణరావు, హిమగిరి పాల్గొన్నారు.

## గాజువాక వైసిపీలో....టికెట్ ....ఫైట్..?

### పవన్‌ను ఓడించిన నాగిరెడ్డికే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్ -నాగిరెడ్డిని కాదని ఎవ్వరికిచ్చిన మూకుమ్మడిగా రాజీనామా...! -చందు నాయకత్వం వద్దంటు నినాదాలు : సుబ్బారెడ్డి మాటలు వినని పార్టీ కేడర్

గాజువాక డిసెంబర్30,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గ వైసీపీలో టికెట్ రగడ తారా స్థాయికి చేరింది. నియోజకవర్గ ఇంచార్జ్ మార్పుతో వైసీపీలో అసమ్మతి సెగలు గుప్పుమన్నాయి. పవన్ కళ్యాణ్ ఓడించిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికే మళ్ళీ గాజువాక టికెట్టు ఇవ్వాలని నియోజకవర్గంలోని మెజార్టీ పార్టీశ్రేణులు డిమాండ్ చేసా రు. నాగిరెడ్డి నాయకత్వానికి జై కొడుతూ...చందూ నాయకత్వం వద్దంటూ బహిరంగంగానే నినాదాలు చేసారు. సాక్షాత్తు ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి ముందే నేతలు కుమ్ములా డుకున్నారు. కార్యకర్తలు సమాయత్తం చేసేందుకు శనివారం బిసిరోడ్డు టిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వై వి సుబ్బారెడ్డి సారధ్యంలో నిర్వహించిన ముఖ్యనేతల సమావేశం రసాభసగా మారింది. ఈ సమా వేశంలో వై.వి.సుబ్బారెడ్డి గాజువాక వైకాపా ఇంచార్జ్ బాధ్యతలను స్వీకరించిన ఉరుకూటి రామచం ద్రరావు(చందు)నాయకత్వాన్ని బలపర్చాలంటూ చెప్పడంతో ఒక్కసారిగా అక్కడున్న మెజార్టీ కార్పో రేటర్లు, వార్డు ఇంచార్జ్‌లు, అధ్యక్షులు, మహిళా నేతలు,కార్యకర్తలు బహిరంగంగానే వ్యతిరేకించారు. సుబ్బారెడ్డి మాటలను సైతం లెక్కచేయకుండా నాగిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ గందరగోళం సృష్టించారు. చందు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేసారు. దీంతో ఇరువర్గాల నేతలు సుబ్బారెడ్డి ముందే కుమ్ములాడుకున్నారు.పవన్‌కళ్యాణ్‌ను ఓడించిన తిప్పలనాగి రెడ్డికే టికెట్టు కేటాయించాలని, పార్టీతోనే సుదీర్ఘంగా ప్రయాణిస్తున్న,రాజకీయ అనుభవం,అర్థబలం, ప్రజాభిమానం, పార్టీకేడర్ బలం ఉన్న తిప్పల నాగిరెడ్డికే టికెట్టు ఇవ్వాలని డిమాండ్ చేసారు. రానున్న ఎన్నికలలో నాగిరెడ్డి అభ్యర్థిత్వం ఖారారు చేయకపోతే, మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని, మరిఎవ్వరికి టికెట్టు ఇచ్చిన ఓడిస్తామని హెచ్చరించారు. సామాజిక సమీకరణల నేపథ్యంలో అధిస్థానం ఎవ్వరికి సీటు కేటాయించిన నాగిరెడ్డి నాయకత్వంలో గెలుపించుకోవాలని, నాగిరెడ్డినాయకత్వంలోనే అన్నీ జరుగుతాయని ముఖ్యమంత్రి నిర్ణయాన్ని మనమంతా గౌరవించాలని, అప్పటివరకు చందు నాయకత్వాన్ని బలపర్చాలని అన్న వైవి సుబ్బారెడ్డి మాటలుపై పార్టీ కేడర్ మరింత ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎట్టి పరిస్థితిలలో నాగిరెడ్డిని కాదని ఎవ్వరి నాయకత్వాన్ని అంగీకరించబోమని, కేడర్ మాటలు కాదని అధిస్థానం నిర్ణయం తీసుకుంటే గాజువాక ఫలితం ప్రతిపక్షం పార్టీకి వశం అవుతుందని హెచ్చరించారు. అసమ్మతి సెగలను వైవి సుబ్బారెడ్డి ఎంత చల్లార్చాలని ప్రయత్నం చేసిన కేడర్ వినకపోవడంతో వేదిక మీదనుంచి అస హనంతో వైనుదిరిగారు. ఇదిలా ఉంటే అంతకముందు...గాజవాక నియోజకవర్గంలోని 65,66,71,73,74,85, కార్పోరేటర్లు బొడ్డు నరసింహపాత్రుడు,మహ్మద్ ఇమ్రాన్, రాజానరామా రావు,భూపతిరాజు సుజాత, తిప్పల వంశీ, ఇల్లపు వరలక్ష్మి, వార్డు అధ్యక్షులు, ఇంచార్జ్‌లు దర్మాల శ్రీను, బొడ్డ గోవింద్, కొమటి శ్రీనివాసురావు,మంత్రి శంకరనారాయణ,సిరట్ల శ్రీనివాసరావు,రావాడ శివ, మండల అధ్యక్షులు ఎస్ .ఎం.గౌస్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పల్లా చినతల్లి, రాష్ట్ర ఎస్సీసెల్ నాయకురాలు రోజారాణి, సీనియర్ నాయకులు గోందేశి రమణారెడ్డి, డైరెక్టర్లు మోహన్ హుడా,బాగాది సన్నీ, మహిళానేతలు అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వద్దకు 40కార్లలో వెళ్లారు. గాజువాక ఇంచార్జ్ మార్పుపై నిరసన గళం వినిపించారు. చందు నాయకత్వాన్ని అంగీకరిం చబోమని,కార్పోరేటర్ స్థాయి వ్యక్తికి ఇంచార్జ్ స్థాయి బాధ్యతలు అప్పజెప్పితే తాము మద్దతించబోమని లిఖిత పూర్వకంగా సంతకాలతో కూడిన పత్రాన్ని అందజేసారు. ఐదేళ్ళ పాటు కష్టబడి పనిచేసిన ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుటుంబాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేదంటే తామంతా పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

## రూ.112.85 లక్షల వ్యయంతో...

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నగర ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. శనివారం ఆమె ఐదవ జోన్ 49వ వార్డు పరిధిలోని మురళినగర్ అయ్యప్ప నగర్ పట్టాభిరెడ్డి గార్డెన్స్ ఏ ఎస్ ఆర్ నగర్ అజయ్ కలాం నగర్ మాణిక్యమాంబ కాలనీ నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.112.85లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లూ శంకర్రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించడం జరుగుతుందని అందులో భాగంగా 49వ వార్డు పరిధిలోని సుమారు 1.13కోట్ల రూపాయలు వెచ్చించి సుదర్శన్ పార్కు లలో కాంపౌండ్ వాల్ మరమ్మత్తులు ఆకర్షణీయమైన బొమ్మలు సేదదీరేందుకు బెంచీలు పిల్లల ఆట వస్తువులు ఆవుట్డోర్‌ఫిట్నెస్ ఎక్విప్మెంట్స్‌లు ఇతర ప్రాంతాలలో సిసి రోడ్లు సీసీ కాలువలు ఆర్‌సిసి డ్రైన్ లులాంటి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం తోపాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జీవిఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సచివాలయం సిబ్బంది, వైయస్సార్ సీపీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పడు ఆ జగనన్న... మడమ తిప్పడు ఈ బూడన్న...!

7వ పేజీ తరువాయి..

లంకవానిపాలెం గ్రామ ప్రజలందరు కృతజ్ఞులు తెలియజరస్తూ మీకెప్పుడు మాయొక్క సపోర్ట్ ఉంటాదని మీ లాంటి నాయకుడు ప్రజలకు చాలా అవంసరమని మీరు మా గ్రామం మీదా అభిమానం తో 20లక్షలతో వాటర్ ట్యాంక్, స్కూల్ బిల్డింగ్, 20లక్షలుతో ఇంటింటి కొళాయి. 5లక్షలు రూపాయ లుతో డ్రైనేజ్, ఇంకా చెప్పుకుంటూ పోవాలంటే కోటి 67లక్షలు రూపాయలుతో హిస్పిటల్ బిల్డింగ్, 20లక్షలు సిసి రోడ్లు శాంక్షన్ చేసినందుకు మీకు ఎంతో ఋణపడి ఉంతామని అలాగే మినిస్టర్ తో పాటు మాగ్రామ అభివృద్ధికి సహాయ పడినటువంటి జడ్పీటీసీ, ఈర్లే అనురాధ అలాగే నా మిత్రుడైన టువంటి కె కోటపాడు మండలం వైస్సార్సీపీ ఎంపీపీ రెడ్డి మెహన్ మా గ్రామ ప్రజలు కృతజ్ఞులు తెలుపుకుంటున్నామని లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు ఆనందం వ్యక్తం చేశారు.

## జనసేనలో చేరిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ కామెంట్స్...!

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జనసేన లో చేరిన విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విచిత్రమైన కామెంట్స్ చేశారు. శనివారం నగరంలో ని ఒక హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం ఉన్న వారేవ్వరూ నా అంత అవమానాలు భరించి వైసీపీ లో ఉండరు అని అన్నారు. పార్టీలో ఉన్నంతకాలం పార్టీ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు అని ఈరాష్ట్రంలో బహుశా నేను ఒక్క రూపాయి తీసుకోకుండా పార్టీ కార్యాలయాన్ని నడిపించాను అని అన్నారు. నామీద కామెంట్స్ చేసే వెధవలు ఈ విషయాలు తెలుసుకొని మాట్లాడాలి అని తెలిపారు. రాజకీయాల్లో కి వచ్చి 60ఎకరాలు అమ్ముకున్నాను. పార్టీ కోసం నయవంచన లేకుండా పనిచేశాను , నన్ను ఎవరూ తక్కువ అంచనా వేయాల్సిన అవసరం లేదని హెచ్చరించారు. సమయం వచ్చినప్పుడు రిటర్న్ గిఫ్ట్ ఇస్తాను అని వెల్లడించారు. నన్ను రెచ్చగొట్టారు సోషల్ మీడియా వేదిక నామీద విమర్శలు చేస్తున్నారు. అందుకే ప్రెస్ మీట్ పెట్టాను తెలిపారు. వైపీపీ బీసీలను బాగా చూస్తే మేమంతా ఎందుకు బయటకు వస్తాం అని ప్రశ్నించారు. టాప్ 10బీసీలు వైసీపీకి యాంటిగా ఉన్నారు. మంత్రి అమర్‌నాథ్ పార్టీ మారినప్పుడు ఆత్మహత్య కాదా...నేను పార్టీ మారితే ఆత్మహత్య అవుతుందా అని అమర్ నువ్వు పార్టీలోకి ఎప్పుడొచ్చావ్ నేను పార్టీ కోసం జీవితం దార పోసానున అమర్ నాకన్న వెనుక వచ్చి జాకపాట్ కొట్టారు. జగన్ ని బూతులు తిట్టిన వారే ఇప్పుటు మంత్రులుగా ఉన్నారన్నారు. ఏయూ మాజీ వీసీ కార్పొరేటర్ల టికెట్లు డిసైడ్ చేశారు. ఉత్తరాంధ్రలో పార్టీ పదవులు వేసింది వీసీ ప్రసాద్‌రెడ్డినే అని తెలిపారు. నాస్థలాలు అన్నీ ప్రభుత్వ భూములత జాబితాలో పెట్టాలని చూసారు. నన్ను ఓడించాలని మద్యం డబ్బులు పంపించి నన్ను ఓడించాలని చూసారు. మంత్రుల దగ్గర నుంచి అందరూ వెళ్లి ప్రసాద్‌రెడ్డి కాళ్ళు పట్టుకుంటున్నారు. వైసీపీ కి మాజీ వీసీ ప్రసాద్‌రెడ్డికి సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు.జగన్ చుట్టూ దద్దమ్మలు చేరిపోయారు. మీరు జైల్ లో ఉన్నప్పుడు ఆయన కోసం పనిచేసిన వారెవరో తెలుసుకోవాలి అని పొలిటికల్ కెరియర్ ఇలా అవడానికి ఎంవివి సత్యనారాయణ కీలకపాత్ర పోషించారు. నా భాద్యత ఆయన అంతు చూడటమే రాజకీయ క్షోభ ఎలా ఉంటుందో నేను కూడా చూపిస్తాను పార్టీ మారేందుకు 10మంది ఎమ్మెల్సీ సిద్ధంగా ఉన్నారు అని అన్నారు. 30మంది కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. ఇప్పటికైనా పార్టీ కోసం పనిచేసిన వారిని జగన్మోహన్‌రెడ్డి గుర్తించాలని వారు పార్టీ నుంచి జారిపోకుండా చూసుకోవాలి అని కోరారు. నేను రాజకీయ భవిష్యత్తు కోసం పార్టీ మారాను, గతంలో వైసీపీ అభివృద్ధికి ఎలా పనిచేవాను ఇప్పుడు జనసేన అభివృద్ధికి అలాగే పని చేస్తా అని త్వరలోనే వైసీపీని కూడా క్లీన్ చేస్తా అని వివరించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డి సారధ్యంలో సమీక్ష సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గాజువాకలో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈసమావేశంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి ఊరుకూటి రామచంద్రరావు (చందు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు చేగొండి శ్రీనివాసరావు జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, కన్వీనర్లు బాలకృష్ణ వరలక్ష్మి పత్తిపాటి శ్రీనివాసులు, భూపతిరాజు శ్రీనివాసరాజు దేవా, మోహన్, మాటూరు శ్రీనివాసరావు,పట్నాల రాజు అర్జున్ వర్మ. ప్రసాద్ కాసిం నజీరుద్దీన్ అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతి చెప్పాడంటే చేస్తాడంతే అంటూ...

7వ పేజీ తరువాయి..

సుముఖత తెలపడం జరిగింది. వారికి అందవలసిన టీడీఆర్ ను చెక్కులు రూపంలో అందివ్వడం చాలా సంతోషం గా ఉందని పరిస్థితులు బట్టి అటు ఇటుఅయి సమయం పట్టడం జరగి ఉండొచ్చు గాని న్యాయం చేసే విషయమై ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటం నాకు తెలిసిన పాలన ఇంకా వీరికి సహాయ సహకారాలు అందించడంలో నా వంతు కృషి ఉంటుందని అలాగే 19మంది కుటుంబ సమస్యలు లో 9మంది వి ఆడిట్ వెరిఫికేషన్ లలో ఉన్నాయి ఇంకా 267 మందికి టిడిఆర్‌లు త్వరలోనే అందజేయడం జరుగుతుందని అని అన్నారు. టిడిఆర్ సమస్య పరిష్కారం విషయంలో చొరవ చూఇన అవంతి శ్రీనివాసరావు పట్ల ప్రజలు సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో 98వ వార్డు వైసీపీ శ్రేణులు బిఆర్‌టియస్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో....

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి ఆరిలోవ ప్రాంతంలో స్వయంగా చీపురు పెట్టి పలు ప్రాంతంలో శనివారం శుభ్రం చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులతో కలిసి ఆరిలోవ ప్రాంతంలోన పలు ప్రాంతాలను శుభ్రం చేశామని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తారని వారితో చర్చలు సఫలీకృతం అవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు అందుకు పారిశుద్ధ్యం కార్మికులు విధులకు హాజరై నగర పరిశుభ్రత కు కార్మికులు సమ్మెలో ఉన్నందున నగర ప్రజలు జీవీఎంసీ చేస్తున్న ప్రయత్నానికి సహకరించి తమ వ్యర్థాలను జీవీఎంసీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లో నే వేయాలని చెత్తను విచ్చలవిడిగా పడవేయరాదని విజ్ఞప్తి చేశారు. పర్మెంటు పారిశుద్ధ్యం కార్మికులతో కలిసి ఆరిలోవ ప్రాంతంలో పలు వార్డులను శనివారం శుభ్రం చేయడం జరిగిందని మేయర్ తెలిపారు.

## గంటా శ్రీనివాసరావును కలిసిన వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జనసేన పార్టీలో చేరిన తర్వాత మొట్టమొదటిసారిగా శనివారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలసి వారిరువురి మధ్య గల రాజకీయ సంబంధ బాంధవ్యాలు, ప్రజారాజ్యం పార్టీలో ఉన్నప్పుడు కలసి అనేక కార్యక్రమాలలో పాల్గొన్న సందర్భాలు అప్పటి నుంచి నేటివరకు జరిగిన పరిణామాలు, అనుభవాలు జ్ఞాపకాలను గూర్చి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. భవిష్యత్తులో ఇరుపార్టీల కలయిక వలన రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌లో నాయకత్వంలో సమరశంఖం పూరించి రాష్ట్రంలో ప్రజా శ్రేయస్సు ప్రభుత్వం ఏర్పాటు చేయడం కొరకు కృషి చేయాలని అందుకు ఎన్నికల్లో అన్ని విధాలా అప్రమత్తంగా ఉండి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, ఇతర అంశాలపై చర్చలో భాగంగా సంభాషించారు.

## పారిశుధ్య కార్మికులకు అండగా ఉంటాం...

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందున నగరంలో వ్యర్థాలు పేరుకు పోతున్న నేపథ్యంలో కార్మికులు వెంటనే విధుల్లోకి రావాలని వారికి ఎల్లవేళాల ప్రభుత్వం అండగా ఉంటుందని పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవి వి సత్యనారాయణ అన్నారు పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివిసత్యనారాయణ ఈమేరకు శనివారం 11వ వార్డు ముస్తఫా కాలనీలో పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడారు వ్యర్థాలను ప్రతిఒక్కరూ స్థానిక చెత్త డబ్బాలో వేయాలని రోడ్లు మీద వేయవద్దని కోరారు. ఈమేరకు ఎంపీ ఎంవివి సత్యనారాయణ స్వయంగా చీపురు పట్టి రోడ్లను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఎంవివి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికులకు అనేక సంక్షోఏమ పథకాలు ప్రవేశపెట్టారని ఇంకా వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పారిశుద్ధ్య కార్మికులతో చర్చలు జరుపుతున్నందున వారి చర్చలు ఫలప్రదం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 11వ వార్డు నాయకులు గొలగాని శ్రీనివాసరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ల్యాండ్‌పూలింగ్ ప్రక్రియ కొనసాగింపు జరుగుతుంది

### ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన లాండ్ పూలింగ్‌విషయమై ఇటీవల జిల్లాకలెక్టర్‌పై సిబిఐ విచారణ జరిపించాలనే శీర్షికతో ప్రచురించబడిన వార్తాకథనాలపై ఆంధ్రప్ర దేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో గల ఎన్జీఒ హోమ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎ.త్రినాధరావు, కార్యదర్శి సిహెచ్.వి.రమేష్‌లు మాట్లాడుతూ సదరు ల్యాండ్ పూలింగ్ విషయమై హైకోర్టు వద్ద వివిధ వ్యాజ్యాలు విచారణలో ఉన్నాయని, హైకోర్టు వారి పరిధిలో లేని భూములకు మాత్రమే సంబంధిత రైతుల అంగీకారంతో ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి రెవెన్యూ యంత్రాంగం ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ కొనసాగింపు జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎ.త్రినాధరావు, కార్యదర్శి సిహెచ్.వి.రమేష్‌లు తెలిపారు.

## ఇండియన్ బ్యాంక్ మెగా ఎస్‌హెచ్‌జి శిబిరం

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో మెగా (ఎస్‌హెచ్‌జి) సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ , క్రెడిట్ అవుట్ రీచ్ శిబిరం నిర్వహించారు. ఈ ప్రధాన శిబిరాన్ని మహేష్‌కుమార్ బజాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కార్పొరేట్ కార్యాలయం చెన్నై, ఎ.గణేషరామన్, ఫీల్డ్ జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ వెంకటరమణారావు, సిహెచ్., ఇండియన్ బ్యాంక్ స్థానిక శాఖల మేనేజర్ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ శిబిరంలో సుమారు 250 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌బజాజ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, పాన్ ఇండియా, ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలోని ఇండియన్ బ్యాంక్ వ్యాపార కార్యకలాపాలు గురించి వివరించారు. స్వయం సహాయక గ్రూపుల (ఎస్‌హెచ్‌జి) మహిళా రంగ అభివృద్ధికి ఇండియన్ బ్యాంక్ అందిస్తున్న వివిధ ఉత్పత్తులు , సేవలు గురించి ఆయన తెలియజేసారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఎస్‌హెచ్‌జి బ్యాంక్ లింకేజ్ కార్యక్రమానికి గాను ఉత్తమ పనితీరు కనబరిచినందుకు భారత ప్రభుత్వం నుండి అవార్డు అందుకున్నదని తెలిపారు. గత 19 సంవత్సరాలుగా తమిళనాడు రాష్ట్రంలో నిరంతరం ఎస్‌హెచ్‌జి రుణాలు అందిస్తున్న ఉత్తమ బ్యాంక్ అన్నారు. అలాగే గ్రామీణ ప్రజలకు సేవలు అందించడం, ఆర్థిక వ్యవస్థను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళేందుకు ఇండియన్ బ్యాంక్ పూర్తి సహకారం అందిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాలలోని అనేక ఎస్‌హెచ్‌జి సభ్యుల సేవలు , విజయగాథలు గురించి ఎ.గణేషరామన్ ఫీల్డ్ మేనేజర్, హైదరాబాద్ వివరించారు. 8070 స్వయం సహాయక గ్రూపుల లబ్ధిదారులకు ఈ డిసెంబర్ త్రైమాసికంలో సుమారు రూ.1200 కోట్లు ఇండియన్ బ్యాంక్ మంజూరు చేసినట్టు తెలిపారు. జోనల్ మేనేజర్ వెంకటరమణారావు సిహెచ్ విశాఖపట్నం మాట్లాడుతూ విశాఖపట్నం జోన్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన వ్యాపారం , ప్రత్యేకంగా ఎస్‌హెచ్‌జి రుణాల పంపిణీ గురించి, 850 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు రూ.60 కోట్లు రుణాలు అందించినట్టు తెలిపారు. ఇండియన్ బ్యాంక్‌తో తమ వ్యాపార కార్యకలాపాలు నిరంతరంగా కొనసాగిస్తున్న ఎస్‌హెచ్‌జి మహిళా అభ్యర్థులకు , రిటైల్ ఖాతాదారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కనకమహాలక్ష్మి దేవస్థానం హుండీ లెక్కింపు



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

బురుజుపేటలో వేంచేసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవ మహోత్సవాలు సందర్భంగా అమ్మవారికి శ్రీ చక్రనవార్చన, లక్ష్మీహోమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహా విద్యాపారాయణను శనివారం నిర్వహించారు. అనంతరం అమ్మవారి 24 రోజులకు గాను డిసెంబర్ 4వ తారీకు నుంచి 30వరకు హుండీలో వచ్చిన నగదు, బంగారం, వెండి, మొదలగు కానుకలను లెక్కించారు. హుండీ ద్వారా 62,72,577, బంగారం 79 గ్రాముల 100 మిల్లి గ్రాములు, వెండి 730గ్రాముల 100మిల్లి గ్రాములు, ఫారన్ కరెన్సీ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 5101 డాలర్లు, రోయల్ బ్యాంక్ ఆఫ్ స్కాట్ ల్యాండ్ 20 పౌండ్స్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యుఎస్‌ఈ 5 దిరమ్స్ ఆస్ట్రేలియా 5ఫౌండ్స్, టిసితీ ఈటీబి 5 యూరోలు వచ్చాయి. దేవాలయ ఉప కమిషనర్ , కార్యనిర్వహణాధికారి కె. శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పిఎల్‌ఎస్ రాజు, కార్యనిర్వహణాధికారి ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయం, రైల్వేన్యూకాలనీ విశాఖ, శ్రీవారిసేవ సంఘం సభ్యులు, మహేశ్వర్ల సీనియర్ మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జి.భాస్కరరావు, గోల్డ్‌స్మిత్, సిబ్బంది పాల్గొన్నారు.

## అపూర్వ సమ్మేళనం.. ఆత్మీయతల పరిమళం

### -ఘనంగా వి.టి.హైస్కూల్ మెగా ప్లాటినం జూబ్లీ వేడుకలు

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు చేరుకున్నారు. తమ చిన్ననాటి రోజులను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు పాదాభివందనాలు చేసారు. చిన్న పిల్లలుగా మారిపోయి తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ స్నేహితులతో సందడి చేశారు. సీతంపేట లోని విటి హైస్కూల్ దీనికి వేదికయ్యింది. పాఠశాల 77వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పిఎస్ రావుని పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు. ప్రత్యేక అతిథి ది హిందూపత్రిక బ్యూరో చీఫ్ సుమిత్ భట్ట మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధికి తల్లి గురువు ఎంతో ప్రధానమని విద్యాబుద్ధులు నేర్పి మంచి జీవితానికి బాటలు వేసిన పాఠశాలను అధ్యాపకులను మరవరాదని చెప్పారు. ప్రత్యేక అతిథి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ టి. భవానీప్రసాద్ మాట్లాడుతూ విటి స్కూల్ ప్రస్థానాన్ని సమాజ సేవగా తాను భావిస్తానని చెప్పారు. ఐదు దశాబ్దాల క్రితం ఇదే పాఠశాలలో తాను విద్యార్థిగా చదువుకోవడాన్ని గర్వకారణంగా భావిస్తున్నానన్నారు. కరస్పాండెంట్ రమణరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా విద్యారంగంలో పోటీతత్వం పెరిగి ఎన్నో పాఠశాలలు వచ్చినప్పటికీ అత్యున్నత ప్రమాణాలతో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పాఠశాల హెడ్ మిస్ట్రెస్ పి. లక్ష్మి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఆంగ్ల నైపుణ్యాలకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ నిపుణులైన అంకితభావం కలిగిన అధ్యాపక బృందంతో లక్షలాదిమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ అందించిందని చెప్పారు.

## అల్టిమా ప్రొటెక్ నూతన టీవీ సి విడుదల చేసిన ఏషియన్ పెయింట్స్

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఏషియన్ పెయింట్స్ విప్లవాత్మకమైన బ్రైయిటి గోడ పెయింట్ అల్టిమా ప్రొటెక్ అనేది అల్టిమేట్ లామినేషన్ పెయింట్‌గా నిలుస్తుంది ఇది భారీ వర్షం ఎండ ధూళి నుంచి చాలా జాగ్రత్తగా కాపాడుతుందని ఈ కొత్త ప్రకటనలో అల్టిమా ప్రొటెక్ ఉత్తమ లామినేషన్ పెయింట్ అనే అంశాన్ని ఏషియన్ పెయింట్స్ బలపరిచింది. దక్షిణాది నటుడు హాస్యనటుడు సతీష్ ముత్తు కృష్ణన్ చంద్రుని చూపించిన ఈప్రకటన అల్టిమా ప్రొటెక్‌లోని అనుహ్య లక్షణాలను హాస్యభరితంగా చూపుతోంది. ఐది వినియోగదారులకు దీనిని ముఖ ఎంపికగా మారుస్తుంది ఒగిల్వీ ఇండియా రూపొందించింది టివిసి ప్రసారం చేస్తోంది. ఇందులో చంద్రు ముఖ్య ప్రధాన పాత్రగా గర్వించదగిన ఇంటి యజమాన్లా ఈ మధ్య కాలంలో తన ఇంటికి అల్టిమా ప్రొటెక్ట్ లామినేషన్ పెయింట్ వేసారు. అని చూపుతోందని ఏషియన్ పెయింట్ ఐన మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ సింగల్ చెప్పారు.

## ఆర్థిక పనితీరును ప్రకటించిన 'భారత్‌పే'

జగదాంబ, డిసెంబర్ 30,ప్రభాతవార్త

ఫిన్‌టెక్‌లో భారతదేశపు అగ్రగామి సంస్థ అయిన భారత్‌పే, ఈరోజు 2023 ఆర్థిక సంవత్సరానికి తన ఆర్థిక పనితీరును ప్రకటించింది. ఇది కీలక వ్యాపార విభాగాలలో గణనీయమైన వృద్ధిని, పూర్వాపత్రిక పునోగతిని ప్రదర్శించింది. ఈ ఫిన్‌టెక్ సంస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాల ద్వారా 182 శాతం ఆదాయ వృద్ధిని నమోదుచేసింది. ఇది 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.321 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం 2023లో రూ.904 కోట్లకు పెరిగింది. వస్తువు ముందు నష్టాన్ని తగ్గించడంలో గణనీయమైన పురోగతి ప్రదర్శించింది. రూ.5,594 కోట్ల నుండిరూ.886 కోట్లకుతగ్గించింది.అదనంగా, బిట్టా నష్టం కూడా సుమారు రూ.158కోట్లు తగ్గింది. ఆర్థిక స్థిరత్వం వైపు దృష్టి సారించిన ప్రయత్నాలను ప్రదర్శిస్తుంది. ఈ ఫలితాలపై భారత్‌పే సిఎఫ్ఓ, తాత్కాలిక సిఇఓ అయిన నలిన్‌నేగి మాట్లాడుతూ భారత్‌పేలో మరో సంవత్సరం అసాధారణమైన పనితీరును ప్రతిబింబించినందుకు మా సంతోషిస్తున్నామన్నారు. దేశంలోనే ప్రముఖ వ్యాపార మొదటి ఫిన్‌టెక్ కంపెనీగా భారత్‌పేని స్థాపించడానికి మేం కట్టుబడి ఉన్నామని నలిన్‌నేగి అన్నారు.

## ప్రజాశ్రేయస్సే జగనన్న ఆకాంక్ష : ముత్తంశెట్టి

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జీవిఎంసీ 98వ వార్డు పరిధిలో గల సాయినగర్‌లో జీవిఎంసీ సాధారణ నిధులు 37.48రూ.లతో రక్షణగోడ పునరుద్ధరణకు, తారురోడ్డు నిర్మాణానికై మాజీమంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేయడం జరిగింది. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కై శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానికులు సంతోషంతో ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి ముత్తంశెట్టి మహేష్, 98వ వార్డు వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్నవారు సచివాలయ కన్వీనర్లు గృహసారథులు కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## నటుడు డేవిడ్‌రాజుకు నంది పురస్కారం

జగదాంబ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ఎంతో అట్టహాసంగా గుంటూరులో నిర్వహించిన నంది నాటకోత్సవం-2023లో నగరానికి చెందిన ప్రముఖ కళాకారుడు, హాస్యనటుడు డేవిడ్‌రాజ్‌కు ఉత్తమ హాస్యనటుడిగా 'నంది' పురస్కారం లభించింది. శ్రీకాంత్ కృష్ణమాచార్య పద్యనాటకంలో నటించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఈ అవార్డు వరించింది. రాష్ట్ర చలనచిత్ర టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ చైర్మన్‌ప్రముఖ సినీ నటులు పోసాని కృష్ణమురళి ఈ అవార్డును అందచేసారు. అలాగే 'శ్రీకాంత కృష్ణమాచార్య' పద్యనాట కానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా వెండి నంది, అలాగే ఇదే నాటికకు సంగీత భాధ్యతలుచేపట్టిన మురళికిఉత్తమ సంగీత దర్శకుడ నంది అవార్డు వచ్చింది. నగరానికి చెందిన జయకళానికేతన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరరావు దర్శకత్వంలో ఈప్రదర్శన జరి గింది.మొత్తం 5 విభాగాల్ల 73 నంది అవార్డులు కళాకారులకు అందచేసారు.ఈ నంది నాటకోత్సవాలు గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగాయి. 73 అవార్డుల కోసం 38 నాటక సమా జాలు 1200మంది నటీనటులు పోటీపడ్డారు. నాటక ప్రదర్శనలు పరిశీలించి వాటికి స్వర్ణ, రజత, కాంస్య నందుల విజేతలను ఎంపిక చేసి బహుమతులను అందకచేసారు. ఈ బహుమతులను రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎఫ్‌డిసి మేనేజర్ శేషాసాయి, ఎండి టివి కె రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల, ఎన్టీఆర్, ఏఎన్ఆర్ శతజయంతి



జగదాంబ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్వరార్చన సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఘంటసాల, ఎన్టీఆర్, ఎఎన్ఆర్ శతజయంతి వేడుకలు శనివారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలిండియా మేజర్ పోర్ట్స్ విశాఖపోర్టు నుంచి శాస్త్రీయ లలిత గీతాల పోటీలో ప్రధమ, ద్వితీయ బహుమతులు సాధించిన ప్రముఖ ఘంటసాల గాయకులు బంకపల్లి ఫణిభూషణ్ 2023లో యుఎఇ న్యూఢిల్లీలో జరిగిన బాక్సింగ్ పోటీలో జాతీయ, అంతర్జాతీయ స్వర్ణపతక విజేత గోక రామకృష్ణ (వైజాగ్ రామకృష్ణ)లకు అభినందన సత్కారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోర్టుసెక్రటరీ టి.వేణుగోపాల్, విశాఖపట్నం పోర్టు అథారిటి గౌరవ అతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లిగణేష్‌కుమార్, విశిష్ట అతిధిగా సిఐ లూథర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిని నిర్వహించారు. కార్యక్రమంలో గాయకులు డి.భూపతిరావు, బంకపల్లి ఫణిభూషణ్, వైజాగ్ రామకృష్ణ (గోకరామకృష్ణ), భయ్యాశ్రీనివాస్, ఎం.కృష్ణంరాజు, సత్యవతి, నర్సింగ్,భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.ఆర్ నాగేశ్వరరావు ఎన్టీఆర్,ఎఎన్ఆర్,కృష్ణ నటించిన పలు చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు

జగదాంబ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో 15 సంవత్సరాలు పైబడిన యువతను క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు, వారికి మంచి మంచి అలవాట్లు అలవర్చుకోవడంలో క్రీడల ప్రాముఖ్యతను తెల్సుకోవాలనే ప్రధాన లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర- అనే క్రీడాపోటీలను గ్రామీణ/వార్డు, మండల, నియోజకవర్గ , రాష్ట్రస్థాయిలలో ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 2024 వరకు ఎంపిక చేసిన 5 క్రీడాంశాలలో పోటీ క్రీడలు (క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో, పోటీలేని క్రీడలు (యోగా, టెన్నికాయిట్, మారథాన్) క్రీడలను నిర్వహించబడుతుందని జిల్లాక్రీడాభివృద్ధి అధికారి విశాఖపట్నం తెలిపారు. విఎస్/డబ్ల్యుఎస్ లెవల్ ఈనెల 26వ తేదీ నుండి జనవరి 9వ తేదీ 2024 వరకు, మండలలెవెల్ జనవరి 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు, కాన్సిట్యూయన్సీ లెవెల్ జనవరి 24 నుంచి30వ తేదీ వరకు, డిస్ట్రిక్ట్ లెవెల్ జనవరి 31 నుండి ఫిబ్రవరి 5వ తేదీ 2024 వరకు, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరుగుతాయని, ఇందులో భాగంగా హెచ్‌ఎం ధ్యానచంద్ర ఐఎఎస్ వైస్‌చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, విజయవాడ, విశాఖపట్నం జిల్లాలో ఈనెల30వ తేదీ కెఎస్ విశ్వనా థన్ ఐఎఎస్ జాయింట్ కలెక్టర్ విశాఖపట్నంతో కలిసి ఆంధ్రా టోర్నమెంట్ గ్రామ/వార్డు, సచివాలయంస్థాయి పోటీలను స్వర్ణభారతి స్టేడియంలో పరిశీలించారు. కార్యక్రమంలో జాన్‌గ్యాలియట్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికరి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, విశాఖపట్నం, తహసీల్దార్ సీతమ్మధార, జిల్లా క్రీడాప్రాధికార సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## సీఎం ఆధ్వర్యంలో అన్ని కులాలకు ప్రాధాన్యత



విశాఖసిటీ, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు అన్నారు. శనివారం ఎండాలో గల పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక అనేక మందికి గుర్తింపు తీసుకొచ్చి,ఉన్నత స్థానాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూ దక్కుతుందన్నారు. ఇటువంటి కోవకే చెందిన సీతంరాజు సుధాకర్ కు బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా తరువాత ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. అంతటి అవకాశం కల్పించిన పార్టీని వదిలి వెళ్లిపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఎంత మంది బయటికి వెళ్లిపోయిన వైసీపీకి వచ్చే నష్టం ఏమీ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. సుధాకర్ పార్టీలో ఉంటే భవిష్యత్తులో అనేక అవకాశాలు వచ్చి ఉండేవని జగన్‌మోహన్‌రెడ్డి ఆ విధంగా ఆయనకు గుర్తింపుని ఇచ్చారన్నారు. పార్టీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు ఎవరు చేయని విధంగా అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పంచారని , అందులో భాగంగానే సీతంరాజు సుధాకర్ కు మంచి హోదా ఇచ్చారని అయితే దానిని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు. తన తండ్రి ద్రోణంరాజు శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఓడిపోయినప్పటికీ, విఎంఆర్‌డిఏ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించడం జగన్‌మోహన్‌రెడ్డి ఔన్నత్యాన్ని నిరూపిస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ ఎవరు పార్టీ నుంచి వెళ్ళిపోయిన వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఘనవిజయం సాధిస్తుందని జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో మరింత చేరువవుతారని చెప్పారు.

## మైండ్ ఫుల్‌నెస్‌పై అధికారులు దృష్టిపెట్టాలి : సిపి

జగదాంబ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



నేషనల్ అకాడమి ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్‌నార్కోటిక్స్ (నాసిన్), సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి), డిపార్ట్‌మెంట్ ఆఫ్ రెవెన్యూ,ఆర్థిక మంత్రిత్వశాఖ,ప్రభుత్వం ఆధ్వర్యంలోని అత్యున్నత ట్రైనింగ్ అకాడమి, విశాఖపట్నంలోని కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లోని కస్టమ్స్ , సెంట్రల్ జిఎస్‌టి అధికారులకు శిక్షణనిస్తుంది.ఈ అకాడమి రాష్ట్ర జిఎస్‌టి/ఏపి కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల శిక్షణ అవసరాలను కూడా తీరుస్తుంది. ఈనెల 29వ తేదీన అక్కయ్యపాలెం నాసిన్ కార్యాలయంప్రాంగణంలో కొత్తగా నియమించబడిన జిఎస్‌టి ఇన్‌స్పెక్టర్‌లు,కస్టమ్స్ ప్రివెంటివ్ ఆఫీసర్లు, ఎగ్జామినర్‌లు 14 వారాల ఇండక్షన్ ట్రైనింగ్‌ను పూర్తిచేసిన సందర్భంగా ముగింపు వేడుక జరిగింది. ఈ సందర్భంగా విశిష్ట అతిధులుగా కస్టమ్స్, జిఎస్టీ,ఆంధ్రప్రదేశ్‌జోన్, సంజయ్‌పంత్, ఐఆర్‌ఎస్ (ముఖ్య అతిధి)ఎంఆర్‌ఆర్ రెడ్డి ఐఆర్‌ఎస్, ఎడిజి జిఎస్‌టి ఇంటిలిజెన్స్, ఆంధ్రప్రదేశ్, అదనపు డిజిపి , విశాఖపట్నం పోలీస్‌కమిషనర్ ఎ.రవిశంకర్, (గౌరవ అతిథులుగా ) హాజరయ్యారు. శిక్షన నివేదిక అందచేసి పట్టభద్రులైన అధికారులకుసర్టిఫికేట్లు పంపిణిచేసారు. నాసిన్ అదనపు డైరెక్టర్ జనరల్ ఈదర రవికిరన్, శిక్షణ విజయవంతంగా ముగించుకున్న ట్రైనీలను అభినందించారు. సంజయ్‌పంత్,ట్రైనీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇన్‌స్పెక్టర్లు డిపార్ట్‌మెంట్ వీధుల్లో ముందువరసలో ఉంటారని,పన్ను చెల్లింపుదార్లతో నిత్యం సంబంధం కలిగి ఉండేదన్నారు. స్మార్ట్ ఇంటెలిజెన్స్, మంచి కేసులను ర్తించడంకోసం అధికారులు బెస్ట్ టెక్నాలజీ టూల్స్, డేటా ఆనలిటిక్స్ గురించిఎప్పటికప్పుడు తెల్సుకోవాల్సిన అవసరాన్ని ఎంఆర్‌ఆర్ రెడ్డి చెప్పారు. విశాఖ నగర పోలీస్‌కమిషనర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ నిజాయితీని మించిన విలువ లేదన్నారు అలాగే మంచి శారీరక మానసిక ఆరోగ్యం, ఫిట్‌నెస్, మైండ్‌ఫుల్‌నెస్‌పై అధికారులు దృష్టి పెట్టవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కార్యక్రం అనంతరం శిక్షణ తీసుకున్న ట్రైనీలు, డిపార్ట్‌మెంటల్ అధికారులచే జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమం అందరినీ అలరించింది.

## వేదాలు వర్ణించడమే కాదు.. సిక్సర్లు కొడతాం

### - ఉత్సాహంగా అర్చకుల క్రికెట్ టోర్నమెంట్

ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



వేదాలు వల్లించడమే కాదు క్రికెట్లో సిక్సర్లు కొడతామంటూ నిరూపించారు అర్చకులు, శ్రీబాలబాను అర్చక, పురోహిత సంఘం ఆధ్వర్యంలో శనివారం కైలాసగిరి మైదానంలో ఉపకార్ స్వచ్ఛంద సంస్థ అధినేత కంచర్ల అచ్యుతరావు సహాయ సహకారాలతో అర్చకుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ పోటీలను ఆర్మర్ రిజర్వుడ్ డి.ఎస్.పి నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్‌లో శుభగాయత్రి జట్టుపై దుర్గా గాయత్రి జట్టు విజయం సాధించింది. దుర్గా గాయత్రి జట్టులో మాధవశర్మ 45 పరుగులు సాధించారు. మరో మ్యాచ్లో చంద్రగాయత్రితో కృష్ణ గాయత్రి తలపడ్డాయి. నిర్ణీత 12 ఓవర్లలో కృష్ణ గాయత్రి జట్టు 66 పరుగులు చేసి ఆలౌట్ అయింది. 67 పరుగుల విజయ లక్ష్యసాధనతో బరిలో దిగిన చంద్ర గాయత్రి జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడో మ్యాచ్ శుభగాయత్రితో కృష్ణ గాయత్రి జట్టు తలపడ్డాయి. శుభ గాయత్రి జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకొని 99 పరుగులు చేయగా.. కృష్ణగాయత్రి జట్టు కూడా 8 వికెట్లు కోల్పోయి నిర్ణయిత 12వ వార్డులో 99 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ డ్రా అయింది. ఎంపైర్ల నిర్ణయం మేరకు సూపర్ ఓవర్ నిర్వహించారు. ఈ సూపర్ ఓవర్లలో కృష్ణగాయత్రి జట్టు విజయకేతనం ఎగురవేసింది.

## ఎమ్మెల్యే వెలగపూడి చేతుల మీదుగా కళ్లద్దాలు పంపిణీ



ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు వివేకానందనగర్‌లో శనివారం గీతం అధినేత ముతకుమిల్లి శ్రీభరత్ సౌజన్యంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి కళ్లద్దాలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హాజరై ఆయన చేతులు మీదుగా సుమారు 70 మందికి కళ్ళద్దాలు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, జనసేన నాయకులు అన్నం తిరుపతి రావు, బండి రాజారమేష్, కస్టర్ ఇంచార్జు మద్దిల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో హాస్పటల్స్‌లో 'నేషనల్ పీడియాట్రిక్ సర్జరీ డే'

ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ఆరిలోవ హెల్త్ సిటీ ప్రాంగణంలోగల రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పటల్‌లో డాక్టర్ వి. హిమజ నేతృత్వంలో శుక్రవారం నేషనల్ పీడియాట్రిక్ సర్జరీ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. హాస్పటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజలు, రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పటల్స్ లో చికిత్స పొందుతున్న పిల్లల తల్లిదండ్రులు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో పీడియాట్రిక్ సర్జన్లు పోషించే పాత్రను హైలైట్ చేయడానికి సాధారణంగా పీడియాట్రిక్ సర్జరీ గురించి పబ్లిక్ వైద్య సోదరులలో అవగాహన పెంచడానికి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది. పిల్లల శస్త్రచికిత్సకు పీడియాట్రిక్ సర్జన్ ఉత్తమమైన సురక్షితమైదని, పుట్టినప్పటి నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు నవజాత శిశువుల పిల్లలు శస్త్ర చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా దేశంలోని అత్యుత్తమ పీడియాట్రిక్ హాస్పటల్‌గా నిలిచిందన్నారు. కార్యక్రమంలో కన్సల్టెంట్ పీడియాట్రిషియన్స్ డా॥ శశ్వత్ మొహంతి, డా॥ యశ్వంత్ రెడ్డి, విశాల్ జెకోలే, డా॥ అన్వేష్, డా॥ బాల శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## వైశ్యరాజు జ్యూయలర్స్ ఆధ్వర్యంలో వైఎంసిఏ బీచ్‌రోడ్డులో 5కె రన్




విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సంపత్ వినాయక దరి వైశ్యరాజు జ్యూయలర్స్ ఆధ్వర్యంలో జివిఎంసీ ఇకోవైజాగ్ సహకారంతో ఆదివారం ఉదయం 5గంటలకు వైఎంసీఏ బీచ్‌రోడ్డు నందు 5కె రన్ నిర్వహించదలిచారు. రన్‌లో పాల్గొనే వారి రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా జరిగింది. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యముపై శ్రద్ధ వహించాలని ఉద్దేశముతో పాటు క్రొత్త సంవత్సరాన్ని ఆరోగ్యవంత శ్రేయస్సుకరమైన సంవత్సరముగా ఉండాలని కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూఈకార్యక్రమం ఏర్పాటు చేయదలిచారు. కార్యక్రమంలో ప్రధమ విజేతలకు 2గ్రాములు బంగారు నాణెం, ద్వితీయ విజేతకు 100 గ్రాముల సిల్వర్ నాణెం, తృతీయ విజేతకు 50 గ్రాముల సిల్వర్ నాణెంను ఇవ్వదలిచారు. కార్యక్రమంలో పోలీస్ , జివిఎంసీ ఉన్నతాధికారులు హాజరవుతారు.

## కనకమహాలక్ష్మి సారె సమర్పించిన పద్మశాలీల సంఘం

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమాసోత్సవములు సందర్భంగా పద్మశాలీలు సంఘం పెద్దలు 100 కుటుంబాలు అమ్మవారికి సారే సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా అమ్మవారికి సారె సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మంగళగిరి వైసీపీ ఇన్చార్జి గంజి చిరంజీవి పద్మశాలి నాయకులు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శిరీష, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పద్మశాలి పెద్దలు కొప్పల ప్రభావతి రమేష్, పద్మశాలి పెద్దలు కొప్పల ప్రభావతి రమేష్, సూరిశెట్టి సూరిబాబు, పప్పు రాజారావు, కరణం వెంకటేశ్వరరావు కులపాక సన్యాసిరావు తెడ్లపు వెంకటేశ్వరరావు, రాము, అప్పలరాజు వెంకట, కోటేశ్వరరావు, రాపర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల బ్రోచర్ విడుదల



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గంలో ఆడవారికి ఒక ప్రత్యేకమైన స్థానము ఉన్నది అనడానికి నిలువెత్తు నిదర్శనం .. అన్నా అని ఆప్యాయంగా పిలిపించుకుంటున్న ఆడారి ఆనంద్‌కుమార్ ... నా అక్క చెల్లెలందరూ సంతోషంగా ఆనందంగా ఉండాలని భావించే సంక్రాంతి పండుగ అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అందులో భాగంగా ఆడారి ఆనంద్‌కుమార్ శనివారం నియోజకవర్గంలో ఉన్న అక్కాచెల్లెళ్లు అందరికీ ఆటవిడుపుగా సాంప్రదాయం ముగ్గుల పోటీ నిర్వహించేందుకు బ్రోచర్ లాంచ్ చేసి అప్లికేషన్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా నా అక్క చెల్లెలు అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఉత్సాహవంతమైన బహుమతులు కూడా అనౌన్స్ చేసినారు. వార్డు కార్పొరేటర్లు వార్డు ప్రెసిడెంట్లు క్లస్టర్ ప్రెసిడెంట్లు ఇన్చార్జులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అనాథలకు అండగా 'మానవత' స్వచ్ఛంద సాంఘిక సేవాసంస్థ

గాజువాక, డిసెంబర్30, ప్రభాతవార్త



మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ చైర్మన్ ధీనకొండ కృష్ణంరాజు అన్నారు. గాజువాకలో నివాసం ఉంటున్న వెస్ట్ బెంగాల్‌కు చెందిన వృద్ధుడు బాలైచంద్ర చటర్జీ శనివారం స్వర్గస్తులైయ్యారు. విషయం తెలుసుకున్న సంస్థ చైర్మన్ ధీనకొండ కృష్ణంరాజు మృతుని శాంతి రథం సహాయంతో గాజువాక స్మశానవాటికకు చేర్చి దహన సంస్కరాలను మానవత స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో చేపట్టారు. కృష్ణంరాజు మాట్లాడుతూ అనాధులైనవారికి, బడుగు బలహీన వర్గాలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవలు అం దిస్తున్నామని తెలిపారు. వారి కుటుంబానికి సంస్థ ద్వారా రూ. 5వేలు, సభ్యులు బలివాడ సత్యారావు రూ.1000, తాను రూ.2000 ఆర్థిక చేయూత నందించినట్లు తెలిపారు. గర్భాం జయలక్ష్మి, గర్భాం విజయలక్ష్మి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతీయులకు మెరుగైన వైద్యం

మాకవరపాలెం, డిసెంబరు 30, ప్రభాతవార్త:



గ్రామీణప్రాంతాల్లో సామాన్య ప్రజలకు మెరుగైన అత్యాధునిక వైద్యం అందుబాటులో తేవడమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. ఈమేరకు శనివారం సామాజిక సాధికారిత యాత్రలో భాగంలో మండలంలోని శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెం (రాజుపేట) నుంచి ప్రధాన రహదారి గుండా బస్సుయాత్ర సాగింది. దీనిలో భాగంగా బీమబోయినపాలెం రెవిన్యూ పరిదిలో 500 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మెడికళాశాలను ఉత్తరాంధ్రజిల్లా వైసిపి కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి మెడికల్ కళాశాల నిర్మాణం పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక మీడియా ఫాయింట్‌లో ముందుగా మాట్లాడిన ఎమ్మెల్యే గణేష్ మెడికల్ కళాశాల అవిర్భావం దాని విశిష్టతను గూర్తి వివరించారు.గత ఏడాది ఇదే నెలలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నర్సీపట్నం పర్యటనకు వచ్చినప్పుడు ఈప్రాంతంలో మెడికల్ కళాశాల అవసరం ఎంతో సి.ఎం దృష్టిలో పెట్టినప్పుడు అయన వెంటనే రూ,500కోట్ల ఖర్చుతో కూడిన మెడికల్ కళాశాలలో పాటు అదిపెద్ద అసుపత్రి సైతం నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు.నర్సీపట్నం నియోజవర్గానికి ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధికి ఈప్రాంత ప్రజలు తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2024లో జరిగే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమ ంత్రి చేసేందుకు ప్రతీ ఒక్కరూ నిర్విరామంగా కృషిచేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ పాలనలో దేశానికే అధర్శనీయంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న ప్రజారంజక పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందిచడంలో పారదర్శిక పాలన సాగుతుం దన్నారు. తదనంతరం తాళ్ళపాలెం - నర్సీపట్నం రహదారిలో రాచపల్లి కూడలి తామరం మాకవర పాలెం కొండల అగ్రహారం దాలంపేట గంగవరం చంద్రయ్యపాలెం మీదుగా సాధికార బస్సుయాత్ర సాగింది.సామాజిక సాధికార బస్సుయాత్రలో భారీ స్థాయిలో ద్విచక్రవాహనాలపై కార్యక్తలు భారీ ర్యాలీగా నర్సీపట్నం తరలివెళ్లారు.కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి , అనకాపల్లి వైసిపి అధ్యక్షులు బొడ్డేటిప్రసాద్ వైసిపి సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు (జమ్మీలు), మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపి జిల్లా కార్యదర్శులు కన్నూరినాయుడు (బకునాయుడు) బొద్దుగోవిందరావు , మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు జె.కృష్ణంరాజు(జె.కె) అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానం రద్దుచేయాలి



మాకవరపాలెం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

పాత ఫెన్షన్ విదానమే పునరుద్దరించాలని ఎపి సిపిఎస్ ఫెన్షన్ అసోషియేసన్ తరుపున వినతిపత్రం అందజేసారు. ఈమేరకు శని వారం సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మెడికళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఉత్తరాంధ్ర జిల్లా వైసిపి కో-అర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డికి ఉపాధ్యా యులు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి దృష్టి మా సమస్యలు తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. గత సాధారణ ఎన్నికల్లో పాదయాత్రలో భాగంగా సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ప్రవేశపెట్టాలని ఇచ్చిన డిమాండ్లపై అధికారం వచ్చాక న్యాయం చేస్తామని చెప్పిన విషయం ఈసందర్భంగా గుర్తిచేస్తున్నట్లు తెలిపారు. వైసిపి ఎన్నికల మేనిఫెస్టును బైబిల్,కురాన్ భగవత్‌గీతలా చూస్తానన్న ముఖ్యమంత్రి మాస్యలుపై స్పందించక పోవడం శోచనీయమని ఏమిటని ప్రశ్నిస్తున్నారు.సిపిఎస్ పద్దతి ఉన్న ఏడురాష్ట్రాల్లో ఇప్పటికే రద్దుచేసి ఓపిసి విధానం ప్రవేశపెట్టిన విషయం గుర్తించాలన్నారు.సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ప్రవేశపెట్టిమని డిమాండ్ చేస్తుంటే దీనిపై స్పందించకుండా జిపిఎస్ అనే కొత్తవిధానంతో మమల్ని మరింత ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ప్రభుత్వ పనితీరుతో నూతన జిపిఎస్ విధానంతో ఉద్యోగులు పెనం మీదనుంచి పొయ్యిమీద పడినట్లు అయ్యిందని వాపోతున్నారు.ఈసందర్భంగా పలు సమస్యలతో కూడిన వితన పత్రం అందుకున్న సుబ్బారెడ్డి ఈసమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతున్నట్లు తెలియజేసారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతులు అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రామ్

**- ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి**

గాజువాక, డిసెంబర్30, ప్రభాతవార్త



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడ ప్రధాన కూడలి , ఫైర్ స్టేషన్ కూడలి వద్ద శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని విగ్రహాలను ఆవిష్కరించారు. ముందుగా విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత మాత ముద్దు బిడ్డలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌లని, దళిత జాతికి వారు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంవలనే మనం ఈ రోజు హక్కులను ఉపయోగించుకుంటున్నామని, ఎస్సీ ఎస్టీబీసీలకు వారు రెండుకళ్ళు లాంటివారని కొనియాడారు. భారతదేశం ఎన్నిటికి వారిని మరిచిపోదని అన్నారు. వారి ఆశయాలను అనుసరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా విగ్రహాన్ని ఏర్పాటుచేయాలన్న సంకల్పం నేటితో తీరిందని అన్నారు. పెదగంట్యాడ కూడలిలో వారి విగ్రహాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. వారి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, దళిత నేతలు మార్లపూడి పరదేశి, గంట్యాడ గురు మూర్తిరెడ్డి, నేతలు మంత్రి రాజశేఖర్, ఎస్సీ సంఘం నేతలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 6 నుంచి టియన్‌టియుసి బస్సుయాత్ర

**శ్రీకాకుళం నుంచి కుప్పంకు కార్మిక చైతన్య యాత్ర.. పార్లమెంట్ అధ్యక్షుడు నక్క లక్ష్మణరావు**



జ్ఞానాపురం , డిసెంబరు 30, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి తెలుగునాడు ట్రేడ్ యూనియన్ (టియన్‌టియుసి) ఆధ్వర్యంలో జనవరి 6వ తేదీ నుంచి కార్మిక చైతన్య బస్సు యాత్రను చేపట్టనున్నట్లు పార్లమెంట్ టియన్‌టియుసి అధ్యక్షులు నక్క లక్ష్మణరావు విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు విల్లా రామ్మోహన్ కుమార్ తెలిపారు. ఈ బస్సు యాత్రను శ్రీకాకుళం జిల్లా టెక్కలి నుంచి కుప్పం వరకు నిర్వహించనున్నట్లు లక్ష్మణరావు తెలిపారు. దీనిలో భాగంగా విశాఖపట్టణంలోని పలు ప్రాంతాల్లో బస్సు యాత్ర సాగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సు యాత్ర అనంతరం విశాఖలో భారీ బహిరంగ సభను నిర్వహించే ఏర్పాట్లు చేసేందుకు రాష్ట్ర టియన్‌టియుసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు నక్క లక్ష్మణరావు తెలిపారు. అలాగే విశాఖలో ఉన్న అన్ని పరిశ్రమలు, ఉద్యోగులు, ఆటోస్టాండ్‌లు, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు తెలుసుకుని ఆయా సమస్యలను టిడిపి అధినేతతో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టియన్‌టియుసి రాష్ట్ర నాయకులు , స్టీల్‌ప్లాంట్‌లో ఇటీవల పదవీవిరమణ పొందిన విల్లా రామమోహన్‌కుమార్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారు అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, పార్లమెంట్ టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు పిపి రమణ, దాడి జగదీశ్వరరావు, అదికార ప్రతినిధి బొట్టా దాసు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నెల్లి కనకమహాలక్ష్మీ, కార్యదర్శి ఆర్‌ఎల్‌ఎన్ రాజు, దక్షిణ నియోజకవర్గం టియన్‌టియుసి అధ్యక్షులు నమ్మి రాజుగోపాల్, కార్యదర్శి పైడిరాజు, పశ్చిమ ఉపాధ్యక్షులు పొక్కల కృష్ణ, బూలోకరాజు, శేఖర్, మోహన్, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి 'బాలరాజు' స్థితి..రేపు 'భాగ్యలక్ష్మి'కి అదే పరిస్థితి!

**అంగన్‌వాడీల సమస్యలు బాబుతోనే పరిష్కారం - మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

కొయ్యూరు, డిసెంబర్30, ప్రభాతవార్త




అధికారంలో ఉన్నప్పుడు ప్రజాసమస్యలపై స్పందించకపోతే అధికారంలోపోయాక ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పట్టించుకోరని దీనికి మాజీమంత్రి బాలరాజు ప్రస్తుత 'స్థితి' నిదర్శనమని, రేపు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిది కూడా ఇదే పరిస్థితి'అని మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపిఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి ఎద్దేవాచేసారు. శనివారం మండలకేంద్రానికి విచ్చేసిన ఆమె అంగనవాడికార్యకర్తల నిరశనదీక్షా శిబిరంలో కూర్చుని, వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ-అంగనవాడి కార్యకర్తలపై తీవ్రమైన పనిభారం పెంచాలరన్నారు. అయినా పనికి తగిన ఫళితం వారికి దక్కడం లేదన్నారు. న్యాయమైన తమకోర్కెలను పరిష్కరించాలంటూ గతకొన్ని రోజులుగా అంగనవాడి కార్యకర్తలు, హెల్పర్లు వివిధ రూపాల్లో నిరశనలు చేస్తున్నప్పటికీ వైసిపిప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే,ఎంపిలు కూడా కనీసం స్పందించకపోవడం వారి అధికార గర్వానికి నిదర్శనమన్నారు. సమస్యలు పరిష్కరించకపోగా, అంగనవాడీకేంద్రాల తాళాలు సచివాలయసిబ్బందితో బలవంతంగా తెరిపించడంతోనే సిఎంజగన్ నైజం బయటపడుతుందన్నారు. అంగనవాడీకార్యకర్తల, హెల్పర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.రానున్న టిడిపి ప్రభుత్వం అంగనవాడిసమస్యలను పరిష్కరిస్తుందని ఆమె హామీఇచ్చారు. న్యాయమైన కోర్కెలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆపవద్దని, పోరాటంతోనే ఏదైనా సాధ్యమని ఆమె సూచించారు.తాను ఎప్పుడూ అంగనవాడి అక్కచెల్లమ్మలకు అండగా ఉంటానని, తనను ఎల్లవేళలా సంప్రదించ వచ్చున న్నారు. అంగనవాడి సమస్యల పరిష్కారానికి తనవంతు ప్రయత్నం, సహకారం ఉంటుందన్నారు. ప్రస్తుత అరాచకపాలనను గుర్తించి, రానున్న ఎన్నికల్లో టిడిపికి, పాడేరులో తనకు మద్దతునివ్వాలని అంగనవాడీ కార్యకర్తలను, హెల్పర్లను మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి కోరారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టోను వారికి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ నారాయణరావు, మండల టిడిపి నేతలు తోటదొరబాబు, కొర్రురామమూర్తి, వై.వరహాలబాబు, చాపా ప్రసాద్, అలాగే సిఐటియునేత ఎస్.సూరిబాబు, అంగనవాడి యూనియన్ నేత జి.అచ్చియమ్మ, పలువురు అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌రెడ్డి.. గిరిజన ద్రోహి! : గిడ్డి ఈశ్వరి



కొయ్యూరు, డిసెంబర్30, ప్రభాతవార్త

అధికారంలోనికి వచ్చాక గిరిజన సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా సిఎంజగన్‌రెడ్డి గిరిజనద్రోహిగా మారారంటూ మాజీఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి ఆరోపించారు. శనివారం మండలంలోని రావణాపల్లిలో 'బాబు షూరిటి..భవిష్యత్ గ్యారంటి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ -జగన్‌రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతం ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.రాష్ట్రాన్ని లూటీ చేయడమే లక్ష్యంగా వైసిపిపాలన సాగుతోందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కప్రాంతం అభివృద్ధిచెందలేదని, ఏ ఒక్క వర్గం సంతృప్తిగా, సంతోషంగా లేరన్నారు. 30ఏళ్లతరువాత వైసిపిపాలనలో ప్రజలు రోడ్లమీదపడ్డారని విమర్శించారు. సుప్రీంకోర్టు జిఒనెం.3ని కొట్టేస్తే, దీనిపై ఎంపి, ఎమ్మెల్యే రివ్యూ పిటిషన్ వేయలేకపోయారని ఎద్దేవా చేసారు. తక్కువ జనాభాగల ఎస్టీజాబితాలో బోయవాల్మీకిలను చేర్చడం సమంజసం కాదన్నారు. రాష్ట్రభవిష్యత్, పేదలకు సంక్షేమం టిడిపిఅధినేత చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకోవాల్సిన బాధ్యత, వైసిపిని ఇంటికి పంపాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో పాడేరులో టిడిపి జెండా ఎగురవేయబోతున్నా మన్నారు. టిడిపిని గెలిపించడం ద్వారా వైసిపికి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటదొరబాబు, నేతలు కొర్రు రామమూర్తి, ఉల్లివెంకటేశ్వర్లు, వై.వరహాలబాబు, కె.వరలక్ష్మి, మంటావెంకటేశ్వర్లు, వి.స్వామినాయుడు, సుమర్ల సాంబశివరావు, జంపావెంకటరమణ, లోతాసింహాచలం, అచ్చియనాయుడు, శంకరరావు, కె.చంద్రరావు, సిహెచ్.ప్రసాద్ పాల్గొన్నారు.

## మెరుగైన పోలీసింగ్‌తో నేరాల తగ్గుదల

**- అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ**

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



జిల్లాలో 2023వ సంవత్సరంలో పోలీసు శాఖ సాధించిన ప్రగతి:పోలీసులు ఛేధించిన కేసుల వివరాలను వెల్లడించేందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో స్పీ కె.వి.మురళీకృష్ణ శనివారం వార్షిక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా పోలీసులు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు మొబైల్ ప్రచార రథం ద్వారా మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ, ఈవ్‌టీజింగ్, తదితర అంశాలపై వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తూ, మాదకద్రవ్యాల వలన జరిగే దుష్పరిణామాలు గురించి, సైబర్ క్రైమ్స్ తదితర నేరాలపై యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**దిశా యాప్:** మహిళలకు దిశాయాప్ (ఎస్ఒఎస్)పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా జిల్లాలో పలుసార్లు ప్రత్యేక డ్రైవ్ చేటప్టి, 2,17,840 మందితో దిశా (ఎస్ఒఎస్) యాప్‌ను డౌన్లోడు ,రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఈ యాప్ ద్వారా 1920 కాల్స్ ద్వారా 13 కాల్స్‌పై కేసులు నమోదయ్యా యన్నారు. చాట్‌బాట్/సిఇఐఆర్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను తిరిగికనుగోనేందుకు ఫిర్యాదుదారులు పోలీసు స్టేషన్‌ల చుట్టూ పదే పదే తిరగకుండా ప్రత్యేకంగా ఒక పోర్టల్‌ను రూపొందించి, రాష్ట్రంలో మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. అనకాపల్లి జిల్లా పోలీసు మొత్తం5 విడతల్లో 1238 ఫోన్లను (సుమారు 2 కోట్ల20 లక్షల విలువ) గలవి పోగొట్టుకున్నవి , ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి రికవరీ చేసి భాధితులకు అందచేయడం జరిగిందన్నారు.

**రహదారి భద్రత, ఎన్ఫోర్స్మెంట్ కేసులు:** రహదారి భద్రతా చర్యల్లో భాగంగా 2022వ సంవత్సరంలో 2,674 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుచేయగా, 2023 సంవత్సరంలో 5,773 కేసులు నమోదు చేసామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 2023వ సంవత్సరంలో 16.152 కేసులు నమోదు చేసామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిపై 2022వ సంవత్సరంలో 2,21,ర822 చలానాలు విధించగా, 2023 సంవత్సరంలో 1,28,467 ఈ చలానాలు విధించామన్నారు.

**రోడ్డుప్రమాదాల్లో మృతులు:** 2022వ ఏడాదిలో రహదారిప్రమాదాల్లో 725 కేసులు నమోదై 339 మంది మృతిచెందగా 2023లో పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా చర్యలవల్ల 5 శాతం తగ్గి 689 కేసులు నమోదుకాగా మృతులసంఖ్య 15శాతం తగ్గి 294 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు. రోడ్డుప్రమాదాల నివారణలో భాగంగా 39 బ్లాక్ స్పాట్‌సను గుర్తించి ఆయా ప్రదేశాల్లోస్టాప్ బోర్డులు, సైన్‌బోర్డులు, స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించడాఇకి కృషిచేసారు. పబ్లిక్‌గ్రీవెన్స్, పోలీసు ప్రతిస్పందనలు:2023 సంవ్తసరంలో,1570 స్పందన, 266 సిసిసి పిటిషన్‌లు నమోదుకాగా వాటినిగడువుసమయంలో పరిష్కరించాము.డయల్ 100/డయల్112/వాట్సాప్/పబ్లిక్ కాల్స్ ద్వారా 11,465 ఫిర్యాదుల రాగా వాటిలో 213ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబడ్డాయన్నారు. డయల్ 100/112 కాల్‌లకు సగటు ప్రతిస్పందన సమయం 15 నిమిషాలు,1920 దిశా ఎస్ఒఎస్ కాల్‌లు రాగా 13 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడమే కాకుండా మేము ప్రతికాల్స్‌కు స్పందించామన్నారు.అనకాపల్లి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా చేసేవిధంగా గంజాయి అక్రమ రవాణా మార్గాలను అరికట్టేందుకు 4 శాశ్వత చెక్‌ఫోస్ట్, 11 డైనమిక్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. హత్యలు,లాభాపేక్షహత్యలు, హత్యాయత్నాలు, తీవ్రమైన గాయాలు, సాధారణ గాయాలు 2022లో 15 హత్యలు జరగగా, 2023లో 25 హత్య కేసులు నమోదయ్యాయి. డ్రంక్ అండ్‌డ్రైవ్ ఇతర పెట్టికేసులు: 2023లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై 5,733 కేసులు నమోదుచయగా, వారికి 1,12,74,800 జరిమానా విధించారు. అధేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 16,152 మందిపై కేసులు నమోదుచేసి, రూ.17.55 లక్షలు జరిమానాను కోర్టుల ద్వారా విధించబడింది.2023లో 691 కేసుల్లో 2,624 మంది జూదగాళ్ళను అరెస్టు చేసి రూ.32.52 లక్షలు స్వాధీనం చేసుకుని సంబంధిత కోర్టులలో హాజరుపరచి శిక్ష విధించారు.

## యువతరం ఓటుతోనే నాణ్యమైన నాయకత్వం

మాకవరపాలెం, డిసెంబరు 30, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పాలనలో పాలకులను ఎన్నుకోవడంతో యువత ప్రముఖ భూమిక పోషించాలని నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌వీ జయరామ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఓటరు నమోదుపై విధ్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా అర్.డి.జయరామ్ విధ్యార్థులకు ఓటు యొక్క ప్రాధాన్యతను గూర్తి వివరించారు. ధేశం అభివృద్ధి చెందాలంటే మంచి నాయకత్వం రావాలని దానికి యువత ఓటు ద్వారా ఎన్నుకో బడినప్పుడే ప్రజాస్వామ్యం బలపడుతుందన్నారు. కార్యక్రమంలో అవంతి ప్రిన్సిపాల్ మోహన్‌రావు మాట్లాడుతూ ఇప్పటికీ చాలా దేశాల్లో రాచరిక పాలన సాగుతుందని భారతదేశంలోనే ప్రజలే పాలకులుగా ఉండే ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తుందన్నారు.అందుకే 18 సంవత్సరాలు నిండిన ప్రతీ భారత షౌరుడు తమ ఓటను నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మాకవరపాలెం తహశీల్ధార్ ఎం.వి.వి.ప్రసాద్ మాట్లాడుతూ జనవరి 2024నాటికి 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఏదైనా గుర్తింపు కార్డు(అధార్)తో ఫారం-6 ధరఖాస్తు పూర్తిచేసి ఓటరు నమోదు అధికారికి ధాఖలు చేయడం ద్వారా నమోదు చేయించు కోవచ్చునన్నారు.విధ్యార్థులు అలైన్‌లో ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా కూడా ఓటరు నమోదు అవకాసం ఉందని ప్రసాద్ తెలిపారు. ప్రతీ విద్యార్థి తు,చ తప్పకుండా ఓటు నమోదు చేయించుకోవాలని తెలియజేసారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు అవంతి పరిపాలనాధికారి డానియల్‌రాజు సుమారు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో గిరి విద్యార్థినులకు ద్వితీయస్థానం

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానాన్ని సాదించారని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో విజయనగరం జిల్లా పి.కోనవలస గురుకుల కళాశాల క్రీడా ప్రాంగణంలో రాష్ట్రంలో గల నాలుగు జోన్ల పరిధిలో ఉన్న 750 గిరిజన సంక్షేమ గురుకుల ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందినసుమారు 1,000 మంది విద్యార్థులు వివిద రకాల క్రీడల్లో పోటీకి తలపడ్డారు. రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వాలీబాల్ పోటీలో విసన్నపేటకు చెందిన వారితో ఫైనల్ పోటీకి తలపడి ద్వితీయస్థానాన్ని సాదించారని పిడి అచ్చియ్యమ్మ తెలిపారు. 30 తేదీన జరిగిన బహుమతులు ప్రధానోత్సవంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శంకరరావు, టీచర్ల ఎమ్మెల్సీ వర్మ, పార్వతీపురం ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్ చేతులు మీదుగా షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలను అందుకున్నారు. విద్యార్థినులు, పిడి అచ్చియ్యమ్మను ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు వీరబాబు, సత్తిబాబు, విజయ్‌కుమార్, రవికుమార్, సింహాచలం, రమణ, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, రాజేష్‌బాబు, అరుణ, శాంతి, దత్తు పాల్గొన్నారు. పి.కోనవలసలో జరిగిన అండర్.19 పోటీల్లో రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ బాలికల కళాశాల విద్యార్థినులు పరుగుపందెంలు, లాగ్‌జంప్ మెడల్స్‌ను పొందారని ప్రిన్సిపాల్ సలోమి అన్నారు. 800 మీటర్ల పరుగు పందెంలో విద్యార్థిని యం.రాణి, 400 మీటర్ల పందెంలో జి.భవాని, 200 మీటర్ల పందెంలో విద్యార్థిని మణికుమారి, లాంగ్‌జంప్‌లో లక్ష్మీప్రసన్న ప్రతిభ చాటి మెడల్స్‌ను పొందారని పిడి సంతోషికుమారి తెలిపారు.



## సచివాలయాల వద్ద అంగన్వాడీల నిరసన

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో అంగన్‌వాడీలు సమ్మె శనివారం 19 రోజుకు చేరింది. మండలంలో అన్ని సచివాలయాల వద్ద లబ్ధిదారులుతో కలిసిసచివాలయ ఉద్యోగులకు వినతిపత్రాలను ఇచ్చారు. నిరసనలు తెలిపారు. రాజవొమ్మంగి ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే సిఐటియు అనుబందంతో మండల యూనియన్ అద్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు యథావిధిగా కొనసాగాయి. పుట్టా రామరాజు, చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, టి.శ్రీను, నాయకులు ఎల్.సత్యవతి,నూకరత్నం, కె,లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, సుందరమ్మ, మంగ, నూకరత్నం, రాజేశ్వరి, రాధ, వర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో తాగునీటి సౌకర్యం

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామం నుంచి మొల్లిమెట్ల వెళ్ళే రహదారి ప్రాంతంలో ఉన్న రైతులు తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు. శనివారం దూసరపాము సర్పంచ్ చీడి శివ ఆధ్వ ర్యంలో చేతిపంపు నిర్మాణపనులను చేసారు. తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన సర్పంచ్, పెద్ధలకు రైతులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారా యణ, మంతెన ముసలయ్య, కనిగిరి పరంజ్యోతిరాజు, కలవలపల్లి రాంబాబు, మార్తి త్రిమూర్తులు, కండేపల్లి రమణ, రాయుడు అర్జునుడు, ఆదినారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 50 లీటర్ల సారా ఊట ధ్వంసం

రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ పి.వెలగలపాలెం గ్రామశివారున సారా బట్టీపై జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం దాడులను నిర్వహించారు. 50 లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసి 10 లీటర్ల సారాతో బట్టీ నిర్వహకుడుని పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టు హాజరు పర్చగా, రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు. ఈదాడుల్లో కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, సురేష్ సిబ్బంది విధులనునిర్వహించారు.

**దూసరపాములో..**

ఎస్ఐ వెంకయ్య ఆధ్వర్యంలో దూసరపాము గ్రామశివారున రిజర్వు అటవీప్రాంతంలో సారా అమ్ముతున్న అదే గ్రామానికి చెందినదమ్ము దుర్గయ్య (60)సం.5లీటర్ల సారాతో 29 తేదీ సాయంత్రం పట్టుకుని,కేసు నమోదు చేసి అడ్డతీగల కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారని ఎస్ఐ అన్నారు.

## సంక్రాంతికి స్పెషల్ రైళ్లు

**- విశాఖ నుంచి కర్నూలు ... శ్రీకాకుళం టు వికారాబాద్**

జ్ఞానాపురం , డిసెంబరు 30, ప్రభాతవార్త

సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్ళే ప్రయాణికుల కోసం ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపనుంది. ఇప్పటికే సాదారణ రైళ్ళన్నీ రద్ధీగా నడుస్తున్నాయి. జనవరి 1వ తేదీ నుంచి జనవరి చివరి నాటికి విశాఖ నుంచి విజయవాడ, హైదరాబాద్‌వైపు నడిచే ఏ రైలు రిజర్వేషన్ లబించడం లేదు. ఇప్పటికే వెయింటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంది. ప్రయాణికులు సౌలభ్యంగా ప్రయాణించేందుకు ఇతర రవాణా ఏర్పాట్లు లేకపోవడంతో తప్పని సరి పరిస్థితిలో రైళ్లలోనే ప్రయాణించాల్సి ఉంది. దీనిలో భాగంగా రైల్వేశాఖ జనవరి రెండో వారం నుంచి సంక్రాతి స్పెషల్ రైళ్లను నడిపేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. దీనిలో భాగంగా విశాఖ-కర్నూల్ సిటీ, శ్రీకాకుళం నుంచి వికారాబాద్‌కు ప్రత్యేక రైళ్లను నడిపనుంది. విశాఖ నుంచి కర్నూలు సిటీ (08541) స్పెషల్ రైలు జనవరి 10 , 17 , 24 తేదీలలో నడపనున్నారు. ఈ రైలు విశాఖ నుంచి ఆయా రోజుల్లో సాయంత్రం 5.35 గంటలకు బయలుదేరనుంది. ఈ రైలు మరుసటి రోజు ఉదయం 07.50 గంటలకు కాచీగూడకు చేరుతుంది. ఈ రైలు తిరిగి అక్కడ నుంచి ఉదయం 8 గంటలకు బయలుదేరి కర్నూలుకు మద్యాహ్నం 01.25 గంటలకు చేరుతుంది. ఈ రైలు తిరుగు ప్రయాణంలో 08542 నెంబర్‌తో జనవరి 11, 18, 25వ తేదీల్లో ప్రయాణించనుంది. ఈ రైలు కర్నూల్‌లో మద్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 8 గంటలకు కాచీగూడ చేరుతుంది. అక్కడ నుంచి తిరిగి 08.10 గంటలకు బయలుదేరి విశాఖకు మరునాడు ఉదయం 11 గంటలకు చేరుతుందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె. త్రిపాఠి తెలిపారు. ఈ రైళ్లు దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తినపల్లి, మిర్యాలగుడ, నల్గొండ, కాచిగూడ, ఉమ్‌దనగర్, షాద్‌నగర్, జఙ్జర్ల, మమాబూబానగర్, వనపర్తి రోడ్, గద్వేల్, కర్నూలు మద్య నిలుస్తుందన్నారు. శ్రీకాకుళం రోడ్ నుంచి వికారాబాద్ (08547) రైలు జనవరి 12, 19, 26 తేదీల్లో ప్రత్యేకంగా నడుపనున్నారు. ఈ రైలు ఆయా తేదీల్లో శ్రీకాకుళం నుంచి సాయంత్రం 5 గంటలకు బయలుదేరి దువ్వాడ స్టేషన్‌కు రాత్రి 8.18 గంటలకు చేరుతుంది. అక్కడ నుంచి 8.20 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 9 గంటలకు వికారాబాద్ చేరుతుందన్నారు. తిరుగు ప్రయాణంలో 08548 వికారాబాద్- శ్రీకాకుళం రోడ్ మద్య నడిచే రైలు జనవరి 13, 20,27వ తేదీల్లో నడుపనున్నారు. వికారాబాద్‌లో రాత్రి 8.25 గంటలకు బయలుదేరి మరునాడు ఉదయం 09.38 గంటలకు దువ్వాడ చేరుతుంది. అక్కడ నుంచి 09.40 గంటలకు బయలుదేరి శ్రీకాకుళం రోడ్డుకు అదే రోజు మద్యాహ్నం 12.15 గంటలకు చేరుతుందన్నారు. ఈ రైలు పొందూరు, చీపురుపల్లి, వజయనగరం, కొత్తవలస, పెందుర్తి, సింహాచలం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెన్నపల్లి, మిర్యాలగుడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లిల్లో నిలుస్తుందన్నారు.

## నాటుసా'రక్కసి'పై పోలీసు డేగకన్ను..!

కొయ్యూరు, డిసెంబర్30, ప్రభాతవార్త



నాటుసారాపై కొయ్యూరు, మంప పోలీసులు డేగకన్ను వేసినట్టు కనబడుతోంది. సిఐ ఎస్‌కె బాజీలాల్ నేతృత్వంలో కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు. లోకేష్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి నాటుసారా తయారీకేంద్రాలపై ముమ్మరదాడులు నిర్వహిస్తున్నారు. పెద్దఎత్తున నాటుసారా స్వాధీనం చేసుకుంటూ, తయారీసామాగ్రిని ధ్వంసంచేస్తూ , నిందితులను అరెస్టుచేస్తూ నిర్మూలనకు కృషిచేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని మర్రిపాలెం, బొంకులపాలెం శివారులో ముందస్తు సమాచారంమేరకు కొయ్యూరు, మంప ఎస్ఐలు తమసిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 50లీటర్ల నాటుసారా, 2 వేల లీటర్ల బెల్లంపులుపు, నాటుసారా తయారీ సామాగ్రిని ధ్వంసంచేసారు. ఈ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ రాజారావు మాట్లాడుతూ-నాటుసారా తయారీ,విక్రయదారులను గుర్తించామని, వారిపై నిఘాపెట్టడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకుని కేసులు నమోదుచేసి, రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. ఎవరైనా నాటుసారా తయారుచేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సత్య కళాశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు



మాధవధార, డిసెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో 30న ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు 2024ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయిదేవమణి, అధ్యాపకులు, విద్యార్థులు కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు తాము నూతన సంవత్సరంలో ఏమి చెయ్యాలనుకున్నారో తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అందరం రాబోయే నూతన సంవత్సరంలో సంతోషంగా ప్రతి సెకను వుండాలని నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని అన్నారు. శశి భూషణ రావు మాట్లాడుతూ గతం ఎంతో బాగుంటుందని అందుకే 2023కి ఆనందంగా వీడ్కోలు చెబుతూ 2024 నూతన సంవత్సరాన్ని సాదరంగా ఆహ్వానిద్దాం అని ఈ నూతన సంవత్సరం అందరికీ బాగుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు టిఎన్‌టియుసి సంఘీభావం..

పీఎం పాలెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



పారిశుధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేసి వారికి న్యాయం చేయాలని టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ కోరారు. జీవిఎంసి 7వ వార్డు ద్రోణంరాజు కళ్యాణ మండపం వద్ద మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్న దీక్ష శిబిరం ను శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఎవరూ చేయలేని పనులు చేస్తూ నిత్యం ఆరోగ్యానికి గురవుతూ ఉంటారని తెలియజేశారు. వారికి ప్రభుత్వం ఇస్తున్న వేతనాలు చాలక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి వారికి ఇచ్చిన హామీ మేరకు కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్మికుల న్యాయమైన పోరాటానికి తమ వంతు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పోరాటానికి ఏ అవసరం వచ్చిన మా వంతు సహాయం చేస్తామని తెలిపారు. సంఘీభావం తెలియజేసిన వారిలో టిఎన్‌టియుసి నాయకులు బి.దాసు, పి.హేమంత్ పాల్గొన్నారు. కార్యక్రమంలో వంటా వార్పు నిర్వహించారు. చర్చి తరలించడానికి ప్రయత్నించిన కోటి కార్మికులను అధికారులను కార్మికులు అడ్డుకున్నారు. సిఐటియు జోన్ కార్యదర్శి ఈ.రాజకుమార్, నాయకులు ఎస్.రామప్పడు, క్లాప్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు కె.సన్నీ, ఎస్.చిన్నపాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి జనవరి మూడో తారీకు నుండి సమ్మె ఏఐటియుసి..



యలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి జనవరి 3 నుండి సమ్మెకు వెళ్తున్నట్లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్మికులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ జేఏసీ సమ్మె నోటీసు 27న ఇవ్వగా తరువాత పది రోజుల్లో గడువులో జనవరి 6 వాయిదా వేసిన ప్రభుత్వం చర్యలు ఎటువంటి పురోగతి లేకుండా నిర్లక్ష్యంగా ఉండటంతో జనవరి 3 నుండి సమ్మెకు వెళ్తున్నామని జేఏసీ నిర్ణయించిందని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని తక్షణ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. యూనియన్ నాయకులు వై.నూకరాజు, సిహెచ్ వెంకటరమణ ఈ మహేష్ ఈ చంద్రరావు ఎం.నాగరాజు బి.సాయి బాబా, ఈ.చంద్రరావు ఎస్.శ్రీనివాసరావు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపే చూస్తున్నాయి

గాజువాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త



దేశాభివృద్ధిలో మోదీ మార్కు ప్రపంచ దేశాలు సైతం సెల్యూట్ చేస్తున్నాయని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. జీవీఎంసీ 64వ వార్డు, గంగవరంలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజెప్పడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలకు కేంద్రం నిధులు ఇస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పథకాలను ప్రజలకు చేరువ చేసి, సంక్షేమాన్ని ప్రతి గడపకు అందించిన ఘనత ప్రధాని మోదీదేనన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తాము అందుకున్న పథకాలు, వాటి ఉపయోగాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పేర్ల అప్పారావు, గరికిన మాధవి, గూటూరు శంకరరావు, రోహిణి, కట్టా పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ జాతి అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం



గాజువాక, డిసెంబర్ 30,ప్రభాతవార్త

రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన (ఆర్‌బిఎస్) జాతీయ అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య నేతృత్వంలో నూతనంగా విశాఖ, అనకాపల్లి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా నియమితులైన ఉందుకూరి కిరణ్ కుమార్, సెక్రటరీ ముక్కవిల్లి విశ్వేశ్వరరావులు విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుని గాజువాక పార్టీ ఆఫీసులో మర్యాదపూర్వకంగా శనివారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రాహ్మణ జాతి అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని అన్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్ కొరకు, మండలానికి ఒక బ్రాహ్మణ భవన నిర్మాణం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్‌బిఎస్ నాయకులు సుసర్ల హరి, ఎవిఎస్ రావు, కె మూర్తి, దుర్భాసుల రామశాస్త్రి, అనంతాచార్యులు, సుసర్ల ఉదయ్ కుమార్, శేష, రామకృష్ణ, కళ్యాణ్, ప్రశాంత్, ఇతర బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన బలరాంకు ఘన సత్కారం

గాజువాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త



హిందూస్తాన్ షిప్ యార్డ్ సంస్థలో విధులు నిర్వహించి శనివారం పదవి విరమణ పొందిన బలరాం అనే కార్మికుడిను హిందుస్థాన్ షిప్‌యార్డ్ యాడ్స్ ఎంప్లాయిస్ సంఘం శనివారం సత్కరించారు. సంస్థ ఆవరణలో ఓటీసీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మురళీధర్ జోగా, రాజు చొప్ప, చిరంజీవి, సింహాచలం, ఏ దూర శ్రీనివాసరావు నీలాపి వంశీ పాల్గొన్నారు.

## వారం రోజుల పాటు వనజంగి పర్యాటక కేంద్రం మూసివేత : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, డిసెంబర్30, ప్రభాతవార్త



జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన వనజంగి కొండ సందర్శనను 2024 జనవరి రెండవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. వనజంగి పర్యాటక కేంద్రం కాలుష్యంతో నిండినందున, ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు, రాళ్ళు, రప్పలు తొలగింపు, పొదల తొలగింపు, రహదారి మరమ్మత్తులు తదితర కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం వారం రోజులపాటు మూసివేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ నేపథ్యంలో పర్యాటకులు గమనించి ఆయా రోజులలో వనజంగి సందర్శనకు రావద్దని కలెక్టర్ సూచించారు.

## మీ ఆందోళనకు అండగా ఉంటాం కొప్పిశెట్టి బుజ్జి..



నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ 19 రోజులుగా చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలుపుతూ మీ ఉద్యమానికి అండగా ఉంటామని మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి శనివారం తెలిపారు. వారికి మద్దతుగా టిడిపి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మద్దతుగా ఈ ఉప్పాక సచివాలయం వద్ద పాల్గొని నిరసన తెలిపారు. బుజ్జి మాట్లాడుతూ టిడిపి ఎప్పుడు అండగా ఉంటుందని పార్టీ ప్రధాన నాయకులు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మద్దతు తెలియజేస్తూ, మీరు చేస్తున్న సమ్మెకు మా పార్టీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరుగుతుందన్నారు. మాజీ జడ్పిటిసి సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, ఉపమాక సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఉపమాక టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి శ్రీను, యూనిట్ ఇంచార్జ్ కొప్పిశెట్టి వాసు, శివాలయం మాజీ చైర్మన్ కొంకిపూడి దొరబాబు, సీనియర్ టీడీపీ నాయకులు కొంకిపూడి సూర్యనారాయణ, గరగ వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## అత్యంత భారీ స్థాయిలో జరిగిన చోడవరం నియోజకవర్గ వీర మహిళా సదస్సు

### మహిళలకు అన్నిరకాలుగా అండగా ఉంటామన్న నియోజవర్గ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు

చోడవరం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



చోడవరం నియోజవర్గ వీర మహిళా సదస్సు చోడవరం పట్టణంలో నియోజవర్గ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో అత్యంత భారీ స్థాయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి భారీ స్థాయిలో వీర మహిళలు తరలిరావడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 13సం.ల నుండి మహిళలుకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలను చేయడం జరిగిందని జనసేన పార్టీలో మహిళలకు పూర్తిస్థాయిలో అన్ని రకాలుగా మేలు జరుగుతుందని పార్టీ అధికారంలో రాగానే స్థానికంగా పరిశ్రమలు స్థాపించి ఇక్కడ మహిళలకు స్థానికంగానే ఉపాధి కల్పించే చర్యలు ఖచ్చితంగా చేపడతామని వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న మహిళలందరూ జనసేన తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి మాటాడుతూ రాబోయే రోజుల్లో జనసేన తెలుగుదేశం ప్రభుత్వం ఉమ్మడిగా అధికారంలోకి వస్తుందని, మహిళలకి అన్ని రకాల ఉపాధి అవకాశాలతో పాటు మహిళలకు సంబందించిన అన్ని సంక్షేమ కార్యక్ర మాన్ల ను చిత్తశుద్ధితో అమలు చేస్తామని తెలిపారు. అలాగే విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి పసుపులేటి ఉషాకిరణ్, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ అంగా ప్రశాంతి మాట్లాడుతూ మహిళా సాధికారత కావాలంటే జనసేన ప్రభుత్వం అధికారం రావాలని ఆ దిశగా చోడవరం నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం అభ్యర్థిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర వీర మహిళా సమన్వయకర్తలు ఎం.నాగలక్ష్మి, కిరణ్ ప్రసాద్, తుమ్మి లక్ష్మిరాజ్, ఫ్లోర్ లీడర్ బి.వసంత లక్ష్మి, నర్సీ పట్నం కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, నాయకులు పిన్నింటి వరలక్ష్మి, మంథా సుధ, జ్యోతి రెడ్డి, నాలుగు మండలాల వీర మహిళా అధ్యక్షురాళ్లు, ప్రధాన కార్యదర్శులు, ఇతర వీర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## రేఖపల్లి గ్రామ సచివాలయాన్ని ముట్టడించిన అంగన్ వాడీ కార్యాకర్తలు



వి.ఆర్.పురం, డిసెంబర్ 30,ప్రభాతవార్త

అంగన్ వాడీ కేంద్రాలను గ్రామ సచివాలయ సిబ్బందితో తెరిపించి, పిల్లలకు పోషకాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీలు తమ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రేఖపల్లి గ్రామ సచివాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. అనంతరం సచివాలయ కార్యాదర్శి శివప్రసాద్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, గత 19రోజులుగా సిఐటియు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్ వాడీలు శాంతియుతంగా నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందే. అంగన్‌వాడీల దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోగా ఆనేక విధాల కుయుక్తులకు పాల్పడుతోందని దీంతో అంగన్ వాడీలు సైతం ప్రభుత్వ చర్యలను ఎండగడుతూ మొక్కవోని ధైర్యంతో ఆందోళనలను కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ అంగన్‌వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచేపారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సున్నం రంగమ్మ, ముసురు రాజేశ్వరి, నాగమణి, సుజాత, రేఖపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ కేంద్రాలకు చెందిన అంగన్‌వాడీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర ఆటలలో భాగంగా క్రికెట్‌ను ప్రారంభించిన ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి...

ఎటపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలలో భాగంగా క్రికెట్‌ను శనివారం పురుషోత్తపట్నం గ్రామపంచాయితీలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నందు క్రీడా మైదానంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉండే యువకులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేటందుకు ఈ క్రీడల దోహదపడతాయని తెలిపారు. సచివాలయ, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, ఈ ఐదు స్థాయిలలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువతలో క్రీడలను ప్రోత్సహించే విధంగా తొమ్మిది సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. ఈ సంస్థల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా టాలెంట్ చర్చ్ నిర్వహించనున్నారు. దీనివలన పలు లీగ్‌లలో ఏపీ క్రీడాకారులకు ఎక్కువ అవకాశాలు దక్కుతాయని తెలిపారు.

## గిరిజన గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర -రూ.2.40 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

ముంచంగిపుట్టు, డిసెంబర్ 30, ప్రభాతవార్త



గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పినే ధ్యేయంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టు మండలం లబ్బూరు, జప్పారు గ్రామాల్లో రూ.2.40 కోట్లతో నిర్మాణం కానున్న బీటీ రోడ్డు పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిత్యం గిరిజనుల శ్రేయస్సు గురించే ఆలోచన చేస్తూ ఉంటారన్నారు. ప్రతి పల్లెను మండలాలతో అనుసంధానం అయ్యేలా రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధంచేసి ఉంచిందన్నారు. దానిలో భాగంగానే ఈరోజు ముంచంగిపుట్టు మండలం లబ్బూరు, జప్పారు గ్రామాల్లో సుమారుగా నాలుగు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా గిరిజన ప్రాంతంలో ఇంకా సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన ప్రాంతంలో మౌళిక వసతుల కల్పనకు ఇచ్చిన ప్రాధాన్యం ఇదివరకు ఏ ప్రభుత్వాలు ఇవ్వలేకపోయారని సుభద్ర పేర్కొన్నారు. ఈరోజు నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్లు కోసం ఇక్కడ ప్రజలు కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరిగినా స్పందించిన పరిస్థితులు లేవన్నారు. ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నేరుగా ప్రజల దగ్గరికి వచ్చి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వాటి పరిష్కారానికి స్వయంగా కృషి చేస్తున్న పరిస్థితులు మనం చూస్తున్నామన్నారు. గిరిజన సమస్యలే తన సమస్యలుగా భావించే పరిష్కారం దిశగా ముందుకు అడుగులు వేస్తున్న జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎంపీపీటీ అరిసెల సీతమ్మ, జోలాపుట్ సర్పంచ్ నీలకంఠం, ఎంపీటీసీ కమల, మాకవరం సర్పంచ్ గంగాధర్, పనస పుట్టు సర్పంచ్ తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు అరబీరు జగబంధు, గృహ సారథులు ప్రసాద్, రాంప్రసాద్, సన్యాసి, వైసీపీ నాయకులు మూర్తి, దామోదరం తిరుపతి బుద్ధ, దాసు గ్రామ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన్ మన్ పథకంతో పివిటిజిలు గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

హుకుంపేట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ప్రధానమంత్రి జన్మన్ పతాకంతో అదిమ జాతి (పిడిటిజి) కుటుంబా లు గృహాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపీడీవో వెంకట్రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మండల గౌరీ శంకర్రావులు పేర్కొన్నారు. పీవీటీజీ కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి జన్‌ధన్ పథకం పీవీటీజీ కుటుంబాలకు కొత్త ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించబడుతుందని వారు పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్‌ధన్ పథకం కింద, ప్రతి లబ్దిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.2.3 లక్షలు మంజూరు చేయబడతాయని చెప్పారు. గృహనిర్మాణ శాఖ సిబ్బంది సమ న్వయంతో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రతి పీవీటీజీ నివాసాన్ని సందర్శించి లబ్దిదారులను గుర్తించడానికి ఒక సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సర్వే సమయంలో పీవీటీజీ కుటుంబాలు తప్పనిసరిగా ఇళ్లలో ఉండి అధికారులకు సహకరించాలని వారు కోరారు. 2024 జనవరి 4వ తేదీ నాటికి సర్వే పూర్తి చేయవలసి ఉంటుందని, జనవరి 10న గృహాలు మంజూ రు చేసి 15న ప్రధానమంత్రి చేతుల మీదుగా గృహాలను శంకుస్థా పనలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన్ థన్ పథకం పిటిజిల గృహాల సమాచారం తెలుసుకునేందుకు గ్రామ పంచాయితీ, ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి సమాచారాన్ని తెలుసుకోవచ్చని చెప్పారు. జన్‌ధన్ కార్యక్రమం అదిమ జాతి (పీవీటీజీ) కుటుంబాల జీవితాలను మార్చేలా ఉందని ఈ పథకం ద్వారా సురక్షితమైన, సౌకర్యవంతమైన ఇళ్లలో నివసించగలరని, జీవన ప్రమాణాలను మెరుగు మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## చందనాడల్లో అంగన్వాడీలు ఆందోళన...

నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కారం కోసం గత 19 రోజులుగా చేపట్టిన ఆందోళనలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సచివాలయం ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలు రమణమ్మ, బొడ్డు వరలక్ష్మి తదితరులు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం కొనసాగింది. వీరు చేపట్టిన ఆందోళనకు టిడిపి జనసేన నాయకులు మద్దతు పలికి వారితో ఆందోళనలో కూర్చున్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు.

## సచివాలయాలను ముట్టడించిన అంగన్వాడీలు



మునగపాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండలంలో గల సచివాలయాల వద్ద అంగన్వాడీలు శనివారం 19వ రోజు ఆందోళన చేపట్టారు.దానిలో భాగంగా మండల కేంద్రం మునగపాకలో గల ఎనిమిది అంగనవాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు సచివాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, తమ న్యాయమైన కోర్కెలు సత్వరం పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సిఐ టియు మండల కన్వీనర్ ఎస్.బ్రహ్మాజీ మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె నేటితో 19 రోజులు గడుస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోవడం ఈ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కి మాట తప్పారని ఆరోపించారు. అంగన్వాడీల నిరాశ చెందకుండా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్ళినప్పుడే తమ సమస్యలను పరిష్కరించు కోగలరన్నారు. అంగన్వాడీ టీచర్లు హేమలత, సరస్వతి, శివగణేష్ అమ్మ, లక్ష్మీ, బొడ్డేడ రేవతి పద్మ, ఉమాదేవి, దొడ్డి మంగ లక్ష్మి, ఆయాలు ముల్లి లక్ష్మి, సిహెచ్ సత్యవతి, రమణమ్మ, పార్వతి, దాసరి భాను, నాగలక్ష్మి, వేగి సత్యవతి పాల్గొన్నారు.

## మహిళా సాధికారికత అంటే ఇదేనా.. అంగన్వాడీల సమ్మెకు సిపిఎం మద్దతు



అరకులోయ, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మహిళ సాదరికత అంటే ఇదేనా అని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పల నరసయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం అరకులోయలో అంగన్వాడిల సమ్మె శిబిరంలో పాల్గొని తమ మద్దతును తెలియజేస్తూ మాట్లాడారు. మహిళల అభివృద్ధే ధ్యేయమని చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం, అంగన్వాడీ మహిళలకి ఇచ్చిన మాట ప్రకారం జీతాల పెంచమంటే అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. మార్కెట్లో ధరలు పెరుగుతున్నాయని దాని కనుగునంగా జీతాలు పెంచాలని చట్టం చెబుతున్నా ముఖ్యమంత్రి మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చింతపల్లి పర్యటనలో గిరిజన అభివృద్ధి కోసం ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. అంగన్వాడీలు రోజుకి 16గం.లు పని చేస్తున్నారని పనిభారం ఎక్కువగా ఉంటుందని దీనివల్ల అనారోగ్యాలకి గురువుతున్నారని అన్నారు తక్షణమే అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఎం అండగా ఉంటుందని అన్నారు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు దురియ నాగమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటలక్ష్మి, లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతులను ఢీ కొట్టిన బొలెరో వాహనం

### ఇరువురికి తీవ్ర గాయాలు -పట్టించుకోకుండా పరారైన బొలెరో డ్రైవర్

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని రింతాడ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చింతపల్లి నుండి పెదవలస వైపు తమ స్వగ్రామానికి మోటార్ సైకిల్‌పై వెళ్తున్న వృద్ధ దంపతులపై ఏపి 24 డబ్ల్యు 3895 అనే నెంబర్ గల బొలెరో వాహనం మోటార్ సైకిల్‌ను అతివేగంతో ఢీకొట్టడంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న జడుమూరు గ్రామానికి బాలరాజు(50) పార్వతి (48)లకు తీవ్ర గాయాలు పాలయ్యారు. బాలరాజు కుడికాలు నుజ్జునుజ్జు కాగా ఆమె భార్య ఎడమ చేయి విరిగింది. ప్రమాదం జరిగి రోదిస్తున్నప్పటికీ వాహన చోదకుడు బొలెరో వాహనాన్ని ఆపకుండా పరారయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామస్తులు అటుగా వస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వేశ్వర రాజు ఆ వృద్ధ దంపతులను పరామర్శించి అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని మితి మీరిన వేగంతో వాహనాలు నడిపే వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీయడానికే

### ఆడుదాం ఆంధ్రా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు



పాయకరావుపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించినట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు, ఉత్తరాంధ్ర రైతు విభాగం ఇన్చార్జ్, మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామారావు అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం లో భాగంగా మండలంలోని పెంటకోటలో సర్పంచ్ చేపల నాగమణి తాతాజీ అధ్యక్షతన శనివారం జరిగిన బ్యాట్మెంటిన్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల స్వగ్రామంలో గల క్రీడాకారులతో కొద్దిసేపు హుషారుగా జోష్‌తో గడిపిన ఆయన బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ వైసిపి నాయకులు, పంచాయితీ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం : విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి

### ఘనంగా స్మార్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ -సభ్యులకు డైరీలు, మిఠాయిలు పంపిణీ



విశాఖపట్నం - డిసెంబర్ 30, ప్రభాతవార్త

నవ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమని విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి అన్నారు. శనివారం ఉదయం శిల్పారామం(జాతర)లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన పాత్రికేయుల సేవలు సమాజహితానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరిస్తూ, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టు వృత్తి ఎంతో గౌరవమైనదని అన్నారు. ఒక వైపు జర్నలిస్టులకు సంక్షేమం అందిస్తూనే మరో వైపు సమాజ సేవకై కృషి చేస్తున్న ఎస్.సి.ఆర్.డబ్ల్యూ.ఏ సేవలు అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్‌లో మంచి కార్యక్రమాలను నిర్వహించి సమాజ అభివృద్ధిలో అసోసియేషన్ సభ్యులు భాస్వామ్యులు కావాలని సూచించారు. అభివృద్ధిలో జర్నలిస్టు పాత్ర కీలకమైందని మేల్కొని ఆడారు. పిఎంపాలెం సీఐ రామకృష్ణ మాట్లాడుతూ సమాజానికి పాత్రికేయుల సేవలు ఎంతో అవసరమని, అలాగే సమాజ హితం కోసం జర్నలిస్టులు కీలకంగా వ్యవహరించాలన్నారు. విలేకరుల సంక్షేమం కోసం పనిచేస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను అభినందించారు. నగరంలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు వీలుగా బిల్డింగ్ ప్లాన్‌తో పాటు ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా నిబంధన తీసుకురావాలని మేయర్‌కు విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన స్మార్ట్ సిటీ రిపోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థకు అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్ మాట్లాడుతూ నిర్దిష్టమైన లక్ష్యంతో ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన తమ సంస్థ ఎన్నో విజయాలు నమోదు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ సంక్షేమం సహా వృత్తిపరమైన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు చెప్పారు. అసోసియేషన్ కోసం ప్రత్యేకంగా ఒక భవన నిర్మించే అంశం పరిశీలనలో ఉందన్నారు. ఈ ఏడాది విభిన్న కార్యక్రమాలతో జర్నలిస్టులకు భరోసాగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన అ.సోసియేషన్ గౌరవ సలహాదారు ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తిపరమైన అంశాలపై జర్నలిస్టులకు త్వరలో ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు. ఏపీయూడబ్ల్యూజే నగర అధ్యక్షుడు ఆర్.రామచంద్రరావు మాట్లాడుతూ ఎస్.సి.ఆర్.డబ్ల్యు.ఏ. చేపడుతున్న జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలకు భవిష్యత్తులో యూనియన్ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా మధురవాడ, పిలకవానిపాలెంకు చెందిన కూచిపూడి క్లాసికల్ డాన్సర్ ఎస్.ఎస్.వి.అపర్ణచే ప్రదర్శించబడిన నృత్యం అందరిని అలరించింది. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు డైరీలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఆంజనేయ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ



నక్కపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవములలో భాగంగా శనివారం ఉదయం సాయంత్రం స్వామివారి వాహన సేవలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా తెల్లవారు జామున 5 గంటలకు కొండపై గల వెంకటేశ్వర స్వామి వారి మూల మూర్తులకు అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిత్య అభిషేకము నివేదనలు తీర్థ గోష్టి నిర్వహించారు. కొండ దిగువన గల ఆలయ క్షేత్ర పాలకుడు నారద మహాముని ప్రతిష్ఠితమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలోను ఉపాలయములలోనూ అర్చక బృందం గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, భాగవతం గోపాలచార్యులు, నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు నివేదనలు, తీర్థ గోష్టి నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనముపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావైలోని ఎల్లే ఇళంకిళియే ఇన్నం ఉరంగదియో 15వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా సాయంత్రం పుణ్యకోటి వాహనముపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం నాలాయర దివ్య ప్రబంధ సేవా కాలం విశేష ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగం జరిగింది. దేవస్థానం సిబ్బంది గురవయ్య గ్రామానికి చెందిన నందూరి వెంకట రాజగోపాలాచార్యులు రేజేటి సింగరాచార్యులు కొప్పిశెట్టి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



31-12Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:17 AM Page 1



# కాళేశ్వరంపై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?: డా.లక్ష్మణ్



**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణకు ఆదేశించడంలేదని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు బిఆర్ఎస్ హయాంలో స్కామేశ్వరంగా మారిపోయిందన్నారు. నిర్మాణంలో అనేక తప్పిదాలు, పొరపాట్లు జరిగాయన్నారు. ప్లానింగ్, డిజైన్‌కు విరుద్దంగా నిర్మాణం జరిగిందన్నారు. కాళేశ్వరం ఉదతంలో గత రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిస్థాయి సమాచారాన్ని అందించమని అడిగితే అందించలేదన్నారు. కాళేశ్వరం వైఫల్యానికి గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలే అన్నారు. రాష్ట్ర సంపద దోపిడికి గురయిందన్నారు. 23 అంశాల్లో జవాబు చెప్పమని డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగితే కేవలం 11 అంశాలకు మాత్రమే జవాబులు చెప్పి తప్పించుకున్నారన్నారు. కాళేశ్వరం ఉదంతాన్ని కాంగ్రెస్ పార్టీ చిన్నదిగా చూపించడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఎందుకు విచారణ ఆదేశించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అవుతున్నా, మేడిగడ్డ ఘటనలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. గతంలో కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు సిబిఐ విచారణపై నోరుమెదపడం లేదన్నారు. కాంగ్రెస్ వ్యవహారిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గుంపుగా మంత్రులు వెళ్లి, గుప్పడు మట్టిని తీసుకుని వచ్చినట్లు మంత్రుల వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలిసి ప్రజల కళ్లలో మట్టికొట్టేందుకు చూస్తున్నా యన్నారు. బిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ వెళ్లుందన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించాలని, లేకపోతే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు దోషిగా నిలబెడతారన్నారు.

# కీసర భూములపై విచారణ చేయించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సీనియర్ నేత విహెచ్ వినతిపత్రం

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ధరణిపేరుతో ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను తీసుకున్నారని ఈ భూములపై విచారణ చేయించాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు వినతిపత్రం అందించారు. అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కీసరలో 94 ఎకరాల భూమిని 10 మంది రైతులకు ఇందిరాగాంధీ సమయంలో భూములను ఇచ్చిందన్నారు. ఈ భూములను గతంలో ఉన్నన ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ విషయంలో జాయింట్ కలెక్టర్‌ను ప్రశ్నించినట్లు తెలిపారు. ఒక్కోక్క విల్లాను రెండున్నర కోట్లకు అమ్ముతున్నారని, కానీ ఆ భూముల వాళ్లు అడుక్కుతింటున్నారన్నారు. ధరణి అంటే ధనవంతులకు ఉపయోగపడేది అన్నారు. కోర్టు కేసులో ఉన్నప్పుడు హుడా లే అవుట్‌కు ఎలా అనుమతి ఇస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ భూమి విలువ రూ.500కోట్లు అన్నారు. ఈ విషయంపై న్యాయ విచారణ చేయించాలని మంత్రికి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ధరణి ద్వారా వాళ్ల భూములు లాక్కున్నారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ సెక్రటరీ పిలిపించి మంత్రి ప్రశ్నించారని, ఇందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి వాళ్లకు వచ్చినప్పుడే నిజమైన బడుగు బలహీన వర్గాల పార్టీ అవుతుందన్నారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములు తిరిగి పేదలకు వచ్చేలా చేస్తామని ఖమ్మంం సభలో రాహుల్‌గాంధీ హామి ఇచ్చారన్నారు.

# ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులు తీసుకోవడంలేదు

## ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం

## బిఆర్ఎస్ నాయకులు నోరు జారి మాట్లాడొద్దు

## టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజలను మభ్యపెట్టేందుకు దరఖాస్తులను తీసుకోవడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీంలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని టిపిసిసి ఎస్టీసెల్ చైర్మన్ బెల్లయ్యనాయక్ పేర్కొన్నారు. ఈవిషయంలో కడియం శ్రీహరికి అనుమానం అవసరం లేదన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో ప్రజలు ఆరు గ్యారెంటీ స్కీంల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని, అయితే డిప్యూటీ సిఎంగా పనిచేసిన కడియం శ్రీహరిలాంటి వారు నోరు జారి మాట్లాడుతున్నారని, ఇలా మాట్లాడటం పద్దతి కాదన్నారు. చెట్లకు, పుట్టకు రైతుబంధు ఇవ్వదలుచుకోలేదని, ముందు అది తేలాలన్నారు. 10 సంవత్సరాలుగా ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. భర్త చనిపోయి పెన్షన్ కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని, ఒక్క పెన్షన్ అయినా ఇచ్చారా అంటూ ప్రశ్నిం చారు. 20 రోజులకే మాటలు జరుగుతున్నాయని ఎందుకు భయం అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు నీళ్లలో పోశారన్నారు. 200 సంవత్సరాలు ఉండాల్సిన డ్యాంలు ఐదు సంవత్సరాలకే ఎందుకు కుంగుతున్నాయని ప్రశ్నించారు. సమీక్షలు చేస్తే డైవర్ట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ వాళ్లు పిచ్చి మాటలు బంద్ చేయాలన్నారు. మీకు దమ్ముంటే మీ నియోజకవర్గంలో ఉన్న వారికి ఎమ్మెల్యేగా దగ్గరుండి దరఖాస్తులు చేయించాలన్నారు. మీకు ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిపౌరుడు దరఖాస్తు చేసుకోవాలని, బిఆర్ఎస్ మాటలు విని దరఖాస్తు చేయకపోతే నష్టపోతారన్నారు. ఇరిగేషన్‌లో జరి గిన అవినీతి లక్షకోట్లపైనే జరిగిందన్నారు. చెరువుల పూడికతీతకి రూ.25వేల కోట్లలో రూ.10 వేల కోట్లు కూడా ఖర్చుచేయలేదన్నారు. కాళేశ్వరం రీడిజైన్ చేయడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఫేజ్ 3లో టెండర్ వేయకుండా 3వ టిఎంసికిఎలా కాంట్రాక్టర్‌కి కేటాయిస్తారని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం కాళేశ్వరం రీడిజైన్ పేరుతో డైవర్ట్ చేసి కోట్లు వెనకేసుకున్నారని, ప్రభుత్వం విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారు జైలుకు వెళ్లాల్సిందే అన్నారు.

# లోకసభ స్థానాలకు ఇంచార్జ్, కో-ఇంచార్జ్‌ల నియామకం

## యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా హెడ్ మను జైన్ ఖరారు

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** లోకసభ ఇంచార్జ్, లోకసభ కో ఇంచార్జ్‌లను సోషల్ మీడియా తెలంగాణ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ నేషనల్ హెడ్ మనుజైన్ నియమించారు. నిజామాబాద్-నారాల నిహార్, మహబూబ్‌నగర్-లక్ష్మీకాంత్‌రెడ్డి, భువనగిరి రామకృష్ణయాదవ్, ఖమ్మం -బెల్లం కొండశరత్‌గౌడ్, మల్కాజిగిరి-సోని, చేవెళ్ల దుర్గం శ్రీహరిగౌడ్, నాగర్‌కర్నూల్-జయంత్, నల్గొండ-సుల్తాన్, ఆదిలాబాద్ రాజ్‌కుమార్, పెద్దపల్లి అరుణ్ వాల్మీకి, కరీంనగర్-కురుమయ్య, జహీరాబాద్ శివకుమార్, మెదక్-సంతోష్, సికింద్రాబాద్ -రెహమాన్‌అన్సారీ, హైదరాబాద్ - అజీబ్ రహమాన్, వరంగల్- నూరుద్దీన్, మహబుబాబాద్ నవీన్, కో ఇంచార్జ్‌లుగా నిజా మాబాద్-లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్- హుస్సేన్, ఫరీదుద్దీన్, భువనగిరి నితిన్, ఖమ్మం నూరుద్దీన్, మల్కాజిగిరి గణేష్‌నాయక్, నాగర్‌కర్నూల్ జయకర్‌రెడ్డి, నల్గొండ రమావత్ సేవాలు నియమించారు.

# గ్యారంటీల దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయొద్దు

## కొత్త రేషన్ కార్డుకు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు

## దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, డిసెంబరు 30 ప్రభాతవార్త:** ప్రజాపాలనకు సంబంధించిన దరఖాస్తులను ఎవరూ కూడా కొనుగోలు చేయవద్దని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ప్రజలకు తెలిపారు. శనివారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను కమిషనర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వం ఎలాంటి దరఖాస్తు ఫారంలు విడుదల చేయలేదని స్పష్టం చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని చిక్కడపల్లి వార్డు కార్యాయం, రామ్‌నగర్‌లోని ఎస్ఆర్టీ క్వార్టర్స్ సామాజిక భవనంలో ప్రజాపాలన కేంద్రాలను ఆయన సందర్శించారు. సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్న ఫారం నిజం కాదని, కొత్త రేషన్ కార్డుకు ఎవరైనా దరఖాస్తు చేయాలనుకుంటే తెల్ల కాగితంపై కుటుంబ సభ్యుల వివరాలు రాసి తమ సిబ్బందికి ఇవ్వాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో నగర వాసులు అభయహస్తం పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు జిహెచ్ఎంసి పరిధిలో 150వార్డులు, కంటోన్మెంట్‌తో కలిసి నగరంలో మొత్తం 650 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వార్డుల వారీగా నిర్దేశించిన నాలుగు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో ప్రజల కోసం షామియానా, కుర్చీలు ఏర్పాటు చేశామన్నారు. మెట్రోవాటర్ బోర్డు ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలు, వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా విల్‌చైర్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఒక్క కేంద్రంలో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీరిస్తున్నామన్నారు. శుక్రవారం వరకు అభయహస్తం పథకం కింద 5,69,753 దరఖాస్తులు అందగా ఇతర దరఖాస్తులు 71,326 వచ్చాయన్నారు. అందరికి దరఖాస్తు ఫామ్స్‌లు అందేలా 40లక్షల దరఖాస్తులను ప్రింట్ చేశామన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు భాషల్లో హైదరాబాద్‌లో దరఖాస్తులు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి కౌంటర్ వద్ద ఈ ఫారాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరు దరఖాస్తు ఫారాలను కొనుగోలు చేయవద్దని, దరఖాస్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిసెంబరు 31, జనవరి 1వ తేది సెలవు కారణంగా రెండు రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. తిరిగి జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు నిర్దేశించిన కౌంటర్‌లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

## త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి తెస్తాం: మంత్రి పొన్నం ప్రభాకర్

## రాజధాని ఎసి, స్లీపర్ బస్సులను ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త :** ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశలో త్వరలో 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. శనివారం ఎన్టీఆర్ మార్గ్‌లో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చిన 50 ఎక్స్‌ప్రెస్, స్లీపర్ కమ్ సీటర్, రాజధాకి ఎసి బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ గద్వాల విజయలక్ష్మి, రవాణాశాఖ కమిషనర్ జ్యోతిబుద్ధ ప్రకాష్, ఆర్టీసి ఎండి విసి సజ్జన్నార్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. బస్సులను ప్రారంభించిన అనంతరం మంత్రితో పాటు అధికారులు కొత్త బస్సుల్లో కొంత దూరం ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుబెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన 20 రోజుల్లోనే 6 కోట్ల మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేశారని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసి పరిరక్షణకు పెద్దపీట వేస్తామని, ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని పొన్నం వెల్లడించారు. బస్సుల్లో మహిళలకు భద్రత, మౌలిక సదుపాయాల కల్పనలో పెద్దపీట వేస్తామన్నారు.



శనివారం ఎన్టీఆర్‌మార్గ్ వద్ద రాజధాని ఎసి స్లీపర్ బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్. చిత్రంలో ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు

ఆర్టీసీ అనేది ప్రజల సంస్థ అనీ కాపాడేందుకు ప్రభుత్వానికి సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎండి సజ్జన్నార్ మాట్లాడుతూ ఈ నెల 9న ఉచిత బస్సు సేవలను ప్రారంభించిన తర్వాత గతంలో ఓఆర్ 69శాతం ఉండగా, ప్రస్తుతం 88 శాతానికి చేరుకున్నదని, కొన్ని డిపోలలో 100 శాతంకూడా వస్తోందన్నారు. ప్రభుత్వం ఆదేశాల తో కేవలం 48గంటల్లోనే ఉచిత బస్సు పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసిఅందరి జీవితాల్లో మిళితమైందని, బస్సు ఎక్కని వారు ఉండరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, ఆర్టీసి సిఓఓ డాక్టర్ రవిందర్, ఈడీలు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, కృష్ణకాంత్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడీల నుండి గ్రామాలకు



## ఓరుగల్లులో ప్రజాపాలనకు విశేష స్పందన

## గ్రామాల్లో జనజాతర

## వేల సంఖ్యల్లో వినతులు

## గ్రామసభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీ, బిజీ

## ప్రజాపాలనకు రెండు రోజులు బ్రేక్

## జనవరి 2 నుండి 6 వరకు

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలను అమలుపర్చడంలో సీఎం రేవంత్ టీమ్ దూకుడు పెంచింది. ఎన్నికల మ్యానిఫెస్టో సందర్భంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామిని గడప గడపకు తీసుకెళ్లడానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నాయి. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఇంచార్జి మంత్రుల ఆధ్వర్యంలో 12 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే గ్రామ సభలలో పాల్గొంటూ సుడిగాలి పర్యటన చేస్తున్నారు. కాగా గత 14 సంవత్సరాలుగా గూడు లేని నిరుపేదలు ఎప్పుడెప్పుడా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి వినతులు స్వీకరిస్తున్న నేపథ్యంలో గ్రామంలో జనజాతర తలపిస్తుంది. ప్రజల నుండి వేల సంఖ్యల్లో వినతులు రావడం నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్యేలు, అధికారులు, గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్నారు. కాగా ఒక హన్మకొండ జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా 91622 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు శనివారం వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అవుతాయా లేదా అనే ప్రజల సందేహాలను నివృతి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంది. ఇప్పటికే ఆరు గ్యారంటీలు రెండు గ్యారంటీలను అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మిగతా గ్యారటీలను ఒక్కొక్కటిగా వంద రోజుల్లో అమలు చేస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. పారదర్శక ప్రజాపాలన అందిస్తామని నూతనంగా ఎన్నికైన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు భరోసానిస్తుండటం గ్రామాల్లో నివేశన స్థలాలు లేక ఇండ్లు లేక ఎదురుచూస్తున్నటువంటి పేదలకు కొంత ఉపశమనం ఈ ప్రభుత్వం కల్పిస్తుందని గ్రామాల్లో ప్రజలు చర్చించుకోవడం విశేషం. ఆరు గ్యారంటీల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కుటుంబంలో నుండి వేరుకాపురంగా జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు కొత్తవారికి రేషన్ కార్డులు వస్తాయని, వంద యూనిట్ల నుండి 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ సదుపాయం కలుగుతుందని, 2వేల నుండి 4 వేల వరకు పెన్షన్ వస్తుందని, వికలాంగులకు 6వేలు రైతు బరోసా క్రింద ఎకరాకు 15వేల చొప్పున అందుతుందని, మహిళలకు దీపం పథకం కింద 500లకే గ్యాస్ సిలెండర్ వస్తుందని, మహిళకు చేయూతలతో భాగంగా 50 ఏండ్ల లోపు మహిళలకు 2500 వస్తాయని పేద ప్రజలు, లబ్ధిదారులు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. ఉద్యోగాలు లేక పట్టణాలకు వలుస వెళ్లిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇటీవలనే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో నిరుద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు సైతం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు తప్పక అమలు చేస్తామని, అదేవిధంగా రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేస్తామని గ్రామ సభల్లో పాల్గొంటున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు భరోసానిస్తుండటంతో ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చుతున్నారు. కాగా నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు, రేపు రెండు రోజులు ప్రజాపాలనకు సెలవు ప్రకటించడంతో తిరిగి జనవరి 22 నుండి 6 వరకు మళ్లి ప్రజాపాలనతో దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రకటించారు.

# దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు,విద్యుత్ సంస్థలు లేవు

## పాలన చేతగాకనే మంత్రులు అప్పుల గురించి మాట్లాడుతున్నారు

## బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్30:** దేశంలో అప్పులు లేని రాష్ట్రాలు,విద్యుత్ సంస్థలు లేవని, దేశానికి కూడా అప్పు ఉందని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలు అప్పులు,నష్టాల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ శాసనసభ పక్ష కార్యాలయంలో శనివారం సాయంత్రం మీడియాతో ఆయన మాట్లాడారు. మొన్నటి దాకా కాంగ్రెస్ ఏలిన రాజస్తాన్‌లో కూడా విద్యుత్ సంస్థలు రూ.89వేల కోట్ల అప్పుల్లో ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడపలేక మంత్రులు అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ మా అప్పుల గురించి చెప్పిందని, ప్రభుత్వంలోకి వచ్చాక కూడా అదే చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలన చేతగాక పిచ్చి మాటలు చెబుతున్నారని, మేనేజ్‌మెంట్ చేతగాక అప్పుల గురించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చి 25 రోజుల పైనే అవుతుందని, పథకాలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తుంటే అప్పులు అప్పులు అని పాడిందే పాడుతున్నారన్నారు. అసెంబ్లీలో శ్వేతపత్రాలు పెట్టారు, మేము సమాధానం కూడా చెప్పాం, ఈ రోజు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జిల్లా పర్యటనలో అవే అప్పుల గురించి చెబుతున్నారని, కరెంట్ రంగంలో మేము సాధించిన ప్రగతి ఇప్పటికే వివరించామన్నారు. 2014లో విద్యుత్ రంగంలో మీరు మిగిల్చిన అప్పు రూ.22వేల కోట్లు అని, అయినా 3 గంటల కరెంట్ ఇవ్వలేక పోయారన్నారు. అదే అప్పుడు ఇప్పుడు నాలుగు రెట్లు అయిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేసిన అప్పులే పెరిగిపోయాయని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. దేవంలో 24 గంటల కరెంట్ ఇచ్చిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమేనని, 24 గంటల కరెంట్‌ను ప్రజలకు ఇవ్వకుండా తప్పించుకునేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ రైతులకు 24 గంటల కరెంట్ నిరంతర విద్యుత్ అందించినున్నట్లు చెప్పారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు సబ్ క్రిటికల్ టెక్నాలజీ గురించి భట్టి విక్రమార్క పదే పదే మాట్లాడుతున్నారని, సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఆధారంగా ఇప్పటికీ కూడా 30కి పైగా విద్యుత్ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. చట్టంలోనే తర్వాత సబ్ క్రిటికల్ టెక్నాలజీని మార్చుకోవచ్చని ఉందని, మేము ఫాలో అయ్యాం, గతంలో ఇదే విషయాన్ని అసెంబ్లీలో చెప్పామన్నారు. భట్టి విక్రమార్క లేని సమస్యను పెద్దదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకులు పాలన చేతగా కపోతే ఈ విషయం చెప్పాలని తప్పుపట్టారు. ప్రజాపాలన దరఖాస్తులో అకౌంట్ నెంబర్ ఇవ్వాలని ఎందుకు అడగలేదని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ పోయిందని ప్రజలు మాట్లాడుకుంటున్నారన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లు



**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం వేడుకల్లో గంజాయి వ్యసనపరులకు అమ్మి సొమ్ము చేసుకునేందుకు ఒడిషాలోని రాయగడ జిల్లా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించిన ముగ్గురు అంతరాష్ట్ర స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల శనివారం మీడియాకు వెల్లడించారు. ఆసిఫాబాద్‌కు చెందిన దేవర వంశీ (22) సెల్‌ఫోన్ల వ్యాపారి. అయితే ఇతను వారాసిగూడలో వుంటూ గంజాయి వ్యసనపరుడుగా మారాడు. ఇదే సమయంలో నగరం లోని అనేక ప్రాంతాలలో ఇతనికి గంజాయి వ్యసనపరులతో దోస్తానా వుంది. ఈ క్రమంలో ఒడిషాలోని రాయగడలో గంజాయికొని హైదరాబాద్‌కు తరలించే క్రమంలో అక్కడి పోలీసులకు చిక్కి జైలుపాలయ్యాడు. అక్కడి జైల్లో వున్న సమయంలో రాయగడకు చెందిన మానస్ రాజన్ (26), చందన్ కుమార్ (25) అనే స్మగ్లర్లతో పరిచయం ఏర్పడింది. వీరు తాముండే ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి కొని దానిని ఇతర ప్రాంతాలకు తరలించి అధిక ధరకు అమ్మేవారు. ఈ క్రమంలో వంశీ సూచనల మేరకు వీరిద్దరు ఏడున్నర కిలోల గంజాయికి కిలో ఐదు వేల రూపాయలకు రాయగడలో తమకు తెలిసిన స్మగ్లర్ వద్ద నుంచి ఖరీదు చేసి దానిని హైదరాబాద్‌కు తరలించి వంశీకి ఇచ్చారు. ఆది వారం నాడు జరిగే కొత్త ఏడాది వేడుకల్లో దీనిని అధిక ధరకు వ్యసనపరులకు అమ్మేందుకు యత్నిస్తుం డగా దీనిపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు వారాసిగూడ పోలీసులు ఆదివారం ఉదయం వారాసిగూడలోని వంశీ ఇంటిపై దాడి చేయగా ముగ్గురు స్మగ్లర్లు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి ఏడున్నర కిలోల గంజాయిని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం వారాసిగూడ పోలీసులకు అప్పగించారు.

## ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల అప్‌డేట్

# 33.81చలాన్ల క్లియర్, రూ.29.45 కోట్ల వసూలు

**హైదరాబాద్, డిసెంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్ల సమస్యను పరిష్కరించేందుకు సర్కారు ప్రకటించిన రాయితీకి ప్రజల నుంచి భారీ స్పందన వస్తోంది. శనివారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 33.81 లక్షల పెండింగ్ చలాన్లు క్లియర్ కాగా ఈ సందర్భంగా సర్కారు ఖజానాకు 29కోట్ల 45 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్‌లో అత్యధికంగా 11.17 లక్షల చలాన్లకుగానూ ఏడు కోట్ల 70 లక్షల రూపాయలు, రాచకొండ పరిధిలో మూడు లక్షల 50 వేల చలాన్లకుగానూ రెండు కోట్ల 86 లక్షల రూపాయలు, సైబరాబాద్ పరిధిలో ఆరు లక్షల 23 వేల చలాన్లకుగానూ ఆరు కోట్ల 31 లక్షల రూపాయలు వసూలయ్యాయి.రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా భారీగా పెండింగ్ చలాన్లు క్లియర్ అయ్యాయి.

# రవాణా శాఖలో ముగ్గురు జెటిసిల బదలీ

**హైదరాబాద్, డిసెంబర్ 30 , ప్రభాతవార్త :** రాష్ట్ర రవాణాశాఖలో ముగ్గురు జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్స్( జేటీసీ)లను బదలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రవాణాశాఖ ముఖ్యకార్యదర్శి కెఎస్ శ్రీనివాస రాజు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ జేటీసీగా ఉన్న పాండురంగా నాయక్‌ను హైదరాబాద్ జేటిసి అడ్మిన్‌గా, జేటిసి అడ్మిన్‌గా ఉన్న జి.మమతాప్రసాద్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్ పోర్టు విజిలెన్స్ (ఐటి అండ్ వింగ్ )కు బదలీ చేశారు. హైదరాబాద్ జేటిసి (ఐటి ఆండ్ వింగ్)గా ఉన్న సి రమేష్‌ను హైదరాబాద్ జేటిసి అండ్ ఆర్టీఎగా బదలీ చేశారు.

# గిగ్ ,ప్లాట్‌ఫాం కార్మికులకు సామాజిక భద్రత బీమా

## ఆటో డ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కొనసాగింపు

**హైదరాబాద్,డిసెంబర్30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆటోడ్రైవర్లు, హోంగార్డులు, జర్నలిస్టులకు కల్పిస్తున్న సామాజిక భద్రత పథకాన్ని కొత్తగా గిగ్ , ప్లాట్‌ఫాం కార్మికులకు కూడా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం వర్తిస్తుంది. ప్రమాదబీమా మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. లబ్దిదారుడు ప్రమాదవశాత్తు మంణిస్తే రూ. 5 లక్షల బీమాను ప్రభుత్వం చెల్లిస్తుంది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం శనివారం జారీ చేసింది.

# సీనియర్ అడ్వకేట్లుగా అర్హులు దరఖాస్తు చేసుకోండి

## జనవరి 31 ఆఖరు తేదీ: హైకోర్టు రిజిస్ట్రార్

**హైదరాబాద్, డిసెంబర్ 30,ప్రభాతవార్త:** సీనియర్ న్యాయవాదులుగా గుర్తింపుకు సంబంధించి అర్హులైన సీనియర్ న్యాయవాదులు దరఖాస్తు చేసుకోవాలని హైకోర్టు సూచించింది. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్గదర్శకాలను కూడా ఇచ్చారు. దరఖాస్తులను జనవరి 31 సాయంత్రం 5 గంటలలోగా రిజిస్ట్రార్ జనరల్‌కు సమర్పించాలని సూచించారు. సీనియర్ న్యాయవాదుల ఎంపికకు సంబంధించి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులతో ఉన్న కమీటి ఆఫ్ డిసిగ్నేషన్ ఆఫ్ సినియర్ అడ్వకేట్ కమిటి ఎంపిక చేస్తుంది. ఈ కమిటిలో సిజేతో పాటు ఇద్దరు సీనియర్ మోస్ట్ జడ్జీలు, అడ్వకేట్ జనరల్‌తో ఉంటారు. ఈ కమిటి మరొక సభ్యుడిని ఎంపిక చేస్తుంది. మొత్తం 5 మందితో కూడిన కమిటీ సినియర్అడ్వకేట్ల దరఖాస్తులకు పరిశీలించి హైకోర్టుమార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తుంది. ఇంకా అదనపు సమాచారం కోసం హైకోర్టు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

# ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్‌ను సమీక్షించాలి

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టిపియూఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని.. వాటిపై సమీక్షించి మార్పులు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాతు సురేష్ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకు శనివారం సచివాలయంలో విజ్ఞప్తి చేశారు. ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రామ్స్ వల్ల విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని ఉపాధ్యాయులకు బోధన సమయం తక్కువ అయిపోయి, రాతపని ఎక్కువ అవ్వడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వాటిపై పూర్తిస్థాయిలో సమీక్షించి రెండు, మూడు రోజుల్లో మార్పులు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని సంఘం నాయకులు తెలిపారు. కమిషనర్ ఒక విషయం చెబితే జిల్లా విద్యాశాఖ అధికారులు ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క మాదిరిగా మెసేజ్స్ పెడుతున్నారని అందుకు అలా కాకుండా చూస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

# చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పం ఎందుకు మారాడు?

## మంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం, డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు చంద్రగిరి నుంచి మారి కుప్పం నుంచి ఎందుకు పోటీ చేస్తున్నాడని, ఇక్కడి నుంచి అక్కడికి ఎందుకు మారాడని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్తలను, తాజా ఎమ్మెల్యేలను మరో నియోజకవర్గానికి మార్చడంపై టీడీపీ చేస్తున్న వ్యాఖ్యలపై బొత్స తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆయన జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఇదొక భాగమన్నారు. 175/175 లో భాగంగానే సమన్వయకర్తలు, కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు జరుగుతోందన్నారు. ఈ టార్గెట్‌లో ఫిక్స్ అవడం లేదు కాబట్టే తమ నాయకుడు జగన్ ఆ యా నియోజకవర్గాల్లో మార్పునకు శ్రీకారం చుట్టారని బొత్స స్పష్టం చేశారు. 2014లో పోటీ చేసిన అభ్యర్థులను 2019లో చంద్రబాబు మార్చలేదా అని ఆయన ప్రశ్నించారు. లోకేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వైసీపీలో ఎవరు ఓడిపోతారో, ఎవరు గెలుస్తారో ఆయన్నే ఓ లిస్ట్ ఇవ్వమనండంటూ ఆక్షేపించారు. లోకేష్ మంగళగిరిలో గెలిచాడా అని, గెలుస్తాడా అని కామెంట్ చేస్తూ అసలు ఆయన ధీమా ఏంటని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే దశల వారీగా మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పామని, అందులో భాగంగానే బెల్టు షాపులు లేకుండా చేశామని ఆయన చెప్పుకొచ్చారు. స్వర్గీయ ఎన్టీఆర్ మద్య నిషేధం అమలు చేస్తే మళ్ళీ చంద్రబాబు ఎందుకు పెట్టాడని ప్రశ్నించారు. చంద్రబాబు సీఎంగా అప్పులు తెచ్చి స్నోలు, పౌడర్లు,దోపిడీకి వాడాడని ఆరోపించారు. కానీ వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులు ప్రజా సంక్షేమానికి వెచ్చించిందని, కాబట్టే దేశంలో ఏపీ జీడీపీ రేటు పెరిగిందని మంత్రి బొత్స అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే వెయ్యి రూపాయలు పెంచుతామని అంగన్వాడీలకు చెప్పామని, ఆ మేరకు పెంచామని ఆయనన్నారు. అయితే, ఇది ఎక్కువా, తక్కువా అని తాను అనబోనని, కానీ తెలంగాణా పెంచినప్పుడల్లా ఏపీలో కూడా పెంచుతామని తామెక్కడా చెప్పలేదని బొత్స వ్యాఖ్యానించారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కొంచెం సమయం కావాలని మాత్రమే తాము అడుగుతున్నామని చెప్పారు. ట్యాబ్‌ల కొనుగోళ్ళలో 2,500 కోట్ల అవినీతి జరిగిందని సీపీఎం చేసిన ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. గత రెండేళ్ళలో ట్యాబ్‌ల కొనుగోళ్ళకు వెచ్చించిందే సుమారు 14 వందల కోట్లయితే 2,500 కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నిస్తూ సీపీఎం నాయకుల కామెంట్లను నాన్సెన్స్‌గా అభివర్ణించారు. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# జగన్ పాలన ఓ ఫెయిల్యూర్ స్టోరీ...!



శ్రీకాకుళం, డిసెంబర్ 29 ప్రభాతవార్త ప్రతినిధి

జగన్ అబద్ధపు హామీలతో గద్దెనెక్కారని, ఎన్నికలకు ముందు ఆయనిచ్చిన హామీల్లో ఈనాటికి కేవలం పదిహేను శాతం మాత్రమే అమలయ్యాయని శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కానీ ఈరోజుకి కూడా వైసీపీ నాయకులు 99 శాతం హామీలు అమలు చేశామని గప్పాలు చెబుతున్నారని ఆక్షేపించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ హామీల అమలుకు సంబంధించి ప్రజల మధ్యలో చర్చకు రాగలరా అని వైసీపీ నాయకులను సవాల్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ మంత్రులు, సలహాదారులు పండితులైపోయారని ఆక్షేపించారు. ప్రత్యేక హోదా గురించి వైసీపీ ఎంపీలు ఈ నాలుగున్నరేళ్ళలో ఒక్క ప్రయత్నమన్నా చేశారా అని, కనీసం ఒక్క మాటైనా మాట్లాడారా అని రామ్మోహన్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. కడప స్టీల్‌ప్లాంట్ నిర్మాణానికి రాళ్ళ మీద రాళ్ళు, పేర్ల మీద పేర్లు వేసుకుంటున్నారే గానీ అక్కడ సాధించిందీ శోధించిందీ ఏదైనా ఉందా అని నిలదీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేని దద్దమ్మ ప్రభుత్వమని మండిపడ్డారు. కేంద్రం పదే పదే అడుగుతున్నా ఆఖరికి విశాఖ రైల్వే జోన్‌కి స్థలం కూడా కేటాయించలేకపోయారని విమర్శించారు. వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఒక మాఫియాగా తయారై వ్యవస్థలన్నింటినీ కూలగొడుతున్నారని దుయ్యబట్టారు. క్రమంగా మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పిన జగన్ అది చెయ్యకపోగా క్రమంగా మద్యం రేట్లు పెంచారని ఆక్షేపించారు. జగన్‌ని అప్పుల మహారాజుగా ఈ సందర్భంగా రామ్మోహన్ అభివర్ణించారు. పార్టీ నాయకులు గుండ లక్ష్మీదేవి, పీఎంజే బాబు, శింతు సుధాకర్, మాదారపు వెంకటేష్ తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# ఎస్ఓఎఫ్‌లో సత్తా చాటిన విద్యార్థిని మాన్విక



శృంగవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో జరిగే ఎస్ఓఎఫ్‌లో భాగంగా ఇంటర్నేషనల్ ఇంగ్లీషు ఒలింపియడ్ ఎగ్జామ్స్‌లో ఎస్.కోటలోని మహంతి కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన ఐదోతరగతి చదువుతున్న డి.మాన్విక అనే విద్యార్థిని గోల్డ్‌మెడల్ సాధించిందని పాఠశాల డైరెక్టర్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో మంచి చదువులతో, ఉన్నతస్థాయికి ఎదగాలని మహంతి ఆకాంక్షించారు. మాన్వికను ఆమెతో పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే మాన్వికతో పాటు ఎగ్జామ్స్‌లో పాల్గొని సర్టిఫికేట్లు సాధించిన పలువురు విద్యార్థులను కూడా అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ సినిమా అయిపోయింది : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ



శృంగవరపుకోట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా జగన్ సినిమా అయిపోయిందని ప్రజలే ప్రస్తుతం జగనన్నను ఒక విలన్‌గా చూస్తున్నారని ఎస్.కోట టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం ఎస్.కోటలోని శ్రీనివాసకాలనీలో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోళ్ల పాల్గొని మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో నలుమూలల్లో ఏ ప్రాంతంలో చూసిన జగన్ ప్రభుత్వంపై ప్రజలు విరుచుకుపడుతున్నారని తెలిపారు. అవినీతి ఆరాచకాలే తప్ప అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు పేద ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని వైసిపి ప్రభుత్వంలో ఆ పథకాలన్నీ రద్దు చేశారని ఆమె ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేనపార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే టీటీడీ పథకాలను మళ్ళీ పునరుద్దరిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రకటించిన మ్యాన్‌ఫెస్టోలో ఉన్న అంశాలను ఆమె ప్రజల దృష్టికి తీసుకెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, జడ్పీటీసీ అభ్యర్థి బీశెట్టి అరుణ, ఐటీడిపి రాష్ట్ర అద్యక్షుడు సి.హెచ్.కిరణ్, టీడీపీ నాయకులు కె.మల్లేశ్వరరావు, రమణాజీ, కాపుగంటి శ్రీనివాసరావు, అనకాపల్లి చెల్లయ్య, పలువురు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యువత పుస్తకాలు చదవాలి : ట్రాఫిక్ డిఎస్పీ ధర్మవరపు విశ్వనాథం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక కోటజంక్షన్ వద్ద విశాలాంధ్ర బుక్‌హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో విశాలాంధ్ర బుక్‌హౌస్ సంచార గ్రంథాలయాన్ని ట్రాఫిక్ డిఎస్పీ దర్మవరపు విశ్వనాద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. విశాలాంధ్ర బుక్‌హౌస్ ప్రవేశ పెట్టిన పుస్తకాలను కొని చదవి నేను కూడా ఒక పాఠకుడిని అయ్యానన్నారు. నేటి యువత పుస్తకాలకు దూరమై సోషల్‌మీడియాకు దగ్గరైపోయారన్నారు. సోషల్‌మీడియా విజ్ఞానం కంటే యువతను అజ్ఞానంపైపు అశ్లీలంవైపు నడిపిస్తుందని పేర్కొన్నారు. అందుకే యువత పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎందరో చరిత్రకారుల పరిశోధనలను సామాజిక సంస్కరణలపై సంఘ సంస్కర్తలను చైతన్యం వైపు నడిపించేది విశాలాంధ్ర బుక్ హౌస్‌నేనని అన్నారు. ఈ బుక్‌హౌస్ 1953లో ఉద్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ లోవరాజు, ఎఐటియుసి జిల్లా అద్యక్షుడు ఎస్.రంగరాజు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గౌరినాయుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జలగడుగుల కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పోలింగ్‌స్టేషన్‌లలో ప్రాథమిక వసతులు కల్పించాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి




విజయనగరం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జిల్లాలో గల అన్ని పోలింగ్‌స్టేషన్‌లలో మౌళిక వసతులైన తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంప్‌లు, లైట్స్ తదతర ప్రాథమిక సదుపాయాలు ఉండాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. వచ్చే మూడు రోజుల్లో సెక్టరల్ అధికారులు, ఎఇఆర్‌ఒలు ప్రతిపోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేసి ప్రస్తుతం ఉన్నటువంటి మౌళిక వసతులపై వాస్తవమైన, ఖచ్చితమైన నివేదికను జనవరి 4వ తేదీనాటికి అందించాలని సూచించారు. శనివారం ఎన్నికల ఆర్‌ఒలు సెక్టరల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 4వ తేదీలోగా ఇఆర్‌ఒ లాగిన్ అప్‌లోడ్ చేయాలని అలా అప్‌లోడ్ చేసిన నివేదికను బట్టి ఏఏ పోలింగ్ స్టేషన్‌కు ఏఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి నిధులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నివేదిక ఎన్నికల కమిషన్‌కు పంపించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవసరాలు లేవని అన్ని వసతులు ఉన్నాయని బావించడం జరుగుతుందన్నారు. ఆఖరి నిముషాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జెసి మయూర్ అశోక్, డిఆర్‌ఒ అనిత, డిప్యూటీ కలెక్టర వెంకటేశ్వరరావు, దొర, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధికి పనులకు శంకుస్థాపన



విజయనగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి

పేద ప్రజల వైద్యం కోసం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా దేశంలోనే ఎక్కడా లేని విధంగా రూ.25 లక్షల వరకు జగనన్న ప్రభుత్వం భరిస్తోందని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం మెరకముడిదాం మండలం శాతాంవలస గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, శాతాంవలస నుంచి పెరుమాళి వరకూ సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును ఆయన ప్రారంభించారు.విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి చిన అప్పల నాయుడు, ట్రైనీ కలెక్టర్ సహదిత్, మెరకముడిదాం మండల ప్రెసిడెంట్ తాడ్డి కృష్ణవేణి పలువురు వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు బేబీనాయన సంఘీభావం



రామభద్రపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి తెలుగుదేశంపార్టీ పరంగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని బొబ్బిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బేబీనాయన తెలిపారు. శనివారం ఉదయం స్థానిక మండల కేంద్రంలోని అంగన్వాడీ నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కానీ ఈ ప్రభుత్వం ఏ అంశంలో కూడా కోర్టు తీర్పులను తుంగలో తొక్కి ఆరాచక పాలన చేస్తుందన్నారు. మండల సిఐటియు కార్యదర్శి బలస శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరానికి బేబీనాయనతో పాటు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు, స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు, ఎంపిటిసి వసంతుల తిరుపతి, నర్సాపురం సర్పంచ్ కోట వెంకటనాయుడు, తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం, గంట సాయి, రామభద్రపురం స్థానిక పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రబీ సీజన్‌కు సాగునీరు విడుదల చేయాలి



గరుగుబిల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని ఖడ్గవలస జంక్షన్లో తోటపల్లి పాత కుడి ఎడమ కాలువలకు తక్షణమే రబీ పంటలకు నీరు విడుదల చేయాలని కురుపాం నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి గరుగుబిల్లి మండల తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి జగదీశ్వరి మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి రైతులు బాధ పట్టదని ప్రాజెక్టు నిండా నీరు ఉన్న గత నాలుగు సంవత్సరాలుగా పంటలకు నీరు ఇవ్వకుండా సముద్రం పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆధునీకరణ పేరు చెప్పి పనులు కూడా చేయకుండా రైతులను బాధ పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. మీరు పని చేయలేరని ఈ సంవత్సరం అయినా తక్షణమే రబీ పంటకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పంటలకు నీరు విడుదల చేయని పక్షంలో తెలుగుదేశంపార్టీ రైతుల తరపున రైతులతో పాటు ప్రాజెక్టు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి, కురుపాం, జి.ఎం.వలస, కొమరాడ కన్వీనర్లు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు.

# మున్సిపల్ స్థలాలపై వివరణ ఇవ్వండి

## సాధారణ సర్వసభ్యసమావేశం మున్సిపల్



బొబ్బిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మున్సిపల్ ఆక్రమణ స్థలాలుపై పూర్తి స్థాయి దార్యాప్తు జరిపి వచ్చే వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ అధికార్లుపై హుకుం జారీ చేసారు,లేని పక్షంలో నేను ధర్నాకు దిగుతానిని హెచ్చరించారు. గతంలో ఎన్నోసార్లు ఈవిషయంపై అధికార్లును అడిగిన స్పందన లేకపోవడమా లేక అధికార పార్టీనుబ్రష్టు పట్టించడమా అని నిలదీసారు.పలు అభివృద్ధిపనులకు ప్రతిపాదనలు ఆమోదించారు. ముందుగా సమావేశం ప్రారంభినవెంటనే కోఆప్సన్ సభ్యుడి రియాజ్ ఖాన్ లేచి స్మశానం అనబోయి సరికి సభలో ఉన్న కౌన్సిలర్లు పాలవలస ఉమామహేశ్వరరావు, ఇంటిగొవిందరావు, తదితరులు లేచి నీవు సమస్యలు పైఅడిగే అర్హతలేదని అన్నారు. చైర్మన్ అనుమతితో సమస్యలుపై మాత్రమే మాట్లాడాలని అన్నారు. దీనితో ఖాన్ ఒక్కసారి ప్లేకార్డు పట్టుకొని సమావేశంలో నాకు అన్యాయం చేసారని నా వ్యాపారం దెబ్బతిన్నాదని నేలపై బైయిటాయించాడు. దీనినితో సభలో గందరగోళం ఏర్పడింది. ఖాన్‌ను సస్పెండ్‌చేసి భయటకు నెట్టివేసారు. ఆయనను టిక్కో ఇల్లుకు 50 వేలరూపాయులు తీసుకొన్నారని ప్రతిపక్ష కౌన్సిలర్ రాంబర్కి శరత్ వారికి జగన్నకాలనీలో ఇల్లు మంజూరి అయ్యినా అబ్బిదారులకు అందజేయలేదని టెక్నికల్ ప్రోబ్లమ్ వచ్చి లబ్బిదారులు నానాఅవస్థలు పడుచున్నారని అన్నారు. దీనిపై అధికార్లు శ్రద్దతీసుకోవాలని అన్నారు. పారిశుద్యం కార్మికులు సమస్యపై అధికార్లు మంచి నిర్ణయం తీసుకొవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిఈఈకనకరాజు,డిఎంఈ శివకుమార్, తదికార్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్లు, పారిశుధ్యకార్మికులు ధర్నా



బొబ్బిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని పారిశుద్య కార్మికులు మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నాకు దిగారు. దీనినితో పోలీసులు చొరవతో మున్సిపల్ గేటుముందు ధర్నాను తొలగించారు. అనంతరం వారు మాహక్కుల సాంధించే వరకు మేము ఉద్యమం ఆపమని అన్నారు. గతకొంతకాలంగా రాష్ట్రపిలుపు మేరకు స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ కూడలిలముందు మానవ హారం నిర్వహించారు. అంగ్‌వాడీ లీడర్లు, సిఐటియూ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు నిరసన

కురుపాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త




అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా రోజుకోక రీతిలో తమ నిరసన ప్రభుత్వంనకు తెలియజేస్తున్నారు. శనివారం నాటికి సమ్మె తలపెట్టిన 19 రోజులు అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరసనలో భాగంగా లబ్దిదారులైన తల్లిదండ్రులు పిల్లలతో కురుపాం 1,2 సచివాలయాలు వద్ద అధికారులకు వినతి పత్రం అందజేస్తూ తమ నిరసనను తెలిపారు. నిరసనలో పాలుపంచుకున్న పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలను దృష్టిలో పెట్టుకుని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలన్నారు. కురుపాం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీల నాయకులు పి.సరోజ, రమాదేవి, సరళ, తదితరులు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్లుగా తమ సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వివరిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులతో పాటు అన్ని రకాల చాలీచాలని జీతాలతో కాలం వెల్లిబుచ్చుతున్నామన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం తమ జీతాలు పెంచాలని వారు కోరారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గరివిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో శనివారం 2024 యుటిఎఫ్ క్యాలెం దర్‌ని ఆ యూనియన్ రాష్ట్ర నాయ కులు డి.రాము, ఎ.సత్యశ్రీనివాస్, మీసాల అప్పలనాయుడు, గొర్లె పద్మావతి ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం దిశగా సాగాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూరి శ్రీను, మీసాల రవికుమార్, త్రినాద్, సత్యనారాయణ, బలరాం, వరప్రసాద్, సతీష్ పాల్గొన్నారు. యూనియన్ కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలకు సంబందిచంఇన ప్రణాళిక రూపకల్పనపై నేతుల చర్చించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# దీక్షలో నల్ల దుస్తులలో నిరసన తెలిపిన కార్మికులు



సాలూరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐదో రోజు దీక్ష చేరకోవడంతో శనివారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద పారిశుద్ధ్య కార్మికులు నల్లదుస్తులు ధరించి నిరసన తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు శంకర్, రాముడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇచ్చి కుర్చీ దొరికాక ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోటీ కార్మికులను పెట్టి పని చేయించాలనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ప్రభుత్వాన్ని కూడా మరో పాలకవర్గాన్ని పోటీగా పెట్టి పాలన చేయించాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కమిటీ నాయకులు రవి, శ్రీను, పోలిరాజు, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ గిరిజనశాఖ మంత్రికి వినతి



మక్కువ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అంగన్వాడీలు గడచిన 19 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పనిగట్టుకుని తప్పుడు ప్రచారం నిర్వహిస్తుందని, చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పీడీక రాజన్నదొరను ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మక్కువ మండలంలో కోన గ్రామంలో అంగన్వాడీల సమస్యలతో కూడినటువంటి వినతి పత్రాన్ని అంగన్వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు ఎల .దానమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన.వై.నాయుడు, మండల అంగన్వాడీ ప్రతినిధి బృందంతో కలిసి అందించారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలకు టిఎ డిఎలు పూర్తిగా నిలిచిపోయాయని, నేటికీ విడుదల చేయని పరిస్థితి ఉందని, తెలంగాణ కన్నా అదనంగా ఒక వెయ్యి వేతనం ఇస్తామని సీఎం ప్రకటించారని, నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం పూర్తయిన నేటికీ వేతనాలు పెరుగుదల లేదని అక్కచెల్లమ్మలను ముఖ్యమంత్రి ఆదుకోలేదన్నారు. ప్రభుత్వం దృష్టికి ఇవన్నీ పలుమార్లు తీసుకెళ్ళామని, పరిష్కారం చేయడానికి కృషి చేయలేదన్నారు. మంత్రి సమాధానం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి నేను వెంటనే ఈ విషయాలన్నీ లేఖ రాసి తెలియ జేస్తానని తెలిపారు. మండల అంగన్వాడీ సెక్టార్ నాయకులు బి.జ్యోతి, గౌరీశ్వరి, గుండమ్మ, సుశీల, సీత, గిరిజన సంఘం మండల నాయకులు టి.ప్రభాకరరావు, అంగన్వాడీ మండల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# జాతీయ రేస్‌వాక్ పోటీలకు గరివిడి విద్యార్థి



గరివిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జాతీయ రేస్ వాక్ పోటీలకు శ్రీరాంనగర్ ఎస్.డి.ఎస్. కళాశాలకు చెందిన జి.వాసు అనే విద్యార్థి ఎంపికయ్యారు. వచ్చే ఏడాది జనవరి 4 నుంచి ఏడు వరకు చెన్నైలో జరిగే జాతీయ పోటీల్లో వాసు పాల్గొనున్నారు. సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలో ప్రథమ స్థానం సాధించి పసిడి పతకాన్ని అందుకున్న వాసు 20 కిలోమీటర్ల రేస్‌వాక్ జాతీయ పోటీలకు అర్హత సాధించారు. తమ కళాశాల విద్యార్థి జాతీయ క్రీడా పోటీలకు ఎంపికవడం పట్ల శ్రీరాం విద్యాపీట్ కార్యదర్శి టి.కమలాకరరావు, ప్రిన్సిపాల్ బలిజేపల్లి రవి, వ్యాయామ అధ్యాపకులు బరాని శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. జాతీయ పోటీల్లో పతకం సాధించాలని వారు ఆకాంక్షించారు.



# వెంకటేశ్వరునికి పండ్లతో అలంకరణ

గజపతినగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

స్థానిక బజారు వీధిలో గల శ్రీ సీతారామ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస పూజలు ఘనంగా జరిగాయి. వెంకటేశ్వర స్వామికి ఏడు రకాల పండ్లతో అలంకరణ చేపట్టారు. అలాగే సీతారాములు వారికి కూడా చేపట్టిన పండ్ల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ పూజారి పీసపాటి శ్రీనివాసచార్యులు స్వామివారికి సుప్రబాత సేవ, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించాలి



బలిజిపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించిన విధులను సక్రమంగా నిర్వహించాలని బలిజిపేట తహశీల్దార్ అప్పలరాజు అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో ఎన్నికల సెక్టార్ ఆఫీసర్స్, పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధులకు సంబంధించిన ముందుస్తు సమాచా రాన్ని ఎప్పటికప్పుడు తమకు తెలియజేయాలన్నారు. విధుల్లో తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలను వివరించారు. ఎంఈఓ 1 సామల సింహచలం, ఇతర సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆగూరులో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ



మెంటాడ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని ఆగూరు గ్రామంలో తెలుగుదేశం పారీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో బాబుష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి టీడీపీ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ మేరకు గ్రామంలోని ప్రజల్లో ఉత్తేజం నింపేందుకు డప్పుకొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులుగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాద్ కూడా పాల్గొన్నారు. మండల పార్టీ అద్యక్షుడు చలుమూరి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గొర్లె మునలినాయుడు, ఎంపిటిసి ఎర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బొత్స ఇంటిని ముట్టడికి అంగన్వాడీలు యత్నం



విజయనగరం, డిసెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి

అంగన్వాడీల ఆందోళన రోజు రోజుకి ఉధృతమవుతుంది. గడచిన 12 రోజులుగా సమ్మెని కొనసాగిస్తున్న ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన కనిపించలేదు. దీంతో రోజుకోకరీతిలో నిరసనలు కొనసాగిస్తోంది. కలెక్టరేట్ జంక్షన్ వద్ద దర్నా శిబిరాన్ని కొనసాగిస్తూనే ప్రజాప్రతినిధులకు తమగోడును వినిపించుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా పర్యటనకు వస్తున్నారని తెలిసి బొత్స ఇంటి ముట్టడికి సిఐటియు పిలుపునిచ్చింది. ఆ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తరలి వచ్చారు. కోట జంక్షన్ నుంచి ర్యాలీగా బయలుదేరారు. సోనియా జంక్షన్ వద్దకు వచ్చిన వెంటనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇరువురు మధ్య కాస్త వాగ్వివాదం తోపులాటలు జరిగాయి. పోలీస్‌శాఖ బొత్స స్వగృహం చుట్టూ కోరాడవీధి మూడు వైపులా తగు బందోబస్తు ఏర్పాటు చేశారు. బారీకేడ్లను కూడా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం వల్ల అంగన్వాడీల ప్రయత్నం విఫలమైంది. దీంతో అంగన్వాడీలు మద్యాహ్నం వరకు రోడ్డు మీదే బైఠాయించి చివరకు పోలీసుల సూచనల మేరకు విరమింపజేశారు. తమ న్యాయపరమైన కోర్కెలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో పెద్దఎత్తున ఆందోళన తప్పదన్నారు.

emptpy file:Layout 1 1/1/02 6:58 AM Page 1





# సూపర్ మాస్ సాంగ్: కుర్చీ మడతపెట్టి...

ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ భారీస్థాయిలోనిర్మిస్తున్న చిత్రం గుంటూరు కారం.. కోసం సూపర్ స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు.. అతడు, ఖలేజా వంటి క్లాసికల్ చిత్రాలను అందించిన నటుడు దర్శకుడు కలయికలో వస్తున్న సినిమా కావటంతో గుంటూరు కారంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి... చిత్రం బృందం ఇప్పటికే ధమ్ మసాలా,,, హే బేబీ,,, అనే రెండు పాటలను , అలాగే మునుపెన్నడూ లేనివిధంగా మహేష్‌బాబు యొక్క మాస్ అవతార్‌ను పరిచయం చేస్తూ టీజర్‌ను విడుదల చేశారు. సంక్రాంతి పండుగకు ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీసు వద్ద భారీ ఎత్తున రమణ గాడి రుబాబు ...ఉంటుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు.. ప్రముఖ స్వరకర్త థమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. దమ్ మసాలా పాట విడుదల కాగానే సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. హే బేబీ పట కూడ సోషల్ మీడియాలో ఊపందుకుంది.. పాటపై అనేక రీల్స్, షారస్టలు వస్తున్నాయి. ఇపుడు యూనిట్ మూడో పాటగా హై ఓల్టేజ్ మాస్ నంబర్ కుర్చీ మడతపెట్టి.. పాటను విడుదల చేశారు. న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను మరింత మాస్‌గా మరియు ఎనర్జిటిక్‌గా చేయాలనే లక్ష్యంతో యూనిట్ ఈ పాటను విడుదలచేసింద.. ఈపాటలో అదిరిపోయే బీట్‌లు, గ్రామీణ ప్రాంతాల్లోమనం వినే జానపద శైలి సాహిత్యం ఉన్నాయి. రామజోగయ్యశాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించారు..యువ అందాల తార శ్రీలీల ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. మహేష్‌తో కలిసి ఆమె వేసిన డ్యాన్స్ స్టెప్పులు చాలా ఎనర్జిటిక్‌గా ఉన్నాయి.. ఈ స్టెప్పులకు థియేటర్లు కచ్చితంగా షేక్ అవుతాయని అంటున్నారు. ఈచిత్రంలో మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తోంది... రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్ సహా పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. గుంటూరుకారం చిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది.. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# 'తండేల్' షూటింగ్‌లో సాయిపల్లవి జాయిన్

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సక్సెస్‌ఫుల్ డైరెక్షన్ చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ తండేల్... ఇటీవలే సెట్స్‌పైకి వెళ్లింది.. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.. ఈసినిమా షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.. షూటింగ్ ఇపుడు గోకర్ణకు షిఫ్ట్ అయ్యింది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న సాయిపల్లవి టీంలో జాయిన్ అయ్యింది.. ఈచిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగచైతన్య నటిస్తున్నారు... ఆయన మనసుని గెలుచుకున్న అమ్మాయిగా సాయిపల్లవి



కన్పింనుంది.. ఇందులో అద్భుతమైన మ్యాజికల్ లవ్‌స్టోరీని చూడబోతున్నారు. తండేల్ వరల్డ్ నుంచి హీరోయిన్ స్నీక్ పీక్ విడుదలచేశాను.. ఈఇమేజ్‌లో సాయిపల్లవి బీచ్‌లో నిలబడి సూర్యోదయాన్ని ఆస్వాదిస్తున్నట్టు కన్పిస్తోంది... అందమైన పల్లెటూరి అమ్మాయిగా సాయిపల్లవి ఆకట్టుకుంటోంది.. యదార్ధ సంఘటలన కథ ఆధారంగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. షూట్ ప్రారంభంచేముందు టీం ఇంటెన్స్ ప్రీప్రొడక్షన్ వర్క్‌చేసింది..నాగచైతన్య తనపాత్ర కోసం కంప్లీట్ మేకోవర్ అయ్యారు.. అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉన్నందున ,జాతీయ అవార్డు విన్నింగ్ కంపోజర్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ తన సౌండ్‌ట్రాక్‌లు, బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు..

# సంక్రాంతికి ఫస్ట్‌లుక్, టైటిల్




మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతి రెబలస్టార్ ఫ్యాన్స్‌కు రెట్టింపు సంతోషానిన తీసుకురా బోతోంది.. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబినేషన్‌లో రూపొందుతున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌మూవీ ఫస్ట్‌లుక్, టైటిల్‌ను సంక్రాంతి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.. ఈసినిమా లో ప్రభాస్ ఇప్పటి దాకారా చూడని కొత్తలుక్‌లో , క్యారెక్టర్‌లో కన్పించ బోతున్నారు.. ప్రభాస్‌తో చేస్తున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టు గురించి నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అప్‌డేట్‌ను షేర్ చేసింది.. డైనోసార్ డార్లింగ్ గా ఎలా మారాడో తెలుసుకునేందుకు రెడీగా ఉండండి.. సంక్రాంతి రోజున ఫస్ట్‌లుక్, టైటిల్ అనౌన్స్ చేస్తున్నాం.. అంటూ ఈసంస్థ ట్వీట్ చేసింది.. టాలీ వుడ్ సూపర్‌డైరెక్టర్ మారుతి, ప్రభాసనను సరికొత్తగా సిల్వర్ స్క్రీన్‌పై నరపజెంట్ చేస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలో ఉంది.. డార్లింగ్ ఫ్యాన్స్‌కు ఒక స్పెషల్ మూవీ ఇవ్వాలనే స్ట్రాంగ్ కన్విక్షన్‌తో ఈ ప్రాజెక్టుకోసం బ్లడ్ అండ్ స్వెట్ పెట్టి పనిచేస్తున్నారు మారుతి.. ప్రభాస్, మారుతి మూవీ రెగ్యులర్ షూటింగ్‌లో ఉన్నా ఇప్పటి దాకా ఈసినిమా నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఏదీ రాలేదు.. ఇపుడు ఈమూవీ నుంచి ఫస్ట్‌లుక్, టైటిల్ ప్రకటన రావటంతో రెబల్‌స్టార్ ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు.. ఈసినిమాను టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.





# ఫ్యాన్స్ గుండెల్లో కుంపటి....

అందాల నటి రకుల్‌ప్రీత్ సింగ్... తన తాజా చిత్రాలతో ఇపుడు సోషల్‌మీడియాలో సంచలనం రేపుతోంది.. ఈ ఫొటోలు ఆమె స్టైలిష్ అందాలకు మరింత వన్నెతెస్తు న్నాయి. ఫ్యాషన్ వేర్‌తో ట్రెండీ గాగుల్స్‌తో ఆమె వేషధారణ ప్రాధాన్యతలను తెలియజేస్తున్నాయి. ఆమె పచ్చగడ్డిపై ఫోజులు ఇస్తూ,కుర్చీపై కూర్చున ఫొటోలు ఫ్యాన్స్ గుండెల్లో అలజడి రేపేలా ఉన్నాయనే కామెంట్స్ విన్పిస్తున్నాయి.

# ఓటిటి స్ట్రీమింగ్ డేట్ లాక్

నాని హీరోగా, మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా రూపొందిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. శౌర్యున్ తెరకెక్కించారు.. బ్యూటిఫుల్ ఎమోషనల్ డ్రామాగా అలరించింది.. నాని కెరీర్‌లో బెంచ్ మార్క్ చిత్రమిది.. 30వ ప్రాజెక్టుగా ఆకట్టుకుంది.. ఈచిత్రంతో నాని తన కెరీర్‌లోమరో హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ఈ ఏడాదిలో తన నుంచి రెండు సినిమాలు రిలీజ్ హిట్ అందుకున్నారు..




ఇక ఈచిత్రం ఇపుడు ఓటిటి రిలీజ్‌కు డేట్‌ను ఫిక్స్‌చేసుకుది.. ఈసినిమాను దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.. ఈచిత్రం జనవరి 4నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు నెట్‌ఫ్లిక్స్ ఇపుడు అధికారికంగా ప్రకటించింది.. ఈసినిమా పాన్‌ఇండియా భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టుగా తెలిపారు.

# 'సైంధవ్' సెన్సార్ కంప్లీట్

విక్టరీ వెంకటేష్, శైలేష్ కొలను, వెంకట్ బోయనపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు సైంధవ్ సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. జనవరి 13న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75 మూవీ సైంధవ్... యూనిక్ యాక్షన్ ప్యాక్డ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. పాటల్లో చూసినట్టుగా, తండ్రీ కూతుళ్ల బంధం సినిమాలో ప్రధాన అంశం.. ఇందులో వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాథ్ మధ్య



మెచ్యూర్ రిలేషన్‌షిప్ కూడ మనం చూడవచ్చు.. తన కూతురితో కలసి సింగిల్ పేరెంట్‌గా ఉన్న వెంకటేష్‌కు సహాయం చేయాటానికి ఆమె వస్తుంది.. నవాజుద్దీన్‌సిద్ధిఖీ, ఆర్య, రుహానీశర్మ, ఆండ్రియా జెరెమియా లాంటి ప్రముఖ నటులు ఈచిత్రంలో కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ పాన్‌ఇండియా మూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.

# '105 మినిట్స్' పోస్టర్ రిలీజ్

హన్సిక హీరోయిన్‌గా రాజుదుస్సా దర్శకత్వంలో 105 మినిట్స్ మూవీ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.. రుద్రాంశ్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ సంయుక్తంఆ బొమ్మక్ శివ నిర్మాత గా నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా సింగిల్ షాట్ సింగిల్‌క్యారెక్టర్ మూవీగా ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మోషన్ పోస్టర్‌లో రక్తపు గాయాలతో కుర్చీలోకూర్చున్న హన్సిక ఒక ఇంటెన్సిఫైడన లుక్‌తో కన్పిస్తోంది.. శ్యాంసిఎస్ సంగీతం అంది



స్తున్నారు. రిలీజ్ అయిన మోషన్ పోస్టర్ మూవీ పైన అంచనాలను పెంచేసింది.. హన్సిక ఇంతకుముందు ఎన్నడూ కన్పించని గెటప్‌లో చాలా కొత్తగా కన్పించింది. హీరోయిన్ ఓరియెంటెడ్ రోల్ అందులోనూ ఇలాంటి ఒక డిఫరెంట్ రోల్ చేయటం హన్సికకు ఇదే మొదటిసారి.. మాంక్ మరియు పనోరమ స్టూడియోస్ సంయుక్తంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్న ఈసినిమా జనవరి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# ఇంటెన్స్ కంటెంట్‌తో ఫ్యామిలీ డ్రామా

దేవ్, ప్రియచౌహాన్, సరిత ప్రధాన పాత్రల్లో ప్రేమ పిసాసి ఫేం మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం దీనమ్మ జీవితం.. వై.మురళీకృష్ణ, వై.వెంకటలక్ష్మి, డి.దివ్య సంతోషి, బి.సోనియా నిర్మించారు. జనవరి 5న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌నునిర్వహించింది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను దర్శకుడు మురళి రామ



స్వామి ఆవిష్కరించి మాట్లాడారు.. ఈచిత్రం ఫ్యామిలీ డ్రామాగా ఉంటుందన్నారు. చాలా డిఫరెంట్ కంటెంట్‌తో వస్తున్న చిత్రమన్నారు.. మలయాళం, తమిళ పరిశ్రమలే కాదు తెలుగులో కంటెంట్‌తో సినిమా చెప్పగలరని, నిరూపించే చిత్రమన్నారు. ఈసినిమా కోసం నా ఫ్యామిలీ చాలా సపోర్ట్‌చేసిందన్నారు. దేవ్ అద్భుతంగా నటించాడని, నటీనటులంతా చక్కటి ప్రతిభ చూపారన్నారు. జనవరి 5న సినిమా రాబోతోందని అన్నారు.. తప్పకుండా అందరూ థియేటర్లలో చూసి ఆనందించాలని అన్నారు.దేవ్ మాట్లాడుతూ, టీం అంతా కష్టపడి పనిచేశామన్నారు. దర్శకుడు రామస్వామిగారు తనను చక్కగా తీర్చిదిద్దారన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలోప్రియా చౌహాన్, తదితరులు మాట్లాడారు.



# స్ట్రీమింగ్‌కు వచ్చేసింది..

తమిళనాట పెద్దహిట్ అందుకున్న చిన్న సినిమాల్లో నటుడు హరీష్ కళ్యాణ్, సీనియర్ నటుడు ఎంఎస్ భాస్కర్‌లు కలిసి నటించినచిత్రం పార్కింగ్ కూడ ఉంది.. ఈచిత్రానికి రామ్‌కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం రెండు తరాల మధ్య ఈగో నేపథ్యంలో ఉందనే సంగతి తెలిసిందే. తమిళనాట భారీ హిట్ అయ్యిది. ఈసినిమా ఇపుడు ఎట్టకేలకు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.. డిస్నీప్లస్ హాట్ స్టార్ ఈచిత్రం హక్కులు సొంతం చేసుకుంది. శనివారం నుంచి తమిళ్‌తోపాటు తెలుగులో కూడ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది.. ఈచిత్రానికి సామ్ సిఎస్ సంగీతం అందించారు. సుధన్ సుందరం నిర్మాణం వహించారు.

## రవీంద్రభారతి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

ఆముదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆముదాలవలసలోని రవీంద్రభారతి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.ఎం.టినేష్ మాట్లాడుతూ సంవత్సరాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. కానీ ప్రతి కొత్త సంవత్సరం ఎన్నో ఆశలను, మరెన్నో ఆశయాలను మోసుకొస్తుంది. మనం ఇప్పటి వరకు చేయలేనివి, ఈ కొత్త ఏడాదిలో అయినా పూర్తి చేయాలని గుర్తు చేస్తుంది. కాలం ఆగదు, గడచిన క్షణం వెనక్కి రాదు. కాలం ఎలా అయితే ముందుకు వెళ్తుందో, అలాగే మనమంతా కూడా ముందుకు వెళ్లాలి, పురోగమించాలి. అనుకున్న పనులు నెరవేరాలి, అన్ని శుభాలు జరగాలి అని ఆశిద్దాం. భవిష్యత్తు బాగుండాలని కలలు కందాం, ఆ కలలు నెరవేర్చుకునే దిశగా అడుగులు వేద్దామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇన్‌చార్జ్ చుక్క శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యం కార్మికులను రెగ్యులర్ చేయాలి

### జనసేన నియెజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు

ఆమదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరం వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు అసెంబ్లీ లోను ఆ తర్వాత నిర్వహించిన పాదయాత్రలోనూ మున్సిపల్ కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని పర్మినెంట్ సిబ్బందికి సిపిఎస్‌ను వారం రోజుల్లోనే రద్దు చేస్తామని నాడు హామీ ఇచ్చారని కాని నేటికి అమలు చేయకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని మండిపడ్డారు. నిత్యావసరాల ధరలు భగ్గు మంటున్నాయని ఇటువంటి దుర్భర పరిస్థితుల్లో పారిశుధ్య కార్మికులు ఎలా బతికేదని కుటుంబాలను ఎలా పోషించుకునేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యూటీ సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్నది జనసేన టీడీపీ సంకీర్ణ ప్రభుత్వమేనని మేం అధికారంలోకి వచ్చాక వారి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, సరుబుజ్జిలి జనసేన మండలాధ్యక్షుడు పైడి మురళీమోహన్, జనసైనికులు కోటేశ్వరరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు బట్టలు పంపిణీ చేసిన బిగ్ హెల్ప్

సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ నౌపడ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో 15 మంది నిరుపేద విద్యార్థులకు సంక్రాంతి బట్టలు శనివారం పంపిణీ చేశారు. ప్రతినెల నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులకు ఈ సంస్థ కాస్మోటిక్స్‌తో పాటు దుస్తులు కూడా అందిస్తారు. వీటితో పాటు ఆ విద్యార్థులకు దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సి.వి.రాజా మాస్టర్, బిగ్ హెల్ప్ డైరెక్టర్ యల్.జయకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని ఈ విద్యార్థుల భవిష్యత్తు కోసం మా సంస్థ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి, పేద పిల్లలు భవిష్యత్తుకు సహకారం అందిస్తున్న బిగ్ హెల్ప్ ఫౌండర్ చాంద్‌పాషాకు పాఠశాల హెచ్‌ఎం భానుప్రకాష్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, అసిరినాయుడు, రమేష్, లావణ్య, సూర్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎకరాకు రూ.55వేలు ఇస్తే పోర్టు రైల్వేలైన్‌కు భూములు ఇస్తాం

### కోటపాడు రైతులు డిమాండ్

సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మూలపేట పోర్టు కోసం రైలులైన్ నిర్మాణానికి భూములు కావాలంటే నష్టపోయిన రైతులకు ఎకరాకు 55వేల రూపాయలు ఇవ్వాలని కోటపాడు పంచాయతీ రైతులు అధికారులకు తేల్చి చెప్పారు. శనివారంలో రైల్వేలైన్ భూసేకరణ కోసం రైతులతో కలిసి తహశీల్దార్ చలమయ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కొత్తగా నిర్మాణం చేపట్టే రైలు లైన్ వల్ల నష్టపోతున్న రైతులకు ఎకరాకు 55లక్షలు చొప్పున చెల్లించాలని, రైల్వే లైన్ నిర్మాణానికి తీసుకున్న భూముల్లో అరకొర మిగిలిన స్థలానికి 20 సెంట్ల లోపు పోర్టు వారే తీసుకోవాలని, మెయిన్‌రోడ్ రెండు అండర్ పాసేజ్ కాశీపురం వద్ద, కోటపాడు వద్ద నిర్మించాలని, వరద నీరు వెళ్లే మార్గాలు వెడల్పుగా నిర్మించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ సభకు సర్పంచ్ ప్రతినిధి కోత సతీష్, మాజీ జెడ్పీటీసీ ఎల్.ఎల్.నాయుడు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోత మధుసూదనరావు, సద్గుణమూర్తి, వెంకటరావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర పోటీలు క్రీడాకారులలో ఉన్న నైపుణ్యం వెలికి తీసేందుకు ఉపయుక్తకరంగా నిలుస్తుందని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం మండలం కనుగులవలస గ్రామంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. యువత జీవితంలో చదువు, క్రీడలు రెండు కళ్ళు లాంటివని, అందువేత రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లుగానే విద్యార్థుల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి ఆశయంతో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటానికి ఆట ఫిట్‌నెస్‌ను పెంపొందించుకునేందుకు రూపొందించిన కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే క్రీడల పండుగలో గ్రామాల్లో ఉండే ప్రతిభ బయటపడేందుకు మంచి అవకాశమన్నారు. టెక్నాలజీ రావడంతో ప్రతిక్రీడా ప్రక్రియతో అనుబంధం కోల్పోయారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా లభించిన స్ఫూర్తితో యువతకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాలనే ఉద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, స్థానిక నాయకులు డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, ఎంపీటీసీ పొన్నాడ కృష్ణారావు, గురుగుబెల్లి నీలారావు, దశరథ తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన తిలక్

సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ బాలుర వసతి గృహం విద్యార్థులకు రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యారంగంలో వినూత్న మార్పులు తెచ్చారని అన్నారు. ఇందులో భాగంగా నాడు నేడు పథకం ద్వారా మన పాఠశాలలు సుందరంగా తయారై ఆహ్లాదంగా మారాయన్నారు. హాస్టల్‌లో మెనూ వివరాలు సంక్షేమ అధికారి ఆనందరావును అడిగి తెలుసుకున్నారు. మీరు చక్కగా చదువుకుని ఈ వసతి గృహానికి మంచి పేరు తేవాలని తిలక్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరి శ్రీరామ్మూర్తి, నౌపడ సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ పీరుపల్లి రాజా, వైస్ సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ సుధాకర్, భావనపాడు సర్పంచ్ బి.మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మండలంలోని తిడ్డిమి ఎంపీటీసీ కొప్పల గీత అత్త కొప్పల ఆదిలక్ష్మి కాలం చేసినందున నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి సూర్యనారాయణపురంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సింగుపురం గ్రామస్తుడు డోల సతీష్ తండ్రి డోల టేకేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందినందున వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే సింగుపురం గ్రామానికి చెందిన కొంగరాపు లక్ష్మీనారాయణ తల్లి కరువమ్మ, లంక నారాయణ తండ్రి మాణిక్యయ్య ఇటీవల మరణించిన వారి నివాస గృహాల్లో కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## గ్రామ పంచాయతీల సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కలమట

పాతపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో సింగుపురం, గంగువాడ మరియు బడ్డుమర్రి పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ ముఖ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో ఉన్న సమస్యలు, భవిష్యత్తు గ్యారెంటీ నమోదు తదితర అంశాలపై గ్రామస్తులతో పాతపట్నం తెదేపా ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి సమీక్షించారు. మండల పార్టీ అధ్యక్షులు పైల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి మడ్డు రామారావు, మూడు పంచాయతీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మళ్లీ వైఎస్ జగన్ సిఎంగా పదవీ బాధ్యతలు చేపట్టాలనే కృతనిశ్చయంతో...

పాతపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టాలనే కృత నిశ్చయంతో గార మండలానికి చెందిన గొర్లె సన్యాసిరావు జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యటిం చేందుకు శనివారం శ్రీకాకుళం నియోజకవర్గంలో ప్రారంభించిన బైక్ యాత్ర పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతిని సన్యాసిరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే శాంతి సన్యాసిరావును అభినందిస్తూ జగనన్న పాలనలో ప్రజాశ్రేయస్సు కొరకు అందజేసిన సంక్షేమ పథకాలను గూర్చి విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి

కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం సమీపంలో జాతీయ రహదారిపై ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. కంచిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం రాత్రి ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా చత్రపూర్‌కు చెందిన బదలలంక (20) మరో యువకుడు నెహర్‌రౌత్ ఒరిస్సా నుంచి శుక్రవారం తెల్లవారి మహేంద్రతనయ వెళ్లి వస్తుండగా పలాస నుంచి ఇచ్ఛాపురం వస్తున్న లారీకి ఓవర్‌టేక్ చేస్తుండగా అదుపు తప్పి డివైడర్‌వైపు వెళ్లడంతో బదలలంకకు తీవ్ర గాయాలయ్యాయి. నెహర్‌కు కూడా గాయాలు కావడంతో ఇద్దరిని హైవే అంబులెన్స్‌లో సోంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బదలలంక మృతి చెందాడు. రౌత్ ఫిర్యాదు మేరకు కంచిలి ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబు గెలవాలని పాదయాత్ర

కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మళ్లీ సిఎం అవ్వాలని కోరుకుంటూ నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ అభిమాని చింతల అశోక్‌కుమార్ పాదయాత్ర చేపట్టారు. శనివారం ఉదయం ఈయన కంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్ర చేపట్టడంతో కంచిలి మండల నాయకులు బంగారు కురయ్య, మాదిన రామారావు, టి.వి.రమణ, పైల రామారావు, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, వాసాల రమేష్, తదితరులు ఆయనతో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మరలా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే గాని ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రం పూర్తిగా వెనుకబడిందని అన్నారు. ఈయాత్ర ఇచ్ఛాపురం నుంచి తడ, తడ నుంచి తిరుమల వరకు పాదయాత్ర కొనసాగుతుందని, సుమారు 50 రోజుల పాటు పాదయాత్ర చేపడతామని చెప్పారు. ఆయనతో పాటు మరో ఆరుగురు పాదయాత్రలో పాల్గొంటున్నట్లు తెలిపారు. రైల్వేస్టేషన్ కూడలి వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు గుడియా దొయాస్వామి, గుడియా మురళిలు ఆయనను కలిసి పాదయాత్ర దిగ్విజయం కావాలని కోరారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



కంచిలి మండలం జలంత్రకోట ప్రాథమిక పాఠశాలలో శనివారం బదిలీ ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు రఘుముని మహంతి, జాకబ్ లిమ్మా, శరత్‌లు బదిలీపై వెళ్లడంతో వారిని మండల విద్యాశాఖాధికారి చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు త్రినాధసాహు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుగుమణి మహంతి, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, సుదర్శన బెహరా, సీతారాం గౌడో, సునీల్, దుర్గాప్రసాద్ పాడి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?


కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



వైఎస్సార్ సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బా రెడ్డి, పశుసంవర్ధక, పరిశ్రమల శాఖల మంత్రులు డాక్టర్ సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌లు సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు పనులు పరిశీలనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించారని కళింగ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం మండలంలోని జర్జంగి గ్రామంలో సీనియర్ నాయకుని స్వగృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 40 సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీ ఈ జిల్లాకు గాని ఈ ప్రాంతానికి గాని ఏమి చేసిందో చెప్పాలని మంత్రి అప్పలరాజు నారా లోకేష్‌ను అడిగితే శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు నవరత్నాలు భోగస్ అని మేనిఫెస్టోలోని 85 శాతం అమలు చేయలేదని మాట్లాడడం అవివేకమన్నారు. మీరు ఎంపీగా ఎన్నికైన తర్వాత కేంద్ర నిధులు ఎంత సద్వినియోగం చేశారు తెలపాలన్నారు. గడచిన 5 సంవత్సరాల్లో కేంద్రంలో బిజెపి పార్టీతో కలిసి పని చేసినా కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన ఇన్‌స్టిట్యూట్‌లలో ఒకటైనా తీసుకు రాగలిగారా అని కేంద్రమంత్రిగా ఎర్రన్నాయుడు గాని, రాష్ట్ర మంత్రిగా అచ్చెన్నాయుడు గాని ఈ జిల్లాకు, టెక్కలి నియోజకవర్గానికి శాశ్వతమైన పనులు చేస్తే చెప్పాలన్నారు. బాబాయ్, అబ్బాయ్‌లు బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. ఈ సమావేశంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరావు, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, మండల ఉపాధ్యక్షుడు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ ఎస్.వినోద్, సర్పంచ్ ప్రతినిధులు బొమ్మాళి రాము, పంకు సింహాచలంతో పాటు గుంట సోమేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త



గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతోనే వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలతో నూతన ఉత్సాహం ఏర్పడిందని మండలం కురుడు పంచాయతీ సర్పంచ్ కోతి చిన్నారావు, వైసీపీ సీనియర్ కార్యకర్త దండాసి సింహాచలంలు అన్నారు. శనివారం ఆ గ్రామం ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ ఐదు ఆటలు పోటీలు జరుగుతున్నాయన్నారు. ఈ పోటీల్లో ఆ పంచాయతీకి చెందిన యువకులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## సోమవారం నుంచి శ్రీరామ స్పర్శ అక్షింతలు అందజేత

కోటబొమ్మాళి. డిసెంబర్ 30 ప్రభాతవార్త

రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి నేతృత్వంలో విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో మండలం లోని 38 పంచాయతీల పరిధిలోని 124 గ్రామాల్లో ప్రతి ఇంటికి శ్రీరామ స్పర్శ అక్షింతలు, ఫోటో, కరపత్రం సోమవారం నుంచి అందజేయడం జరుగుతుందని విశ్వహిందు పరిషత్ కోటబొమ్మాళి, సంతబొమ్మాళి ప్రఖండ అధ్యక్షులు, విశ్రాంతి ఉపాధ్యాయులు బమ్మిడి శ్రీరాములు తెలిపారు. గాన ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు అందించవల్సిన వాటిని పంచాయతీల వారీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## మున్సిపాలిటీలో స్టాండింగ్ కౌన్సిల్ అంశంపై దుమారం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో స్టాండింగ్ కౌన్సిల్ నోటిఫికేషన్ అంశంపై తీవ్ర దుమారం చెలరేగింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. జీరో అవర్‌లో వైస్ చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి మాట్లాడుతూ ప్రస్తుత స్టాండింగ్ కౌన్సిల్‌కు వయోపరిమితి పెట్టడంతో నూతనంగా నోటిఫికేషన్ ఇచ్చారని, గడువులోగా ధరఖాస్తులు ఎందుకు తీసుకోలేదని మరోసారి నోటిఫికేషన్ గడువు పెంచుతున్నట్లు ఎలా నిర్ణయించారని అనే అంశంపై కమిషనర్ ఎన్.రమేష్‌ను నిలదీశారు. ఉద్దేశ పూర్వకంగానే కావల్సిన వ్యక్తులకు పోస్టు కట్టబెట్టేందుకు రాజకీయం చేస్తున్నారని కమిషనర్‌పై ధ్వజమెత్తారు. ఇదే విషయమై చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ ర్యాటిఫికేషన్ కోసం తననుసంప్రదించారని అందుకనే పొడిగించాల్సి వచ్చిందని చెప్పారు. కొత్తవారిని నియమించే వరకు పాత స్టాండింగ్ కౌన్సిల్‌ను ఎలా కొనసాగిస్తారని నిలదీశారు. ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి వదలబోమని హెచ్చరించారు. కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నప్పటికి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. అటవీశాఖ అధికారుల అనుమత లేకపోవడంతో ముందుకు రావడం లేదని కమిషనర్ చెప్పారు. విధి నిర్వహణలో ఇతర ప్రాంతాలకు వెళ్లే ఉద్యోగులు ఎటువంటి టిఎ, డిఎలు క్లెయిం చేయడం లేదని, చేతి ఖర్చులతోనే వెళ్తున్నట్లు కమిషనర్ చెప్పారు. రోడ్లుపై ఆవుల సంచారం ఎక్కువగా ఉండడంతో మున్సిపాలిటీ కనీస బాధ్యతగా చర్యలు తీసుకోవాలని వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. పట్టణ పరిధిలో బైక్ చోరీలు అధికంగా జరుగుతున్నాయని పోలీస్‌శాఖపై ఒత్తిడి తీసుకు రావాలని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ కోరారు. ట్యాంకర్ల ద్వారా జరుగుతున్న నీటి సరఫరా సామర్థ్యాన్ని పరిశీలించాలని ఏఈ కామేష్‌ను నిలదీశారు. కోటేరుబంద ఆక్రమణలపై పది రోజుల్లో కమిటీ వేస్తామని నెల రోజులు గడువు దాటినప్పటికి ఏమి చర్యలు తీసుకున్నారని కౌన్సిలర్ ఆశి లీలారాణి ప్రశ్నించగా అంశం కలెక్టర్ దృష్టిలో ఉందని చైర్‌పర్సన్ వివరించారు. కార్జివీధ జంక్షన్ వద్ద కల్వర్టును మరమ్మతు చేయాలని కౌన్సిలర్ లీలారాణి కోరారు. మూడు నెలలుగా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం లేదని, ప్రస్తుతం పారిశుధ్య కార్మికుల సమ్మె జరుగుతుండడంతో త్వరలో చేస్తామని కమిషనర్ చెప్పారు. వీధిలైట్లు, పరికరాలు లేవని లీలారాణి ప్రశ్నించారు. కొళాయిల ద్వారా నీటి సరఫరా జరగకపోవడంతో కనీసం ట్యాంకర్ల ద్వారానైనా నీటిని పంపిణీ చేయాలని కోరారు. రెండేళ్లుగా కళ్యాణమండపం వినియోగంలోకి తీసుకు రావడం లేదని నిలదీశారు.

## స్వర్ణభారతిలో క్విజ్ పోటీలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



స్థానిక స్వర్ణభారతి స్కూల్‌లో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 15 గ్రూపులుగా పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి రత్తకన్న ఉన్నత పాఠశాల 3వ స్థానాన్ని శాంతినికేతన్ హైస్కూల్, కన్సోలేషన్ బహుమతిని ఈదుపురం హైస్కూల్ అందుకున్నారు. స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ చాట్ల సుజాతరెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు ఆశి గౌరీశంకర్‌రెడ్డి, జన్నెల జయప్రకాష్, సందీప్, ఎఓ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డు పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 14, 15 వార్డుల సచివాలయం పరిధిలో ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు ప్రారంభించారు. సురంగిరాజా మైదానం ఆవరణలో కౌన్సిలర్ నీలాపు లక్ష్మి ఈ పోటీలును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నీలాపు ఢిల్లీ, పిఇటి లత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్స్‌కు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

సంతకవిటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్స్‌కు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.రామ్మూర్తినాయుడు, మండల అధ్యక్షులు కె. అశిరప్పుడు సంతకవిటి మండలం ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు మండలం లో గత సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించకుండా కార్మికులతో పని చేయించుకోవడం దుర్మార్గమైన చర్యలని, పంచాయతీ అధికారులు ప్రజాప్రతినిధులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నచ్చితే చేయండి లేకపోతే వెళ్లిపోండి అని చెప్పే పద్ధతుల్లో వాళ్లని జీతాలు అడిగితే బెదిరింపులకు పాల్పడడం సిగ్గు చేటని గత సంవత్సర కాలంగా వేతనాలు లేకపోతే ఆ కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని కనీస ఇంగిత జ్ఞానం అధికారులకు ప్రజాప్రతినిధి లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచిన పరిస్థితి గత ఏడు సంవత్సరాలుగా లేదని అన్నారు.

### డిమాండ్లు..

గ్రామ పంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్, స్వచ్ఛ భారత్ స్కీమ్ వర్కర్స్‌కి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి. 2015లో మరియు 2023 జూలై 23న హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలి. బకాయి ఉన్న జీతాలు చెల్లించాలి, పి.ఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి, గుర్తింపు కార్డు ఇవ్వాలి. కనీస వేతనం 10వేలు రూపాయలు అమలు చేయాలి. రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలి, తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలి. చెత్త తరలించే వాహనాలకు అయిన మరమ్మతుల ఖర్చు ప్రభుత్వం భరించాలి. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. కార్మికులను గ్రామపంచాయతీలకు అప్పగించరాదు. ప్రభుత్వ ఆధీనంలోనే కార్మికులను కొనసాగించాలి. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ.10లక్షలు, ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తూ దహన ఖర్చులకు 15వేలు రూపాయలు ఇవ్వాలి. మృతి చెందిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఆ ఉద్యోగం ఇవ్వాలి. అనంతరం అంబేద్కర్ జంక్షన్‌లో మానవహారం నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు కె.అశిరప్పుడు, గ్రీన్ అంబాసిడర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వాసు, లక్ష్మణరావు, అచ్యుతరావు, రమేష్, వసుంధరరావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాజాం సిఐ రవికుమార్‌కు బెస్ట్ అవార్డు

రాజాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

రాజాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నుంచి లాఅండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేస్తూ నేరాలను నియంత్రించడంలో భాగంగా దొంగిలించిన సొత్తును తక్కువ సమయంలో రికవరీ చేసినందుకు గాను 2023 సంవత్సరంలో బెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గుర్తింపు పొందిన కవిటి రవికుమార్ విజయనగరం జిల్లా ఎస్పి దీపిక పటేల్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు తనకు సహకరించిన తన తోటి పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.




రాష్ట్రష ప్రభుత్వం మున్సిపల్ కార్మికులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని, సిఐటియు జిల్లా కార్యదర్శి రామ్మోహన్‌నాయుడు నల్ల జెండాలు, నల్ల దుస్తులతో జరిగిన ర్యాలీలో తీవ్రంగా విమర్శించారు. ప్రభాతవార్త-రాజాం

31-12Pg10exHR:Layout 1 1/1/02 5:57 AM Page 1



# రెండోటెస్ట్‌లో పరీక్షకు టీమిండియా రె'ఢీ'




**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో తొలిటెస్ట్‌లో ఓటమి చవిచూసిన టీమిండియా రెండోటెస్ట్‌లో ధీటుగా జవాబిచ్చేందుకు సిద్ధం అవుతోంది. ఈ సిరీస్‌లోని చివరిమ్యాచ్‌కు సిద్ధం అయింది. మూడోతేదీ జరిగే రెండో టెస్ట్‌లో ఆతిథ్యజట్టుతో అమీతుమీ తేల్చుకోవాలనిచూస్తోంది. ఘోరపరాజయంతో ఈ ఏడాదిని ముగించిన టీమిండియా రెండోటెస్ట్‌లోభారీ విజయం సాధించి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలనే పట్టుదలతో ఉంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో విఫలం అయిన యువపేసర్ ప్రసిద్ధ్‌కృష్ణ, శార్దూల్‌ఠాకూర్‌లపై వేటు వేసేందుకు సిద్ధం అవుతోంది. ప్రసిద్ధ్‌కృష్ణ స్థానంలోముఖేష్‌కుమార్‌ను తీసుకుంటున్నారు. ఠాకూర్‌ప్లేస్‌లో ఆవేశ్‌ఖాన్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. ఇక మహ్మద్‌షమీ స్థానంలో ఆవేశ్‌ఖాన్‌ను జట్టులోకి తీసుకున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. బ్యాటింగ్ డెప్త్‌కోసం ఠాకూర్‌ను ఆడిస్తే ముఖేష్, ఆవేశ్ ఎవరో ఒకరు బెంచ్‌కు పరిమితం అవుతారు. ఫిట్‌నెస్ సమస్యలతో చివర నిమిషంలో జట్టుకు దూరం అయిన రవీంద్ర జడేజా కేప్‌టౌన్ టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. దాంతో అశ్విన్‌ను తుదిజట్టునుంచి తప్పించే అవకాశం లేకపోలేదు. ఓపెనర్లుగా రోహిత్‌శర్మ, యశస్వీజైస్వాల్‌లు వస్తారు. శుభ్‌మన్‌గిల్ ఫస్ట్‌డౌన్‌లో వస్తాడు. పుజారాలోటును గిల్ తీర్చలేకపోతున్నాడు. నాలుగోస్థానంలో కోహ్లీ,ఐదోస్థానంలో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌చేస్తారు. ఇక పేసర్లపరంగా టీమిండియా నలుగురితో వస్తోంది. బుమ్రా, సిరాజ్‌కు అండగా ముఖేష్‌కుమార్, శార్దూల్‌ఠాకూర్‌లే బాధ్యతలు తీసుకుంటారు. దక్షిణాఫ్రికాతో రెండోటెస్ట్‌లో రోహిత్‌శర్మ,యశస్విజైస్వాల్,శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్ ఆవేశ్‌ఖాన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్‌లు ఉంటారు.




## రెండో టెస్ట్‌కు గెరాల్డ్ కోయెట్జీ దూరం

**కేప్‌టౌన్:** భారత్‌తో తొలిటెస్ట్‌లో విజయం సాధించి మంచి జోష్‌మీదున్న దక్షిణాఫ్రికాజట్టుకు షాక్ తగిలింది. రెండో టెస్టుకు ఆజట్టుయువపేసర్ 213 ఏళ్ల గెరాల్డ్ కోయెట్జీ దూరం అయ్యాడు. గాయం కారణంగా గెరాల్డ్ దూరం అవుతున్నట్లుక్రికెట్‌బోర్డుప్రకటించింది. తొలిటెస్ట్‌లో రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేస్తూ కోయెట్జీ గాయపడ్డాడు. గజ్జలభాగంలో వాపురావడంతో ఆతడు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఐదు ఓవర్లు మాత్రమేవేసాడు. మళ్లీగ్రౌండ్‌లోకి రాలేదు. మ్యాచ్ అనంతరం నిర్వహించిన పరీక్షల్లోగాయం తీవ్రత ఎక్కువ ఉందని నిర్ధారించడంతో ఆతనికి రెస్ట్ ఇవ్వాలనినిర్ణయించారు. అయితే ఆతనిస్థానంలో మరొకరిని తీసుకోలేదు. ఇప్పటికే గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ టెంబా బవుమా అందుబాటులో లేకపోవడంతో ? తేలింది. కెరీర్‌లో చివరి టెస్ట్‌మ్యాచ్ ఆడుతున్న డీన్ ఎల్గార్‌కు దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు కెప్టెన్సీ పగ్గాలిచ్చింది. ఆతనికి గ్రాండ్‌గా వీడ్కోలు పలకాలనికూడా దక్షిణాఫ్రికా బోర్డు నిర్ణయించింది.

# కర్తవ్యపథ్‌లో అవార్డులు వదిలేసిన వినేశ్‌ఫొగట్



**న్యూఢిల్లీ:** భారత మహిళా రెజ్లర్ వినేశ్‌ఫొగట్ అన్నట్లుగానే తనకు వచ్చి, జాతీయ క్రీడా అవార్డులను వెనక్కి ఇచ్చేసారు. శనివారం వినేశ్ ఢిల్లీలోని కర్తవ్యపథ్ మార్గంలో అర్జున అవార్డు, ఖేల్‌రత్న అవార్డులను వదిలేసి వెళ్లారు. తొలుత వినేశ్ తన అవార్డులను ప్రధాని కార్యాలయం ముందు వదిలిపెట్టేందుకు ప్రయత్నించారు. అయితే కర్తవ్యపథ్‌మార్గం వద్ద ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో వినేశ్ అవార్డులను కర్తవ్యపథ్ మార్గంలో విడిచివెళ్లారు. బజరంగ్‌పూనియా కూడా తన పద్మశ్రీ అవార్డును వెనక్కి ఇచ్చేసాడు. కర్తవ్యపథ్ మార్గంలోనే తనకు వచ్చిన అవార్డును వదిలివెళ్లాడు. ఏక్రీడాకారునికి జీవితంలో ఇలాంటిరోజు రాకూడదు. దేశంలోని మహిళా రెజ్లర్లుకఠిన దశను ఎదుర్కొంటున్నారని భజరంగ్‌పూనియా వినేశ్‌కర్తవ్యపథ్‌కు వస్తున్న విడియోను ఎక్స్ మీడియాలో పోస్టుచేసారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలపై బ్రిజ్‌భూషణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా సాక్షి మాలిక్, భజరంగ్‌పూనియా, వినేశ్‌ఫొగట్ ఇతర రెజ్లర్లు తీవ్రపోరాటంచేసిన సంగతి తెలిసిందే. ఇటీవల సమాఖ్య ఎన్నికల్లోబ్రిజ్‌భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ ఎన్నికకావడాన్ని వీరంతా నిరసన వ్యక్తంచేసారు. తాను రెజ్లింగ్‌నుంచి వైదొలుగుతున్నట్లు సాక్షిమాలిక్ ప్రకటించింది. డెఫ్లింపిక్స్ పసిడి విజేత వీరేందర్‌సింగ్‌యాదవ్ కూడా పద్మశ్రీ అవార్డు వెనక్కి ఇచ్చేస్తానని ప్రకటించాడు.



# ప్రాక్టీస్‌సెషన్‌లో వార్నర్ కుమార్తె ఉద్వేగం

## గ్రిల్స్‌లోనుంచి వెళ్లి హగ్‌చేసుకున్న ఇస్లారోజ్

**సిడ్నీ:** పాకిస్థాన్‌తోజరుగుతున్న సిరీస్‌లో రిటైర్ కాబోతున్న సీనియర్ ఆసీస్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ విశేష ప్రతిభ చూపిస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో వార్నర్ 164 పరుగులు భారీ స్కోరుచేసాడు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం డకౌట్ అయ్యాడు. రెండో టెస్ట్‌లో 36, 3రుపరుగులేచేశాడు. జనవరి 3నుంచి సిడ్నీ వేదికగాజరిగే మూడోటెస్ట్‌కు వార్నర్ రెడీ అవుతున్నాడు. ఈ మ్యాచ్‌తోనే సుదీర్ఘ ఫార్మాట్‌కు వార్నర్ గుడ్‌బై చెప్పనున్నాడు. సాధనచేస్తున్న సందర్భంగా వార్నర్‌కోసం ఆతని చిన్నకూతురు ఇస్లారోస్‌చేసినపని ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది. నాన్నను హగ్‌చేసుకునేందుకు ఈచిన్నారి ఏకంగా గ్రిల్స్ లోపలినుంచి వెళ్లి తండ్రిని హగ్‌చేసుకుని మళ్లీ వెనక్కి అదే గ్రిల్స్ లోపలినుంచి వచ్చింది. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. నాన్నా నువ్వునాప్రాణం అనినా అనే సాంగ్‌తో ప్యాన్స్ ఈవిడియోను షేర్‌చేస్తున్నారు. టెస్ట్‌క్రికెట్‌లో వార్నర్ 111 మ్యాచ్‌లు ఆడి 44.58 సగటుతో 8695 పరుగులుచేసాడు. వీటిలో 26 శతకాలు, 36 అర్థసెంచరీలున్నాయి. ఈ ఏడాది మూడు ఫార్మాట్లలోకలిపి డేవిడ్ వార్నర్ 40 ఇన్నింగ్స్‌లో 37.45 సగటుతో 1498 పరుగులుచేసాడు. ఇందులో నాలుగుశతకాలతోపాటు ఎనిమిది అర్థసెంచరీలున్నాయి.




# మిస్టర్‌కూల్‌కు పాక్ యాంకర్ ఆహ్వానం

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తన ఆటతీరు వ్యక్తిత్వంతో అందరినీ ఆకట్టుకున్నాడు. ధోనీకి పాకిస్థాన్‌నుంచి ఆహ్వానం వచ్చింది. ఎందుకంటే పాకిస్థాన్‌లో ఆహారం ఎంతో బాగుందని తనకు నచ్చిందంటూ కెప్టెన్‌కూల్ చెపుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అక్కడికి వెళ్లండంటూ విడియోలో ఒక వ్యక్తి ధోనీకి సలహాకూడా ఇచ్చాడు. ఈ విడియోపై పాకిస్థాన్ స్పోర్ట్స్ యాంకర్ ఫకర్ ఆలం స్పందించారు. పాకిస్థాన్ ఆహారాన్ని దోనీ ఇష్టపడటంపై ఆయన సంతోషం వ్యక్తంచేసారు. కేవలంక్రికెట్‌కోసమే కాకుండా ఆహారం తినేందుకు ఓసారి పాకిస్తాన్‌కు రావాలని హృదయపూర్వకంగా ధోనీని ఆహ్వానించారు. ఈమేరకు ఆయన ఎక్స్ మీడియాలో వెల్లడించారు. ధోనీ ఇటీవల తన హెయిర్‌స్టైల్‌గురించి ఆసక్తికర విషయాలుకూడా వెల్లడించాడు. గతంలో తాను యాడ్‌ఫిలంకోసం వెళ్లినపుడు మేకప్, హెయిర్‌స్టైల్‌కోసం కొన్ని నిమిషాల సమయమే తీసుకునేవాడినని అన్నాడు. కానీ ఇపుడు మాత్రం గంటకుపైగా పడుతోందన్నాడు. దీన్ని కొనసాగించడం కాస్త కష్టమే అయినా తన అభిమానులకోసంమరికొంతకాలం ఆస్టైల్‌లోనే ఉంటానన్నాడు.




# సమష్టిగా రెండోస్థానంలో హారిక

**సామర్‌ఖండ్(ఉజ్బెకిస్తాన్):** ప్రపంచ బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విబాగంలో తొమ్మిదోరౌండ్ తర్వాత భారత గ్రాండ్ మాస్టర్‌ద్రోణవల్లి హారిక ఏడుపాయింట్లతోమరో నలుగురితో కలిసి ఉమ్మడిగా రెండోస్థానంలో నిలిచింది. హారిక ఆరు గేముల్లో గెలిచి, రెండుగేమ్‌లు డ్రాచేసుకుని ఒక గేమ్‌లో ఓడిపోయింది. నేడు మిగిలిన ఎనిమిది రౌండ్‌గేమ్‌లు జరుగుతాయి. భారత్‌కే చెందిన దివ్యదేశ్‌ముఖ్ ఆరుపాయింట్లతో 13వ ర్యాంక్‌లో, ఆరుపాయింట్లతో నూతక్కిప్రియాంక 24వ రానయంక్‌లోక ఒనసాగింది. రక్షిత కోనేరు హంపి 5.5 పాయింట్లతో వరుసగా 28వ 31వ ర్యాంకుల్లో ఉన్నారు. ఓపెన్ విభాగంలో 11 రౌండ్ల తర్వాత గ్రాండ్ మాస్టర్లు నిహాలత్ సరీన్, ఇరిగేశి అర్జున్ 8.5 పాయింట్లతోమరోఐదుగురితో కలిసి ఉమ్మడిగా అగ్రస్థానంలో ఉన్నారు. మిగిలిన పదిరౌండ్లు కూడా కొనసాగుతున్నాయి

# రూ.25 కోట్లు కట్టాల్సిందే అంటున్న విప్రో

**ముంబై, డిసెంబరు 30:** ఐటి కంపెనీల మధ్య పోటీ కారణంగా ఏర్పడుతున్న సమస్యలు ప్రస్తుతం తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఇందుకు కాగ్నిజెంట్ అసలు కారణంగా నిలుస్తోంది. వాస్తవానికి ఐటి దిగ్గజం విప్రో మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్ కంపెనీని వీడి ప్రత్యర్థి కాగ్నిజెంట్‌లో చేరటంతో వివాదం మొదలైంది. విప్రో దీనిని చాలా సీరియస్‌గా తీసుకుని బెంగళూరు కోర్టులో వ్యాజ్యం దాఖలు చేసింది. జతిన్ కంపెనీలో ఉద్యోగం మానేసిన తర్వాత యేడాది గడవక ముందరే ప్రత్యర్థి సంస్థలో చేరడం నాన్-కాంపిటేట్ నిబంధనల ఉల్లంఘన అంటూ కోర్టుకు తెలిపింది. నిబంధనలు పాటించనందుకుగాను దలాల్ నుంచి నష్టపరిహారంగా రూ.25.15 కోట్లను విప్రో డిమాండ్ చేసింది. పైగా ఈ యేడాది కాలానికి 18శాతం వడ్డీని కూడా డిమాండ్ చేసింది. వాస్తవానికి సుదీర్ఘ కాలం కంపెనీలో పనిచేసిన దలాల్ విప్రోలో చివరిగా పనిచేసిన తేదీ నవంబరు 30, 2023. వాస్తవానికి కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో 2024 ప్రారంభంలో పదవీ విరమణ చేయాలనుకుంటున్న జాన్ సీగ్మండ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. సెప్టెంబరులో రాజీనామా చేస్తున్న




తరుణంలో దలాల్ తన ఇతర కెరీర్ అవకాశాలను కొనసాగించడానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో అప్పట్లో కంపెనీ ఆయన స్థానంలో అపర్ణ సి అయ్యర్‌ను సిఎఫ్ఒగా నియమించింది. కాగ్నిజెంట్‌లో తన కొత్త పాత్రలో దలాల్ ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక ప్రణాళిక అండ్ విశ్లేషణ, అకౌంటింగ్ అండ్ కంట్రోలర్‌షిప్, పన్ను, ట్రెజరీ, అంతర్గత ఆడిట్, కార్పొరేట్ అభివృద్ధి, పెట్టుబడిదారుల సంబంధాలు అండ్ ఎంటర్‌ప్రైజ్ రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ ఆర్థిక విధులను పర్యవేక్షిస్తారు. అయితే వరుస రాజీనామాలు కంపెనీని ఇటీవల ఆందోళనకు గురి చేస్తున్నాయి.

# పిఐడిఎఫ్ పథకం గడువు పొడిగించిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ (పిఐడిఎఫ్) పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులుగా చేర్చారని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఒక ప్రకటనలో తెలిపింది. మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (పిఐడిఎఫ్) పథకాన్ని రెండేళ్లపాటు డిసెంబరు 2025 వరకు పొడిగించింది. దీంతో పాటు 'సౌండ్ బాక్స్' పరికరాలు, 'ఆధార్'తో అనుసంధానించబడిన బయోమెట్రిక్ పరికరాలను చేర్చడం ద్వారా సబ్సిడీ ఇచ్చే పరిధిని విస్తరించింది. నవంబరు 30, 2023 నాటికి పిఐడిఎఫ్ కార్పస్ రూ.1,026.37 కోట్లుగా ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంకు పిఐడిఎఫ్ పథకాన్ని జనవరి 2021లో మూడేళ్లపాటు ప్రారంభించింది. టైర్-3 నగరాల నుంచి టైర్-6 నగరాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లఢఖ్‌లకు చెల్లింపుల మౌలిక సదుపాయాలను పెంచడం ఈ పథకం లక్ష్యం. పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ పథకాన్ని రెండేళ్లపాటు ఆర్‌బిఐ పొడిగించింది. ఈ పథకం 31 డిసెంబరు 2025 వరకు అందుబాటులో ఉంటుంది. దాని లబ్ధిదారుల కవరేజీని పెంచడానికి పిఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులను పిఐడిఎఫ్ పథకం కింద వ్యాపారులుగా చేర్చారని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనవరి 2021లో మూడేళ్ల కాలానికి పిఐడిఎఫ్‌ని ప్రారంభించింది. దిగువ శ్రేణి నగరాలు, పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూకశ్మీర్, లఢఖ్ రాష్ట్రాల్లో పాయింట్ ఆఫ్ సేల్ టెర్మినల్, క్యూఆర్ కోడ్ మొదలైన చెల్లింపు అంగీకార సౌకర్యాలను స్వీకరించడాన్ని ప్రోత్సహించడం పిఐడిఎఫ్ పథకం లక్ష్యం. ఈ పథకంలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టిన మొత్తం ప్రస్తుతం వెయ్యి కోట్ల రూపాయల కంటే ఎక్కువ.




# జనవరి నుంచి మారిపోతున్న రూల్స్..

**ముంబై, డిసెంబరు 30:** ప్రతి నెల ప్రారంభంలో కొత్త నిబంధన అమల్లోకి వస్తుంటాయి. అయితే ఇవి సాధారణ ప్రజలపై ఆర్థికంగా కూడా ప్రభావితం చేస్తుంటాయి. ముందుగా వీటి ప్రభావాన్ని మనం తెలుసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి 2024 కొత్త సంవత్సరంలో జనవరి 1 నుంచి అమలు చేయబోయే కొత్త నిబంధనలను పరిశీలిస్తే, సిమ్ కార్డుల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పేపర్ ఆధారిత కెవైసి రిజిస్ట్రేషన్ పద్ధతుల స్థానంలో పేపర్‌లెస్ కెవైసి సిస్టమ్ ప్రవేశపెట్టబడుతోంది. అయితే కొత్త మొబైల్ కనెక్షన్ల కొనుగోలు నిబంధనలలో ఎలాంటి మార్పులేదు. అలాగే బ్యాంకుల్లో కెవైసి సమర్పించేందుకు ఇకపై వాట్సాప్ లేదా ఇ-మెయిల్‌లో అవసరమైన వివరాలను పంపొచ్చు.ముఖ్యంగా యుపిఐ వినియోగదారులకు ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఎన్‌పిసిఐ ఆదేశాల మేరకు పేమెంట్స్ సర్వీస్ ప్రొవైడర్లు యేడాది నుంచి వినియోగంలో లేని యుపిఐ ఐడిలను డీయాక్టివేట్ చేయనున్నాయి. అందువల్ల నిర్దేశించిన కాలంలో ఒక్క ట్రాన్సాక్షన్ కూడా చేయని యుపిఐ ఐడిలను డిజిటల్ చెల్లింపులకు కొత్తయేడాది నుంచి అందుబాటులో ఉండవని ఖాతాదారులు గుర్తించుకోవాలి. రాజస్థాన్ రాష్ట్రంలోప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద ప్రస్తుతం ఉన్న సిలిండర్ ధర రూ.500 నుంచి రూ.450కి ఇవ్వబడుతుంది. దీంతో వినియోగదారులకు ఒక్కో సిలిండర్‌కు రూ.50ని అదనంగా ఆదా చేసుకోనున్నారు. ఆదాయపు పన్ను విషయంలో అత్యంత ముఖ్యమైన అప్‌డేట్ ఉంది. ఆలస్యపు రిటర్న్ లేదా సవరించిన పన్ను రిటర్న్లులను దాఖలు చేయడానికి చివరి తేదీ డిసెంబరు 31గా ఉంది. సాధారణంగా ఆదాయపు పన్ను రిటర్న్లలను దాఖలు చేయడానికి జులై 31 చివరి తేదీ అని గుర్తుంచుకోవాలి. అయితే గడువులోపు రిటర్న్ దాఖలులో విఫలమైతే రూ.5వేలు జరిమానా విధించబడుతుంది. కానీ సవరించిన రిటర్న్ ఫైలింగ్ ఉచితమే. సకాలంలో దాఖలు చేసిన పన్ను రిటర్న్‌లలో తప్పులు లేదా లోపాలు ఉన్నట్లయితే వాటిని సవరించేందుకు ఇది వెలుసుబాటు కల్పిస్తుంది. చివరిగా కొత్త యేడాదిలో బ్యాంకు లాకర్ల నిబంధనలు మారుతున్నాయి. దీని ప్రకారం బ్యాంకుల్లో లాకర్లను కలిగి ఉన్న కస్టమర్లు రివైజ్డ్ బ్యాంకు లాకర్ అగ్రిమెంట్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. అలా చేయడంలో విఫలమైతే మరుసటి రోజువారి లాకర్లు నిలిపివేయబడతాయి. డిసెంబరు 31లోగా ఈ ఒప్పందంపై సంతకం చేయాలని బ్యాంకులు ఖాతాదారులకు సూచించాయి.




# బంగారం పెట్టుబడిలో వెనకబడిన ఉత్తర భారతం..


**ముంబై, డిసెంబరు 30:** భారతీయ కుటుంబాలకు అత్యంత ఇష్టమైన లోహం బంగారం. అందంగా కనిపించడంతో పాటు భవిష్యత్తును తీర్చిదిద్దు కోవడానికి కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది. భారతీయ కుటుంబాలు తమ పొదుపును బంగారంలో పెట్టుబడి పెడుతున్నా యి. గత యేడాది కాలంగా ఇదిబాగా పెరిగింది. 2022 లో 15శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేయగా, 2023నాటికి ఈసంఖ్య 21 శాతానికి పెరిగిందని మనీ9 సర్వే వెల్లడించింది. బంగారంపై పొదుపు చేసేవారు పెరగడానికి ధరల పెరుగుదల ఒక కారణంగా గత యేడాది కాలంలో బంగారం అద్భుతమైన రాబడిని ఇచ్చింది. సావరిన్ గోల్డ్ బాండ్ వంటి ప్రయత్నాలు కూడా ప్రభుత్వం చేసింది. దీంతో బంగారం వైపు ఎక్కువ మంది మొగ్గుచూపారు. బంగారం కొనుగోళ్ల తీరు చూస్తుంటే, ఉత్తర, దక్షిణ భారతాల మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తోంది. గత యేడాది ఇక్కడ వెస్ట్ ఇండియా ఆధిపత్యం కనిపించింది. 2022 సర్వేలో 51శాతం కుటుంబాలతో సూరత్ నంబర్‌వన్ నగరంగాఉంది. రెండవ, మూడవ నగరాలలో కృష్ణ, థానే పేర్లు ఉన్నాయి. అయితే ఈ యేడాది మూడు నగరాలు కొత్తవే. బెంగళూరు 2023లో 69శాతం కుటుంబాలతో ముందంజలో ఉంది. దీని తర్వాత తిరువనంతపురం వస్తుంది. ఇక్కడ 66శాతం కుటుంబాలు బంగారంలో పొదుపు చేస్తున్నాయి. ఈ సారి అత్యంతషాక్ ఇచ్చే పేరు ఒకటి బయటకు వచ్చింది. అదే డార్జిలింగ్. దీనిని బట్టి డార్జిలింగ్‌లో ప్రజల ఆదాయం ఎలా పెరిగిందో తెలుస్తోంది. బంగారంలో పెట్టుబడులు పెట్టే నగరాల గురించి చెప్పాలంటే, ఇక్కడ తూర్పు, దక్షిణ భారతదేశాల స్పష్టమైన ఆధి పత్యం కనిపిస్తుంది. 57శాతం కుటుంబాలు బంగారంపై పెట్టుబడి పెట్టడంతో జల్‌పైగురి నాలుగో నగరంగా అవతరించింది. దీని తర్వాత శివమొగ్గ, పశ్చిమ మేదినీపూర్ వస్తాయి. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో కూడా బంగారంలో పెట్టుబడులు పెట్టే టాప్ 10 నగరాల్లో చేరింది. రాజ్‌కోట్, కోయంబత్తూర్, ఫరీదాబాద్ వంటి ఇతర నగరాలు టాప్ 10 రాష్ట్రాల్లో ఉన్నాయి. ప్రఖ్యాత గ్లోబల్ ఏజెన్సీ ఆర్‌టిఐ ఇంటర్నేషనల్ ఈ సర్వే చేసింది.




# వాణిజ్యం

## ఇన్నోవా క్యాప్టాబ్ బంఫర్ లిస్టింగ్..

**ముంబై, డిసెంబరు 30:** ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ ఇన్నోవా క్యాప్టాబ్ షేర్లు స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయ్యాయి. ఈ స్టాక్ బిఎస్ఇలో రూ.456.10వద్ద లిస్ట్ కాగా ఎన్ఎస్ఇలో రూ.452 వద్ద లిస్టయింది. దీని ఇష్యూ ధర రూ.448తో పోలిస్తే ఇది 1.81శాతం ప్రీమియంలో లిస్టఅయింది. ఇన్నోవా క్యాప్టాబ్ గ్రే మార్కెట్ ప్రీమియం ఎక్కువగా ఉన్నప్పటికీ స్టాక్ మార్కెట్‌లో తక్కువ ప్రీమియంలోనే లిస్ట్ అయింది. కానీ తర్వాత పెరిగింది. ఇన్నోవా క్యాప్టాబ్ ఐపిఒ కోసం డిసెంబరు 21 నుంచి డిసెంబరు 26 తెరచి ఉంది. ఈ ఐపిఒ ఎక్కువ సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. 22 ప్రీమియంలో ట్రేడవుతున్నాయి. ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌లో రూ.320కోట్ల వరకువిలువైన తాజా ఈక్విటీ షేర్లు, 5,580,357 షేర్ల విక్రయానికి ఆఫర్ ఉన్నాయి. ఐపిఒ ధరలశ్రేణి ఒక్కో షేరుకు రూ.426-448గా ఉంది. ఇన్నోవా క్యాప్టాబ్ ఒక ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ కంపెనీ.పరిశోధన, అభివృద్ధి, తయారీ, ఔషధపంపిణీ, ఎగుమతితో సహా ఔషధాల యొక్క వివిధ రంగాల లో ఇది ఉనికిని కలిగిఉంది. ఐపిఒ ప్రతి షేరు ముఖవిలువ రూ.10. ఇన్వెస్టర్లు కనిష్టంగా 33షేర్లను కొనుగోలుచేయాలని కంపెనీ షరతు విధించింది.




# యేడాది చివరిలో బ్యాంకులకు గట్టి షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** దేశీయ పన్నుల వసూళ్ల వేగం పుంజుకున్నాయి. ఆదాయపు పన్ను శాఖ ఏఐ వినియోగం కాసులు కురిపిస్తుండగా, అటు జిఎస్‌టి అధికారులు సైతం ఏమాత్రం వెనకకు తగ్గకుండా రావాల్సిన బకాయిలను ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. రెండు ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలకు జిఎస్‌టి విభాగం గట్టి షాక్ ఇచ్చింది. భారీ మొత్తంలో ట్యాక్స్ చెల్లించాలంటూ నోటీసులు పంపించింది. ఐసిఐసిఐ బ్యాంకును 26.8 కోట్లు, కోటాక్ మహీంద్రా బ్యాంకును 62.3 లక్షలు కట్టాలని ఆదేశించింది. ఈ మేరకు ఇరువురు రుణదాతలూ డిమాండ్ నోటీసులు అందుకున్నారు. 24.37 కోట్ల పన్నులనుగానూ 2.43 కోట్ల జరిమానా కలిపి మొత్తం 26.8 కోట్లు పే చేయాలని తమిళనాడు జిఎస్‌టి డిపార్ట్‌మెంట్ నోటీసులు అందించినట్లు ఐసిఐసిఐ బ్యాంకు తన స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇక ఒడిశాకు చెందిన జిఎస్‌టి మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నుంచి తమకు షోకాజ్ కమ్ డిమాండ్ ఆర్డర్స్ వచ్చినట్లు కోటాక్ మహీంద్రా బ్యాంకు స్పష్టం చేసింది. 5.1 లక్షల జరిమానాతో పాటు 57.20 లక్షల టాక్స్ చెల్లించాలని అందులో పేర్కొన్నట్లు వెల్లడించింది. కాగా ఇరు బ్యాంకులూ ఈ వ్యవహారంపై అప్పీల్ దాఖలు చేయనున్నట్లు ప్రకటించాయి. తమ వాదనలకు మద్దతుగా తగిన ఆధారాలు ఉన్నట్లు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.